సంపుటి-10, సంచిక-1
15వ శాసన సభ
సమావేశము-VIII

వెల : రూ.17-00
21 మార్చి, 2022
సోమవారం
(శక సంవత్సరము-1943
ఫాల్గుణ-19)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమసంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	......	1-1
2.	పెగాసస్ పై స్వల్పకాలిక చర్చ చేపట్టాలని శాసన వ్యవహారాల శాఖా మంత్రి మరియు ఇతరులు గౌ.సభాపతిని కోరుట గురించి		1-2
3.	వాయిదా తీర్మానం - తిరస్కరణ (రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మకాల గురించి)		3-3
4.	వాగ్రూప ప్రశ్నలు - సమాధానాలు, సభా కార్యక్రమం	......	3-31
5.	ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్	......	31-32
6.	సభ్యుల ప్రవర్తనపై ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయుట గురించి చర్చ	......	32-34
7.	వాగ్రూప ప్రశ్నలు - సమాధానాల కొనసాగింపు	......	34-69
8.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	......	69-70
9.	ప్రభుత్వ బిల్లుల చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022 2.The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022 3. The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.	......	70-90
10.	పెగాసస్ పై స్వల్ప వ్యవధి చర్చ	......	91-117
11.	గౌ.సభాపతి చే ప్రకటన (గౌ.ముఖ్యమంత్రి అనుమతితో పెగాసస్ పై సభా సంఘం నియమించుట గురించి)	.....	117
12.	ఆర్థిక ప్రతిపాదనల ప్రవేశం, ఆమోదం	......	117-118
13.	సభ వాయిదా (మ.గం.3.53ని.లకు)	......	118-118

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి (ఇంఛార్జ్)	:	శ్రీ కె. రాజకుమార్
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎం. విజయరాజు
	:	శ్రీ పి.వి. సుబ్బారెడ్డి
	:	శ్రీమతి ఆర్. వనితా రాణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ కె. వెంకటేశ్వరరావు
	:	శ్రీ డి. జగన్‌మోహన్‌రావు
	:	శ్రీమతి కె. భారతి
	:	శ్రీమతి డి. విజయ కుమారి
	:	శ్రీమతి జి. భారత లక్ష్మి
	:	శ్రీ ఆర్. శ్రీనివాసరావు
	:	శ్రీమతి వై.వి. రజని
	:	శ్రీ వి. విశ్వనాథం
	:	శ్రీ ఎం. ఈశ్వరరావు
	:	శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్. ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, మార్చి 21, 2022

* * *

(సభ ఉదయం గం.9.00ని.లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఆర్థిక మంత్రి గారు ..

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఈ రోజు దేశ వ్యాప్తంగా అనధికారికంగా ఫోన్స్ ఉపయోగిస్తున్నారన్న అభియోగాలున్నాయి. అందులో ముఖ్యమైనది పెగాసస్ సాఫ్ట్‌వేర్, పెగాసస్ ఎక్విప్‌మెంట్స్ వాడుతున్నారని కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

(ప్రతిపక్ష సభ్యులు "సారా సి.ఎం. డౌన్, డౌన్" "కల్తీ సి.ఎం. డౌన్, డౌన్" అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని గౌరవ సభాపతి పోడియం ముందుకు చేరుకున్నారు.)

ఆ విషయాన్ని సుప్రీం కోర్టు చాలా సీరియస్‌గా తీసుకుంది. Retired Justice Sri R.V. Raveendran గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి విచారించడం జరుగుతోంది. అదే సమయంలో భారతదేశంలోనే అత్యంత సీనియర్ ముఖ్యమంత్రి అయిన శ్రీమతి మమతా బెనర్జీ గారు ఒక వేదికపై కొన్ని వాఖ్యానాలు చేశారు. అవి ఏమంటే.. "పెగాసస్ సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేస్తే మా ప్రభుత్వానికి రూ.25కోట్ల రూపాయలు ఇస్తామని ఆ కంపెనీ యాజమాన్యం ప్రస్తావించగా అందుకు మేము అంగీకరించలేదు. కానీ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేశారని చెప్పారు". మమతా బెనర్జీ గారు సీనియర్ ముఖ్యమంత్రి, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నారు. అటువంటి వ్యక్తి చేసిన వ్యాఖ్యానాలను దృష్టిలో ఉంచుకుని.. అనధికారికంగా ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకుంటూ ఫోన్స్ మానిటర్ చేస్తున్నారు. అందుకు ఈ విషయంపై సభలో చర్చ జరగవలసి ఉంది.

టెలికాం, ఐటీ చట్టాలతో సంబంధం లేకుండా పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించే అవకాశం ఉంది. దీని మూలంగా వ్యక్తిగత హక్కులు హరించబడుతున్నాయి. భార్యా, భర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకున్నప్పటికీ పెగాసస్ సాఫ్ట్‌వేర్ ద్వారా మానిటర్ చేసే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో సభలో దీనిపై చర్చ జరపవలసిన అవసరం ఉంది.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మీద మరొక రాష్ట్ర ముఖ్య మంత్రి చేసిన ఆరోపణలు కాబట్టి ఆ ఆరోపణలపై సభలో చర్చించాల్సి ఉంది. ఈ విషయంపై ఒక ప్రక్క సుప్రీంకోర్టు నిపుణులతో కూడిన కమిటీ వేసి విచారణ జరుపుతుండగా.. ఆ వ్యాఖ్యానాలు చోటుచేసుకున్నాయి కాబట్టి ఈ సభలో చర్చించబడిన, చర్చనీయాంశాలను కూడా సభ అనుమతితో ఆ కమిటీ పరిశీలనకు పంపించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.10

(అప్పటికే పోడియం మెట్ల వద్దకు వచ్చిన ప్రతిపక్ష సభ్యులు జగన్ బ్రాండ్స్ అగ్గి – సంసారాలు బుగ్గి, సారా సిఎం డౌన్ డౌన్ – కల్తీ సిఎం డౌన్ డౌన్ అని రాసి ఉన్న ప్లకార్డులతో, కల్తీ సారా హత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని, కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు దీని మీద నోటీసు రూపంలో వస్తే అలా చేస్తాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): సర్, దీనిపై షార్ట్ డిస్కషన్‌కు అలా చేయాలని తమకు నోటీసు కూడా ఇచ్చాము. ఆర్థిక శాఖామంత్రి గారు చెప్పిన అంశాలు దేశ భద్రతాంశాలతో కూడుకున్నవి గనుక సభ్యులందరం కోరుకుంటున్నాము. దీనిపైన చర్చ జరిపి, చంద్రబాబునాయుడుగారు ఒక పక్క మనుషుల భద్రత అనే కాకుండా, దేశ భద్రత విషయంలో కూడా ఆయన తూట్లు పొడిచే విధంగా చేశారు. అందరి వ్యక్తిగత ఫోన్లను ట్యాప్ చేయడం గురించి, గతంలో ఆరోపణ చేయడం జరిగింది. వెంకటేశ్వరరావు గారు, వాళ్ల అబ్బాయి ఇవన్నీ చేసినట్లుగా ఆధారాలు కూడా ఉన్నాయి. వీటిపైన సభలో సుదర్ఘీ చర్చ జరగాలని కోరుకుంటున్నాము.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AADIMULAPU SURESH): అధ్యక్షా, పెగాసస్ సాఫ్ట్‌వేర్ ఏదైతే ఉందో, దీనిని ఇజ్రాయిలీ స్పైవేర్ అంటారు. అప్పుడున్న ఐటి శాఖా మంత్రి నారా లోకేశ్ గారు కూడా ఆ రోజు..

(గౌరవ మంత్రిగారి చేతిలో సెల్‌ఫోన్ ఉందని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం చెప్పారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్‌గారూ సెల్‌ఫోన్‌ను లోపలికి అలా చేయడం లేదు.

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AADIMULAPU SURESH): అధ్యక్షా, నేను నోట్ ప్యాడ్‌ను ఉపయోగిస్తాను.

(తన ఫోన్‌ను వెంటనే మెసెంజర్ ద్వారా బయటకు పంపించేశారు)

అప్పుడున్న ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ గారు స్వయానా ఆయన ఈ ఇజ్రాయిలీ సాఫ్ట్‌వేర్, ఈ స్పైవేర్ ఏదైతే ఉందో "అవును, దీనిని కొనమని మమ్మల్ని అడిగారు" అని చెప్పి పేపర్లో వచ్చిన వార్త నేపథ్యంలో అప్పుడున్న ఐటి శాఖా మంత్రి దీనిని కొన్నారా లేదా అనేది తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా వాళ్లు సీక్రెట్‌గా they have breached the oath of secrecy. ఇది వాళ్లకు అలవాటు. రాజ్యాంగబద్ధంగా చట్టసభల్లో చేసిన ప్రమాణాలను వాళ్లు ఉల్లంఘించి ఈ చర్యకు పాల్పడ్డారు. కాబట్టి కచ్చితంగా దీనిమీద చర్చ జరగాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: I have received a request from the Treasury Bench Members to take up the Pegasus issue for short discussion after completion of the question hour. We will take up the discussion today only.

(నినాదాలు కొనసాగింపు)

వాయిదా తీర్మానం

రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మకాల గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవాని మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమయినది.

Now, Let us take up Question Hour.

సి.ఎం.ఆర్.ఎఫ్.లబ్ధిదారులు

ప్రశ్న నం.1595(51)

సర్వశ్రీ రామకృష్ణ బాబు వెలగపూడి, పి.జి.వి.ఆర్.నాయుడు –ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో 2019, జూన్ నుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధి పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత?

(ఆ) అందుకు సంబంధించి నియోజకవర్గం వారీగా మరియు జిల్లా వారీగా వివరాలు ఏమిటి?

(ఇ) సదరు నిధి ద్వారా 2019, జూన్ నుండి ఇప్పటివరకు చెల్లించిన మొత్తం పరిమాణం ఎంత?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ ధర్మాన కృష్ణదాస్) గారి సమాధానంః

(అ) జూన్, 2019 నుండి మార్చి 14, 2022 వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 70,902 మంది పౌరులు లబ్ధి పొందారు.

(ఆ) నియోజకవర్గం వారీ వివరాలను అనుబంధం –1 గా సభా సమక్షంలో ఉంచడమయింది.

జిల్లాల వారీ వివరాలను అనుబంధం –2 గా సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2019, జూన్ నుండి మార్చి 14, 2022 వరకు రూ.429,34,88,940/– ల (నాలుగు వందల ఇరవై తొమ్మిది కోట్ల ముప్పై నాలుగు

లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే) మొత్తాన్ని లబ్ధిదారులకు బట్వాడా చేయడమయింది.

అనుబంధం -I

శాసనసభ ప్రశ్న నెం. 1595లోని (బి) ఖండానికి సమాధానం

	నియోజకవర్గాల వారీగా వివరాలు		
వరుస సంఖ్య	జిల్లా	మొత్తం కేసులు	మొత్తం
1	ఇచ్ఛాపురం	31	3775000
2	పలాస	69	11368500
3	టెక్కలి	77	10251470
4	పాతపట్నం	48	5322000
5	శ్రీకాకుళం	113	14535400
6	ఆమదాలవలస	93	8279000
7	ఎచ్చెర్ల	170	17087000
8	నరసన్నపేట	103	11846500
9	రాజాం (ఎస్‌సి)	135	11648500
10	పాలకొండ (ఎస్‌టి)	60	10800000
11	కురుపం (ఎస్‌టి)	38	5720000
12	పార్వతీపురం (ఎస్‌సి)	59	5045000
13	సాలూరు (ఎస్‌టి)	54	10293900
14	బొబ్బిలి	74	6859000
15	చీపురుపల్లె	69	9445000
16	గజపతినగరం	96	7440110
17	నెల్లిమర్ల	72	8770500
18	విజయనగరం	70	12200000
19	శృంగవరపుకోట	91	8239920
20	భీమిలి	95	9141220
21	విశాఖపట్నం వెస్ట్	651	63254034

22	గాజువాక	166	16439000
23	చోడవరం	153	11709000
24	మాడుగుల	174	11647860
25	అరకు వ్యాలీ (ఎస్టి)	10	883000
26	పాడేరు (ఎస్టి)	8	920000
27	అనకాపల్లి	300	20728860
28	పెందుర్తి	99	12383110
29	యలమంచిలి	75	4904500
30	పాయకరావుపేట (ఎస్సి)	93	9275220
31	నర్సీపట్నం	109	8498470
32	తుని	207	13392500
33	ప్రత్తిపాడు	150	11476000
34	పిఠాపురం	438	23343500
35	కాకినాడ రూరల్	287	25370540
36	పెద్దాపురం	122	9698780
37	అనపర్తి	397	28161780
38	కాకినాడ సిటీ	111	16912000
39	రామచంద్రాపురం	178	10487500
40	ముమ్మిడివరం	435	28269000
41	అమలాపురం (ఎస్సి)	451	26721000
42	రాజోలు (ఎస్సి)	362	24895010
43	గన్నవరం (ఎస్సి)	400	18389500
44	కొత్తపేట	569	31598500
45	మండపేట	177	12236940
46	రాజానగరం	468	24357000
47	రాజమండ్రి నగరం	18	1157000
48	రాజమండ్రి రూరల్	327	26456300

49	జగ్గంపేట	197	15032709
50	రంపచోడవరం (ఎస్టి)	87	6029000
51	కొవ్వూరు (ఎస్సి)	487	28503000
52	నిడదవోలు	785	28192530
53	ఆచంట	886	31670600
54	పాలకొల్లు	732	25506080
55	నర్సాపురం	728	33369000
56	భీమవరం	580	27974500
57	ఉండి	365	22041000
58	తణుకు	426	17553250
59	తాడేపల్లిగూడెం	400	20261500
60	ఉంగుటూరు	819	30271500
61	దెందులూరు	593	36810320
62	ఏలూరు	344	31684900
63	గోపాలపురం (ఎస్సి)	524	27119000
64	పోలవరం (ఎస్టి)	349	19531400
65	చింతలపూడి (ఎస్సి)	419	30565900
66	తిరువూరు (ఎస్సి)	815	34912950
67	నూజివీడు	1440	53247120
68	గన్నవరం	834	47877100
69	గుడివాడ	531	39532010
70	కైకలూరు	608	33304486
71	పెడన	356	18047500
72	మచిలీపట్నం	590	44338420
73	అవనిగడ్డ	769	32854110
74	పామర్రు (ఎస్సి)	533	26788260
75	పెనమలూరు	416	25275500

76	విజయవాడ వెస్ట్	126	9201000
77	విజయవాడ సెంట్రల్	2017	128192811
78	విజయవాడ తూర్పు	7	422000
79	మైలవరం	1420	46376200
80	నందిగామ (ఎస్‌సి)	526	29147960
81	జగ్గయ్యపేట	1419	52897180
82	పెదకూరపాడు	675	34547010
83	తాడికొండ (ఎస్‌సి)	479	32958953
84	మంగళగిరి	850	55614028
85	పొన్నూరు	650	39409740
86	వేమూరు (ఎస్‌సి)	463	22966880
87	రేపల్లె	373	23248690
88	తెనాలి	290	23152570
89	బాపట్ల	527	30930000
90	ప్రత్తిపాడు (ఎస్‌సి)	1808	126240710
91	గుంటూరు వెస్ట్	131	9751600
92	గుంటూరు తూర్పు	63	4168610
93	చిలకలూరిపేట	919	39469580
94	నరసరావుపేట	595	38360810
95	సత్తెనపల్లె	684	42087807
96	వినుకొండ	846	32675348
97	గురజాల	793	45921360
98	మాచెర్ల	704	39995212
99	యర్రగొండపాలెం (ఎస్‌సి)	368	20864500
100	దర్శి	814	36175400
101	పర్చూరు	646	30850910
102	అద్దంకి	925	33227900

103	చీరాల	349	17730500
104	సంతనూతలపాడు (ఎస్‌సి)	568	30901920
105	ఒంగోలు	593	31424500
106	కందుకూరు	847	33941010
107	కొండపి (ఎస్‌సి)	778	35633500
108	మార్కాపురం	551	26138000
109	గిద్దలూరు	790	45052030
110	కనిగిరి	651	33078000
111	కావలి	556	31573710
112	ఆత్మకూర్	234	19211000
113	కోవూరు	194	20153000
114	నెల్లూరు నగరం	547	56900470
115	నెల్లూరు రూరల్	68	3546000
116	సర్వేపల్లి	247	17066500
117	గూడూరు (ఎస్‌సి)	204	13790500
118	సూళ్లూరుపేట (ఎస్‌సి)	179	14565500
119	వెంకటగిరి	256	18997210
120	ఉదయగిరి	276	23069500
121	బద్వేల్ (ఎస్‌సి)	424	36463708
122	రాజంపేట	452	29775900
123	కడప	395	37370500
124	కోడూరు (ఎస్‌సి)	410	33000000
125	రాయచోటి	543	37078000
126	పులివెందుల	1621	164549549
127	కమలాపురం	619	48355500
128	జమ్మలమడుగు	732	46196110
129	ప్రొద్దుటూరు	911	44896500

130	మైదుకూరు	418	31533595
131	ఆళ్లగడ్డ	586	29982610
132	శ్రీశైలం	402	24631500
133	నందికొట్కూరు (ఎస్‌సి)	152	10887500
134	కర్నూలు	388	28408643
135	పాణ్యం	387	24960600
136	నంద్యాల	579	33686110
137	బనగానపల్లె	710	39415000
138	డోన్	528	27096500
139	పత్తికొండ	269	15385330
140	కోడుమూరు (ఎస్‌సి)	131	8819000
141	ఎమ్మిగనూరు	162	9079500
142	మంత్రాలయం	360	8234773
143	ఆదోని	786	25829838
144	ఆలూర్	241	10324500
145	రాయదుర్గం	133	6966000
146	ఉరవకొండ	215	10135000
147	గుంతకల్	315	14021800
148	తాడిపత్రి	717	33783500
149	సింగనమల (ఎస్‌సి)	731	34506060
150	అనంతపురం అర్బన్	506	31176800
151	కళ్యాణదుర్గ్	257	10770500
152	రాప్తాడు	347	16231760
153	మడకశిర (ఎస్‌సి)	170	7127500
154	హిందూపూర్	128	17048000
155	పెనుకొండ	224	13812830
156	పుట్టపర్తి	242	20503856

157	ధర్మవరం	846	36699400
158	కదిరి	313	22260500
159	తామళ్లపల్లె	215	19406500
160	పీలేరు	242	21960000
161	మదనపల్లె	196	20175500
162	పుంగనూరు	173	24789900
163	చంద్రగిరి	197	22446400
164	తిరుపతి	135	19677000
165	శ్రీకాళహస్తి	389	23302000
166	సత్యవేడు (ఎస్‌సి)	206	13467100
167	నగరి	221	20870000
168	గంగాధరనెల్లూరు (ఎస్‌సి)	92	6938500
169	చిత్తూరు	50	7672000
170	పూతలపట్టు (ఎస్‌సి)	70	13906000
171	పలమనేరు	81	6628500
172	కుప్పం	42	5914000
173	ఇతరులు	72	13776080
మొత్తం		70902	4293488940

అనుబంధం -II

శాసనసభ ప్రశ్న నెం. 1595లోని (బి) ఖండానికి సమాధానం

	జిల్లాల వారీగా వివరాలు		
వరుస సంఖ్య	జిల్లా	మొత్తం కేసులు	మొత్తం
1	శ్రీకాకుళం	899	104913370
2	విజయనగరం	623	74013430
3	విశాఖపట్నం	1933	169784274
4	తూర్పు గోదావరి	5381	353984559
5	పశ్చిమ గోదావరి	8437	411054480
6	కృష్ణా	12407	622414607
7	గుంటూరు	10850	641498908
8	ప్రకాశం	7880	375018170
9	నెల్లూరు	2761	218873390
10	వైఎస్ఆర్ కడప	6525	509219362
11	కర్నూలు	5681	296741404
12	అనంతపురము	5144	275043506
13	చిత్తూరు	2309	227153400
14	ఇతరులు	72	13776080
మొత్తం		70902	4293488940

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామకృష్ణ బాబుగారూ ఇది మీ ప్రశ్న. మీరేమైనా ప్రభుత్వాన్ని అడగదలుచుకున్నారా?

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు రామకృష్ణబాబుగారు తన చేతిలో ఉన్న ప్లకార్డును పట్టుకుని దీనిమీద జుడీషియల్ ఎంక్వైరీ వేయండి సర్ అన్నారు)

పి.జి.వి.ఆర్.నాయుడు గారు.

(సభ్యులు పి.జి.వి.ఆర్.నాయుడు గారు సభలో అందుబాటులో లేరు)

Next Question 1530 (52)

మత్స్యకారులకు ఆర్థిక సహాయం

సర్వశ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్,కాకాని గోవర్ధన రెడ్డి,ముదునూరి నాగరాజ వరప్రసాదరాజు,దూలం నాగేశ్వరరావు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)మత్స్యకారులకు సహాయపడటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఆ వివరాలేమిటి?

ఆ) మత్స్యకారులకు ఏదేని ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం సమకూర్చుతున్నదా?

ఇ) అవునయితే, 2019 జూన్ నుండి ఇప్పటివరకు సదరు పథకం కోసం చేసిన ఖర్చు మొత్తం ఎంత?

ఈ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ (డా.సీదిరి అప్పల రాజు) గారి సమాధానం

అ) మత్స్యకారులకు సహాయపడటానికి ప్రభుత్వం ఈ క్రింది పథకాలను అమలు చేస్తున్నది.

1) వైఎస్సార్ మత్స్యకార భరోసా : (చేపల వేట నిషేధ కాలంలో సముద్ర మత్స్యకారులకు సహాయం, మత్స్యకారుల పడవలకు హెచ్ఎస్డి ఆయిల్‌పై సబ్సిడీ మరియు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చేరి ఉంటాయి)

2) జిఎస్‌పిసి బాధిత కుటుంబాలకు నష్టపరిహారంః తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం మండలంలో జిఎస్‌పిసి (ఓఎన్‌జిసి) పైప్‌లైన్ వేసే సమయంలో జీవనోపాధిని కోల్పోయిన వారికి ముందస్తుగా 16,554మంది ప్రభావిత మత్స్యకారులకు ప్రభుత్వం రూ.78.24కోట్లను మంజూరు చేసింది.

3) సిఎస్ఎస్– ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) క్రింద వివిధ ఇన్‌పుట్‌లు మరియు ఆస్తి పంపిణీ కార్యకలాపాలు.

4) సిఎస్ఎస్–నీలి విప్లవం క్రింద మత్స్యకారుల గృహ నిర్మాణ పథకం

ఆ) అవునండీ.

సి) 2019 జూన్ నుండి ఖర్చు చేసిన మొత్తం

వరుస సంఖ్య	సంవత్సరం	మొత్తం రూ.కోట్లలో
1.	2019-20	193.83
2.	2020-21	206.31
3.	2021-22	170.169
	మొత్తం	570.309

డి) పథకాలు మరియు సంవత్సరం వారీగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :-

వరుస సంఖ్య	పథకం	సంవత్సరం వారీగా మత్స్యకారులకు సమకూర్చిన ఆర్థిక సహాయం (రూ. కోట్లలో)			
		2019-20	2020-21	2021-22	మొత్తం
1.	వైఎస్ఆర్ మత్స్యకార భరోసా				
i	సముద్ర చేపల వేట నిషేధ కాలంలో సహాయం	102.33	109.23	97.619	309.179
ii	మత్స్యకారుల బోట్స్ కోసం హెచ్ఎస్‌డి ఆయిల్ పై సబ్సిడీ	15.41	32.76	44.75	92.92
iii	మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్-గ్రేషియా	0.00	3.37	0.00	3.37
2	జిఎస్‌పిసి బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం	70.53	0.00	2.62	73.15
3	మత్స్యకారులకు గృహనిర్మాణం	5.56	0.00	4.65	10.21
4	పిఎంఎంఎస్‌వై	0.00	60.95	20.53	81.48
		193.83	206.31	170.169	570.309

(నినాదాలు కొనసాగింపు)

డా.సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా. నేటి ప్రశ్న పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గారు, కాకాణి గోవర్ధన రెడ్డిగారు, ముదునూరి నాగరాజ వరప్రసాదరాజుగారు, దూలం నాగేశ్వరరావు గారు అడిగిన ప్రశ్న (1). Whether the Government is providing any financial assistance to the fishermen? Yes sir. (2) The steps taken by the Government to help the fishermen; and the details thereof?

అధ్యక్షా, మత్స్యకారుల సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అందులో ప్రధానమైనది వైఎస్సార్ మత్స్యకార భరోసా. వైఎస్సార్ మత్స్యకార భరోసాలో మూడు అంశాలున్నాయి. (1) ఏప్రిల్, జూన్ మధ్యలో వేట నిషేధ సమయంలో ప్రతి మత్స్యకారుడికి రూ.10,000లు అందిస్తున్నాము. (2) ప్రతి లీటర్ డీజిల్ కొనుగోలుపై లీటరుకు రూ.9లు సబ్సిడీ ఇస్తున్నాము. Subsidy on HSD Oil is front end subsidy. అలాగే the third component in YSR Mathsyakara Bharosa is... ఎవరైనా మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ సముద్రంలో పడి మరణించినట్లయితే వాళ్లకు పరిహారం గతంలో రూ.5లక్షలుంటే ఇప్పుడు దానిని రూ.10లక్షలకు పెంచాము. అలాగే తూర్పు గోదావరి జిల్లా, ముమ్మిడివరం మండలంలో గతంలో ONGC pipe line కారణంగా 16,554 కుటుంబాలు ఇబ్బందిపడ్డాయి. ఆ కుటుంబాల కోసం సుమారు రూ.78.24కోట్లు ఇచ్చాము.

(నినాదాలు కొనసాగింపు)

అలాగే, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పిఎంఎంఎస్‌వై) కింద మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక ఇన్‌పుట్స్, అసెట్స్ పంపిణీ చేసే కార్యక్రమం కూడా చేస్తున్నాము. నీలి విప్లవం 2019-20వరకు ఎక్స్‌టెండ్ అయింది, దాంట్లో భాగంగా ఫిషర్‌మెన్‌కు హౌసింగ్ స్కీమ్ కింద కొన్ని ప్రోత్సాహకాలను సైతం మంజూరు చేశాము. Sir, the third question is, the amount spent for the said schemes since June 2019, to till date. అధ్యక్షా, 2019 జూన్ నుంచి 2019-20 సంవత్సరానికి గాను ఫిషర్‌మెన్ సంక్షేమం కోసం రూ.193.83కోట్లు వెచ్చించాము.

ఉ.9.20

2020-21 సంవత్సరానికి గాను వైయస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద రూ.109 కోట్ల 23 లక్షలు ఇచ్చాము. HSD ఆయిల్ సబ్సిడీ క్రింద రూ. 32 కోట్ల 76 లక్షలు ఇవ్వడం జరిగింది. ప్రమాదవశాత్తూ సముద్రంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా క్రింద రూ. 3 కోట్ల 37 లక్షలు ఇవ్వడం జరిగింది. 2020-21 సంవత్సరంలో PMMSY క్రింద ఇన్‌పుట్స్ అండ్ అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ కోసం రూ. 60 కోట్ల 95 లక్షలు ఇవ్వడం జరిగింది, మొత్తంగా రూ. 206 కోట్ల 31 లక్షలు 2020-21 ఆర్థిక సంవత్సరంలో మత్స్యకారుల సంక్షేమం కోసం మనం వెచ్చించడం జరిగింది.

2021–22 సంవత్సరానికి మత్స్యకార భరోసా బ్యాన్ పీరియడ్‌లో రిలీఫ్ క్రింద రూ. 97 కోట్ల 61 లక్షలు, HSD ఆయిల్ సబ్సిడీ క్రింద రూ.44 కోట్ల 75 లక్షలు, ఓఎన్‌జిసి బాధిత కుటుంబాలకు, మిగిలిన కుటుంబాలకు రూ. 2 కోట్ల 62 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. హౌసింగ్ స్కీమ్ క్రింద రూ.4 కోట్ల 65 లక్షలు వెచ్చించి, PMMSY ఇన్ పుట్స్ అండ్ అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ క్రింద రూ. 20 కోట్ల 53 లక్షలు, మొత్తంగా 2021–22 సంవత్సరానికి గాను రూ.170.169కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ మూడు ఆర్థిక సంవత్సరాలకు గాను మొత్తంగా రూ.570.309కోట్లు ఇవ్వడం జరిగిందని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి): అధ్యక్షా, మత్స్యకారులకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వారికి అందిస్తున్న ఆర్థిక సహాయానికి సంబంధించిన వివరాలు గౌరవ మంత్రిగారు వివరంగా తెలియచేయడం జరిగింది. మత్స్యకారుల జీవన శైలి విభిన్నంగా ఉంటుంది. చేపల వేటే జీవనాధారంగా ఉంటుంది. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గం తీర ప్రాంతానికి ఆనుకుని ఉంది. మత్స్యకారుల కుటుంబాలందరితో నాకు ఆత్మీయ, అనుబంధ బాంధవ్యాలున్నాయి. మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక రకాలైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి, ఈ 34 నెలల కాల వ్యవధిలో రూ.570 కోట్ల 30 లక్షలు ఖర్చు చేసినటువంటి ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిది, ప్రభుత్వానిది అని ప్రత్యేకంగా చెప్పాలి. వేట నిషేధ సమయాన్ని గురించి మాట్లాడాలంటే, పాపం వాళ్ళు ఆ వృత్తిని మానుకుని ఉంటారు, కాబట్టి వాళ్ళకు జీవన భృతిని కల్పించాల్సిన అవసరం ఉంటే, తెలుగుదేశం హయాంలో ఒక్కొక్క సంవత్సరానికి రూ.4,000 వేట నిషేధ సమయంలో అందిస్తామని చెప్పి, కనీసం ఆ రూ.4000 కూడా ఇవ్వని సందర్భాలు అనేకం. అటువంటి పరిస్థితులలో, పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రంలో రూ.6,000 ఇస్తున్నారు, రూ.6,000కు తగ్గకుండా క్రమం తప్పకుండా ఇమ్మని అడిగితే, మత్స్యకారులు ఆశించిన దాని కన్నా, ఊహించిన దాని కన్నా, వేట నిషేధ సమయంలో రూ.10,000 అందిస్తున్న ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారిదే అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో మాదిరిగా వాళ్ళు అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోంది. ఈ రోజు మంత్రిగారు చెప్పినటువంటి లెక్కల ప్రకారం, రూ.309 కోట్ల 18 లక్షలు వేట నిషేధ సమయంలో వారికి అందిచడం జరిగింది. అదే విధంగా, డీజిల్ సబ్సిడీకి సంబంధించి, గత ప్రభుత్వం డీజిల్ రేటు మీద మేము 50% సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం రూ.6.03పైసలు మాత్రమే సబ్సిడీ విధానం కొనసాగిస్తే, ఈ రోజు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.9.00లు సబ్సిడీ ఇవ్వడం, తెలుగుదేశం హయాంలో మాదిరిగా వాళ్ళు డీజిల్ కొనుక్కుని, బిల్లులు సమర్పించి రీయింబర్స్‌మెంట్ అడిగేటటువంటి పద్ధతి లేకుండా స్మార్ట్ కార్డులు ఇష్యూ చేసి, నేరుగా దాంట్లోనే రూ.9.00లు తగ్గించుకుని డీజిల్ పట్టించుకునే సౌలభ్యాన్ని కల్పించినందు వల్ల, డీజిల్ సబ్సిడీ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి గరిష్టంగా నెలకి రూ.27,000 ఆర్థిక లబ్ధి

చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. డీజిల్ సబ్సిడీకి రూ.93కోట్ల వరకు ఖర్చు పెట్టింది. మరొక ప్రధానమైన అంశం, దురదృష్టవశాత్తు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోతే, గతంలో రూ.5.00లక్షలు నష్ట పరిహారం ఉండేది, ఆ రూ.5లక్షలు కూడా ఆ కుటుంబాలకు అనేక సంవత్సరాల తరువాత ఇచ్చే పరిస్థితి ఉంటే, ఈ రోజు ముఖ్యమంత్రి గారు రూ.5.00 లక్షల నష్ట పరిహారాన్ని, రూ.10లక్షలకు పెంచి, ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతోంది. నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను ఇప్పటి వరకు నష్ట పరిహారానికి సంబంధించి ఎన్ని క్లెయిమ్స్ సెటిల్ చేశారు? ఎంతమందికి ఎంత ఆర్థిక సహాయం అందించారు? ఇంకా ఎన్ని క్లెయిమ్స్ ప్రాసెస్‌లో, పెండింగ్‌లో ఉన్నాయో తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను. అలాగే Gujarat State Petroleum Corporation (GSPC) గ్యాస్ పైప్‌లైన్ బాధిత కుటుంబాలకు ఇప్పటి వరకూ నష్ట పరిహారం క్రింద 16,554 కుటుంబాలకు, రూ.78.24కోట్లు చెల్లించామని మంత్రిగారు చెప్పడం జరిగింది. అవి ఇంకా ఎంతమందికి చెల్లించాల్సి ఉంది? పెండింగ్‌లో ఏమైనా ఉన్నాయా అని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. మత్స్యకారుల ఇళ్ళ నిర్మాణం కోసం రూ.10.21కోట్లు ఖర్చు చేశామని మంత్రిగారు చెప్పారు. ఎన్ని ఇళ్ళ నిర్మాణం జరిగింది, ఇంకా ఎన్ని ఇళ్ళ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయనే అంశం మంత్రిగారు తెలియచేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. మరొక ప్రధానమైన అంశం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమం. దీనికి సంబంధించి ఇప్పటివరకు రూ.81 కోట్ల 48 లక్షలు ఖర్చు చేసినట్లుగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇప్పటికే, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదలడం, ఇన్సులేటెడ్ వెహికల్స్, మోటర్‌సైకిల్స్ ఐస్ బాక్సెస్, త్రీవీలర్స్ ఐస్ బాక్సెస్ అనేక రకాలైనటువంటివి ఈ రోజు అందజేస్తున్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన క్రింద ఎటువంటి పరికరాలు అందచేశాము? ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాము అనే వివరాలు అందచేయవలసినదిగా కోరుతున్నాను. ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా, మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేస్తున్నారు, ఆ హార్బర్ల పురోగతి వివరాలు తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో కృష్ణపట్నంలో బ్రిటీష్ కాలంలో నిర్మితమైన పురాతనమైన పోర్టును మత్స్యకారులు వాడుకునేవారు. మహానేత రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చి కృష్ణపట్నం పోర్టు నిర్మాణం చేపట్టిన తరువాత, దానికి సంబంధించిన మినీ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు కోసం అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోని మత్స్యకారులు అడుగుతున్నారు. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రి, మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. కృష్ణపట్నం మినీ ఫిషింగ్ హార్బర్‌ని మత్స్యకారులకు ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రిగారు వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కృష్ణపట్నం మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, దాని నిర్మాణానికి తీసుకున్న చర్యలు, ప్రారంభించడానికి ఎన్ని రోజుల సమయం పడుతుంది మొదలైన వివరాలు అందచేయవలసినదిగా గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

(కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే, కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి, అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని ప్రతిపక్షనేతలు సభాపతి పోడియం వద్దకు చేరి సభకు అంతరాయం కలిగించారు)

శ్రీ ముదినూరి ప్రసాదరాజు (SRI MUDINURI PRASADA RAJU)(నరసాపురం): అధ్యక్షా, మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టిందో మంత్రిగారు వివరంగా చెప్పడం జరిగింది, సంతోషం. భారతదేశంలో, 2020–21 సంవత్సరానికి గాను, మత్స్యరంగంలో అన్ని అంశాలలో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని భారత ప్రభుత్వం ప్రకటించినందుకు, మత్స్య దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వానికి ఆ పురస్కారాన్ని అందచేసినందుకు మంత్రిగారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

(అధికారపక్ష శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మత్స్య ఉత్పత్తిలో 30% వాటాతో భారతదేశంలోనే ముందుంది. మత్స్యకారులు, సముద్రంలో వేటకెళ్తూ, జీవనోపాధి సాగిస్తూ, అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న మాట వాస్తవం. గతంలో సరైన ప్రోత్సాహం లేక, జీవనాధారమైన మత్స్య వృత్తిని వదిలి, వలస కార్మికులుగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళిన పరిస్థితులు చూసాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చినటువంటి హామీల వల్ల, ఈ రోజున మత్స్యకారుల భరోసా కార్యక్రమాన్ని తీసుకురావడం, వేట నిషేధ సమయంలో రూ.4,000 ఉన్నటువంటి ఆర్థిక సహాయాన్ని, రూ.10,000లకు పెంచడం జరిగింది. ఈ రెండున్నర, మూడు సంవత్సరాల కాలంలో వారికి రూ.309 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిన విషయాన్ని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

ఉ.9.30

(వెల్ మరియు పోడియంలోనున్న టీడీపీ పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీ ముదినూరి ప్రసాదరాజు (SRI MUDINURI PRASADA RAJU)(కం): అదే రకంగా రూ.6ల నుంచి రూ.9లకు డీజిల్ సబ్సిడీ పెంచి మూడు సంవత్సరాల్లో రూ.92కోట్లు ఖర్చు పెట్టింది. అలాగే దురదృష్టవశాత్తూ చనిపోయిన మత్స్యకారులకు సుమారు 3కోట్ల 37లక్షల రూపాయలు గతంలో కంటే ఎక్స్ గ్రేషియా పెంచి ఇవ్వడం జరుగుతోంది. మత్స్యకారులకు ఈరోజు రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్‌ని అనౌన్స్ చేశారు. నా నర్సాపురం నియోజకవర్గం బియ్యపుతిప్పలో ఫిషింగ్ హార్బర్‌ని రూ.432కోట్లతో నిర్మిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలను మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మత్స్యకారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగ్గా ఖర్చు పెట్టక పోవడం వల్ల నిరుపయోగంగా ఉన్నాయి. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్తుల్లో, స్థానిక సంస్థల్లో ఖర్చు పెట్టాల్సిన నిధులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ నిధులు ఖర్చు పెట్టడానికి పర్మిషన్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే రకంగా ఎక్స్ గ్రేషియా విషయంలో జాప్యం లేకుండా మత్స్యకారులను ఆదుకోవాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న టీడీపీ పార్టీ సభ్యులు కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని నినాదాలు చేశారు)

శ్రీ దూలం నాగేశ్వర రావు (డి.ఎన్.ఆర్) (SRI DOOLAM NAGESWARA RAO) (DNR)(కైకలూరు): నమస్కారం అధ్యక్షా, చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసా పథకం ఇస్తున్నది. గత ప్రభుత్వంలో మత్స్యకారుల భరోసాకు రూ.4000 ఇస్తూ ఉంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.10,000 ఇస్తోంది. 97,619మంది మత్స్యకారులకు మత్స్యకార భరోసా పథకం కింద 2019-20, 2020-21, 2021-2022 మూడు సంవత్సరాలకు రూ.309కోట్లు చెల్లించారు. అలాగే సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు మంచి చేయాలనే ఆలోచనతో మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు వేట సమయంలో ఏవైనా ఇబ్బందులు వచ్చి చనిపోయిన బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలు వరకు పెంచారు. తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. అలాగే ఈ మూడు సంవత్సరాల్లో రూ.570కోట్లు ఖర్చు పెట్టి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నారు. ఆ హామీ ఎలా ఉంటుందంటే ఏ నాయకుడికైనా ప్రజల్లో విశ్వసనీయత ముఖ్యం. ఒక్కసారి హామీ ఇచ్చిన తరవాత ఎట్టి పరిస్థితుల్లోను నెరవేర్చాలని దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి గారు అనేవారు. అదే బాటలో ఇచ్చిన మాట కన్నా మిన్నగా మత్స్యకారులకు మన జగనన్న ప్రభుత్వం సహాయం అందిస్తోంది.

అలాగే సముద్ర తీర ప్రాంతం మత్స్యకారులతోపాటుగా మా కైకలూరు అలాగే కృష్ణా, వెస్ట్ గోదావరిలో ఉన్న కొల్లేరు ప్రాంతంలో ఉన్న మత్స్యకారులను మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోంది. 50సంవత్సరాలు వచ్చిన వేలాది మందికి పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్నారు. ఈరోజు మా ప్రశ్నలకు మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా సంతృప్తికరంగా ఉంది. మంత్రిగారిని మేము ఒక్కటే అడుగుతున్నాం. కృష్ణ, గోదావరి కొల్లేరు సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు కొన్ని సదుపాయాలు ఇచ్చేవారు. పూర్వం వేటకు వెళ్లేందుకు వాళ్లకు వెదురు, తీగ ఇచ్చేవారు. గత ప్రభుత్వంలో ఆ వెదురు, తీగ ఇవ్వ లేదు. మన ప్రభుత్వంలో వెదురు, తీగ ఇవ్వాలని మంత్రిగారికి

ప్రత్యేకంగా తెలియజేస్తున్నాను. అలాగే మత్స్యకారులకు భవిష్యత్తులో కూడా ఇప్పుడు చేసే దాని కంటే మిన్నగా ఇంకా ఏమి చేస్తారో కూడా తెలియపరచమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, మత్స్యకారులు బలహీన వర్గాలకు చెందినవారు. సముద్రంలో వేటకు వెళితే మరలా ఎప్పుడు వస్తారా అని వాళ్ల భార్య, పిల్లలు ఎదురు చూసే పరిస్థితి ఉంటుంది. సుదీర్ఘ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డిగారు మత్స్యకార సమస్యలు పూర్తిగా అధ్యయనం చేసిన తరవాత వేట నిషేధ సమయంలో గత ప్రభుత్వం రూ.4000 ఇవ్వగా, మా ప్రభుత్వం వచ్చిన తరవాత రూ.10,000 చేసింది. ఈరోజున మత్స్యకార జీవనోపాధి గురించి ఆలోచన చేసి ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయి. మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి కాక ముందు మత్స్యకారులు కొంతమంది వేటకు వెళ్లి బంగ్లాదేశ్, పాకిస్తాన్ తీరప్రాంతంలో కోస్టల్ ఏరియాల్లో చిక్కుకుపోయి, అక్కడ పట్టుబడ్డారు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఎంత మంది జాలర్లను విడిపించారు, ఎట్లా తీసుకువచ్చారు, ఏవిధంగా వారికి ఆర్థిక సహాయం చేసి ఇంటికి పంపించారో మీ ద్వారా మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం త్వరితగతిన జరిగితే మత్స్యకారులకు జీవన భృతి జరుగుతుంది. తప్పనిసరిగా ఇంకొక మెట్టు వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మీ ద్వారా తెలుపుతున్నాను. మత్స్యకారులు మాకు మా హక్కులు కావాలని అడిగితే గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు తన్ని, తరిమేసి జైలులో పెట్టిన పరిస్థితులు చూశాం.

(వెల్ మరియు పోడియంలోనున్న టీడీపీ పార్టీ సభ్యులు యాక్టులన్ని మార్చేసుకున్నారని అన్నారు)

నిజమే కదా, ఉన్న వాస్తవాలు చెబుతున్నాను. మత్స్యకారులను గుండెల్లో పెట్టుకొని చూస్తున్న ప్రభుత్వం ఈనాటి ప్రభుత్వమని తెలుపుతున్నాను. నేను చెప్పిన దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న టీడీపీ సభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ సర్ అని అన్నారు)

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO)(పాయకరావుపేట): అధ్యక్షా, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా పేరు సిగ్నేటరీస్‌లో లేకపోయినా మా మత్స్యకారుల గురించి చెప్పే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మా పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 35వేల మంది మత్స్యకారులు ఉన్నారు. ముఖ్యంగా మన ప్రభుత్వం వచ్చిన తరవాత మన ముఖ్యమంత్రిగారు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఏ ముఖ్యమంత్రీ చేయలేదు. నేను ఒక్కటే చెబుతున్నాను. మాజీ ముఖ్యమంత్రిగారు మత్స్యకారులనుద్దేశించి మీ తోలు తీస్తా, మా దగ్గరికి రావడానికి మీకు ధైర్యం ఎవరు ఇచ్చారనే మాట మత్స్యకారుల గుండెల్లో ఈరోజుకీ మెదులుతూనే ఉంది. మత్స్యకారులకు

సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అనేక సదుపాయాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వమని నేను చాలా గర్వంగా చెబుతున్నాను.

ఉ.9.40

(అప్పటికే పోడియంను ప్రతిపక్షసభ్యులు చుట్టిముట్టారు)

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABU RAO): గౌరవ ముఖ్యమంత్రి గారు సుమారుగా 8 ఫిషింగ్ హార్బర్‌లు అనౌన్స్ చేశారు. మా పాయకరావుపేట నియోజకవర్గంలో కనీసం మినీ హార్బర్ లేదా జెట్టీ అయినా శాంక్షన్ చేసినట్లైతే మా నియోజకవర్గ మత్స్యకారులు సముద్రవేటకు వెళ్లి వారి జీవనోపాధి సాగించుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రొయ్య పిల్లల పెంపక కేంద్రం ప్రారంభించడం జరిగింది. కానీ ఆ కేంద్రం పురోగతి బాగలేదు. గౌరవ మంత్రిగారు ఆ కేంద్రాన్ని సమీక్ష చేసి ఆ పెంపక కేంద్రాన్ని వేగవంతం చేసినట్లైతే మా మత్స్యకారులకు జీవనోపాధి కలుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. మత్స్యకారుల మహిళల కోసం మన ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టాలని ఈ సభ ద్వారా మనవి చేస్తూ, చక్కటి అవకాశాన్ని కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(అప్పటికే పోడియంవద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ సార్ అని అన్నారు)

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు(SRI VELAGAPALLI VARAPRASAD RAO) (గూడూరు): నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గూడూరు నియోజకవర్గం తీరప్రాంతంలో ఎక్కువమంది మత్స్యకారులు ఉంటున్నారు. అటవీ ఆంక్షల వలన అక్కడ ఉన్న మత్స్యకార గ్రామాలన్నీ కూడా ఇబ్బందులు పడుతున్నాయి. దాదాపు 100 సంవత్సరాలుగా అటవీ ఆంక్షల వలన ఆ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కూడా లేవు. నవాబుపేట దగ్గర నుంచి మణిపాలెం వరకు ఆ గ్రామాలలో రోడ్లు వెయ్యడానికి చాలా ఇబ్బందిగా ఉంది. అలాగే బురదగాలి కొత్తపాలెం వంటి గ్రామాలలో రోడ్లు వెయ్యడానికి ఇబ్బందులున్నాయి. మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమిటంటే ఇవన్నీ కేంద్రప్రభుత్వంతో ముడిపడిన కారణంగా, చాలా గ్రామాలు వైల్డ్ లైఫ్ యాక్ట్‌తో ముడిపడినవి కనుక అవి పెద్దయెత్తున తీసుకోవాలి అటవీ ఆంక్షల వలన ఆ గ్రామాల్లో విద్య, అభివృద్ధి లేకుండా ఆరోగ్యానికి కూడా దూరమైపోతున్నారు కనుక దానిపై ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను. అదే విధంగా పులికాట్ సరస్సులో చాలాచోట్ల మన్ను పేరుకుపోయి ముఖద్వారాలు పూడుకుపోవడం వలన సముద్రం నీళ్లు వెనక్కి రాకపోవడం, నదుల నీళ్లు సముద్రంలోకి వెళ్లకపోవడం వలన అక్కడ చేపలు తక్కువ అయిపోయాయి. రొయ్యలు ఉండటం లేదు. జీవనోపాధికి చాలా ఇబ్బందిగా ఉంది కనుక చాలాసార్లు మేము ప్రయత్నించడం జరిగింది. ఇది కూడా కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి ఉంది. ఆ కార్యక్రమానికి దాదాపు రూ.40కోట్లు ఖర్చు అవుతుంది. మనం ఈ కార్యక్రమం

చేపడితే కేంద్ర ప్రభుత్వం సహాయం చెయ్యడానికి అవకాశాలు ఉన్నాయి కనుక మంత్రివర్యులను మీ ద్వారా మరొక్కసారి కోరేది ఏమిటంటే మాకు నవాబుపేట దగ్గర, తూముల దగ్గర ఆ ముఖద్వారాలు ఓపెన్ చేసి మత్స్యకారులకు జీవనోపాధి కల్పించవలసిందిగా కోరుకుంటున్నాను. అలాగే వర్షాలు వచ్చినపుడు, తుపాన్లు వచ్చినపుడు సైక్లోన్ షెల్టర్స్ అవసరం. ఎప్పుడో కట్టిన సైక్లోన్ షెల్టర్స్ రిపేర్ చెయ్యాలని, కొన్ని కొత్త సైక్లోన్ షెల్టర్స్ మంజూరు చెయ్యాలని వాటికి నిధులను కేంద్రప్రభుత్వం ద్వారా తీసుకురావాలని కోరుకుంటున్నాను. చివరికి తమిళనాడు నుంచి పెద్దయెత్తున మత్స్యకారులు మన ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోకి స్పీడ్‌బోట్లతో వచ్చి ఫిషింగ్ చేస్తున్నారు. మన మత్స్యకారులు మన ప్రాంతంలో ఫిషింగ్ చెయ్యలేకపోతున్నారు కనుక తమిళనాడు ప్రభుత్వంతో ఒకసారి చర్చలు చేపట్టి వారి బోట్లు మన ప్రాంతంలోకి రాకుండా చూసుకోవాలి. వాటిని మానిటర్ చేయడానికి మనకు రెండు స్పీడ్‌బోట్లు కావాలని నేను కోరడం జరిగింది. వీటిని చెయ్యడం వల్ల మనకి ఉన్న మత్స్యకారులకు సేవ చేసినట్లు అవుతుందని తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా మంచి ప్రశ్నలు ఈరోజు అడగడం జరిగింది. మత్స్యకారుల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చేపడుతున్న చర్యలన్నింటినీ కూడా మీ ద్వారా ప్రజలకు తెలియజేయగలిగే ఒక గొప్ప అవకాశం నాకు కలిగింది. కాకాని గోవర్ధన్ రెడ్డి గారు సముద్రంలో ప్రమాదవశాత్తు మరణించే మత్స్యకారులకి సంబంధించి ఎక్స్‌గ్రేషియా వివరాలు అడిగారు. ఇప్పటివరకు 119 క్లెయిమ్స్ మనకు రావడం జరిగింది. 64 Claims were resolved till now and 55 claims were yet to be resolved. వాళ్లందరికీ కూడా రూ.10లక్షల చొప్పున అతి త్వరలో ఇవ్వడం జరుగుతుంది. వారు హౌసింగ్‌కు సంబంధించిన వివరాలు అడిగారు. బ్లూ రివల్యూషన్ స్కీమ్‌లో ఫిషర్‌మెన్ కోసం ప్రత్యేకమైన ఇన్సెంటివ్ ఇచ్చే పరిస్థితి గతంలో ఉండేది. PMMSYలో హౌసింగ్ స్కీమ్‌ను ఎబాలిష్ చేశారు. బ్లూ రివల్యూషన్‌కు సంబంధించిన ఫండ్స్‌ను 2019-20 సంవత్సరానికి మొత్తం 1500 ఇళ్లను మంజూరు చేశాం. దానిలో 1119 జనరల్ లేదా బీసీలకు ఇచ్చాం. 252 ఎస్సీ ఫిషర్‌మెన్‌కు, 129 ఎస్టీ ఫిషర్‌మెన్‌కు ఇచ్చాం. దీనికోసం 2019-20లో రూ.5.56కోట్లు, 2020-21లో రూ.4.65కోట్లు రిలీజ్ చేశాం. 2021-22లో రూ.90లక్షలు ప్రాసెసింగ్‌లో ఉంది. మరొక ప్రధానమైన ఇష్యూ PMMSY scheme కింద ఇప్పటివరకు ఇచ్చిన వారి వివరాలు గురించి గోవర్ధన్ రెడ్డి గారు అడిగారు. అది చాలా ముఖ్యమైన ప్రశ్న. 2020-21 సంవత్సరంలో మనం రూ.60.94కోట్లు ఖర్చు పెట్టాం. (బెల్)

అధ్యక్షా, మీరు కొంచెం సమయం ఇవ్వాలి. గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రూ.60.94కోట్లకు గాను ఒక fresh water hatcheries 2 ఇచ్చాం. దాని కోసం రూ.12.50లక్షలు ఇచ్చాం. Net placed brackish water hatcheries 4

ఇచ్చాం. దానికోసం రూ.50లక్షలు మంజూరు చేశాం. brackish water bio-flock ponds 30 మంజూరు చేశాం. దీని కోసం రూ.1.35కోట్లు మంజూరు చెయ్యడం జరిగింది. Fresh water bio-flock ponds 17 మంజూరు చేశాం. దీని కోసం రూ.57.40లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది. In reservoirs fingerlings stocking చెయ్యడం కోసం సుమారుగా 1314యూనిట్లు మంజూరు చేశాం. 2020-21లో రూ.9.62కోట్లు దానికోసం ఖర్చు చెయ్యడం జరిగింది. Recirculation Aquaculture systems 4 మంజూరు చేశాం. దీనికోసం 2020-21లో రూ.50లక్షలు ఖర్చు చెయ్యడం జరిగింది. Open sea culture cages-సుమారుగా 500 యూనిట్లు మంజూరు చేశాం. ఇప్పటివరకు రూ.5.65కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. అలాగే రిజర్వాయర్లలో కేజెస్ ఇన్స్టాల్ చెయ్యడం కోసం 200 యూనిట్లు మంజూరు చేస్తే దీనికోసం రూ.1.40కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. Motor cycles with ice boxes 500 యూనిట్లు మంజూరు చేస్తే దీనికోసం రూ.90లక్షలు ఇప్పటివరకు రిలీజ్ చెయ్యడం జరిగింది.

(అప్పటికే పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు కల్తీసారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని నినాదాలు చేయసాగారు)

Insulated vehicles-50 మంజూరు చేశాం దీనికోసం రూ.2.32కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. Deep sea fishing vessels-20 మంజూరు చేశాం. దీనికోసం రూ. 5కోట్ల 4వేల రూపాయలు ఇప్పటివరకు రిలీజ్ చెయ్యడం జరిగింది. Mechanised fishing boats లో 300 bio toilets కోసం రూ.30లక్షలు రిలీజ్ చెయ్యడం జరిగింది. Diseased diagnostic laboratories-2 కోసం రూ.30లక్షలు, రూ.12.50లక్షలు మంజూరు చేశాం. Quality testing mobile units-8 కోసం రూ.66లక్షలు.

ఉ.9.50

అలాగే, 8 క్వాలిటీ టెస్టింగ్ మొబైల్ యూనిట్ల కోసం రూ.66లక్షలు, 450 యూనిట్ల బోట్లు మరియు నెట్లను మంజూరుచేస్తే ఇప్పటివరకూ వాటికోసం రూ.4.75కోట్లు రిలీజ్ చేశాము. 25 రిటైల్ మార్కెట్ల కోసం రూ.6కోట్లు, 25 ఫిష్ వ్యాల్యూ యాడెడ్ ఎంటర్ప్రైజెస్ యూనిట్ల కోసం రూ.3కోట్లు, 125 లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్ల కోసం రూ.6కోట్లు, 250 fish kiosks కోసం రూ.6కోట్లు, 250 three wheelers with ice boxes రూ.1.80కోట్లు, ఇ-ట్రేడింగ్ ప్లాట్ఫాం కోసం రూ.20లక్షలను ఇప్పటివరకూ మంజూరు చేశాము. ఇవి మాత్రమే కాకుండా, tilapia route bank కోసం రూ.2.50కోట్లు మంజూరు చేశాము. మల్టీపర్పస్ సర్వీసుల కోసం 350 మంది సాగర్ మిత్రలను ఇప్పటివరకూ నియమించి 2020-21 సంవత్సరంలో రూ.1.57కోట్లు రిలీజ్ చేశాము. On par with BCs and General, ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల కోసం కూడా 2020-21 సంవత్సరంలో రూ.15.17కోట్లు మంజూరు చేశాము. Seaweed Culture కోసం రూ.27లక్షలు, కమ్యూనికేషన్

అండ్ ట్రాకింగ్ డివైసెస్ కోసం 2020–21 సంవత్సరంలో రూ4.80కోట్లు మంజూరు చేశాము. మొత్తం రూ.20.53కోట్లు పి.ఎమ్.ఎమ్.ఎస్.వై. క్రింద 2020–21 సంవత్సరంలో ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి గారు హార్బర్లు మరియు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల కోసం అడిగారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఒక హార్బర్ విశాఖపట్నంలో, మరొక హార్బర్ కాకినాడలో అంటే కేవలం రెండే రెండు ఫంక్షనల్ హార్బర్లు మన రాష్ట్రంలో ఉన్నాయి. సుదీర్ఘ తీర ప్రాంతమున్న మన ఆంధ్రప్రదేశ్‌లో కేవలం రెండు హార్బర్లు మాత్రమే ఉన్నాయంటే ఇది చాలా ఆశ్చర్యకరం. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన సమయంలో మత్స్యకారులంతా జగన్మోహన్ రెడ్డి గారిని కలిసి వారు ఎదుర్కొంటున్న కష్టాల గురించి చెప్పినపుడు ప్రతి జిల్లాకు ఒక హార్బర్‌ను మనం నిర్మించబోతున్నామని ఆనాడే ఆయన చెప్పడం జరిగింది. మనం ప్రతిరోజు వార్తాపత్రికల్లో కూడా చూస్తూ ఉంటాము. ఇంతకుముందే గౌరవ సభ్యులు జోగి రమేష్ గారు మాట్లాడుతూ, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ దేశాల్లో మత్స్యకారులు చిక్కుకున్న విషయాన్ని గుర్తుచేశారు. 2018లో పాకిస్తాన్ కోస్ట్‌గార్డులు 20 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను పట్టుకోవడం జరిగింది. వారిలో 15 మంది మత్స్యకారులు శ్రీకాకుళం జిల్లాకు, ఐదుగురు మత్స్యకారులు విజయనగరం జిల్లాకు చెందినవారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తేది.06.01.2020నాడు కేంద్రప్రభుత్వ సహకారంతో వారందరినీ రిలీజ్ చేయించి ప్రతి ఒక్కరికీ రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం జరిగింది. 2019, అక్టోబరు నెలలో 8 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డులు పట్టుకుంటే వారిని కూడా మనం విజయవంతంగా రిలీజ్ చేయించడం జరిగింది. వీరంతా ఇతర దేశాల వారికి పట్టుబడడానికి ప్రధానమైన కారణం మన రాష్ట్రంలో హార్బర్లు లేకపోవడం అని చెప్పవచ్చు. మత్స్యకారులంతా వలసలు వెళ్లిపోయే పరిస్థితుల నుంచి బయటకు రావాలని ప్రతి జిల్లాలో ఒక హార్బర్‌ను మన ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఇప్పటికే నాలుగు హార్బర్లు టెండర్ల ప్రక్రియను పూర్తిచేసుకుని నిర్మాణ దశలో ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో జువ్వలదిన్నె వద్ద, గుంటూరు జిల్లాలో నిజాంపట్నం వద్ద, కృష్ణా జిల్లాలో మచిలీపట్నం వద్ద, తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పాడ వద్ద హార్బర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇవి మాత్రమే కాకుండా శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం వద్ద, విశాఖపట్నం జిల్లా పూడిమడక వద్ద, ప్రకాశం జిల్లా కొత్తపట్నం మరియు వాడరేవు వద్ద, పశ్చిమ గోదావరి జిల్లా బియ్యపు తిప్ప వద్ద అదనంగా ఐదు హార్బర్లను మన ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ హార్బర్ల నిర్మాణం కోసం సుమారు రూ.3177కోట్లు ఖర్చు చేస్తున్నాము. శ్రీకాకుళం జిల్లా మంచినీళ్ల పేట వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం జరుగుతోంది. విజయనగరం జిల్లా చింతపల్లి, విశాఖపట్నం భీమిలి, నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం వద్ద ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రసాదరాజు గారు జిల్లా పరిషత్ నిధుల గురించి చెప్పారు. రూ.8కోట్లకు పైగా ఉన్న జిల్లా పరిషత్ నిధులను ఉపయోగించుకోవడం కోసం జిల్లా పరిషత్ సి.ఇ.ఒ. గారు మాకు ఒక లెటర్‌ను సమర్పించగా, ఆ దిశగా తగిన చర్యలను మేము తీసుకుంటున్నాము.

అధ్యక్షా, కొల్లేరులో ఉన్న మత్స్యకారుల కోసం వెదురులు, తీగ ఇవ్వాలని గౌరవ సభ్యులు దూలం నాగేశ్వర రావు గారు కోరారు. పి.ఎమ్.ఎమ్.ఎస్.వై. క్రింద చిన్న చిన్న బోట్లను ఇవ్వడం కోసం ప్రతిపాదనలు తయారుచేయడం జరిగింది. సీనియర్ సభ్యులు గొల్ల బాబూరావు గారు రొయ్యల హేచరీలకు సంబంధించి ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ నిర్మాణం కోసం RGCA and MPEDA సహకారంతో రూ.36కోట్లు implementing ఏజెన్సీగా ఉన్న WAPCOS సంస్థకు ఇచ్చాము. ప్రస్తుతం దాని కోసం టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. ధన్యవాదాలు అధ్యక్షా.

("కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి" అంటూ పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: Question No.1610, Sri P.G.V.R.Naidu, Sri Ramakrishna Babu Velagapudi.

విశాఖపట్టణంలో భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థ పనులు

ప్రశ్న నెం. 1610 (53)

సర్వశ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు, రామకృష్ణబాబు వెలగపూడి, ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన పురపాలక, పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) విశాఖపట్నం నగర పరిధిలో ఎన్ని కిలోమీటర్ల మేరకు భూగర్భ డ్రైనేజి (యు.జి.డి.) పనులను పూర్తి చేయడం జరిగింది, ఇంకా ఎన్ని కిలోమీటర్ల మేరకు పనులను పూర్తి చేయవలసి ఉంది;

ఆ) మొత్తం పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడం జరుగుతుంది?

గౌరవనీయులైన పురపాలక, పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) గారి సమాధానం:

అ) గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జి.వి.ఎస్.సి.సి.ఎల్) క్రింద ప్యాకేజి–1లో (పెందుర్తి ప్రాంతం) 226 కిలోమీటర్లకు గాను 139.2 కిలోమీటర్ల మురుగు నీటి నెట్‌వర్క్ పూర్తయింది. ఇంకా 86.8 కిలోమీటర్ల మేరకు పూర్తి చేయాల్సి ఉంది.

ప్యాకేజి–2లో (గాజువాక మరియు మల్కాపురం ప్రాంతాలు) 429 కిలోమీటర్లకు గాను 129.5 కిలోమీటర్ల మురుగునీటి నెట్‌వర్క్ పూర్తయింది. ఇంకా 229.5 కిలోమీటర్ల మేరకు పూర్తిచేయాల్సి ఉంది.

జాలరిపేటలో 11 కిలోమీటర్లకు గాను 9.68 కిలోమీటర్ల మురుగునీటి నెట్‌వర్క్ పూర్తయింది. ఇంకా 1.32 కిలోమీటర్లు పూర్తికావాల్సి ఉంది.

ఆ) పెందుర్తి గాజువాక మరియు మల్కాపురం ప్రాంతాలలో మురుగునీటి నెట్‌వర్క్‌ను 2023 అక్టోబర్ నాటికి పూర్తి చేయడమవుతుంది.

2022 జూన్ నాటికి జాలరిపాట ప్రాంతంలో మురుగునీటి నెట్‌వర్క్ పూర్తవుతుంది.

*****

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): పి.జి.వి.ఆర్.నాయుడు గారూ, రామకృష్ణ బాబు వెలగపూడి....

(ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్ద ఉన్నారు)

Now Question No. 1490, Input subsidy to farmers. Minister for Agriculture....

(ఆ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి సభలో అందుబాటులో లేరు.)

Now Question No.1487, Minimum Time Scale to MPEOs. Minister for Agriculture....

(ఆ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి సభలో అందుబాటులో లేరు.)

వైఎస్సార్ సంపూర్ణ పోషణ

ప్రశ్న నెం.1500 (56)

శ్రీమతి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, శ్రీమతి రెడ్డి శాంతి, శ్రీమతి దాసరి సుధ, శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి, ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని గర్భిణీలు మరియు పాలిచ్చే మహిళల ప్రయోజనాల కోసం "వైఎస్సార్ సంపూర్ణ పోషణ" పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందా;

ఆ) అయితే, ఈ పథకం క్రింద ప్రయోజనం పొందిన గర్భిణీలు, పాలిచ్చే మహిళలు మరియు పిల్లల వివరాలు ఏమిటి;

ఇ) ఇప్పటివరకూ ఎంత మొత్తం ఖర్చు చేయడమయింది?

గౌరవనీయులైన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి తానేటి వనిత) గారి సమాధానం:

అ) అవునండీ.

ఆ) 5,28,000 మంది గర్భిణీలు మరియు పాలిచ్చే మహిళలు, 26,28,385 మంది పిల్లలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా లబ్ధి పొందారు. 72వేల మంది గర్భిణీలు మరియు పాలిచ్చే మహిళలు, 2,76,615 మంది పిల్లలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా లబ్ధి పొందారు.

ఇ) 2019–20 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటివరకు అనుబంధ పౌష్టికాహారం/వైఎస్సార్ సంపూర్ణ పోషణ మరియు పోషణ ప్లస్ పథకాలపై రూ.3939.36 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఉ.10.00

ఈరోజున వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ అనే కార్యక్రమాన్ని మన రాష్ట్రంలోని ఎనిమిది ఐటీడీఏల పరిధిలో, 77 గిరిజన షెడ్యూల్డ్ మరియు సబ్‌ప్లాన్ మండలాల్లో 52 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో, 8,320 అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అమలుచేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్న 2,76,615 మంది చిన్నారులు ఉన్నారు. 72,200 మంది గర్భిణీలు మరియు బాలింతలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. అలాగే వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 26,28,385 మంది చిన్నారులు లబ్ధిపొందుతున్నారు. 5,28,000 మంది గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు లబ్ధిపొందుతున్నారు. మొత్తం రెండు పథకాల ద్వారా 35.06 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఈ పథకం కోసం 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ. 3,939.00 కోట్లు.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ వెలగపూడి రామకృష్ణబాబు; అనగాని సత్యప్రసాద్; మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు); ఏలూరి సాంబశివరావు; అశోక్ బెందాళం; వి.జోగేశ్వరరావు; గద్దె రామ్మోహన్; శ్రీమతి ఆదిరెడ్డి భవాని; నిమ్మకాయల చినరాజప్ప; గొట్టిపాటి రవికుమార్ పోడియం వద్ద నిల్చుని ''కల్తీ సారా మరణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలి; సారా సీఎమ్ డౌన్ డౌన్ - కల్తీ సీఎమ్ డౌన్ డౌన్" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. లేదంటే మార్షల్స్‌ను పిలవాల్సి వస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు పోడియం వద్ద నిల్చుని ''నిరసన ఏ విధంగా తెలియజేస్తే మీరు కనికరిస్తారు, సార్; కల్తీ సార్ త్రాగడం ద్వారా చాలా మంది ప్రాణాలు పోతున్నాయ్, సార్'' అంటూ గౌరవ సభాపతి గారిని ప్రశ్నిస్తూ మాట్లాడారు)

Call Marshals, please......

(సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ పోడియం వద్ద నిల్చుని ''బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు కల్తీ సారా వల్ల చనిపోతున్నారు, అర్థం చేసుకోండి, సార్'' అన్నారు)

(''సార్, ఏ రకంగా మీకు నిరసన తెలియజేయాలి'' అంటూ సభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు అన్నారు)

MR.SPEAKER: Single supplementary...... భాగ్యలక్ష్మీ గారూ....

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మీద మేమడిగిన ప్రశ్నలకు చాలా క్లుప్తంగా సమాధానం ఇచ్చినందుకు గౌరవ మంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు పోడియం వల్ల నిల్చుని ''జే బ్రాండ్ మరణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలి'' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అదే విధంగా ఈరోజు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా అంగన్‌వాడి కేంద్రాల్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలతో పాటు చిన్నారులకు మంచి ఆహారం, బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉంటుంది. అది వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం క్రింద ప్రతి గర్భిణీ మరియు బాలింతకు నెలకు రూ.800/- ల చొప్పున ఇవ్వడంతో పాటు డ్రై రేషన్ కిట్‌ను ప్రభుత్వం అందిస్తుంది. డ్రై రేషన్ కిట్‌లో న్యూట్రిషనల్ ఫుడ్ ఉంటుంది. అదే విధంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా ముఖ్యంగా గిరిజన ప్రాంతానికి సంబంధించి లబ్ధి చేకూరుతుంది. ముఖ్యంగా గిరిజన మహిళలు చాలా వరకు రక్తహీనతతో బాధపడుతుంటారు. రక్తహీనతతో ఉండి గర్భం దాల్చి పిల్లలను కన్నప్పుడు, బలహీనంగా ఉన్న పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయడం కోసం double the nutrition ను అదనంగా కలిపి వైఎస్సార్ సంపూర్ణ ప్లస్ పథకం క్రింద ప్రతి గర్భిణీ స్త్రీ మరియు బాలింతకు నెలకు రూ.1,100/- లను ప్రభుత్వం అందించడమనేది చాలా చాలా హర్షించదగ్గ విషయం.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ప్లీజ్, మీరు వెనక్కు వెళ్లాలి. ప్లీజ్.... మీరు సవ్యంగా ఉంటే, మీతో నేను సభ నడుపుతాను. దయచేసి మీరు మీ స్థానాల దగ్గరకు వెళ్లండి.

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI): అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో మహిళా, శిశు సంక్షేమ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలో ఉన్న చిన్న చిన్న hamlet villages లో అంగన్‌వాడి కేంద్రాలు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు దాదాపుగా ఒకటి నుండి రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లడంతో పాటు అక్కడున్న వాగులు, వంకలు దాటుకుని అంగన్‌వాడి సెంటర్లకు వెళ్లాల్సిన పరిస్థితిని వారి ఆ హయాంలో మనం చూశాం. ఈనాటికి కూడా కొన్ని ప్రాంతాల్లో అదే పరిస్థితి కనబడుతోంది. మినీ అంగన్‌వాడి సెంటర్లను గిరిజన ప్రాంతాల్లో అత్యధికంగా ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆ విషయంపై దృష్టి సారించవలసిందిగా గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. దశలవారీగానైనా అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటుచేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా చాలా ప్రాంతాల్లో సరైన రవాణా సౌకర్యం లేనందున చాలా గ్రామాలకు కనెక్టివిటీ లేదు. కనెక్టివిటీ లేనందున అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు మెయిన్ సెంటర్‌లో ఉంటూ అక్కడ నుంచి head load ఉన్న సెంటర్‌కు తీసుకువెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రతి చిన్నారికి మన ప్రభుత్వం 0.50 పైసల చొప్పున కేటాయిస్తోంది కాబట్టి గిరిజన ప్రాంతానికి సంబంధించి ఆ మొత్తాన్ని పెంచితే మరింత ప్రయోజనం చేకూరుతుందని మీద్వారా నేను గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయం ఒకటే ఉంది.

(ప్రతిపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

అంగన్‌వాడి సెంటర్లలో ప్రభుత్వం కేవలం పౌష్టికాహారం అందించడమేకాకుండా పిల్లల mental skills ను కూడా డెవెలప్ చేయాలి, **Protein phosphatase 1** (PP1) మరియు Protein phosphatase 2 (PP2) ను అందించాలి తద్వారా పిల్లల మానసిక, ఆరోగ్య ఎదుగుదలకు దోహదపడుతుందని, ఫౌండేషన్ చాలా స్ట్రాంగ్‌గా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రైమరీ సెక్షన్‌ను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్చడం జరిగింది. అందుకు గాను గిరిజన ప్రాంత ప్రజల తరఫున ఎమ్మెల్యేలమంతా హర్షం వ్యక్తం చేస్తున్నాం.

అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు గతంలో జరిగిన రిక్రూట్‌మెంట్ ప్రకారంగా నియమింపబడ్డారు. ఆనాడు నియామకాల్లో మొదటి ప్రాధాన్యతను వితంతువులకు ప్రభుత్వం ఇచ్చినమాట వాస్తవమే. కానీ, లిటరసీ రేటు చాలా తక్కువగా ఉండటం వల్ల PP-I and PP-IIలో టీచర్లు, ఆయాలు సరైన విధంగా అంగన్‌వాడీ సెంటర్స్‌కు వచ్చేవాళ్లను ఎడ్యుకేట్ చేయలేకపోతున్నారు. ఆ విషయంలో ప్రభుత్వం టీచర్లు, ఆయాలకు PP-I మరియు PP-II కు సంబంధించి ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం చాలా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ

మంత్రి గారికి తెలియజేస్తున్నాను. నేను ప్రస్తావించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీద్వారా మరొకసారి గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. థ్యాంక్యూ.

(మార్షల్స్ వచ్చి ప్రతిపక్ష సభ్యులను వారి వారి స్థానాలకు తీసుకువెళ్లారు. ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): అధ్యక్షా, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మరియు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలకు సంబంధించి క్లుప్తంగా సభ ద్వారా తెలియజేసినందుకు గౌరవ మంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చూడండి. మీరు రూల్స్‌ని వయోలేట్ చేస్తున్నారు. మీరు రూల్స్ చదువుకుని రావాలి. మీది కరెక్టు బిహేవియర్ కాదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఇది సరైన పద్ధతి కాదు. How long we will be in pandemonium like this? ప్రతి రోజూ మీకు ఇదే పనా? ఇంతకంటే మంచి పని మీకు లేదా?

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో కూడా వైఎస్సార్ సంపూర్ణ పోషణ మరియు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను ప్రభుత్వం అమలుచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మహిళగా, తల్లిగా నేను కూడా గర్వపడుతున్నాను.

గత ప్రభుత్వ హయాంలో ముఖ్యంగా 2014 నుండి 2019 సంవత్సరం వరకు పౌష్టికాహారం మరియు సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలు పూర్తిగా నిర్వీర్యం అయిన విషయం మనకు తెలిసిందే. గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యాన్ని గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కనీసం గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషక విలువల పెంపుపై కూడా గత పాలకులు దృష్టి సారించలేదు. మహిళాభ్యుదయం మరియు శిశు సంక్షేమాన్ని గత పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేశారు.

అధ్యక్షా, జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. అందులో భాగంగానే వైఎస్సార్ సంపూర్ణ పోషణ మరియు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. ఆయా కార్యక్రమాల ఫలాలు చక్కగా గిరిజన ప్రాంతాల్లో అందుతున్నాయి. అయితే పాతపట్నం నియోజకవర్గ పరిధిలో పది, పన్నెండు ఇళ్లు మారుమూల గిరిజన ప్రాంతాల్లో, కొండల మీద విసిరేసినట్టుగా పూరిళ్లు నిర్మించబడి ఉంటాయి. గౌరవ మంత్రి గారికి మరియు ఆరోగ్య శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ ఉప ముఖ్యమంత్రివర్యుల వారికి మీద్వారా ఒక అంశాన్ని ప్రస్తావించదలిచాను. Feeder Ambulances సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. తద్వారా గిరిజన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు డ్రై

రేషన్ కిట్‌ను త్వరితగతిన అందించడం జరుగుతుంది. అదే విధంగా వాళ్లకు పౌష్టికాహారం అందించాలి, తద్వారా రోగ నిరోధక శక్తి పెంచేదిశగా గిరిజన మహిళల సంక్షేమం కోసం ప్రత్యేకంగా భవనాలను నిర్మించి అవగాహన కల్పించాలని కోరుతున్నాను. పౌష్టికాహారాన్ని మారుమూల గిరిజన ప్రాంత మహిళలకు అందించే విషయంలో ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని తద్వారా పాతపట్నం నియోజకవర్గ గిరిజన ప్రజానీకానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. మీరిచ్చిన అవకాశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మహిళల ఆరోగ్యం పట్ల గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు రక్తహీనతతో బాధపడకూడదు, వారంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి, తద్వారా మాతా, శిశు మరణాల సంఖ్యను తగ్గించాలనే ముఖ్యోద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కచేయకుండా మా డిపార్ట్‌మెంట్‌కు అంగన్‌వాడి సెంటర్స్ ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అదించడానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించారు.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి సభ్యులు ఆ చేష్టలన్నీ ఆపాలి. మనం గౌరవ శాసనసభ్యులం.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): అలాగే ప్రీ స్కూల్‌కు వెళ్లే పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు ఉండాలని, వారంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ మరియు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

ఉ.10.10

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి నినాదాలు చేస్తూ బల్లలు గట్టిగా చరుస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు. వారు పోడియం వద్దకు రాకుండా మార్షల్స్ అడ్డుగా నిలబడి ఉన్నారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): దయచేసి సభ్యులు ఆ చేష్టలన్నీ ఆపాలి. గౌరవ శాసనసభ ఇది. మనం గౌరవ శాసనసభ్యులం. మనం వీధి రౌడీలమేమీ కాదు. ఇది బజారు కాదు, ఇది శాసన సభ.

(అంతరాయం)

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): అధ్యక్షా, మహిళల ఆరోగ్యం గురించి ఒక మహిళగా నేను మాట్లాడుతుంటే (పతిపక్ష సభ్యులకు మహిళల పట్ల ఎంత కన్‌సర్న్ ఉందో అర్థమవుతోంది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు చేసింది ఏమీ లేదు. మహిళల ఆరోగ్యంపై (పభుత్వం తీసుకుంటున్న చర్యలపై మాట్లాడుతుంటే సభను ఈ విధంగా అడ్డుకోవడం చాలా బాధాకరం.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ప్లీజ్. ఈ శాసనసభలో మీరు గౌరవ శాసనసభ్యులు. మీరు కూడా గౌరవంగానే వ్యవహరించాలి.

((పధాన (పతిపక్ష సభ్యులు బల్లలు గట్టిగా కొడుతూ సభకు తీ(వ అంతరాయం కలిగించారు)

సత్య(పసాద్ గారూ it is not correct. దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి. మరీ సంస్కారం లేకుండా, మర్యాద లేకుండా వ్యవహరించవద్దు. మీరు శాసనసభను ఎక్కడకి తీసుకు వెళుతున్నారు? శాసనసభను ఏమి చేయాలనుకుంటున్నారు? (పతిపక్షం అంటే ఇట్లా గట్టిగా కేకలు వేయడమే అనుకుంటున్నారా? నిర్మాణాత్మకమైన (పతిపక్షంగా, గౌరవ(పదంగా, సంస్కారవంతంగా వ్యవహరించండి. What nonsense you are doing there? ఇది శాసనసభ. ఇది వీధి మార్కెట్ కాదు, మీరు వీధి రౌడీలు అంతకన్నా కాదు. మీరు శాసనసభ్యులు. ఏంటిది నాకర్థం కాదు? (పజలు ఎన్నుకొని మనల్ని పంపించింది ఇందుకోసమా?

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): అధ్యక్షా, గత (పభుత్వంలో వీళ్లు సంవత్సరానికి రూ.500 కోట్లు కూడా ఖర్చు పెట్టకుండా అరకొర నిధులు కేటాయించి మహిళల ఆరోగ్యం పట్ల అ(శద్ధ వహించారు. మా (పభుత్వంలో ఎవరైతే రక్తహీనతతో బాధపడుతున్నారో వాళ్లకు...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇవాళ ఎన్నో ముఖ్యమైన (పశ్నలున్నాయి. మత్స్యకారుల కోసం, రైతుల కోసం ఇన్ని కార్య(కమాల మీద ఈరోజు (పశ్నలుంటే మీరు చేస్తున్న (పయత్నం ఏమిటి? ఈరోజు ఈ శాసనసభలో ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులందర్నీ ఒకరోజు పూర్తిగా సస్పెండ్ చేస్తున్నాను.

"That Under Sub Rule (4) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members are suspended from the service of the House for today i.e. 21st March, 2022".

1) Sri Nimmakayala China Rajappa
2) Sri Velagapudi Ramakrishna Babu
3) Smt. Adireddy Bhavani
4) Sri Vegulla Jogeswara Rao
5) Sri Gadde Ramamohan Rao
6) Sri Mantena Ramaraju

7) Sri Gottipati Ravi Kumar (Bujji)
8) Sri Yeluri Sambasiva Rao
9) Sri Anagani Satya Prasad

దయచేసి బయటకు నడవండి. ప్లీజ్... ప్రతిరోజూ ప్రతిపక్ష సభ్యులకు అదే పని. సభ పట్ల గౌరవం లేదు. స్పీకర్ స్థానం పట్ల గౌరవం లేదు. ఏంటిది?

(తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ సభ నుంచి బయటకు వెళ్లారు)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, మీ ఓపికకు కూడా హద్దు ఉంటుందని గ్రహించకుండా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రతి రోజూ మిమ్మల్ని పరీక్షిస్తున్నారు. ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారంటే ఈ సభ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని రోజు రోజుకీ దిగజార్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గారు, ఆయన పార్టీ పని చేస్తోంది. ఆయన సభకు రానని ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలికి వెళ్లిపోయి ఏమి చేయాలో తెలియక బయటి నుంచి ఈ సభను కంట్రోల్ చేయాలని చూస్తున్నారు. దయచేసి దీనికి మీరు అనుమతించవద్దని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. ఎక్కడో కూర్చుని లేనిపోని అపోహలు, అపవాదులు, సత్యదూరమైన మాటలు సృష్టించి ఈ ప్రభుత్వం మీద, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మీద తప్పుడు ప్రచారం చేస్తూ బయట ఉద్యమాన్ని నడిపిస్తున్న కార్యక్రమం జరుగుతోంది. సభను రోజు రోజుకీ దిగజార్చేలా ప్రవర్తన చేసే విధంగా వాళ్ల సభ్యులను ప్రేరేపించడం చూస్తుంటే బహుశా ఈ రాష్ట్ర చరిత్రలో చంద్రబాబు నాయుడు గారంత దిగజారుడు రాజకీయాలు చేసిన మరొక ప్రతిపక్ష నాయకుడు ఎవరూ ఉండరనేది నమోదైంది. ఇప్పటి వరకూ మీ ఓపిక, మీ సహనం చూశాం. అధ్యక్షా, వాళ్లు కోరుకునేది కూడా ఏదో విధంగా సస్పెండ్ చేయించుకుని రేపు పేపర్లలో హెడ్‌లైన్స్‌లో ఉండాలనేది తప్ప ప్రజలకు ఏదన్నా మేలు చేసే కార్యక్రమం అడుగుదామనేది వాళ్ల ఆలోచన కాదు. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న వీళ్ల వైఖరి ఏ విధంగా ఉందనేది మీరు ఒకసారి సభలో రికార్డుల్లోకి తీసుకు వెళ్లడంతోబాటు ఇంతకు ముందు కూడా మీ దృష్టికి తీసుకువచ్చాం. ఎథిక్స్ గురించి వాళ్లు ప్రతిసారీ మేమే ఎథిక్స్‌ని పుట్టించామని తెలుగుదేశం పార్టీ వాళ్లు మాట్లాడుతుంటారు. అందుకే మరలా ఒకసారి రెవ్యూ చేసి ఇంకా స్ట్రాంగ్‌గా కొన్ని నిర్ణయాలు తీసుకోకపోతే సభలు నడవవు. కచ్చితంగా మీరు కొత్త రూల్ తీసుకు రావలసిన అవసరం ఉందనేది సజెస్ట్ చేస్తున్నాం.

MR.SPEAKER: What kind of stringent rules should be introduced in the House అనేది సజెస్ట్ చేయండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అవసరమైతే మీరు ఎథిక్స్ కమిటీని బలోపేతం చేసి ఒకసారి సలహాలు, సూచనలు తీసుకుని ప్రతిపక్ష సభ్యులని కంట్రోల్ చేయకపోతే సభలో ఈ విధంగానే ప్రవర్తించాలేమో, ఇదే సరైన పద్ధతేమో అన్నట్లుగా వీళ్లు ప్రవర్తిస్తారు. వాళ్లకు కావలసిన పత్రికలు, ఛానల్స్ ఇదే కరెక్టు అని చూపిస్తాయి. అందుకే ఈ సభ ఔన్నత్యాన్ని,

గౌరవాన్ని కాపాడటం కోసం మీరు రూల్స్‌ని ఒకసారి తరచి చూడాల్సిన అవసరం కనబడుతుందని మీదృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు(SRI VELLAMPALLI SRINIVASA RAO): అధ్యక్షా, తెలుగుదేశం నాయకులందరూ సారా గురించి, వైన్ గురించి మాట్లాడటం చూస్తున్నాం. చంద్రబాబు నాయుడు గారు గతంలో ఎంత దుర్మార్గంగా మాట్లాడారంటే కార్తీక మాసంలో అయ్యప్పస్వామి మాలలు వేస్తే సారా అమ్మకాలు తగ్గుతున్నాయని చెప్పిన వ్యక్తి. మీరు మాలలు వేసుకుని మాకు మద్యం ఆదాయం తగ్గిస్తున్నారని ఆరోజు ఆయన ఎంతో బాధపడ్డారు. అటువంటి వ్యక్తి ఈరోజు మద్యం గురించి మాట్లాడుతున్నారు. వారి పార్టీ సభ్యులు మాట్లాడుతున్నారు. వాళ్లు ఏదైతే ఇప్పుడు కొత్త బ్రాండ్లు చెబుతున్నారో యనమల రామకృష్ణుడు గారి వియ్యంకుడు కావచ్చు, ఎస్‌పిఎల్ నాయుడు కావచ్చు, ఆది కేశవులు నాయుడు కావచ్చు వీళ్లందరూ తెలుగుదేశం పార్టీ నాయకులు. వాళ్ల టైములోనే వీటన్నింటికీ అనుమతి ఇచ్చిన పరిస్థితి. అటువంటప్పుడు మద్యం గురించి తెలుగుదేశం పార్టీ మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇప్పుడే నారా లోకేశ్ గారు బయట నిరసనలు తెలియచేసి ముఖ్యమంత్రి గారి మీద అసత్య ప్రచారం చేస్తున్నారు. వీటన్నింటికీ కారణం, మద్యం ఏరులై పారడానికి కారణం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారు. ఎందుకంటే ఆరోజు గౌరవ నందమూరి తారకరామారావు గారు మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చి అమలు చేస్తుంటే, దానిని పూర్తిగా ఎత్తేసి మద్యాన్ని ఏరులై పారించిన వాళ్లు ఈరోజు మద్యం గురించి మాట్లాడుతున్నారంటే అది చాలా వింత విషయమని తెలియపరుస్తూ మరొక్కసారి ఇటువంటి డ్రామాలు చేయడానికి వారికి ఈ అసెంబ్లీలో అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యుల మీద చర్యలు తీసుకోవడానికి మనకు రూల్స్ ఉన్నాయి. స్పీకర్ గారికి గానీ, డిప్యూటీ స్పీకర్ గారికి గానీ విచక్షణాధికారాలు ఉన్నాయి. ఆ అధికారాలను ఉపయోగించాలని అనుకోవడం లేదు. సభను నడిపించాలని అనుకుంటున్నాము. ఈ సభ ద్వారా గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలకు ప్రభుత్వం ఎంత బాధ్యతగా వ్యవహరిస్తుంది, ఈ సమాధానాలు ప్రజలకు తెలియచేయవలసిన అవసరముంది. It shows the performance of the Government. కాబట్టి దాని కోసం నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈ సస్పెన్షన్ వచ్చినప్పుడే చేస్తాను. కానీ అది కాదు కదా? వాళ్లు మారతారని చూస్తున్నాను. ప్రజలకు ఈ విషయం తెలియాలని మనం అవకాశం ఇస్తున్నాం. ప్రజలు కూడా బయట గమనిస్తున్నారు. ప్రతిపక్షం అంటే ఇదా? ఎవరు చెప్పారు ఇది ప్రతిపక్షమని? అల్లరిమూకల లాగా బల్లలు చరచడమేమిటి, ఎంప్టీ బాటిల్స్‌తో టేబుల్స్ మీద చరచడమేమిటి? పుస్తకాలు చించడమేమిటి, పోడియం వద్దకు రావడమేమిటి? ఇష్టం వచ్చినట్లుగా కేకలు వేయడమేమిటి, గవర్నర్ గారి ప్రసంగానికి అడ్డు తగలడమేమిటి? 87 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి. ఈ రాష్ట్రంలో మొదటి సిటిజన్. ఆయన మాట్లాడుతుంటే అడ్డుకున్నారు. సభా నాయకుడు మాట్లాడుతుంటే కేకలు వేస్తారు. గౌరవ మంత్రులు మాట్లాడుతుంటే కేకలు వేస్తారు. ఇది గౌరవ సభ. It

is a sovereign House. ప్రజలు ఎన్నుకున్న సభ ఇది. ప్రతిపక్ష సభ్యులను కూడా ప్రజలే ఎన్నుకున్నారు. వాళ్లు ఇచ్చిన తీర్పుకి బాధ్యతగా వాళ్లు న్యాయం చేయాలి కదా? ఇవాళ ఎలాంటి మంచి ప్రశ్నలు ఉన్నాయి? గడచిన వారం రోజులుగా they are creating ruckus in the House. మంచి ప్రశ్నలన్నింటిలో వాళ్లు పార్టిసిపేట్ చేసే అవకాశాన్ని కోల్పోయారు. రెండవది ప్రజలకు సభ్యుల వ్యవహారం గురించి తెలియాలి. ఇదేమి వ్యవహారం? సభను ఎక్కడకు తీసుకు వెళ్లాలనుకుంటున్నారు? కచ్చితంగా మీరు కూడా మీ సలహాలు ఇవ్వండి. నేను చీఫ్‌విప్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్ గారిని కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ కచ్చితమైన, స్పష్టమైన కొన్ని నిర్ణయాలను మనం తీసుకోవలసిన అవసరముంది. మనం తేలికగా విడిచి పెట్టడం కూడా ఇది సరైన చర్య కాదు.

(మీరు రూలింగ్ ఇవ్వండి అని అధికార పక్ష సభ్యులన్నారు)

ఎన్ని రూలింగ్‌లు ఇస్తాము? రూలింగ్‌ని పాటించే వాళ్లకు రూలింగ్. రూలింగ్ అంటే ఏమిటో, రూల్స్ అంటే ఏమిటో, ఎథిక్స్ కమిటీ అంటే ఏమిటో వాటన్నింటినీ కూడా పక్కనబెట్టి, కాలరాసి మరీ అమర్యాదకరంగా సభలో వ్యవహరిస్తుంటే ఏమి చెయ్యమంటారు? ఎన్ని రూలింగ్స్ ఇస్తే ఏమిటి?

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): సార్, అందుకే ఎథిక్స్ కమిటీని బలోపేతం చేయండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రైట్. కచ్చితంగా మీరు ఇచ్చిన సలహాని ఈ చైర్ స్వీకరిస్తుంది. దీనిమీద స్పష్టమైన ఆదేశాలు ఎథిక్స్ కమిటీ చైర్మన్‌కి, ముఖ్యంగా సభ్యులందరికీ తగు ఆదేశాలివ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. మనం గౌరవ సభ్యులం. గౌరవంగా ఉండి ప్రజలు ఇచ్చిన తీర్పుకి న్యాయం చేయమని బాధ్యతగా వ్యవహరించమని వాళ్లను కోరుతున్నాను. సభలో ఉన్న సభ్యులందరినీ నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

ఉ.10.20

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మహిళలకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యంతోపాటు భవిష్యత్ తరాల మహిళలు కూడా ఆరోగ్యంగా ఉండగలరని ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుని వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ, వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ అనే పథకాల ద్వారా ఈ ప్రభుత్వం మహిళలకు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. ఈ విషయాలపై గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతుంటే రాష్ట్ర ప్రజలకు సమాచారం చేరకుండా గౌరవ ప్రతిపక్ష సభ్యులు కావాలని సభలో అల్లరి చేస్తున్నారు. మహిళల ఆరోగ్యానికి గత ప్రభుత్వం సంవత్సరానికి కనీసం రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. అరకొర నిధుల కేటాయింపులు చేశారు తప్ప ఎక్కడా గర్భిణీ, బాలింతలు, ప్రీ స్కూల్‌కు వెళ్లే పిల్లల ఆరోగ్యంపై

శ్రద్ధ చూపలేదు. వీరికి మహిళల పట్ల బాధ్యత ఉండకపోగా, ఒక మహిళగా తాను మాట్లాడుతున్న మాటలు కూడా ప్రజలకు చేరనీయకుండా కక్ష సాధింపుగా సభలో అల్లరి చేస్తున్నారు. మహిళలు తమకున్న పేదరికం, కుటుంబ భారం కారణంగా పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఆ పరిస్థితులు తెలుసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారు అటువంటి మహిళలందరికీ పేదరికం అడ్డు రాకూడదు, పౌష్టికాహారాన్ని తీసుకుని వారు ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని సంకల్పించి వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ, వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ అనే పథకాలు తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన మొదటి సంవత్సరం రూ.1,000కోట్లు, రెండవ సంవత్సరం రూ.1,500కోట్లు ప్రస్తుత సంవత్సరం రూ.1,400 కోట్లు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వం కేవలం రూ.500 కోట్లు మాత్రమే ఖర్చుచేసి అది కూడా ఎక్కడ అయితే రక్త హీనతతో బాధపడుతున్నారో ఆ మహిళలకు మాత్రమే ఖర్చు చేసేవారు. కాని ఈ ప్రభుత్వం రక్త హీనతతో బాధపడినా పడక పోయినా వారు ఎస్సీ, బీసీ, మైనారిటీ అని చూడకుండా ఎవరైతే గర్భం దాల్చారో అటువంటి వారందరికీ గర్భిణీ అని గుర్తించిన మొదటి నెల నుండి వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ కిట్ ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వం పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు నెలకు 16 రోజులు మాత్రమే గుడ్లు, పాలు ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం నెలలో 25 రోజుల పాటు గుడ్లు, పాలు ఇస్తోంది. మధ్యాహ్న సమయంలో అంగన్‌వాడీ సెంటర్‌లో వేడి, వేడి ఆహారాన్ని అందిస్తున్నాం. ఆరు నుండి మూడు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు బాలామృతం కిట్ కూడా ఇస్తున్నాము. వారి తల్లిదండ్రులు అంత శ్రద్ధ తీసుకుంటారో లేదో కాని ఈ ప్రభుత్వం పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలపై శ్రద్ధ తీసుకుంటుంది. పిల్లలు ఎత్తు, వయసుకు తగిన ఎత్తు, బరువు ఉన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకోగలుగుతారు. ఆ పిల్లలపై కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుంది. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పౌష్టికాహారాన్ని అందించే కేంద్రాలుగానే కాదు చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలని పి–1, పి–2 తరగతులను కూడా తీసుకు రావడం, టీచర్లకు ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కావల్సిన వసతులు, సౌకర్యాలను ప్రభుత్వం కల్పిచడం జరుగుతోంది. సుదూర ప్రాంతాలలోగల గృహ సముదాయాల్లోని పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించలేకపోతున్నట్లు గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కరోనా కారణంగా ఇంటింటికి రేషన్ ఇచ్చే కార్యక్రమాన్ని అంగన్ వాడీ కార్యకర్తల ద్వారా చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఎక్కడైనా లోపాలున్నట్లు గమనిస్తే ఆ లోపాలను కూడా సరిచేసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.1490 (54), రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ.

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రశ్న నం.1490 (54)

సభ్యులు శ్రీ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి, శ్రీ ఎస్.వెంకటె గౌడ, శ్రీమతి కె.వి.ఉషశ్రీ చరణ్, శ్రీ జోగి రమేశ్.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) 2019 నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే 2019 జూన్ నుండి లబ్ధిపొందిన రైతుల సంఖ్య మరియు ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి ?

ఇ) 2014-19 కాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ క్రమం తప్పకుండా విడుదల చేయడం జరిగిందా ?

ఈ) కానట్లయితే, దానికి గల కారణాలు మరియు 2014-19 నుండి విడుదల చేసిన మొత్తం ఎంత ?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానంః

అ) అవునండీ

ఆ) 2019 జూన్ నుండి 19,94,375 మంది నష్టపోయిన రైతులకు (వ్యవసాయ, ఉద్యానవనం, మరియు పట్టుపరిశ్రమ రంగాలు) రూ.1612.80 కోట్ల మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేయడం జరిగింది.

ఇ) లేదండి

ఈ) 2014-19 నుండి నష్టపోయిన 46,25,106 మంది రైతులకు (వ్యవసాయ మరియు ఉద్యానవన రైతులు) ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.4275.75 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడమైనది. కాగా, 2014-15 నుంచి 2018-19 మధ్య కాలంలో ప్రభుత్వం అనుమతులు ఇవ్వనందున నష్టపోయిన 24,79,985 మంది రైతులకు రూ.2558.07 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేయలేదు.

గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేను రైతు పక్షపాతినంటూ రైతులకు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్న లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. అందువలన రైతుకు సకాలంలో ఉపశమనం లభించి తిరిగి పెట్టుబడులు పెట్టుకునే అవకాశం దక్కుతుంది. దేశంలో ఎక్కడా రైతులను ఈ విధంగా ఆదుకోవడం లేదు. మేము రైతు బాంధవులం, రైతులకు చాలా చేశామంటూ తెలుగుదేశం పార్టీ గొప్పలు చెప్పుకుంది. 2014-15 & 2018-19 మధ్య కాలంలో 24,79,985 మంది రైతులు నష్టపోయారని ప్రభుత్వం నిర్ధారించి వారికి ఇవ్వ వలసిన రూ.2,558.07 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ

ఎగ్గొట్టింది. రైతులకు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీని కూడా అందించలేదు. ఇటువంటి వారు రైతాంగానికి సాయం చేశామంటూ నీతులు చెప్పి పత్రికల్లో పెద్దపెద్ద రాతలు రాయించుకుంటూ ఉంటారు.

ఉ.10.30

అధ్యక్షా, ఈ మధ్యన నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదనే ఒక పెద్ద కార్యక్రమాన్ని టేకప్ చేశారు. ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొచ్చేదేమంటే, 2015వ సంవత్సరం ఏప్రిల్‌లో, అదే విధంగా డిసెంబరు 4వ తేదీన ఆనాటి ప్రభుత్వం 33శాతం, అంతకంటే ఎక్కువ పంట నష్టపోతే మాత్రమే పరిహారం ఇవ్వాలని జీఓఎంఎస్ నంబరు 15 ఇచ్చింది. ఈ విషయాలు మరుగున పడే విధంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఏదో తగ్గించేసినట్లుగా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని, 2014–15 నుంచి 2018–19వరకు విడుదల చేయని ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలను మీ దృష్టికి, సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 2014–15లో 2,804మంది రైతులకు రూ.2.27కోట్లు వ్యవసాయ రంగానికి నిధులు విడుదల చేయలేదు. అదే విధంగా 20,529మంది రైతులకు ఉద్యాన రంగంలో రూ.24.83కోట్లు విడుదల చేయలేదు. 2015–16లో 3,63,487మంది వ్యవసాయ రంగంలో రైతులు నష్టపోయారని తెలిసి రూ.268కోట్లు ఇస్తామని చెప్పి విడుదల చేయలేదు.

అదే విధంగా 2018–19లో 20లక్షల మంది రైతులు నష్టపోయినట్లు అంచనా వేసి రూ.2,195కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అదే సంవత్సరం ఉద్యాన రంగంలో 43,635మంది రైతులకు రూ.42.66కోట్లు సబ్సిడీ ఇస్తామని చెప్పి అది కూడా ఎగ్గొట్టారు. ఎగ్గొట్టడంలో చంద్రబాబును మించినవారు ఎవ్వరూ లేరు. అన్నీ ఎగ్గొట్టి అబద్ధాలను ప్రచారం చేసుకుంటూ, తన జీవిత కాలం మొత్తం ఒక అబద్ధపు రాజకీయాలను నడుపుకుంటూ ఇవాళ చంద్రబాబునాయుడుగారు రాజకీయం చేస్తున్నారు.

అధ్యక్షా, సందర్భం వచ్చింది కాబట్టి ఒక్క నిమిషం సమయం తీసుకుని మీ అనుమతితో మాట్లాడుతున్నాను. బయట రెండు, మూడు రోజుల నుంచి తెలుగుదేశం పార్టీ ఉద్యమం చేస్తోంది. వాళ్లు నాసిరకం మద్యం బ్రాండుల గురించి చెబుతున్నారు. కానీ, ఆ నాసిరకం మద్యం బ్రాండులన్నీ ఎవరు తీసుకొచ్చారనేది ఇప్పుడు ఆరా తీస్తే మొత్తం అన్నీ చంద్రబాబునాయుడుగారు తీసుకొచ్చినట్టే కనపడుతోంది. అది ప్రెసిడెంటు మెడల్, గవర్నర్ మెడల్ అని ఇంకొకటి అని, అంత దుర్మార్గంగా తీసుకొచ్చి, ఈ ప్రభుత్వానికి అంటగట్టే కార్యక్రమం చేస్తున్నారు.

అట్లాగే ఇన్‌పుట్ సబ్సిడీని ఈ ప్రభుత్వం లక్ష్య పెట్టడం లేదనట్లుగా, ఇన్‌పుట్ సబ్సిడీని సకాలంలో ఇవ్వడం లేదన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. తీరా చూస్తే రూ.2,558కోట్లు రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీని ఎగ్గొట్టిన చరిత్ర చంద్రబాబునాయుడుగారిది. ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ఇన్‌పుట్ సబ్సిడీని ఇంతకుముందే నేను చెప్పినట్లుగా, సకాలంలో ఎప్పటికప్పుడు

ఇచ్చే కార్యక్రమాన్ని, ఒక పద్ధతి ప్రకారం, ఒక ఉద్యమ రీతిలో చేస్తున్నారనే విషయాన్ని మీకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రకాశ్ రెడ్డిగారూ సింగిల్ సప్లిమెంటరీ.

శ్రీ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి (SRI THOPUDURTHI PRAKASH REDDY) (రాప్తాడు) : ధన్యవాదాలు అధ్యక్షా. వ్యవసాయం పైన, రైతుల కడగండ్ల పైన చర్చ జరపాలి. ఆ చర్చలో పాలక, ప్రతిపక్షాలు పాల్గొనాలి. రైతులకు ఇంకా మేలు చేసే కార్యక్రమాలకు వీలైనన్ని సలహాలు ఇవ్వాలని మేము ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాము. గతంలో హెరిటేజ్ డెయిరీ గురించి, పాడి రైతుల గురించి మాట్లాడినప్పుడు చంద్రబాబునాయుడుగారు ఆ రోజు సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఆ మధ్య సున్నా వడ్డీ గురించి చర్చ జరుగుతుంది అనుకున్నప్పుడు ఆ రోజు కూడా గౌరవ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మళ్లీ మొన్న సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడేటప్పుడు కూడా అదే పరిస్థితి కనపడింది. ఈ రోజు వ్యవసాయానికి, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించిన ప్రశ్న అడుగుతున్నప్పుడు మళ్లీ ఇప్పుడు వాకౌట్ చేస్తున్నారు. అంటే, వ్యవసాయం దండగ అన్న వాళ్ల అభిప్రాయాన్ని ఈ రోజు చెప్పకనే చెబుతున్నారు. మనం గత రెండున్నర సంవత్సరాల్లో 19,94,000మంది రైతులకు దాదాపు రూ.1612కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించామని ఇందాక గౌరవ మంత్రివర్యులు కూడా చెప్పారు. అదే విధంగా 65,000మంది రైతులకు రూ.1282కోట్లు సున్నా వడ్డీని కూడా చెల్లించాము.

అధ్యక్షా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మనకు చుట్టుపక్కల ఉన్న కర్ణాటక, మనకంటే ఆర్థికంగా చాలా ముందున్న తమిళనాడు, ఆరు సార్లు ఒడిశాలో అధికారంలో ఉన్నవారు కావచ్చు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా గత 34నెలల్లో వ్యవసాయానికి రూ.60,000కోట్లు ఖర్చు చేశాము.

అదే విధంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విపత్తులు వచ్చి పంట నష్టపోతే, ఏ సీజన్‌లో అయితే పంట దెబ్బతింటుందో అదే సీజన్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన ఘనత ఒక్క వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఎలా సాధ్యపడుతుందని మనందరం గమనిస్తున్నాము. మన ప్రభుత్వంలో మాత్రమే ఎప్పటికప్పుడు పంట నష్ట గణాంకాలను తీసుకుని, అదే సీజన్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం ఎలా సాధ్యపడుతుందని గమనిస్తే, మన ముఖ్యమంత్రిగారు రైతు పక్షపాతి గనుకనే రైతు భరోసా కేంద్రాలను తీసుకొచ్చారు. ఈ రైతు భరోసా కేంద్రాల్లో ఇ-క్రాప్ బుకింగ్ ద్వారా ఏ రైతు ఏ పంటలు, ఎంత విస్తీర్ణంలో వేశారన్న గణాంకాలను ముందుగానే సేకరించి పెట్టుకోవడం వల్ల ఏవైనా విపత్తులు వచ్చినప్పుడు వాళ్లకు

నష్టం జరిగితే, ఆ గణాంకాలను మనసున్న మహారాజు జగన్మోహన్ రెడ్డిగారికి చేర్చడం వల్ల వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి సాధ్య పడుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, రైతు భరోసా పథకం ద్వారా దాదాపు 50లక్షల మంది రైతులకు ఇప్పటివరకూ దాదాపు రూ.20,000కోట్లు పంపిణీ చేశాము. అదే విధంగా గతంలో విత్తనాలు, ఎరువులు కొనలేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు డబ్బులు అప్పులు చేసేవారు. చాలీ చాలని పంటలతో, ఒకవేళ పంటలు పండినా కూడా అధిక వడ్డీలను ఆ రైతు చెల్లించలేని పరిస్థితి. గతంలో ఉన్న పరిస్థితి నుంచి ఇప్పుడు లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న రైతు సకాలంలో ఆ లక్ష రూపాయలను చెల్లిస్తే అతనికి ఆ వడ్డీని రీయింబర్స్ చేసే విధంగా సున్నా వడ్డీని అందజేస్తున్నాము.

అదే విధంగా రైతు భరోసా కేంద్రాల్లో, డా.వై.ఎస్సార్ అగ్రి ల్యాబ్స్‌లో పరీక్ష చేసిన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను నేరుగా అదే గ్రామంలో ఆ రైతుకు అందజేసే పరిస్థితి. గతంలో మండల కేంద్రాల వద్దకు ఒక రోజు ముందుగానే చేరుకుని రాత్రంతా అక్కడ కాచుకుని మరుసటి రోజు ఉదయం తమ వంతు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసి విత్తనం తీసుకుపోయే పరిస్థితి నుంచి, ఈ రోజు రైతును రాజుగా చేసిన ప్రభుత్వం వచ్చింది గనుక రైతు వాకిట్లోకి విత్తనం, ఎరువులు, మందులు వెళుతున్నాయి.

అదే విధంగా మనం చెప్పుకుంటూ పోతే గతంలో మెట్ట ప్రాంతాల్లో బోర్లు వేసుకుని సాగు చేసుకునేవారు. కొన్ని నీళ్లు పడితే తిండి గింజలకు వస్తాయి, లేదా పంటలకు నీళ్లు పెట్టుకోవాలనే పరిస్థితుల్లో ఆ రోజు బోర్లు వేసుకోవడానికి ప్రభుత్వాలేవీ సాయం చేయలేదు. ఆ రోజు అప్పులు చేసి బోర్లు వేసుకునేవారు. ఆ బోర్లలో నీళ్లు పడకపోతే మళ్లీ ఇంకొక బోరు, మళ్లీ ఇంకొక బోరు, ఆ రకంగా పదుల సంఖ్యలో బోర్లు వేసుకుని లక్షలకు లక్షలు అప్పులు అయ్యి నీళ్లు పడే పరిస్థితి లేని సందర్భంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న కాలాన్ని కూడా మనం చూశాము. కానీ ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత వైఎస్సార్ జలకళ కార్యక్రమం ద్వారా రైతులకు ఉచితంగా బోర్లు వేస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాము.

రాజశేఖరరెడ్డిగారు కలలు గన్న రైతు రాజ్యాన్ని తెచ్చే దిశగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు కష్టపడుతున్నారు. అదే విధంగా, రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఏవిధంగా అయితే వర్షాలు బాగా పడ్డాయో, అదే విధంగా మన జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత కూడా వర్షాలు బాగా పడటం వల్ల, భూగర్భ జలాలు పెరగడం వల్ల కూడా వైఎస్సార్ జల కళ ద్వారా దాదాపు 80శాతం బోర్లు విజయవంతమయ్యే పరిస్థితిని మనం చూస్తున్నాము. (బెల్)

గతంలో చంద్రబాబునాయుడుగారు రైతుకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని, వ్యవసాయానికి సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని దోపిడీకి ఉపయోగించుకున్నారు. రెయిన్ గన్ల

గురించి మొన్ననే చర్చించుకున్నాము. రెయిన్ గన్లు అన్నారు, రూ.400కోట్లు ఖర్చు పెట్టామన్నారు, 40టిఎంసీల నీళ్లు తెచ్చామన్నారు, మూడు లక్షల హెక్టార్లకు నీళ్లు ఇచ్చామన్నారు. మరి ఆ నీళ్లు పాతాళం నుంచి వచ్చాయో లేక ఆకాశం నుంచి వచ్చాయో గానీ, ఆ రోజు చంద్రబాబునాయుడుగారి డైరెక్షన్‌లో అప్పటి కలెక్టర్ల ప్రకటనను మనం చూశాము. రైతులను మోసం చేయడానికి ఏమాత్రం అవకాశం దొరికినా గతంలో వదలిపెట్టని ప్రభుత్వం.

అదే విధంగా నీరు–చెట్టు కార్యక్రమం– ఫార్మ్ పాండ్స్ కావచ్చు, రైతులకు అవసరమైన ప్రతి ఒక్క అంశంలో కూడా చిత్తశుద్ధి కనపడలేదు, కేవలం దోపిడీ విధానమే కనపడింది. రెవెన్యూ ఆన్‌లైన్ రికార్డులంటే రైతులు తమ భూములకు ఓనర్‌షిప్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా "1–బి" లో ఎక్కించుకునే వెసులుబాటు గత ప్రభుత్వంలో వచ్చింది. దానిని కూడా దుర్వినియోగం చేస్తూ వేల ఎకరాలను, గుట్టలను, వంకలను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేరిట ఆన్‌లైన్‌లో ఎక్కించుకుని వాళ్లకు ఆ ఇన్‌పుట్ సబ్సిడీలను ఆదాయ మార్గంగా చేసే విధంగా,రుణాలు తీసుకునే సౌకర్యం కల్పించి దోపిడే చేసే కార్యక్రమం గత ప్రభుత్వంలో జరిగింది. (బెల్స్)

దాదాపు 25లక్షల మంది రైతులకు రూ.2,500కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని గత ప్రభుత్వంలో ఎగ్గొట్టారని ఇందాక మంత్రిగారు చెప్పారు. అదే విధంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి రైతు రుణాలను మాఫీ చేయకుండా ఎగ్గొట్టిన ఘనత చంద్రబాబునాయుడుగారిదే.

అదే విధంగా, పాడి రైతుల శ్రమను నిత్యం దోపిడీ చేసే అలవాటు ఉన్న చంద్రబాబునాయుడుగారు ప్రతి లీటరు పైన కనీసం రూ.20లు అంటే, రోజూ రూ.2.50కోట్ల పైన పాడి రైతుల శ్రమను దోపిడీ చేసిన చంద్రబాబునాయుడుగారికి రైతులను మోసం చేయడం కొత్త కాదు. ఈ సందర్భంగా తెలియజేసేదేమంటే, రైతుల గురించి మాట్లాడాల్సిన సందర్భం వచ్చినా, గత ప్రభుత్వంలో వారి వైఫల్యాల గురించి మాట్లాడే సందర్భం వచ్చినా, అసెంబ్లీలో బాయ్‌కాట్ చేయాలని ఏదో ఒక సందర్భాన్ని తెలుగుదేశం పార్టీ వాళ్లు క్రియేట్ చేస్తున్నారు. కాబట్టి వాళ్లపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

ఉ.10.40

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన నిర్దేశం ప్రకారం ఎట్టి పరిస్థితుల్లో ఇన్‌పుట్ సబ్సిడీలు సకాలంలో అందించడానికి సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా వ్యవసాయ రంగం, ఉద్యాన రంగం, పట్టు పరిశ్రమ e-crop basisతో enumeration చేస్తున్నాము. గత సీజన్‌లో గులాబ్ తుఫాన్ వచ్చినప్పుడు 45 రోజుల్లోనే నష్ట పరిహారం అందించిన విషయం మీకు కూడా తెలుసు అధ్యక్షా. ఈ ప్రభుత్వం ఎట్టి

పరిస్థితుల్లోనూ రైతు పక్షాన నిలబడుతుంది తప్ప, రైతుకు అన్యాయం చేసే కార్యక్రమం చెయ్యదని తెలియచేస్తున్నాను.

(మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసినదిగా శ్రీ ఎన్.వెంకటె గౌడ గౌరవ సభాపతిని కోరారు. సభాపతి అనుమతిస్తూ, ప్రశ్న వేయాల్సిందిగా సూచించారు)

శ్రీ ఎన్.వెంకటె గౌడ(SRI N. VENKATE GOWDA)(పలమనేరు): రాష్ట్రంలో రైతులకు 2019 నుంచి ఇప్పటి వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ మన ప్రభుత్వం సక్రమంగా చెల్లిస్తున్నదనేది వాస్తవం అధ్యక్షా. ఖరీఫ్ కాలంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతు భరోసా కేంద్రాల నుంచి పంపిణీ చేయడం జరుగుతోంది. ఇంకా ఎవరికైనా సహాయం అందకపోయి వుంటే, అక్కడున్నటువంటి అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు వారి పొలాలను సందర్శించి, పరిశీలించి, వారు ఎంత విస్తీర్ణంలో పంట పండించారు, ఎంత నష్ట పరిహారం అందించాలనేది నమోదు చేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నారు. అదే విధంగా, వెయ్యబోయే పంటకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల జాబితా ఆధారంగా, ఒక్క బటన్ సహాయంతో వారి ఖాతాలోకి డబ్బులు చేరుతుండడంతో రైతులందరూ సంతోషంగా ఉన్నారు. అలాగే వేయబోయే పంట కోసం అప్పు చేయాల్సిన అవసరం రాకపోవడం వల్ల, ఆ కుటుంబం లోని వారందరూ సంతోషంగా ఉన్నారు. అదే విధంగా, రైతు భరోసా కేంద్రాలలో లబ్ధి పొందుతున్న వారి వివరాలు, సోషల్ ఆడిట్ ద్వారా తెలియపరుస్తున్నారు. 2014-19 సంవత్సరాలలో పంట నష్టపోయిన రైతుల జాబితాను జన్మభూమి కమిటీ వారు తయారు చేసేవారు, దాంట్లో చాలా లోపాలుండేవి. మన ప్రభుత్వం వచ్చాక, ప్రతి రైతు వేసే పంటను e-crop ద్వారా నమోదు చేస్తున్నాము. కాబట్టి, పంట నష్టం జరిగితే, e-crop ద్వారా నమోదు అయివుంటారు కాబట్టి, పంట నష్ట వివరాలు ఆన్‌లైన్‌లో ఫోటోలు, ఆధారాలతో సహా నమోదు అయ్యి ఉంటాయి కాబట్టి ఎవరి ఒత్తిడులు ఉండవు అధ్యక్షా. గత ప్రభుత్వం చేసిన మోసం, దగాతో రైతులు ఎంతో అన్యాయం అయిపోయారు. కానీ, మన ప్రభుత్వంలో, మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు రైతులకు ఎప్పటికప్పుడు ఏ నష్ట పరిహారం ఉన్నా కూడా, ఒక్క బటన్ ద్వారా రైతులందరికీ మేలు చేయడం జరుగుతోంది. నా నియోజకవర్గం పలమనేరు మెట్ట ప్రాంతం. రైతు ఒక బోరు వేసుకోవాలంటే ఒకటిన్నర లక్ష ఖర్చు అవుతుంది. మోటార్ బిగించాలంటే రెండున్నర లక్షలు అవుతుంది. మొత్తం కలిపి 4 లక్షలు ఖర్చవుతుంది. ఈ 4 లక్షల రూపాయలను రైతు అప్పు చేస్తే, ఆ అప్పు తీర్చడానికి దాదాపు 4, 5 సంవత్సరాలు పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో జల కళ తీసుకువచ్చి, వ్యవసాయం పట్ల అవగాహన ఉన్న, వ్యవసాయం చేయాలనుకునే రైతులందరి కలను నెరవేర్చినటువంటి ఘనత మన ముఖ్యమంత్రిగారిది. ధన్యవాదాలు అధ్యక్ష.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): వారేమీ ప్రశ్నలు అడగలేదు సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఓకే. రైట్. నేను అందుకే ప్రశ్న అడగమన్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): సభ్యులెవరూ కూడా వ్యవసాయం మీద ఇంకా ఇవి కావాలి అని అడిగే అవకాశం లేకుండా, జగన్మోహన్ రెడ్డి గారు పది అడుగులు ముందే ఆలోచించి కార్యక్రమాలు చేస్తున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సప్లిమెంటరీ ప్రశ్నలకు అవకాశం లేకుండా, మీ సమాధానాలు కూడా అదే విధంగా ఉంటాయి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్ నెం.1487

ఎమ్‌పిఇఓలకు కనీస వేతన శ్రేణి

క్వశ్చన్ నెం.1487 (55)

సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు, అనగాని సత్య ప్రసాద్, అశోక్ బెందాళం, నిమ్మకాయల చినరాజప్ప, ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖలలో పనిచేస్తున్న బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు (ఎం.పి.ఇ.ఒలు) వారికి కనీస టైమ్ స్కేల్‌ను ఇవ్వాలని కోరతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ప్రస్తుతం వారికి చెల్లిస్తున్న వేతనాల వివరాలేమిటి;

ఇ) వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కురసాల కన్నబాబు గారి సమాధానం:

అ) అవునండి

ఆ) వ్యవసాయంలో ఎం.పి.ఇ.ఒలకు గౌరవ వేతనం గత ప్రభుత్వం రూ.8,000లు ఇచ్చేది. ఆ తరువాత రూ.12,000లకు 2017లో పెంచారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు బాగా పనిచేసే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వమని చెప్పారు. వారి ఆదేశాల మేరకు, 80% కంటే ఎక్కువ గ్రేడ్ మార్కులు వచ్చిన వారికి రూ.3,000లు, 60 నుంచి 80% మధ్య గ్రేడ్ పాయింట్లు వచ్చిన వారికి రూ.1000 ప్రోత్సాహకాలు అదనంగా అందించే కార్యక్రమం చేస్తున్నాము అధ్యక్షా. అలాగే ఉద్యాన శాఖలో కూడా

రూ.12,000లు వేతనం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారంగా వేతనం ఇవ్వడం జరుగుతోంది.

ఇ) మంజూరు కాని పోస్ట్ కింది కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎం.పి.ఇ.ఓ నియామకం జరిగింది అధ్యక్షా. అలాంటి ఎం.పి.ఇ.ఓలకు కనీస టైమ్ స్కేల్ వర్తించదు. వీళ్ళందరివీ కూడా శాంక్షన్డ్ పోస్టులు కాదు. గత ప్రభుత్వంలోనే ఇవన్నీ నాన్ శాంక్షన్డ్ పోస్టులుగా తీసుకోవడం వల్ల వీరికి టైం స్కేల్ ఇచ్చే అవకాశం లేదు. అదే విధంగా ఉద్యానవనం రంగానికి సంబంధించి ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

అధ్యక్షా, మీకు తెలుసు గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాగానే గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయటం. ఆ తరువాత రైతు భరోసా కేంద్రాలను తీసుకురావడం. ఇలాంటి విప్లవాత్మకమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్ళడం మీకు తెలుసు. గ్రామ సచివాలయాల ఏర్పాటులో భాగంగా, ఆ రోజు 6,151 మందిని విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లుగా నియమించడం జరిగింది. అదే కాకుండా విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్‌లుగా 4,000 పోస్టులకి, 2,411 మందిని నియమించడం జరిగింది. ఇంకా 1,589 పోస్టులు ఖాళీ ఉన్నాయి. అదే విధంగా సెరికల్చర్ అసిస్టెంట్‌లుగా 400 పోస్టులు మంజూరు అయితే, 356 మంది పనిచేస్తున్నారు, 44 పోస్టులు ఖాళీ ఉన్నాయి. హార్టికల్చర్‌లో స్కోప్ ఉన్నప్పటికీ సరియైన అర్హత ఉన్న గ్రాడ్యుయేట్స్ లేకపోవడం వల్ల ఖాళీలు వచ్చాయి. అందుకే అప్పుడు విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లు ఖాళీగా ఉన్న 300 పోస్టులని, 1,589 హార్టికల్చర్ అసిస్టెంట్ పోస్టులని త్వరలోనే నింపాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశించారు. త్వరలోనే ఈ కార్యాచరణ ప్రారంభం అవుతుంది. దీనితో పాటు దశల వారీగా ఎం.పి.ఇ.ఓల కాల పరిమితి పెంచుతూ ఉన్నాము. కొత్తగా నియామకాలు చేపట్టే వరకు వీరిని కొనసాగించాలని ప్రభుత్వ నిర్ణయం అధ్యక్షా. ధన్యవాదాలు.

క్వశ్చన్ నెం.1598 (57)

ఆశావర్కర్లకు గౌరవ వేతనం

సర్వశ్రీ / శ్రీమతి ఆదిరెడ్డి భవానీ, అచ్చెన్నాయుడు కింజారపు, ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయలైన ఉప–ముఖ్యమంత్రి (ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని ఆశా వర్కర్లు గౌరవ వేతన పెంచాలని డిమాండ్ చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ఆశా వర్కర్లకు పదవీ విరమణ వయస్సు పెంపు ఉత్తర్వులను వర్తింపచేయాలన్న డిమాండ్ ఉందన్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) వారి డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

వీరు ప్రశ్నలు వేశారు. కానీ ఇప్పుడు సభలో లేరు. వారు సభలో లేకపోయినా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో ప్రజలకు తెలియాలి కదా, చెప్పండి.

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య)శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) సమాధానం:

అధ్యక్షా, రాష్ట్రంలోని ఆశా వర్కర్లు గౌరవ వేతన పెంచాలని డిమాండ్ చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది.

అ) అవునండీ

ఆ) అవునండీ

ఉ.10.50

జాతీయ ఆరోగ్య మిషన్ కింద భారత ప్రభుత్వం ఆశావర్కర్లకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని ఆమోదించింది. దీని వలన ప్రతి ఆశావర్కర్‌కి గరిష్టంగా నెలకు రూ.3,226లుగా ఉంటుంది. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆశా వర్కర్లు ఎంతగా మొర పెట్టుకున్నా వారికి కనీసం రూపాయి కూడా వేతనం పెంచిన పరిస్థితి లేదు. ఆ తరవాత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రాంతంలో ఉన్న ఆశా వర్కర్లు వారి బాధను వ్యక్తం చేసేవారు. మేము మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందిస్తున్నాం. రూ.3000లతో మా కుటుంబం పోషించుకోవడం మాకు సాధ్యం కావడం లేదని జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టికి తీసుకువెళితే ఆరోజు ఆశా వర్కర్లకు మాట ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే ఆశా వర్కర్లు గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసిన సమయంలో మొర పెట్టుకున్నారో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్లకు సంబంధించి వారు చేస్తున్న వైద్య సేవలు గుర్తించి తప్పకుండా వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆనాడు మాట ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోపే ఆశావర్కర్లకు రూ.3226లు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 60:40రేషియోలో ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోపే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఆరోజు ఆశావర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సుమారు రూ.10,000లు అప్పుడు ఇన్సెంటివ్ రూపంలో ఉన్న వేతనాన్ని ఫిక్స్‌డ్ శాలరీగా రూ.10,000లకు పెంచి ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్‌కి సంబంధించిన సభ్యులు లేరు. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు సింగిల్ సప్లమెంటరీలు. ఒక్కరికి మాత్రమే మాట్లాడే అవకాశం ఉంటుంది.

(అధికార పక్ష సభ్యులు నుంచి మేము సగం సగం చదువుతామని అన్నారు)

పంచుకోవడానికి ఇది లిక్విడ్ కాదు. దయచేసి సభ్యులు కూర్చోవాలి. సింగిల్ సప్లమెంటరీకి కన్ఫైన్ కావాలి.

ఎమ్ఎస్ఎంఇ రంగానికి ప్రోత్సాహకాలు

క్వశ్చన్ నెం.1565 (58)

సర్వశ్రీ/శ్రీమతి వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మద్దిశెట్టి వేణుగోపాల్, విడదల రజని, సంజీవయ్య కిలివేటి, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారాః

అ) ఎంఎస్ఎంఈ రంగానికి ఊతమివ్వడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటిః

ఆ) కరోనా మహమ్మారి సమయంలో లఘు, చిన్న తరహా, మధ్య తరహా పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం ఏమైనా ప్రోత్సాహకాలను ప్రకటించిందా

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్) గారి సమాధానం

అ) ప్రభుత్వం, వివిధ ప్రోత్సాహకాలను మరియు ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ, మైనారిటీ, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలకు సంబంధించిన ప్రత్యేక ప్యాకేజీని ఇస్తూ లఘు, చిన్న తరహా మరియు మధ్య తరహా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఈ క్రింది విధానాలను ప్రారంభించింది.

అ)ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి – 2020–21

ఆ) వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం పాలసీ – 2020–23

1) ఎటువంటి జాప్యం లేకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలను సకాలంలో విడుదల చేయడం.
2) ప్రభుత్వం, సరసమైన ధరకు లఘు, చిన్నతరహా మరియు మధ్యతరహా పారిశ్రామికవేత్తలకు భూమిని సమకూర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయడమేకాకుండా డిమాండ్ ఆధారంగా తక్షణ వినియోగానికి అనువైన ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదిస్తున్నది.
3) ఎంఎస్ఎంఈ సంపూర్ణ మద్ధతును అందించేటట్లు చూడటానికి వైఎస్సార్ ఎపిఒన్ క్రింద ఎంఎస్ఎంఈ సహాయ విభాగాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించడమవుతున్నది.

4) ఎంఎస్ఈ సిడిపి పథకం క్రింద గుర్తించిన 5కొత్త సామర్థ్య క్లస్టర్లు రూ.60.80కోట్ల ప్రాజెక్టు వ్యయంతో అమలులో ఉన్నాయి.
5) అంతేగాక, ఎంఎస్ఎంఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల ఆధారిత 20క్లస్టర్లను రూ.191.32 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఎంఎస్ఎంఈ సిడిపి క్రింద ఏపిఐఐసి అభివృద్ధి చేస్తున్నది.
6) నైపుణ్య విశ్వవిద్యాలయాలు మరియు నైపుణ్య కళాశాలల ద్వారా నైపుణ్యాభివృద్ధి.
7) లఘు మరియు చిన్న తరహా పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయడం కోసం విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవడంలో బ్యాంకులు, కెవిఐసి, కెవిఐబిలతో తగు విధంగా సమన్వయం కలిగి వుంటూ ప్రభుత్వం తమ జిల్లా స్థాయి కార్యాలయాల ద్వారా ప్రధాన మంత్రి ఉపాధికల్పన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది.
8) బొగ్గు మరియు శుద్ధి చేసిన స్పిరిట్ వంటి అరుదైన ముడి సామాగ్రి సేకరణలో ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు వీలు కల్పిస్తున్నది.

ఆ) అవునండి

ఇ) కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వం 17,100 ఎంఎస్ఎంఈలకు రూ.1375.79 కోట్ల ప్రోత్సాహకాలను విడుదల చేసింది.

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD)(మైలవరం) ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఇది పూర్తిగా ప్రజల ప్రభుత్వం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ప్రభుత్వమని మంత్రిగారి సమాధానాన్ని బట్టి అర్థం అవుతోంది. మన దేశంలో వ్యవసాయ రంగం తరవాత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న రంగం ఈ ఎంఎస్ఎంఈ రంగం. అలాగే మన రాష్ట్రంలో మహిళలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా అధిక సంఖ్యలో ఎంఎస్ఎంఈపై ఆధారపడి ఉన్నారు. మన రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను 42శాతం మహిళలే నిర్వహిస్తున్నారు. అలాగే మొత్తం ఎంఎస్ఎంఈల్లో దాదాపు 62శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు. అలాగే మహిళలు నిర్వహిస్తున్నారు. కరోనా కష్ట కాలంలో వేలాది పరిశ్రమలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యాయి. అటు ప్రొడక్షన్ పరంగా, మార్కెట్ పరంగా, ఇతరత్రా ఇబ్బందులు ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి గత ప్రభుత్వం ఎన్నో కోతలు కోసినా చేతల్లోకి వచ్చేసరికి వెనకబడిన ఎంఎస్ఎంఈలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడితే మన ప్రియతమ జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఈ ఎంఎస్ఎంఈలకు అండగా ఉండాలనే లక్ష్యంతో దాదాపు రూ.2,086కోట్ల ప్రోత్సాహకాలు విడుదల చేశారు. దీంట్లో గత ప్రభుత్వ హయానికి సంబంధించిన సుమారు రూ.1588కోట్లు నిధులు ఉండటం గమనార్హం. అట్లాగే ఎంఎస్ఎంఈల మీద మన రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 12లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఈ పరిశ్రమలు మూత

పడితే ఇంత మంది ప్రజలకి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు స్పందించి ఈ ఎంఎస్ఎంఈలను ఆదుకోవడం జరిగింది.

మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత తెలుగుదేశం హయాంలో ఉన్న రూ.904కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించడం జరిగింది. అలాగే రూ.188కోట్ల విద్యుత్ ఛార్జీలు కూడా రద్దు చేయడం జరిగింది. వర్కింగ్ క్యాపిటల్ కింద ఒక్కో పరిశ్రమకి 2 నుంచి 10లక్షల రూపాయలు చొప్పున రుణాలుగా వారికి రూ.200కోట్లు మంజూరు చేశారు. అలాగే కొన్ని పరిశ్రమలకు మినిమమ్ ఛార్జీల చెల్లింపు డిమాండ్ ఉన్నా కూడా దానిని వాయిదా వేసే విధంగా ఆదేశాలు జారీ చేసి వారికి వెసులుబాటు కల్పించడం జరిగింది. అలాగే గత నవంబర్‌లో రూ.2,086కోట్లలో రూ.1124కోట్లు వారికి చెల్లించారు. అలాగే స్పిన్నింగ్ అండ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీకి interest subsidy, capital subsidy కింద దాదాపుగా రూ.300కోట్లు నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయడం జరిగింది.

ఉ.11.00

గత ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు రాయితీలు మేం చెల్లిస్తాం, చెల్లిస్తాం అని ఆ పరిశ్రమల అధిపతులను వాళ్ల చుట్టూ తిప్పుకోవడం తప్పితే ఆ పరిశ్రమలకు ఒరగపెట్టింది ఏమీ లేదు. స్పిన్నింగ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ మన రాష్ట్రంలో అత్యధికమందికి ఉపాధి కల్పిస్తోంది కాబట్టి కరోనా కష్టకాలంలో వాటిని మన ప్రియతమ ముఖ్యమంత్రి ఆదుకోవడం జరిగింది. వారు కట్టవలసిన విద్యుత్ బిల్లులో కొంత రాయితీలు ఇచ్చి ప్రతి నెలా కొంత మొత్తం తగ్గించే విధంగా ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సార్ నవోదయ పథకంలో రుణాల్ని రీషెడ్యూల్ చెయ్యడం జరిగింది. ఈ పథకం ఎంతోమంది పేదలకు, చిన్న, చిన్న ఎమ్ఎస్ఎమ్ఈలు పెట్టుకుని బ్రతుకుతున్న వాళ్లకు జీవం పోసినట్లయ్యింది. కొవిడ్ కష్టకాలంలో ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదురైనప్పటికీ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రోత్సాహంతో ఆత్మవిశ్వాసంతో, ఆత్మధైర్యంతో చిన్న, చిన్న పరిశ్రమలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వాళ్లు ముందుకు నడుస్తున్నారు. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి, ఎమ్ఎస్ఎమ్ఈలకు మరింత ఊతం ఇచ్చి వారిని ముందుకు నడిపించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కిలివేటి సంజీవయ్య గారు.

(సభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య గారు సభలో లేరు)

శ్రీ తిప్పల నాగిరెడ్డి (SRI TIPPALA NAGIREDDY)(గాజువాక) : ధన్యవాదాలు అధ్యక్షా, గాజువాక నియోజకవర్గం పూర్తిగా ఇండస్ట్రియల్ ఏరియా అని తమరికి కూడా తెలుసు. ఈరోజు భారీ పరిశ్రమలతోపాటు చిన్న, మధ్యతరగతి పరిశ్రమల మీద ఎక్కువ మంది ప్రజలు ఆధారపడి

జీవిస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి, మండలాల నుంచి ఇండస్ట్రియల్ ఏరియా అవ్వడం వల్ల గాజువాకకు వలస వచ్చి 70శాతం మంది వీటిపై ఆధారపడి జీవిస్తున్నార గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఇండస్ట్రీలను ప్రైవేటుపరం చెయ్యాలని ప్రయత్నించారు. జింక్ ప్లాంట్‌ను ఆ ప్రభుత్వం వారు అమ్మేశారు. ఈరోజు ఆ భూములు ఇచ్చిన రైతులందరూ వీధిన పడి జీవనోపాధి లేక ఇబ్బందిపడుతున్నారు. అలాగే BHP, Hindustan Shipyard ను ప్రైవేటు పరం చేద్దామనుకున్నప్పుడు ప్రజా సంకల్ప యాత్రలో కీ.శే.మాజీ ముఖ్యమంత్రివర్యులు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు నేను అధికారంలోకి వస్తాను. దీనిని ప్రైవేటుపరం కానివ్వను అని చెప్పారు. ఆయన అన్న మాట ప్రకారం అధికారంలోకి వచ్చి BHP ని BHELలో, Hindustan Ship yard ను Navy లో కలిపి వాటిని కాపాడారు. ఈనాడు 26,000 ఎకరాల భూమిని తీసుకుని 60 గ్రామాలను షిఫ్ట్ చేసిన స్టీల్ ప్లాంట్‌ను బీజేపీ ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తానంటోంది. దానిపై ఆధారపడి లక్షలాదిమంది జీవిస్తున్నారు. దానిని ప్రైవేటుపరం చేస్తే దానిపైన ఆధారపడిన వేలాదిమంది ఉద్యోగులు రోడ్డు మీద పడి జీవనోపాధికి ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుంది. ఆ స్టీల్ ప్లాంట్‌కు భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ జీవనోపాధికి నోచుకోక పాచి పనులు చేసుకుని జీవిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో Small Scale Industries, SEZ, EPZ, Auto nagar వంటివి ఉన్నాయి. ఈ కరోనా కష్టకాలంలో వారు కొంత ఇబ్బంది పడి కొంతమంది ఉద్యోగులను ఆపు చేసినప్పటికీ ఇప్పుడిప్పుడే వాటిని తెరిచి ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ఒకప్పుడు ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు. Post graduation పూర్తి చేసిన యువకులు small scale industries, medium scale industries నెలకొల్పి పదిమందికి జీవనోపాధి చూపించాలనే తపనతో ఉన్నారు. అందుకు జగనన్న చదువుకున్న యువతకు అన్ని రకాలుగా చేదోడునిస్తూ ఇండస్ట్రీస్ పెట్టుకుని వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడడమే కాకుండా పదిమందిని పోషించే విధంగా ఎదగాలని వాళ్లను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చే భరోసాకు, ప్రోత్సాహకాలకు ఎక్కువ మంది యువకులు చిన్న, చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకునేందుకు ముందుకు వస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు 50శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇస్తామని చట్ట సవరణ చేశారు. కచ్చితంగా ఇండస్ట్రీస్‌కు భూములు ఇచ్చిన స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని నమ్మకంతో ఉన్నారు. Small scale industries పెట్టుకోవడానికి భూములు ఇచ్చేందుకు రైతాంగం సహాయ సహకారాలు అందించడానికి ముందు వరుసలో ఉంది కనుక ఇతోధికంగా వాళ్లందరినీ ప్రోత్సహించి Small scale industrialists గా తయారుచెయ్యడానికి జగనన్న ఉన్నారు కనుక దీనిని సద్వినియోగం చేసుకోవడానికి యూత్ ముందువరుసలోకి వస్తున్నారు. కనుక వాళ్లకు ఇంకా ప్రోత్సాహకాలు అందించి పెట్టుబడికి ప్రభుత్వ పరంగా, బ్యాంకుల పరంగా సహాయాన్ని అందించి ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి అవకాశాలు కల్పించాలని మీ ద్వారా ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను.

శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ (SRI MADDISETTI VENUGOPAL)(దర్శి) : ధన్యవాదాలు అధ్యక్షా, ఎమ్ఎస్ఎమ్ఈలకు ఇస్తున్న రాయితీల గురించి మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ధన్యవాదాలు. ఎమ్ఎస్ఎమ్ఈల గురించి చెప్పాలంటే MSME sector is the most vibrant and dynamic sector in the country. It plays a decisive role in influencing the Nations fortunes అని అంటారు. ఎందుకంటే ఎమ్ఎస్ఎమ్ఈలు ఈరోజు మన దేశ జీడీపీకి 29శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్నాయంటే ఇది నమ్మలేని విషయం. 29 % of the GDP is contributed by the MSME sector. అదేవిధంగా ఇండస్ట్రియల్ output ఏదైతే ఉందో 45% of the output comes from the MSME sector. In exports, 40% of the manufacturing export comes from the MSME sector. About 11crore people are working in the MSME sector. This is the importance of MSME sector. దానికోసం ఇస్తున్న రాయితీలు చాలా ఉన్నాయి. క్లాసిఫికేషన్ గురించి కూడా ఒకసారి చెప్పదలుచుకున్నాను. ఈ మధ్య 2020లో క్లాసిఫికేషన్ మార్చారు. మైక్రో ఇండ్రస్ట్రీ అంటే plant and machinery పై కోటి రూపాయలు పెట్టుబడి పెట్టి వాళ్ల టర్నోవర్ రూ.5కోట్లు ఉంటే దానిని మైక్రో ఇండస్ట్రీ అని పిలుస్తారు. అదేవిధంగా Small industry అంటే plant and machinery పై రూ.10కోట్ల పెట్టుబడితో, సంవత్సరానికి టర్నోవర్ రూ.50కోట్లు ఉంటే దానిని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ అంటారు. మీడియం స్కేల్ ఇండస్ట్రీ అంటే ప్లాంట్ అండ్ మెషినరీపై రూ.50కోట్లు పెట్టుబడి పెట్టి టర్నోవర్ రూ.250కోట్లు ఉంటే వాళ్లని మీడియం స్కేల్ ఇండస్ట్రీ అని అంటారు. ఇంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉంటే large scale industry అంటారు. MSME ల గురించి చెప్పుకుంటున్నాం కాబట్టి large scale industries గురించి చెప్పుకోనక్కర్లేదు. ఒక MSME entrepreneur కోరుకునేది ఏమిటంటే తనకు కావలసిన ల్యాండ్, పవర్, అతని పెట్టుబడిపై కొంత రాయితీ, ట్యాక్స్ రాయితీలు ఇలాంటివి కోరుకుంటారు. మన రాష్ట్రంలో ఈరోజు రాయితీలు micro and small entrepreneurకు చూస్తే వాళ్లు ల్యాండ్ కొన్నప్పుడు గానీ అదేవిధంగా లీజుకి తీసుకున్నప్పుడు 100శాతం స్టాంప్ డ్యూటీ అనేది మన ప్రభుత్వం రీయింబర్స్ చేస్తున్నారు. దీనితోపాటు ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ per unit Re.1 వాళ్లకు రీయింబర్స్ చేస్తూ ఐదు సంవత్సరాలు ఇస్తున్నారు. దీనితోపాటు State GST (SGST) ఏదైతే ఉందో 100శాతం రీయింబర్స్‌మెంట్ వాళ్లకు ఐదు సంవత్సరాలు ఇస్తున్నారు. వాళ్లు తీసుకునే లోన్‌పై ఇంటరెస్ట్ సబ్సిడీ మూడు శాతం రీయింబర్స్ చేస్తున్నది. ఇదే విధంగా మీడియం స్కేల్ ఇండస్ట్రీస్‌కు SGST 50 శాతం రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. అదేవిధంగా Women entrepreneurs కి 100శాతం స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, 100% stamp duty on lease lands ఇస్తున్నారు. 50% rebate on land cost ఇస్తున్నారు. ఈ విధంగా అనేక స్కీమ్స్‌తో, ఇన్సెంటివ్స్‌తో MSME sector ను ఆదుకుంటోంది కాబట్టి మనందరం మన ప్రభుత్వానికి , మన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెప్పాలి.

ఉ.11.10

అధ్యక్షా, కొవిడ్ సమయంలో పరిశ్రమలన్నీ మూతపడిపోయాయి. ఎంఎస్ఎమ్ఈ సెక్టార్ విపరీతంగా దెబ్బతిని లిక్విడిటీ ఇష్యూస్ వచ్చాయి. అంటే వాళ్లకు క్యాష్ క్రంచ్ వచ్చి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. దానిని ఆదుకోవడం కోసం మన ముఖ్యమంత్రి గారు రీస్టార్ట్ పాలసీని తీసుకుని వచ్చి పరిశ్రమలకు ఇవ్వవలసిన ఇన్సెంటివ్స్ ఏవైతే గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్నాయో అవన్నీ దాదాపుగా రూ.904.83 కోట్లు కేవలం రెండు నెలల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు చెల్లించారు. అదే విధంగా విద్యుత్తుకి సంబంధించి వాళ్లు వాడకపోయినా ఫిక్స్‌డ్ బిల్లులు వస్తాయి కాబట్టి అవి కూడా దాదాపుగా రూ.188 కోట్లు వాళ్లకు రాయితీలు ఇచ్చారు. పరిశ్రమలు మరలా తెరవబడాలి, ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఇన్ని రాయితీలు ఇచ్చారు. (బెల్) దీనితోపాటు సపోర్టింగ్‌గా ఒక ఎంటర్‌ప్రెన్యూర్ గానీ, యూత్ వచ్చినప్పుడు వాళ్లకు ఇంక్యుబేషన్ నుంచి ఆ ప్రాడక్ట్‌కి సంబంధించి టెక్నాలజీ మీద అవగాహన కల్పించడం కోసం ఆ ప్రాడక్ట్‌ని మార్కెటింగ్ ఎలా చేయాలి, మార్కెటింగ్ తరువాత వాళ్లకు అనేక సపోర్టింగ్ స్కీములున్నాయి. ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తున్నది. మన రాష్ట్రంలో అగ్రికల్చర్ తరువాత నాకు తెలిసీ హయ్యస్ట్ పొటెన్షియల్ ఉన్న సెక్టార్ ఎంఎస్ఎమ్ఈ సెక్టార్. దీనిని ప్రజలు కూడా గమనిస్తున్నారు. ముఖ్యంగా చదువుకున్న యూత్ గానీ, బడ్డింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లందరూ ఈ స్కీములను వాడుకొని ముందుకు వచ్చి తప్పనిసరిగా రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నేను కూడా ఎంఎస్ఎంఈ కింద 15 సంవత్సరాల క్రితం 10 మంది ఉద్యోగులతో మొదలుపెట్టి ఇవాళ 4 వేల మంది ఉద్యోగులు మా కంపెనీలో పనిచేస్తున్నారు. వారికి వందలాది కోట్ల రూపాయలు జీతాలుగా ఇస్తున్నామంటే ఎంఎస్ఎంఈ ఇస్తున్న సపోర్ట్‌తోటి ఇవాళ ముందుకొచ్చామని చెబుతున్నాను. మన రాష్ట్రంలో చదువుకున్న యూత్ ఎవరైతే ఉన్నారో.... ఎందుకంటే మన రాష్ట్రంలో ఎంటర్‌ప్రెన్యూర్ స్కీమ్స్ ఎక్కువ ఉంటాయి కాబట్టి వాళ్లందరూ ఉద్యోగం చేసుకోకుండా.... ఎందుకంటే వాళ్లు ఉద్యోగులుగా ఉంటే వాళ్ల కుటుంబం మాత్రమే ముందుకు వెళుతుంది. వాళ్లు ఒక పరిశ్రమ పెట్టుకుని ఎంఎస్ఎంఈ సెక్టార్‌లోకి వస్తే పది మందికి ఉపాధి కల్పిస్తారు కాబట్టి వాళ్లందరూ కూడా ఎంఎస్ఎంఈ సెక్టార్‌ని ఎంచుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తరువాత దురదృష్టవశాత్తూ వెంటనే కొవిడ్ రావడం, రెండు సంవత్సరాలు చాలా ఇబ్బందుల్లో పరిశ్రమ రంగం ఉండటం జరిగింది. అయితే ఇది గమనించిన తరువాత మన ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకున్నది. ఎందుకంటే దాదాపు 60 శాతం ఉద్యోగావకాశాలు ఎంఎస్ఎంఈ రంగంలో ఉండటం, అదేకాకుండా ఎంఎస్ఎంఈ రంగంలో చూసినట్లైతే లార్జ్ అండ్ మెగా ఇండస్ట్రీస్ కంటే దాదాపు పదింతలు ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతున్నాము. కొత్త పాలసీ ప్రకారం మన ప్రభుత్వం వచ్చిన తరువాత తేది.01.07.2020 నుంచి ఏదైతే విద్యుత్తు ధర ఉంటుందో ఐదు సంవత్సరాల పాటు రీయింబర్స్‌మెంటు ఇవ్వడంతోబాటు, SGST ట్యాక్సు రీయింబర్స్‌మెంటు వంద శాతం ఐదు సంవత్సరాల వరకు, పెట్టుబడిలో 15 శాతం గానీ, రూ.20 లక్షలు గానీ, term loan మీద ఐదు సంవత్సరాల వరకూ 3 శాతం వడ్డీ రాయితీ ఇవ్వడం, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ కన్వర్షన్ ఏదైతే

ఉంటుందో 25 శాతం up to the limit of Rs.10 lakh, స్టాంప్‌డ్యూటీ గానీ ట్రాన్స్‌ఫర్ డ్యూటీ గానీ పరిశ్రమను పెట్టడానికి ఎవరైతే ఎంటర్‌ప్రెన్యూర్ భూమిని కొంటారో వాళ్లకు వంద శాతం స్టాంప్‌డ్యూటీ మినహాయింపు ఉంటుంది. లీజుకి గానీ, మార్ట్‌గేజ్‌కి గానీ, షెడ్డు తీసుకున్నా కూడా వంద శాతం స్టాంప్‌డ్యూటీ మినహాయింపు ఉంటుంది. ఇవన్నీ కాకుండా కీలకమైన కొవిడ్ సమయంలో ఇంచుమించుగా ఎంఎస్ఎంఈ రంగానికి మాత్రం పెండింగ్ ఇన్సెంటివ్స్ రూ.1330 కోట్లు ఇవ్వడం జరిగింది. లార్జ్ అండ్ మెగా పరిశ్రమలకి కూడా రూ.381 కోట్లు ఇచ్చాము. పవర్ అడ్జస్ట్‌మెంటు టెక్స్‌టైల్ యూనిట్లకు దాదాపుగా రూ.865 కోట్లు ఇచ్చాము. వాస్తవానికి టెక్స్‌టైల్ యూనిట్లు బాగా ఇబ్బందుల్లో ఉన్నాయి. ఎవరైతే క్వాలిఫై అవుతారో ఆ పర్టిక్యులర్ క్రైటీరియాకు రూ.865 కోట్లు పవర్ బిల్లులకు అడ్జస్ట్ చేసుకోవడం జరిగింది. అది నేరుగా ఇన్సెంటివ్ కింద ఇచ్చినట్లే.

ఫెరోలీ యూనిట్లు ఏవైతే ఉన్నాయో వాళ్లు కూడా ఇబ్బందుల్లో ఉంటే రూ.196.88 కోట్లు మొత్తం అంతా కలిసి ఇంచుమించు రూ.2772.88 కోట్లు కేవలం ఇన్సెంటివ్ రూపంలోనే ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం గర్వంగా చెబుతోంది. గత ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు రూ.3446 కోట్లు ఇన్సెంటివ్స్ పెండింగ్‌లో పెడితే మన ప్రభుత్వం వచ్చిన తరువాత దురదృష్టవశాత్తూ మొట్ట మొదటి సంవత్సరం పూర్తి కాగానే కొవిడ్ ఉన్నా కూడా రూ.2772 కోట్లు ఇన్సెంటివ్స్ ఇచ్చాము. ఒకవేళ గత ప్రభుత్వంతో పోల్చినట్లైతే ఎంఎస్ఎంఈకి ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఇదొక నిదర్శనం. యావరేజ్‌గా 2014 నుంచి 2019 వరకూ ఐదు సంవత్సరాలు వాళ్లు రిలీజ్ చేసిన ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ చూసినట్లైతే మొత్తం రూ.773.42 కోట్లు. మన ప్రభుత్వం వచ్చాక యావరేజ్‌గా ఈ మూడు సంవత్సరాలు రూ.1010 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందని గర్వంగా చెబుతున్నాను.

తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి ఐదు సంవత్సరాల పాలనలోనే ప్రగతి జరిగినట్లు, ఎన్నో పరిశ్రమలు స్థాపించినట్లు చెప్పుకుంటారు గానీ వాస్తవానికి ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో ఏడవ స్థానం నుంచి నాలుగవ స్థానానికి ఈ మూడు సంవత్సరాల్లో ఎదిగిందని ఈరోజు గర్వంగా చెబుతున్నాను. కాబట్టి ఏ ఆరోపణలు అయితే వారు చేస్తున్నారో, బయట ఏ అసత్యాలు చెబుతున్నారో ఈ ఫిగర్స్ చూసినట్లైతే కచ్చితంగా ఈ ప్రభుత్వానికి పరిశ్రమల మీద ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. అధ్యక్షా, అదేవిధంగా ఒకసారి గుర్తు తెచ్చుకోవలసిన అవసరముంది. ఈ మూడు సంవత్సరాలు మన దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతంరెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారి సూచనలతో, ప్రభుత్వ విధానంలో భాగంగా మన రాష్ట్రం ఏదైతే ఇబ్బందికరమైన పరిస్థితుల్లో కూడా కచ్చితంగా పరిశ్రమల పట్ల, ముఖ్యంగా ఎంఎస్ఎంఈ పట్ల చాలా చిత్తశుద్ధితో, చాలా పర్‌ఫెక్ట్‌గా ముందుకు వెళుతోంది. రాబోయే కాలంలో అగ్రస్థానానికి చేరేందుకు రాష్ట్రానికి అన్ని శక్తులూ ఉన్నాయి. మన దగ్గరున్న వర్క్‌ఫోర్స్ ఎక్కడా లేదు. మనకున్న కోస్టల్ కారిడార్ ఎక్కడా లేదు. ఎంటర్‌ప్రెన్యూర్ స్కిల్స్

మన తెలుగువారికి ఉన్నాయని ఈ రోజు గర్వంగా చెప్పవచ్చు. మన తెలుగు వారికున్న వ్యాపారం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని గర్వంగా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Next Q.No.1479 Minister for Health

కోవిడ్ నష్టపరిహారం

ప్రశ్న నెం.1479(59)

సర్వశ్రీ డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, డా.నిమ్మల రామానాయుడు, అశోక్ బెందాళం, పి.జి.వి.ఆర్.నాయుడు, ఆదిరెడ్డి భవాని, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో జనవరి, 2020 నుండి జిల్లాల వారీగా కోవిడ్‌తో మరణించిన వారి వివరాలు ఏమిటి;

ఆ) కోవిడ్‌తో మరణించిన వ్యక్తి రక్త సంబంధీకులకు ఎక్స్‌గ్రేషియాగా రూ.50,000/- చెల్లించాలని గౌరవనీయులైన భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశించడం జరిగిందా;

ఇ) అయితే, ప్రయోజనం పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత ; మరియు ఆ మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లించడమవుతుంది?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్)ః

అ) జిల్లాల వారీగా కోవిడ్‌తో మరణించిన వారి సంఖ్యకు సంబంధించిన వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) అవునండీ.

ఇ) తేది.28.02.2022 వరకు ప్రయోజనం పొందిన వ్యక్తుల సంఖ్య 37,649 మిగిలిన (7276) క్లెయిమ్‌లో ప్రాసెస్‌లో ఉన్నాయి.

అనుబంధం

శాసనసభ ప్రశ్న నెం.1479లోని (ఏ) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	జిల్లా	మరణాలు
1.	అనంతపూర్	1105
2.	చిత్తూరు	2000

3.	తూర్పు గోదావరి	1298
4.	గుంటూరు	1277
5.	కడప	652
6.	కృష్ణా	1496
7.	కర్నూలు	867
8.	నెల్లూరు	1090
9.	ప్రకాశం	1146
10.	శ్రీకాకుళం	798
11.	విశాఖపట్నం	1184
12.	విజయనగరం	679
13.	పశ్చిమ గోదావరి	1137
	మొత్తం	14729

ఉ.11.20

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఏపీఎస్ఆర్టీసీని బలోపేతం చేయడం .... Minister for Transport......

ఏపీఎస్ఆర్టీసీని బలోపేతం చేయడం

ప్రశ్న నంబర్: **1570 (60)**

సర్వశ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి; కైలే అనిల్ కుమార్; జోగి రమేశ్; పీడిక రాజన్న దొర.

గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఏపిఎస్ఆర్టిసి నష్టాలలో నడుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆర్టిసి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి;

ఇ) ఏపిఎస్ఆర్టిసిని పటిష్టపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి (శ్రీ పేర్ని వెంకటరామయ్య (నాని)) గారి సమాధానం:

అధ్యక్షా, ''అ'' ప్రశ్నకు సమాధానం అవును.

''ఆ'' ప్రశ్నకు సంబంధించి ఏపిఎస్ఆర్టిసి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు :-

i) ఆర్‌టిసి బస్సులలోకి ప్రయాణికులను ఆకర్షించడానికి మార్పుచెందే డిమాండు ఆధారంగా అనువైన ధరల వ్యూహాన్ని అమలు చేసింది.

ii) మరిన్ని బుకింగ్‌లు మరియు ఆదాయాన్ని పొందడానికి టూర్ ప్యాకేజ్‌లు, వివాహాలు మరియు ప్రత్యేక ఈవెంట్‌లకు బస్సులను సరఫరా చేయడం కోసం ప్రత్యేక అద్దె రేట్లను హేతుబద్ధీకరించడం.

iii) బిఓటి పథకం క్రింద 68.37 ఎకరాలలో 51 ఖాళీ స్థలాలలో వాణిజ్యపరమైన అభివృద్ధిని చేపట్టడమయింది.

iv) కార్గో ఆదాయాలను మెరుగుపరచడానికి విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్ విత్తనాలు, ఇఎస్ఐ, వైద్య మరియు ఆరోగ్య శాఖలు వంటి ప్రభుత్వ శాఖలకు లాజిస్టిక్స్ సర్వీసులను అందించడమవుతున్నది.

v) ప్రైవేట్ లాజిస్టిక్ నిర్వాహకులతో పోటీపడటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి కార్గో సర్వీసుల అందుబాటును పెంచడానికి 88 కొత్త కార్గో కంటెయినర్లను నిర్మించడమయింది.

'' ఇ '' ప్రశ్నకు సమాధానం ఏపిఎస్ఆర్‌టిసిని పటిష్టపరచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు :

i) రూ. 667 కోట్ల వ్యయంతో పులివెందుల, నరసాపురం, గుడివాడలలో కొత్త బస్ స్టేషన్లను నిర్మించడమవుతున్నది.

ii) అనేక గ్రామాలలో మరింత సేవను అందించడానికి రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో పుంగనూరులో కొత్త బస్ డిపోను నిర్మించడమయింది.

iii) 2019-20 సంవత్సరంలో 406 కొత్త బస్సులను (102 ఏ సి బస్సులతో పాటు) కొనుగోలు చేయడమయింది.

iv) ఏపిఎస్ఆర్‌టిసిలో త్వరలోనే 100 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టబోతున్నాం.

v) స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో అన్ని బస్ స్టేషన్‌లలో రూ.30 కోట్లతో మరుగుదొడ్ల బ్లాకుల ఆధునీకరణను చేపట్టడమయింది.

vi) కస్టమర్ సంతృప్తిని పెంచి, తద్వారా సంస్థ ఆదాయాలను పెంచడానికి 01-09-2021 నుండి కార్గో సదుపాయాన్ని ఇంటి వద్దకే అందించడాన్ని అమలుపరచడమయింది.

vii) ప్రయాణీకుల స్నేహపూర్వక చర్యగా ప్రయాణికులు ఉపయోగించే అన్ని సర్వీసులలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడమయింది.

viii) ప్రయాణిస్తున్న ప్రయాణికుల సౌలభ్యం కోసం అన్ని సుదూర సర్వీసుల కోసం లైవ్ ట్రాకింగ్ సదుపాయాన్ని అందించడమయింది.

ix) ప్రయాణికుల ఫిర్యాదులను పరిష్కరించడానికి మరియు వారికి సహాయం చేయడానికి 24X7 ఆన్‌లైన్ మద్దతును అందించడం కోసం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమయింది.

అధ్యక్షా, ఏపిఎస్ఆర్‌టిసి ఆదాయం పెంచుకోవడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు కొత్తగా లాజిస్టిక్స్ సౌకర్యాలను మెరుగుపరిచాం. అంటే ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేయడంతో పాటు సరకుల రవాణాకు సంబంధించి కూడా రవాణా శాఖలో లాజిస్టిక్స్ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాం. తద్వారా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆర్‌టిసి ఆదాయాన్ని పెంచే చర్యలు చేపట్టాం. అట్లాగే గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఆర్‌టిసి సొంతంగా ఆయిల్ బంక్‌లను కూడా ఏర్పాటు చేసుకుంది. ఆర్‌టిసి స్థలాలను బయటి వాళ్లకు అద్దెకు ఇవ్వకుండా సొంతంగా ఆర్‌టిసి పెట్రోల్ బంకులను నడుపుతూ తద్వారా ఆదాయాన్ని కూడా పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే నాలుగు చోట్ల పెట్రోల్ బంకులను ఆర్‌టిసి ఆపరేట్ చేస్తోంది. మరో 21 చోట్ల పెట్రోల్ బంకులను ఆపరేట్ చేయడానికి అవసరమైన అనుమతుల కోసం ఆర్‌టిసి ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తద్వారా కూడా ఆర్‌టిసికి ఆదాయం ప్రత్యామ్నాయంగా సమకూరుతుంది. అట్లాగే లాజిస్టిక్స్‌లో కూడా ప్రైవేటు లాజిస్టిక్స్ నిర్వాహకులతో కాకుండా కార్గో లాంటి ప్రభుత్వం నడిపే ప్రభుత్వ రంగ సంస్థలు ఏవైతే ఉన్నాయో ఆయా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కూడా ఆర్‌టిసి అప్రోచ్ అయి, బయటి నిర్వాహకులు ఇచ్చే రేటు కంటే తక్కువ రేటుకు కార్గో నడుపుతామని చెప్పాం. ఇప్పటివరకు విద్యా శాఖ, ఎపిఎస్ఐడిసి, వైద్య, ఆరోగ్య శాఖ, ఏపీ మార్క్‌ఫెడ్, ఇఎస్ఐ వంటి ప్రభుత్వ శాఖలు ఆర్‌టిసి లాజిస్టిక్స్‌ను ఉపయోగించుకుంటున్నాయి.

అట్లాగే మీద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు తెలియజేస్తున్నాను. ఆర్‌టిసి లాజిస్టిక్స్‌ను అన్ని ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకుని తద్వారా ఆర్‌టిసి బలోపేతానికి అవకాశం కల్పించమని, బయటి మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకే ముందుకు వచ్చే ప్రభుత్వ శాఖలకు సేవలందిస్తామని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇప్పటికే ప్రైవేటు స్థలాలను అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే అద్దెలను కొత్తగా మరో 51 స్థలాలకు బిఓటి ప్రాజెక్టు క్రింద టెండర్లు పిలిచి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్‌టిసి ఆదాయం పొందడం కోసం ప్రక్రియ ప్రారంభమైంది, ప్రాసెస్‌లో ఉంది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్‌టిసి ఆదాయాన్ని పొందడం కోసం ప్రయత్నం చేస్తున్నాం.

అట్లాగే మూడవ ప్రశ్నకు సంబంధించి ఆర్‌టిసిని బలోపేతం చేయడం కోసం ఇప్పటి వరకు 80 ఇంద్ర బస్సులను కొనుగోలు చేశాం. మరో నాలుగు అమరావతి బస్సు సర్వీసులు, లగ్జరీ సర్వీసులతోపాటు 18 మల్టీ యాక్సిల్ డాల్ఫిన్ Volvo cruiser పేరుతో విశాఖపట్టణానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఆర్‌టిసి నడుపుతోంది. మరో 304 నాన్ ఏసీ బస్సులు ముఖ్యంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను కొనుగోలు చేసి ఆర్‌టిసిని బలోపేతం చేస్తున్నాం. ప్రయాణికులను ఆకర్షించడం కోసం ఆర్‌టిసి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అట్లాగే త్వరలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు వంద ఎలక్ట్రిక్ బస్సుల సర్వీసులను పెంచుతున్నాం. ఏప్రిల్ 30వ తారీఖు నుంచి బస్సులు ఉపయోగంలోకి వస్తాయి. తిరుపతి నుండి తిరుమలకు అట్లాగే తిరుపతి చుట్టు ప్రక్కల ఉండే నెల్లూరు, చిత్తూరు, కడప, మదనపల్లి, తిరుపతి విమానాశ్రయానికి 100 ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు

ఒప్పందం కుదుర్చుకున్నాం. ఆర్‌టిసి బస్టాండ్‌లన్నింటిలోని టాయ్‌లెట్స్‌ను హైజినిక్‌గా ఆధునీకరించి మెయింటేన్ చేస్తూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటుచేస్తూ తద్వారా ఆర్‌టిసిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రవీంద్రనాథ్ రెడ్డి గారూ.... గౌరవ సభ్యులకు సూచన. క్వశ్చన్ అవర్‌కు చాలా సమయం వినియోగించాం. దయచేసి మీరు సహకరించండి. Please confine to the question........ You are very much interested about APSRTC. I know that.

శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (SRI POCHIMAREDDY RAVINDRANATH REDDY)(కమలాపురం): అధ్యక్షా, మీరు చెప్పింది నిజమే. ఆర్‌టిసి వ్యవస్థతో దాదాపు 30 సంవత్సరాల నుండి నాకు అవినాభావ సంబంధం ఉంది. ఆర్‌టిసి యూనియన్‌లో అధ్యక్షుడిగా పనిచేశాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నాకు తెలుసు. అందుకే చెప్పాను.

శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (SRI POCHIMAREDDY RAVINDRANATH REDDY): అధ్యక్షా, నాకంటే ముందు పేర్ని నాని గారి తండ్రి పేర్ని కృష్ణమూర్తి గారు నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు రాష్ట్ర అధ్యక్షులుగా ఉండేవారు. ఆయన విరమించుకున్న తరవాత అప్పటి నుండి ఇప్పటి వరకు స్టేట్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న పరిస్థితి. అందుకే ఆర్‌టిసి అంటే ఈ శాసనసభలో మాట్లాడగలిగేది నేనొక్కడినే కాబట్టి ఆర్‌టిసి ఉద్యోగులందరూ ఎదురుచూస్తుంటారు.

సబ్జెక్ట్‌లోకి వస్తున్నాను. 2004కు ముందు చాలా దారుణమైన పరిస్థితి ఆర్‌టిసికి ఉండేది. 2004కు ముందు చాలా కాలం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. చంద్రబాబు నాయుడు గారు దాదాపు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నారు. అంతకు ముందు ఎన్.టి.రామారావు గారు కూడా కొంత కాలం ముఖ్యమంత్రిగా అధికారంలో ఉండేవారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో మిగతా ఇండస్ట్రీస్‌ను ఏ విధంగా నిర్వీర్యం చేశారో, అందులో భాగంగానే ఆర్‌టిసిని కూడా నిర్వీర్యం చేశారు. అటువంటి కార్యక్రమం వారి హయాంలోనే జరిగింది. వారి హయాంలో కోఆపరేటివ్ సెక్టార్‌లో దాదాపు 57 ఇండస్ట్రీస్ మూతపడ్డాయి. వాటిని తెలుగుదేశం పార్టీ నాయకులకు, వాళ్ల బినామీలకు పప్పుబెల్లాలుగా చంద్రబాబు నాయుడు గారి హయాంలో పంచిపెట్టారు. ఆ పరిస్థితిని మనం చూశాం. అందులో భాగంగానే ఆర్‌టిసిని కూడా నిర్వీర్యం చేశారు. వారి హయాంలో ఆర్‌టిసిని నాలుగు భాగాలుగా విభజించారు. అందులో ఒకటి కేశినేని ట్రావెల్స్, జె.సి. ప్రభాకర్ రెడ్డి ట్రావెల్స్ తదితరులకు ఆర్‌టిసిని అమ్మేందుకు చంద్రబాబు నాయుడు గారు సిద్ధపడి ప్రయత్నించిన పరిస్థితి మనకు తెలిసిందే. వారి హయాంలో ట్యాక్స్‌లను కూడా విపరీతంగా పెంచారు. గత ప్రభుత్వాలు ఆర్‌టిసికి ఇస్తున్న సపోర్టును చంద్రబాబు నాయుడు గారి హయంలో ఎప్పుడూ ఇచ్చేవారు కాదు. అంతేకాకుండా ఆర్‌టిసి నుంచి ట్యాక్స్ రూపంలో కూడా 15 శాతం చొప్పున ఎక్కడా

లేని విధంగా, భారతదేశంలో ఏ ట్రాన్స్‌పోర్ట్‌లో లేని విధంగా 15 శాతం వసూలు చేసి నిర్వీర్యం చేశారు. ఆ పరిస్థితిని అధిగమించడానికి 2004 సంవత్సరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో ప్రయత్నం జరిగింది, సఫలీకృతులయ్యారు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత వాస్తవంగా చెప్పాలంటే ఆర్‌టిసికి పునర్వైభవం తీసుకువచ్చిన పరిస్థితి వారి హయాంలో జరిగింది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో పెంచిన 15 శాతం ట్యాక్స్‌ను ఏడున్నర శాతానికి తగ్గించారు. అదేకాకుండా గతంలో ఆర్‌టిసి ఇస్తున్న పాస్‌లకు సంబంధించి 50 శాతం మాత్రమే ప్రభుత్వం రీయింబర్స్ చేసేది. దాన్ని రాజశేఖరరెడ్డి గారి హయాంలో నూరు శాతం పాస్‌లకు రీయింబర్స్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూరు శాతం రీయింబర్స్‌మెంట్ చేసిన తరవాత అప్పటి వరకు బకాయిలు ఉన్న రూ.300.00 కోట్లను ప్రభుత్వం ఆర్‌టిసికి చెల్లించి ఆదుకుంది. దానితో పాటు ప్రతి సంవత్సరం ప్రభుత్వం రూ.500.00 కోట్లను ఆర్‌టిసికి ఇచ్చేది. ఆ మొత్తాన్ని ఆర్‌టిసి కొత్తగా బస్సుల కొనుగోలుకు వెచ్చించేది. ఆర్‌టిసిని బలోపేతం చేసే కార్యక్రమం రాజశేఖరరెడ్డి గారి హయాంలో జరిగింది.

అంతేకాకుండా ఆర్‌టిసి కార్మికులకు, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు రాజశేఖరరెడ్డి గారి హయాంలో పరిష్కరించబడ్డాయి. ఆనాడు ఆర్‌టిసిలో క్యాజువల్ ఉద్యోగులుగా పనిచేసేవారు. ఆనాడు దాదాపు ఐదు వేల మంది క్యాజువల్ ఉద్యోగులను ఆర్‌టిసిలో రెగ్యులరైజ్ చేసిన ఘనత శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిది. దాదాపు 27 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్స్ ఆర్‌టిసిలో పనిచేస్తుండేవారు. వాళ్లకు ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి గతంలో ఉండేది. అటువంటి పరిస్థితుల్లో పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్స్‌ను ఆర్‌టిసిలో రెగ్యులరైజ్ చేసిన ఘనత రాజశేఖరరెడ్డి గారిదే. ఆయన హయాంలో ఏపిఎస్ఆర్‌టిసి బాగా అభివృద్ధిలోకి రావడం జరిగింది. ఎందుకంటే, ఆర్‌టిసి మూసివేసే దశ నుండి రాజశేఖరరెడ్డి హయాంలో బయటపడింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఆర్‌టిసిలో దాదాపుగా 1.20 లక్షల మంది కార్మికులు ఆర్‌టిసి పై ఆధారపడిన పరిస్థితిని మనం చూశాం. అటువంటి పరిస్థితుల నుంచి ఆర్‌టిసిని బయట వేసిన రాజశేఖరరెడ్డి గారిని ప్రతి ఒక్కరూ తప్పకుండా గుర్తు చేసుకోవాలసిన అవసరం ఉంది. ఆ తరవాత అధికారంలో ఉన్న పరిపాలకులు ఎవ్వరూ ఆర్‌టిసిని నష్టాల్లోనుంచి బయటపడే ప్రయత్నం చేయకపోగా ఆర్‌టిసిని మళ్లీ నిర్వీర్యం చేసిన పరిస్థితి. ఆర్‌టిసి ఉద్యోగులకు, కార్మికులకు జీతాలివ్వాలంటే నెలకు రూ.150.00 కోట్ల వరకు బ్యాంకుల నుండి అప్పు తెచ్చి ఇవ్వాల్సిన పరిస్థితి గతంలో ఉండేది. లేకుంటే జీతాలిచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఆనాడు ఆర్‌టిసిలో పనిచేసే వారికి ఉద్యోగ భద్రత లేని పరిస్థితి ఉండేది. ఆర్‌టిసి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉండేది. ఆ పరిస్థితుల నుంచి వచ్చిన డిమాండే కార్మికులను, ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలనేది. ఎందుకంటే ఆర్‌టిసి కార్మికులందరిపైన గతంలో బాగా పని ఒత్తిడి ఉండేది. ఆర్‌టిసి బస్సులు టైమ్ ప్రకారం నడుస్తాయి. బస్సు బయలుదేరే సమయానికి వచ్చిన ప్రయాణికులను ఆర్‌టిసి ఎంప్లాయిస్ ఎక్కించుకుని గమ్య

స్థానాలకు చేరుస్తారు, లేకుంటే లేదు. అంతేకానీ, ఎంప్లాయిస్ పల్లెలకు వెళ్లి ప్రయాణికులను పిలుచుకుని వచ్చి ఆర్‌టిసి బస్సుల్లో ఎక్కించుకునే పరిస్థితి ఉండదు. ఆర్‌టిసి ఉద్యోగులకు టార్గెట్ పెట్టి, టార్గెట్ అధిగమించకపోతే వాళ్లకు పనిష్‌మెంట్ ఇస్తున్న పరిస్థితిని మనమంతా చూశాం.

ఉ.11.30

నిజంగా ఆర్టీసీ కార్మికులందరిపై బాగా ఒత్తిడి కూడా ఉండేది. ప్రజలు బస్సు ఎక్కితేనే వారు తీసుకుని వెళ్లగలరు. ప్రతి రోజు ఆర్టీసీ సిబ్బందికి కొన్ని టార్గెట్లు ఇచ్చి అవి రీచ్ కాకపోతే వారికి పనిష్మెంట్లు ఇచ్చిన పరిస్థితిని గతంలో మనమంతా చూశాము. అటువంటి పరిస్థితుల్లో ఉన్న ఆర్టీసీ కార్మికులు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేసినపుడు ఆయనకు మొర పెట్టుకోవడం జరిగింది. ఆనాడు ఆయన ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే ఒక కమిటీని నియమించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగింది. దానివల్ల ఆర్టీసీ ఉద్యోగుల జీతాల కోసం దాదాపు రూ.3600కోట్లు ప్రతి సంవత్సరం ప్రభుత్వం భరించవలసి వస్తోంది. ఇది ఒక్క జగన్మోహన్ రెడ్డి గారి వల్లనే సాధ్యమైంది. ఇది చాలా గొప్ప విషయం. గతంలో ఇదే డిమాండు వచ్చినపుడు నష్టాల్లో ఉన్న సంస్థను ఏ ప్రభుత్వమైనా విలీనం చేస్తుందా అని చంద్రబాబు నాయుడు గారు వెంటనే తోసిపుచ్చడం జరిగింది.

అధ్యక్షా, కొవిడ్ సమయంలో కొన్ని నెలల పాటు లాక్‌డౌన్ విధించడం వల్ల ఆర్టీసీ బస్సులను ఆపివేసిన సంగతిని మనం చూశాము. దానివల్ల దాదాపు రూ3800కోట్లు ఆర్టీసీ సంస్థకు నష్టాలు వచ్చాయి. ఆ సంస్థ ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం భరిస్తుందని, రానున్న రెండు సంవత్సరాల్లో సంస్థకు వచ్చే ఆదాయం ద్వారా అప్పులను తీర్చాలని ఆర్టీసీ సంస్థ మేనేజ్‌మెంటును ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. కొవిడ్ అనేక దశల్లో రావడంతో ఆర్టీసీ సంస్థ మేనేజ్‌మెంటుకు మరిన్ని నష్టాలు రావడం వల్ల మరో రెండు సంవత్సరాలు ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం సపోర్ట్ చేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడం కోసం కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని మంత్రిగారు చెప్పారు. బిఓటి పథకం క్రింద ఖాళీ స్థలాల్లో వాణిజ్యపరంగా అభివృద్ధి చేస్తున్నట్లుగా మంత్రిగారు సమాధానమిచ్చారు. కొన్ని చోట్లనే ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పట్టణాలు, నగరాలు బాగా అభివృద్ధి చెందడం వల్ల ప్రస్తుతం బస్టాండ్లన్నీ పట్టణాలు, నగరాల మధ్యలో ఉన్నాయి. ఉదాహరణకు కడపలో చిన్నచిన్న షెడ్లను షాపు యజమానులే నిర్మించుకుని నెలకు రూ.1500లు లేదా రూ.2వేలు అద్దెను చెల్లించడం జరుగుతోంది. ఆ షెడ్లను తొలగించి వాటి స్థానంలో ఆర్టీసీ సంస్థే కమర్షియల్ కాంప్లెక్సులు, మల్టీప్లెక్సుల నిర్మాణం చేపడితే తప్పకుండా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశముంది.

అధ్యక్షా, ఆర్టీసీ సంస్థ ఒక అడ్వర్టయిజ్‌మెంట్ వింగ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి ప్రకటనల ద్వారా ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశముంది. ఎందుకంటే, ప్రతి రోజూ కొన్ని వేల మంది బస్టాండ్లకు రావడం జరుగుతుంది. బస్టాండ్లలో కార్నర్ మరియు ఇతర ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగుల

కోసం ఆర్టీసీ సంస్థ స్థలాన్ని కేటాయించి ప్రకటనలను ప్రోత్సహించినట్లయితే సంస్థకు ఎక్కువ ఆదాయం వస్తుంది.

అధ్యక్షా, ఎలక్ట్రిక్ బస్సులను కూడా ఇంకా పెద్దఎత్తున తీసుకురావలసిన అవసరముంది. తిరుమల తిరుపతి దేవస్థానం కొండపై 100 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఎటువంటి ఆర్థికభారం పడకుండా ఆర్టీసీ సంస్థకు అద్దె పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులు సరఫరా చేయడానికి చాలా కంపెనీలు ముందుకు వస్తాయి. ప్రభుత్వం ఆ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడవలసిన అవసరముంది. ఈ చర్యలు తీసుకుంటే పర్యావరణాన్ని కూడా పరిరక్షించినట్లు అవుతుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, అధికారులకు కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులు, అధికారులకు డెజిగ్నేషన్ విషయంలో కొంత తేడా ఉంటుంది. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి దాదాపు 2 సంవత్సరాలైంది. పై స్థాయిలో పనిచేస్తోన్న ఉద్యోగులకు నష్టం జరుగుతుందనే ఉద్దేశంతో ఈ అంశం ఇంకా పెండింగ్‌లో ఉంది. ఆర్టీసీలో ఉద్యోగుల డెజిగ్నేషన్లకు సంబంధించిన దస్త్రం ఆర్థికశాఖ వద్ద ఉంది. దాని వల్ల క్రింది స్థాయి ఉద్యోగులకు చాలా నష్టం జరుగుతోంది. ఆర్థిక శాఖా మంత్రి గారు దయచేసి వెంటనే తగిన చర్యలు తీసుకుంటే క్రింది స్థాయి ఉద్యోగులకు మేలు జరుగుతుందని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొవిడ్ వల్ల 320 మంది ఆర్టీసీ ఉద్యోగులు చనిపోయారు. ఆర్టీసీ ఉద్యోగులంతా డబ్బులను సేకరించి రూ.5లక్షల చొప్పున చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కొవిడ్ సమయంలో ఆర్టీసీ బస్సులను మొబైల్ టెస్టింగ్ కేంద్రాలుగా కూడా ఉపయోగించారు. దీనికి ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున ఆర్టీసీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేయవలసిన అవసరముంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో చాలా నిధులు ఉన్నాయి. ఈ సంస్థ నుంచి నిధులను తెచ్చుకుని ఆర్టీసీలో టాయిలెట్ల పరిశుభ్రత కోసం ఉపయోగించవచ్చు.

అధ్యక్షా, ఆర్టీసీ ఉద్యోగుల వైద్యం కోసం గతంలో రెఫరల్ ఆసుపత్రులు ఉండేవి. ఈ సంస్థ ప్రభుత్వంలో విలీనం అయిన తర్వాత ఇ.హెచ్.ఎస్.లో ఉన్న కొన్ని సమస్యల వల్ల ఉద్యోగుల నుంచి ఆర్టీసీ మేనేజ్‌మెంట్ డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది గానీ వారికి సరిగా వైద్యం అందడం లేదు. దానిలో ఉన్న లోపాలను మేనేజ్‌మెంట్ తప్పకుండా సరిదిద్దవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఆర్టీసీ నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రూ.1000లు, రూ.1500లు, రూ.2వేలు మాత్రమే పెన్షన్ వస్తోంది. వారు ఎంతో శ్రమించి, అలసిపోయి ఉద్యోగాల నుంచి పదవీ విరమణ పొందారు. రూ.1000లు, రూ.1500ల పెన్షన్‌తో వారి కుటుంబాలు నెట్టుకు వెళ్లలేని పరిస్థితి మనకు కనపడుతోంది. బీపిఎల్ కుటుంబాలకు ఏ విధంగా రేషన్ కార్డులు ఇస్తామో వీరిని కూడా ఆ విధంగానే ప్రభుత్వం ఆదుకోవాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీ వద్ద చాలా సబ్జెక్టు ఉంది. ఈ అంశంపై సూచనలు చేస్తూ వ్రాతపూర్వకంగా ప్రభుత్వానికి ఒక రిపోర్టు పంపించండి.

ఉ.11.40

శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (SRI POCHIMAREDDY RAVINDRANATH REDDY): ముగిస్తున్నాను సార్.. పదవీ విరమణ చేసిన కొంత మంది ఆర్‌టీసీ ఉద్యోగుల నెల పింఛను కేవలం రూ.1000 నుండి రూ.2000 లోపు ఉంటుంది. పేదలకు ప్రభుత్వం రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చినట్లుగానే ఆర్టీసీ పింఛనుదారులకు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వం ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA)(సాలూరు): గౌరవ సభ్యులు చెప్పినట్లు గతంలో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేయకుండా ఉంటే ఈ రోజు ఆర్‌టీసీ ఉండేదే కాదు. అలాగే జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కాకుండా ఉంటే సుమారు 53వేల మందికి పైగా ఆర్.టి.సి ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనమై అయ్యి ఉండే వారు కాదు. ఆర్.టి.సి ప్రభుత్వంలో విలీనం కాక మునుపు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదు, జీతాల కోసం ఎదురు చూస్తుండేవారు. అటువంటి పరిస్థితులను గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మార్చారు. ఆర్‌టీసీని లాభదాయకంగా తీసుకురావడం కోసం చేపట్టిన చర్యలను గౌరవ మంత్రి గారు వివరించారు. ప్రయాణీకులు12 శాతానికి పడిపోయిన తరుణంలో ఆర్టీసీని బలోపేతం చేయడానికి ఇతరత్రా మార్గాలను కనుగొనాల్సి ఉంటుంది. రెవెన్యూ, నాన్ రెవెన్యూ రూట్స్‌కు అనుమతి ఇచ్చే సమయంలో ప్రజల సౌకర్యార్థం రెవెన్యూ రూట్లను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రైవేట్ బస్‌లను వారికి నచ్చిన విధంగా నడుపుతున్నారు, అలా కాకుండా ఆర్‌టీసీ బస్‌లను ఏ విధంగా నడుపుతున్నారో అదే విధంగా నడిపించినట్లైతే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది, ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుంది. మెరుగైన ఫలితాలు రాగలవు. మంత్రి గారిని తమ ద్వారా నాలుగు ప్రశ్నలు అడుగుతున్నాను. బస్‌లో సాధారణంగా ఒక డ్రైవర్, కండెక్టర్ ఉంటారు. కాని ఒక డ్రైవర్ వచ్చి బస్‌లో ఎక్కి కూర్చున్న ప్రయాణికులకు టికెట్స్ కొట్టి దిగిపోతారు. మరొక డ్రైవర్ వచ్చి ఆ బస్‌ను తీసుకు వెళుతుంటారు. ఇంకొక పాసింజర్ వచ్చి బస్ ఎక్కుతానంటే టికెట్స్ కొట్టడం పూర్తయింది మీరు ఎక్కడానికి వీలు లేదని అంటున్నారు. ఆ విధంగా ఒన్‌మేన్ సర్వీసు కాకుండా బస్సుల్లో కండెక్టర్లను నియమించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా అని అడుగుతున్నాను. ప్రజా రవాణా సంస్థలో పనిచేస్తున్న వారిలో ముఖ్యంగా డ్రైవర్లకు కంటి చూపు మందగిస్తుంది కాబట్టి వారి పదవీ కాలం 62 సంవత్సరాల నుండి 55 లేదా 58 సంవత్సరాలకు తగ్గించే విషయంపై ఆలోచించాలి. లేదా ఎవరైతే అనారోగ్య కారణాలచే బాధపడుతూ.. ఎవరైతే వారంతట వారే పదవీ విరమణ కోరుకుంటారో అటువంటి వారికి పదవి విరమణ గావించే వెసులుబాటు, ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఏమన్నా ఉన్నాయా అని తమద్వారా మంత్రి గారిని

అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని టికెట్ రేట్లు పెంచలేదు, రేట్లు పెంచని కారణంగా సంస్థ నష్టపోతుంది. కాబట్టి అనుకున్న విధంగా రెవెన్యూ పెంచలేకపోతున్నాం అంటున్నారు. టికెట్ ధరలు పెంచకుండా, సంస్థ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఏదైనా ఉందా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. సంస్థలో పనిచేస్తూ పదవీకాలం ముగియక మునుపే మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లోని వారి అనుయాయులకు కారుణ్య నియామకాలు చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా అని తమద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH): అధ్యక్షా, ఏపీఎస్ఆర్టీసీపై ఈ సభలో చర్చించుకుంటున్నామంటే అందుకు ఆ దేవుడు డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారే కారణం. ప్రజా ప్రస్థాన పాదయాత్ర సందర్భంగా ఆనాటి ఆర్టీసీ కార్మికులు వారి భార్యా బిడ్డలతో సహా రాజశేఖరరెడ్డి గారి దగ్గరకు వచ్చి ఆర్టీసీ సంస్థను చంద్రబాబు నాలుగు విభాగాలుగా విభజించి ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పగించబోతున్నారని చెప్పుకుంటే నేను వస్తున్నాను, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంస్థను బలోపేతం చేస్తాను అని వారితో చెప్పారు. ఆరోజు నేను కూడా విజయవాడ డివిజన్‌కు జోనల్ చైర్మన్‌గా పనిచేస్తున్నాను. వెంటిలేటర్‌పై ఉన్న ఆనాటి ఆర్టీసీ సంస్థకు రూ.450 కోట్లు ఇచ్చి ప్రాణం పోసిన మహానుభావుడు డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు అని గుర్తుకు తెచ్చుకుంటున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆసియా ఖండంలో కెల్ల అతి పెద్ద ప్రజా రవాణా సంస్థ ఏపిఎస్ ఆర్టీసి. ఆనాడు వెంటిలేటర్‌పై ఉన్న సంస్థను రాజశేఖరరెడ్డి గారు బ్రతికించారు. ఆ సంస్థలో సుమారు 52వేల కుటుంబాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు. ఒక్కో కార్మికుని కుటుంబానికి నలుగురు సభ్యుల చొప్పన చూసినా సుమారు 2.00 లక్షల మందికి అన్నం పెడుతున్న మహానుభావుడు జగన్మోహన్ రెడ్డి గారు. తమ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమంటే కరోనా కష్టకాలంలో ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాలు ఎంత చెల్లించారు? ప్రజలు ఆటోలు, లారీలల్లో ప్రయాణించడం మనం చూస్తున్నాము. ఆటోలో ముఖ్యంగా డ్రైవర్‌కు ఇరువైపులా ప్రయాణికులు ఉండటం కూడా చూస్తున్నాం. ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆర్టీసీని బలోపేతం చేయడంతోపాటు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సంస్థను బ్రతికించిన డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారికి జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): ఆర్టీసి బలోపేతం చేయడం కోసం రాజశేఖరరెడ్డి గారు, జగన్మోహన్ రెడ్డి గారు విశేషంగా కృషి చేశారు. తమద్వారా మంత్రి గారికి రెండు సూచనలు చేయదలచుకున్నాను. విజయవాడ పట్టణానికి ఆర్టీసీ బస్ స్టాండ్ ఒక పక్కకు ఉంటుంది. ప్రజలు ఆ బస్టాండ్‌కు వెళ్లాలంటే బస్టాండ్ చుట్టు ప్రక్కల ఉండే ప్రైవేట్ బస్ ఆపరేటర్లను దాటుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. ఆర్టీసీ బస్‌స్టాండ్‌లోకి వెళ్లాల్సిన ప్రయాణికులను ప్రైవేట్ బస్ ఆపరేటర్లు వారి బస్సులోకి ఎక్కించుకుంటూ ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నారు. విజయవాడ

పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రయాణీకులను పికప్ చేసుకుంటూ విజయవాడ పట్టణంలో ప్రైవేట్ బస్ ఆపరేటర్లను కట్టడి చేయవలసిన ఆవశ్యకత ఉంది.

ఉ.11.50

రెండవ పాయింట్, విజయవాడ చుట్టుప్రక్కల, విజయవాడ నగరానికి విదేశాల నుంచి వచ్చే ప్రయాణీకులు ప్రతి రోజూ వందల మంది ఉంటారు. హైదరాబాదుకు ఫ్లైటు అర్థ రాత్రి పన్నెండు, ఒంటిగంట ప్రాంతంలో వస్తుంది. అక్కడినుంచి విజయవాడకు రావాలంటే మరుసటి రోజు ఉదయం వరకూ బస్సులు లేవు. కాబట్టి అమరావతి లేదా వెన్నెల బస్సులను కచ్చితంగా ఆ రెండు గంటల ప్రాంతంలో హైదరాబాదు ఎయిర్‌పోర్టు వద్ద పెడితే, ప్రయాణీకులందరూ విజయవాడకు రావడానికి వీలుంటుంది. వాళ్లంతా చాలాసార్లు రిప్రజెంటెషన్ కూడా ఇచ్చారు కాబట్టి మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకోవడంలో ప్రైవేటు బస్సులను నియంత్రించడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, అలాగే విదేశాల నుంచి వచ్చే ప్రయాణీకులకు హైదరాబాదు ఎయిర్‌పోర్టు వద్ద సౌకర్యం కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY) (పీలేరు): అధ్యక్షా, మామీద మీరు సీతకన్ను వేశారు. పూర్వాశ్రమం నుంచీ మనకు అనుబంధం ఉంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇక్కడ పూర్వాశ్రమం, పరాశ్రమం అని ఉండదు. ఒక పద్ధతి ప్రకారం వెళ్తుంది. మీకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను, మాట్లాడండి.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY): అధ్యక్షా, ముఖ్యంగా, ఈ ఆర్టీసీ ఫలహార శాలల్లో (ఆర్టీసీ క్యాంటిన్లలో) భోజనంలో ఏమాత్రం నాణ్యత లేదు. మేము దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేటప్పుడు విజయవాడ నుంచి హైదరాబాదు, తిరుపతికి వెళ్లేటప్పుడు చాలా ఆర్టీసీ ఫలహార శాలల్లో నాసిరకం భోజనం ఉంటోంది. చాలామంది ప్రయాణీకులు ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో భోజనం చేయకుండా, ప్రాంగణం బయట ఉన్న హోటల్స్‌కు వెళ్లి భోజనం చేస్తున్నారు. ఇది తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా తిరుపతి రీజియన్‌లో కాలం చెల్లిన బస్సులు చాలా ఉన్నాయి. పల్లె వెలుగు బస్సులు, అదే విధంగా బయటి పట్టణాలకు వెళ్లే బస్సులు కూడా చాలా ఉన్నాయి. అంటే నిర్ణీత కిలోమీటర్లు తిరగాల్సిన వాటికంటే ఎక్కువ కిలోమీటర్లు తిరిగిన బస్సులున్నాయి. వాటివల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాలం చెల్లిన బస్సుల గురించి కూడా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా ప్రైవేటు ఓల్వో బస్సులు ఈ రోజు ఆర్టీసీకి పోటీగా నడుస్తున్నాయి. వాళ్లకు మాత్రం లాభాలు వస్తున్నాయి. ప్రైవేటు బస్సులు లాభాలను ఆర్జించేటప్పుడు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉన్న

బస్సులు ఎందుకు లాభాలను ఆర్జించడం లేదు? హైదరాబాదు, షిరిడి, బెంగళూరు, ఇంకా దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సులు ఈ రోజు లాభాల్లో నడుస్తున్నాయి. దీనిమీద అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఆర్టీసీ ఎండీగా ద్వారకా తిరుమల రావుగారు వచ్చారు. చాలా మంచి అనుభవం, సమర్థత కలిగిన అధికారి, వారి ఆధ్వర్యంలోనైనా ఈ ఆర్టీసీ సంస్థ లాభాల బాటలో నడవాలని కోరుతున్నాను.

అదే విధంగా మా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు నుంచి విజయవాడ, బెంగళూరు, హైదరాబాదు దూర ప్రాంతాలకు బస్సులు లేవు. కాబట్టి ఆ సర్వీసులను కూడా నడపాలని మనవి చేస్తున్నాను.

చివరిగా, ఒక్క అంశం. మేము గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించేటప్పుడు వాళ్లకు సర్వీసులు కావాలని మాకు అర్జీలు ఇస్తారు. మేము ఎండార్స్ చేసి పంపించిన తరవాత, ఫోన్ చేసి అయ్యా వారికి సర్వీసులు నడపాలి, ప్రజలు మాకు విజ్ఞప్తి చేస్తున్నారు, మేము శాసనసభ్యులం, మీరు వెంటనే స్పందించండీ అంటే కొంతమంది ఆర్టీసీ డిపో మేనేజర్లు స్పందించడం లేదు. శాసనసభ్యులు ఏదైతే సిఫార్సులు చేస్తారో, ఎందుకంటే శాసనసభ్యులు సిఫార్సులు చేసేది కూడా ప్రజల కోసమే. గ్రామీణ ప్రాంతంలో బస్సులు నడపాలి, ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలని. దీనిమీద అధికార యంత్రాంగానికి, మంత్రిగారికి కూడా మనవి చేస్తున్నాను. శాసనసభ్యులు ఏదైతే లేఖ ఇస్తారో కచ్చితంగా దానిని గౌరవించాలి. వాటిమీద స్పందించే పరిస్థితి కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) (జగ్గయ్యపేట)ః అధ్యక్షా, ఈ రోజు ఏపీఎస్ ఆర్టీసీకి జాతీయ స్థాయిలోనే మంచి గుర్తింపు ఉంది. మన పక్కనున్న తెలంగాణ ఆర్టీసీ కన్నా, కేరళ రాష్ట్ర ఆర్టీసీ కన్నా మన ఆంధ్రప్రదేశ్ బస్సులంటే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. అయినప్పటికీ ఆర్టీసీని ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి చిన్న సూచన చేస్తున్నాను. ఇవాళ మనకు గ్రామీణ ప్రాంతంలో బస్సులు బాగా తక్కువగా ఉన్నాయి. ఎందుకంటే సంస్థకు బాగా నష్టాలు వస్తున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో బస్సులను బాగా తగ్గించేశారు, దూర ప్రాంతాలకు సర్వీసులను బాగా పెంచారు. కనీసం మినీ బస్సులైనా ఏర్పాటు చేయండి. ఆటోలలో ఎక్కువ మంది ప్రయాణీకులను ఎక్కించుకోవడం వల్ల చాలా ప్రమాదాలకు గురవుతున్నారు. 25మంది పట్టే మినీ బస్సులను ఏర్పాటుచేస్తే తప్పకుండా లాభాలు వస్తాయి.

ముఖ్యంగా తెలంగాణ సరిహద్దులో ఉన్న మన కృష్ణా జిల్లాకు ఈ మధ్య బస్సులు బాగా తగ్గించారు. తెలంగాణ బస్సులే ఎక్కువగా కృష్ణా జిల్లాకు వస్తున్నాయి. కృష్ణా జిల్లా నుండి తెలంగాణ

ప్రాంతానికి ఎక్కువ బస్సులు వెళ్లడం లేదు. తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు కిలోమీటర్లు షేర్ చేసుకోవడంలో, మనకు కిలోమీటర్లు తగ్గడం వల్ల బస్సులు నడకపకపోవడంతో చాలా మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రాంతాల నుంచి కృష్ణా జిల్లాకు బస్సులు రావడం లేదు. దానివల్ల ఈ మధ్య చాలామంది ప్రయాణీకులు ఇబ్బందులకు గురవ్వటమే కాకుండా, వేరే ప్రైవేటు సర్వీసులకు ఎక్కువ మంది ఎంగేజ్ అవుతున్నారు. గతంలో ఆర్టీసీలో మినీ సర్వీసులుండేవి. 25సీట్లు ఉన్న బస్సులను కొంచెం ప్రోత్సహించండి. తప్పకుండా లాభాలు కూడా వస్తాయి. అవసరమైతే టికెట్ల రేటు కొంచెం పెంచినా కూడా ఇవాళ ప్రయాణీకులు భరించడానికి సిద్ధంగా ఉన్నారు. మనం ఆటోలను ఎక్కువగా ప్రోత్సహించడం వల్ల ..... ఆటోలు కూడా నడవాలి. కానీ ఎక్కువగా వాళ్లు ఓవర్‌లోడ్ వేసుకుని వెళ్లిపోతున్నారు. కాబట్టి మినీ బస్సులను ప్రోత్సహించాలని కోరుతున్నాను.

అలాగే కిలోమీటర్ల రేషియో ప్రకారం, ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణకు వెళ్లే కిలోమీటర్లను కూడ మనం పెంచాలని కోరుతున్నాను. మన ఆర్టీసీ క్యాంటిన్లు ఎక్కడా శుభ్రంగా ఉండడం లేదని ఇందాక గౌరవ సభ్యులు కూడా తెలియజేశారు. బస్టాండ్‌లను కూడా ఈ మధ్య కాలంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గతంలో బస్టాండ్ల మీద కొంచెం దృష్టి పెట్టేవారు, శుభ్రంగా ఉండేవి. ఇవాళ బస్టాండ్ల నిర్వహణే లేదు. బస్టాండ్లలో కంట్రోలర్స్‌ను కూడా తగ్గించేశారు. బస్టాండ్లను శుభ్రంగా ఉంచడం ఒకటి, అలాగే విజయవాడ– హైదరాబాదు హైవేకి మొత్తం అన్నీ బైపాస్‌లు వచ్చేశాయి. హైవేలో కూడా కొన్ని బస్ షెల్టర్స్ ఏర్పాటుచేయాలి. చాలామంది హైవేలో దిగి మళ్లీ గ్రామాల్లోకి వెళ్లాలంటే కొంచెం కష్టం అవుతుంది కాబట్టి మార్జిన్స్ పక్కన చిన్న చిన్న బస్ షెల్టర్లు ఏర్పాటుచేస్తే రాత్రిపూట ప్రయాణీకులు వెయిట్ చేయడానికి, దిగడానికి అనువుగా ఉంటుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY) (పాణ్యాం): స్పీకర్ సార్, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు. ఇప్పుడు నేషనల్ హైవే రూట్లు వచ్చిన తరవాత, ఫ్లైఓవర్ బ్రిడ్జెస్ వచ్చిన తరవాత ఒకవైపే ఆర్టీసీ షెల్టర్లు ఉండడం చాలా ఇబ్బంది అయిపోయింది. కచ్చితంగా రెండు వైపులా ఆర్టీసీ షెల్టర్లు పెడితే ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. దానితోపాటు మీద్వారా గౌరవ మంత్రివర్యులకు, అధికారులకు తెలియజేసేదేమంటే, 2018లో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్యాయంగా రెడ్ శాండిల్‌ను రవాణా చేస్తున్నారనే ఉద్దేశంతో ఆర్టీసీ డ్రైవర్లను సస్పెండ్ చేశారు. కోర్టు కూడా వాళ్లు నిర్దోషులు, కచ్చితంగా వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వండి అని చెప్పిన తరవాత కూడా ఈ రోజుకి కూడా వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వలేదు. వాళ్లల్లో చాలామంది రిటైర్ అయిపోయారు, చాలామంది చనిపోయారు కూడా. ఉన్న కొద్దిమందికైనా న్యాయం చేయాలని మీద్వారా మంత్రిగారిని, అధికారులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ గారూ చాలావరకు advisory nature లోనే వచ్చాయి. మీరు నోట్ చేసుకున్నారు. కాకపోతే రిప్లై కాస్త ప్రిసైజ్‌గా ఇస్తే బాగుంటుంది. మనకు ఇవాళ చాలా బిజినెస్ ఉంది.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH (PERNI NANI): అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే బదులు అసలు ఆర్టీసి గురించి మొత్తం ఉన్నాయని చెప్పేస్తే అయిపోతుంది.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, ఏపిఎస్ ఆర్టీసీ చనిపోతుందన్న స్థితిలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి కావడం వల్ల ఆర్టీసీ నిజంగా ప్రాణం పోసుకున్న మాట వాస్తవం. అయితే, ఆర్టీసీ ఎప్పటికీ ప్రజల ఆస్తిగా ఉండటానికి అవకాశం ఏర్పడింది, దానికి పునాది పడిందీ, ఈ రోజు మార్పు జరిగిందీ అంటే, నూటికి నూరు శాతం జగన్మోహన్ రెడ్డిగారి ఆలోచన, ఆయన ధృడమైన నిర్ణయం వల్లే ఇది జరిగిందని ఎవరైనా ఒప్పుకుంటాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎన్నికలకు ముందు అప్పుడు ప్రభుత్వం నడిపిన ఆయన్ని ఆర్టీసీ కార్మికులందరూ అడిగితే "రాసి పెట్టుకోండి ఇట్లాంటి కార్యక్రమాలు జరగవు, అసాధ్యమైనవి" అని మాట్లాడితే, ఆరు నెలలు తిరక్కుండానే ఏ నోటితో అయితే "అసాధ్యం" అని ఒకాయన చెప్పారో, ఆయన కళ్లకు కనిపించేటట్టుగా ఇవాళ జగన్మోహన్ రెడ్డిగారు దానిని "సుసాధ్యం" చేసి 54,000 మంది ఆర్టీసీ కార్పొరేషన్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చి, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం మీద సంవత్సరానికి రూ.3,600కోట్లు భారమైనా, ఆ భారాన్ని భారంగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకుని ప్రభుత్వం ఇవాళ ముందుకు కొనసాగుతూ, ఆర్టీసీ ఉద్యోగులందరికీ మిగతా ప్రభుత్వ ఉద్యోగుల్లా ఠంచనుగా జీతం వస్తున్న పరిస్థితి.

మ.12.00

2014లో తెలుగువాళ్ళం రెండు రాష్ట్రాలుగా విడిపోయాం. విడిపోయిన రాష్ట్రంలో ఆర్‌టిసి ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉందో, ఎవరయినా బేరీజు వేసుకోవాలి. ఆర్‌టీసీ గురించి చెడుగా మాట్లాడేవాళ్ళు, ఈ ప్రభుత్వం గురించి తప్పుగా మాట్లాడేవాళ్ళు ఉంటే తెలంగాణాలో ఆర్‌టిసి ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉంది, ఇక్కడ ఎలా ఉందో ఒకసారి బేరీజు వేసుకుంటే మనకు అర్థం అవుతుంది. ఇవాళ గౌరవ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆర్‌టిసి రంగం మీద వారికున్న ప్రేమ మొత్తాన్ని కూడా ప్రశ్నల రూపంలో సంధించారు. కరోనా సమయంలో మేము దాదాపుగా 300 పైచిలుకు ఆర్టీసీ కార్మికులను కోల్పోయాం. కరోనా సమయంలో కూడా ప్రయాణీకులను చేరవేసే

క్రమంలో, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, సుమారు 300-400 మంది కార్మికులు చనిపోతే, వారి కుటుంబ సభ్యుల్లోని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వంలో గాని, ఆర్టీసీలో గానీ ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ తక్షణమే ఉద్యోగాలు ఇమ్మని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే కొంతమందికి ఆర్డర్లు ఇస్తున్నారు, మిగిలిన వారికి కూడా త్వరలోనే ఆర్డర్లు ఇస్తాము అధ్యక్షా. అలాగే పిఆర్సి, క్యాడర్ రెగ్యులరైజేషన్, ఈక్వలైజేషన్ జరగలేదని రవీంద్రనాథ్ రెడ్డి గారు ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాలు ఉండటం వల్ల ఫైనాన్స్ డిపార్ట్మెంట్ బడ్జెట్ తయారుచేయటం, ఆమోదింప చేసుకునే పనిలో ఉంది. కనుక ఏప్రిల్ మాసంలో కచ్చితంగా పిఆర్సి క్యాడర్ రెగ్యులరైజేషన్ అమలు చేయటం జరుగుతుంది. అట్లాగే ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రమంతటా కావాలన్నారు, నాకు, రవీంద్రనాథ్ రెడ్డి గారికి అన్నీ చేసెయ్యాలని ఉంటుంది కానీ, మాకొక మెత్తటి, గట్టి బాస్ ఉన్నారు, ఆయన, ఎక్కడ ఎలక్ట్రికల్ బస్సులు పెట్టినా కూడా, ప్రయాణికుల మీద ఒక్క పైసా భారం పడకూడదని చెప్పారు, అదీ శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు మాకు ఇచ్చిన ఆదేశం. ఆర్టీసీలో తక్కువ ఖర్చుతో ఎసి ఆపరేషన్ జరిగేది ఇంద్ర బస్సులోనే. ఈ ఇంద్ర బస్సులను ఏ ఆపరేషన్ ఖర్చులతో అయితే తిప్పగలమో, అదే రేటుకి ఎలక్ట్రికల్ బస్సులను కూడా తిప్పుకోమని చెప్పారు. అందుకోసమని ఆ రేటుకి టెండర్లు తిరుపతిలో వేశారు. కింద తిరుపతి నుంచి తిరుమల స్వామి వారి దగ్గరకు వెళ్ళడానికి కిలోమీటరుకు రూ.52.50పైసలకు వారు ఒప్పందానికి వచ్చారు. తిరుపతి నుంచి తిరుమల కొండ మీదకి 50 బస్సులు, అలాగే మరొక 50 బస్సులను, దిగువ తిరుపతి నుంచి నెల్లూరు, చిత్తూరులకి కిలోమీటరుకు రూ.44.95పైసలకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అట్లాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ గురించి కూడా వారు చెప్పింది నూటికి నూరు పాళ్ళు వాస్తవం. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రివర్గ విస్తరణ సమయంలో ఈ విషయం జగన్మోహన్ రెడ్డికి గారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. పదవీ విరమణ చేసిన ఆర్టీసి ఉద్యోగులు రూ. 1000, 1,500, 2,000, 3,000 పెన్షన్ పొందుతున్న వారికి వైట్ కార్డ్ ఎలిజిబిలిటీ ఉంది కాబట్టి అంటే పెద్ద ఇళ్ళు లేకుండా, తెల్ల కార్డు రావడానికి ఏవైతే షరతులు ఉన్నాయో, ఆ షరతులకు లోబడి వాళ్ళందరికీ, వైట్ కార్డ్ ఫెసిలిటీ కల్పించమన్నారు. నాకు తెలిసి చాలామంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వైట్ కార్డులు వచ్చాయి. మా ఊళ్ళో కూడా వచ్చాయి. ఎక్కడైనా అర్హులైన వారికి వైట్ కార్డ్లు రాకపోయినట్లయితే మా దృష్టికి తీసుకువస్తే, సంబంధిత ఊరిలో జిల్లా కలెక్టర్ల ద్వారా పర్స్యూ చేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే రాజన్న దొర గారు ఆక్యుపెన్సీ రేటు పడిపోయిందని చెప్పారు. ఆక్యుపెన్సీ రేటు కేవలం కరోనా వల్ల పడిపోయింది గానీ, ఆర్టీసీ యాజమాన్య విధానం వల్లో, కార్మికుల లోపం వల్లో కాదని వారికి తెలియచేసుకుంటున్నాను. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2019-20 సంవత్సరంలో ఆక్యుపెన్సీ రేషియో 75.32 శాతం ఉంది. ప్రస్తుతం 63.06 శాతం ఉంది. ఎందుకంటే కరోనా తరువాత క్రమేపీ పెంచుకుంటూ వెళుతున్నాము. అలాగే ప్రైవేటు బస్సులను కంట్రోల్ చెయ్యమని చెప్పారు, వారి సూచనలను తీసుకుని తప్పకుండా పాటిస్తాము. కేంద్ర ప్రభుత్వంలో కూడా రూల్స్ మారాయి, ఇంతకు ముందు స్టేజ్ క్యారేజస్ అనేవి చెయ్యకూడదు. కానీ ఇప్పుడు స్టేజ్ క్యారేజెస్ అనేవి చెయొచ్చు. రెండోది, మన దగ్గర పర్మిట్ లేకుండా, ఎక్కడ బస్సైనా,

ఎక్కడైనా తిరగొచ్చు అని one permit one India అని కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టింది. అందువల్ల ఇదివరకటిలా నియంత్రించడం కష్టం అవుతోంది అధ్యక్షా. అలాగే సింగిల్ క్రూ సర్వీసెస్ వల్ల ప్రయాణీకులను తొందర తొందరగా ఎక్కించుకుని, బస్సు తియ్యడానికి ఆత్ర పడుతున్నారు తప్ప మధ్యలో ఆపట్లేదు అంటున్నారు. కేవలం దూర ప్రయాణాలకి మాత్రమే సింగిల్ క్రూ ఆపరేషన్ ఉంటుంది దొరగారు. మఫిషిల్, షార్ట్ సర్వీసులు కండక్టర్ లేకుండా ఉండవు, కాబట్టి లాంగ్ సర్వీసుల్లో నిర్దేశిత బస్టాపుల్లో కచ్చితంగా ఆపి, ప్రయాణీకులను ఎక్కించుకోవడం గానీ, టిక్కెట్లు కొట్టడం గానీ చేస్తారని విశదీకరిస్తున్నాను. అలాగే వీఆర్ఎస్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉందా అని అడిగారు, అటువంటి ఆలోచనేమీ ఆర్టీసీకి లేదు. కారుణ్య నియామకాలు చేపట్టే ఆలోచన ఉందా అని అడిగారు. వాస్తవాలు చెబితే అందరం ఆశ్చర్యపోతాం. 2015 సంవత్సరం నుంచి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చేవరకు కూడా ఆర్టీసీలో చనిపోయిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేయకపోతే, జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే, 390 కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగింది. ఇప్పటికీ 800 పైచిలుకు మందికి వివిధ కలెక్టరేట్లలో గానీ, ఆర్టీసీలో గానీ ఎక్కడెక్కడ అవకాశం ఉంటే అక్కడక్కడ కారుణ్య నియామకాలు చేసాము. అలాగే తేది.01.01.2020న మనం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశాము. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆర్టీసీలో దాదాపు 900 మందికి వివిధ ప్రభుత్వ శాఖలలో, జిల్లా కలెక్టరేట్ పూల్లో కూడా కారుణ్య నియామకం ఇవ్వడం జరిగింది. ఇదంతా జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జరిగిందని మీ ద్వారా సభ్యులందరికీ తెలియచేస్తున్నాను అధ్యక్షా. అలాగే ఆర్టీసీ నష్టాల గురించి చెప్పాలంటే, వాస్తవంగా ఆర్టీసీ ఈపాటికి ఏదో అయిపోవాల్సిన పరిస్థితి, కానీ జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడైతే జీతాల భారాన్ని ఆయన భుజాలపైకి ఎత్తుకోవడం వల్ల ఆర్టీసీ ఈరోజు ఇలా ఉంది. నిజానికి, జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చేనాటికి రూ.6,900 కోట్ల అప్పుల నుంచి ఈ రోజు 15వేలో, 20 వేల కోట్ల అప్పుల్లోకో వెళ్ళిపోయే పరిస్థితి. కానీ, ఆయన ఉద్యోగుల జీత భత్యాల బాధ్యతను తన భుజాల మీదకు తీసుకున్నారు. బ్యాంకుల దగ్గర తీసుకున్న అప్పులు 4 వేల కోట్లు ఉన్నాయి, అవి పక్కన పెట్టండి. అవి కాకుండా ఉద్యోగస్తుల దగ్గర తీసుకున్న అప్పులు, వాళ్ళ పిఎఫ్లో గానీ, ఫిక్సెడ్ డిపాజిట్లలో గానీ, కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల్లో దాచుకున్న డబ్బులు గానీ, అవన్నీ కూడా 14 వందల 74కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది అధ్యక్షా. కొవిడ్ లేకుండా ఉండి ఉంటే, మొత్తం ఆర్టీసీకి ఉన్న అప్పులన్నీ కూడా తీరిపోయేవి. కానీ కొవిడ్ కారణంగా ఆర్టీసీ అప్పులను త్వరితగతిన తీర్చలేని పరిస్థితి ఉంది. జగన్మోహన్ రెడ్డి గారి పుణ్యాం వల్ల 15 వందల కోట్ల రూపాయల అప్పును తీర్చడం జరిగిందని, మీ ద్వారా సభ్యులకు తెలియచేసుకుంటున్నాను. అలాగే విజయవాడ ఎయిర్పోర్టు నుంచి ఆర్టీసీ సర్వీసుల గురించి మల్లాది విష్ణు గారు అడిగారు. ఇప్పటికే రెండు సర్వీసులు నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు కూడా బస్సులు నడుస్తున్నాయి సార్. రాజీవ్గాంధీ ఎయిర్పోర్ట్ విజయవాడ నుంచి రాజమండ్రికి, అమలాపురానికి మొత్తం 27 బస్సు సర్వీసులు నడుస్తున్నాయి హైదరాబాద్ ఎయిర్పోర్టు నుంచి కూడా ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. అధ్యక్షా, మేము పెట్టిన

సమయాలు ప్రయాణీకులకు అసౌకర్యంగా ఉన్నట్లు మీకు అనిపిస్తే, నాకు వ్రాతపూర్వకంగా ఇవ్వడమో లేక ఈ సమావేశం అయిన తరువాత చెప్పినా, వాటిని పరిశీలించి మార్పులు చేస్తాము.

మ.12.10

సభ్యులు రామచంద్రారెడ్డిగారు ఆర్టీసీ క్యాంటిన్‌లో నాణ్యమైన భోజనం దొరకడం లేదని చెప్పారు. వారు చెప్పిన దానిని బాధ్యతగా తీసుకొని, ఈ రోజే ఎండీగారిని అన్ని బస్టాండ్లలో తనిఖీ చేయమని చెబుతాం. వారానికొకసారి ఆర్టీసీ డిపో మేనేజర్లు, ఉన్నతాధికారులు, ఎండీగారు, నేను, ప్రతి ఒక్కరం కూడా ర్యాండమ్‌గా ఏదో ఒక క్యాంటిన్‌లో భోజనం, టిఫిన్ చేసే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

MR.SPEAKER : Surprise visits చేయండి లేకపోతే అధికారులు వస్తారని మంచి భోజనం పెడతారు.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH (PERNI NANI): తప్పకుండా సర్. తిరుపతి రీజియన్‌లో కాలం చెల్లిన బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కాలం చెల్లిన బస్సులు నడపడం అనేది మోటర్ వెహికల్స్ రూల్స్ రీత్యా చట్ట వ్యతిరేకం కాబట్టి ఆర్టీసీ చట్ట వ్యతిరే క ఆపరేషన్స్ చేయదు కాబట్టి అటువంటి దిగులు అవసరం లేదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

గౌరవ శాసన సభ్యులు పీలేరు నుంచి హైదరాబాదుకి సర్వీసు కావాలని అడిగారు. అధికారులు నోట్ చేసుకుంటున్నారు. వారితో పర్సనల్‌గా మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు అధికారులకు, డిఎంకి లెటర్ రాసినా, ఫోన్ చేసినా సరిగా స్పందించడం లేదు, సభ్యులు చెప్పిన సూచనలు పాటించడం లేదని చెప్పారు. నేను దీనికి చింతిస్తున్నాను. మా అధికారుల పని తీరుని ఆలోచించే విధానంలో లోపాన్ని సరి చేసుకుంటాం. కచ్చితంగా ఏ శాసనసభ్యులు మాట్లాడినా, వారు లెటర్ రాసినా, దానికి రాత పూర్వకంగా, వ్యక్తిగతంగా సంతృప్తికరమైన సమాధానం ఎందుకు చేయలేకపోతున్నాము, మీ ఆదేశాలను ఎందుకు ఆచరించకపోతున్నామనేది కూడా కచ్చితంగా విశదీకరించే ప్రయత్నం చేయమని దానిని తు.చ తప్పకుండా పాటించమని ఎండీగారికి, డిపో మేనేజర్లకు ఈ రోజే ఆదేశాలు ఇస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే సభ్యులు శ్రీ ఉదయభాను గారు మాట్లాడుతూ mofussil రూట్లలో సర్వీసులు తగ్గించి లాంగ్ సర్వీసులు పెంచుకుంటూ పోతున్నారు. మినీ బస్సులు పెట్టమని చెప్పారు. గతంలో ఆర్టీసీ మినీ బస్సుల ఆపరేషన్ ట్రైల్ రన్ చేసింది. కానీ అవి ఫెయిల్ అవడం వలన ఆర్టీసీ ఉపసంహరించుకుంది. మరొక్కసారి తొందరలోనే తిరుపతి, తిరుమల ఘాట్ రోడ్లులలో 100ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి కాబట్టి షార్టు ఛార్జ్ బస్సు సౌలభ్యం ఉంటుంది. కాబట్టి ఏప్రిల్ ,మే మాసాలలో ఉదయభాను గారు

చెప్పిన సూచనల మేరకు ఎక్కడెక్కడ అవకాశం ఉంటే అక్కడ చేస్తాం. పాడేరు ఎమ్మెల్యేగారు చిన్న బస్సులు ప్రొవైడ్ చేయమని అడిగితే ఏప్రిల్, మేలో ప్రొవైడ్ చేస్తామని చెప్పాం. అలాగే వారితోపాటు ఏజెన్సీలో ఉన్న ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముందు ఏజెన్సీలో అవసరాలు చూసి, మిగతా మైదాన ప్రాంతంలో చిన్న బస్సులు ఆపరేట్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

సభ్యులు ఉదయభాను గారు, రాంభూపాల్ రెడ్డిగారు హైవేస్‌లో బస్సు షెల్టర్స్ ఉండాలని చెప్పారు. ఎక్కడెక్కడ హైవేస్‌లో అవసరముందో సభ్యులను అడిగి వివరాలు తెలుసుకొని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. అలాగే ఎర్ర చందనం కేసు గురించి చెప్పారు. సర్వీసు విషయం కాబట్టి నాకు అవగాహన లేదు. కచ్చితంగా ఎర్ర చందనం కేసులో ఉన్న వారిని ఎక్కించుకొని వచ్చినా కూడా .. సాధారణంగా ఆర్టీసీలో టిక్కెట్టు జారీ చేయడంలో బ్యాగులో ఒక పావలా ఎక్కువ వచ్చినా కూడా చాలా పెద్ద నేరం కింద చూస్తారు. అట్లాగే బస్సులో గుట్కా ప్యాకెట్లు తీసుకువెళ్లినా, కాపుసారా ప్యాకెట్లు తీసుకువెళ్లినా, బ్రాందీ సీసాలు తీసుకువెళ్లినా, ఎర్ర చందనం ఇట్లా చట్టవ్యతిరేక సామాన్లు రవాణా చేసినా కూడా చాలా తీవ్రమైన నేరంగా పరిగణించి ఆర్టీసీ ఉద్యోగం నుంచి తొలగిస్తారు. రెండు సార్లు బ్రాందీ తాగి డ్యూటీకి వచ్చినా కూడా ఉద్యోగం నుంచి తొలగిస్తారు. ఆర్టీసీలో రూల్స్ నిర్దాక్షిణ్యంగా ఉంటాయి. ఎందుకంటే 55వేల మంది కార్మికులను క్రమశిక్షణతో నడపడం ముఖ్యం. కార్మికులు నడిపే బస్సులో 60, 70మంది ప్రాణాలు ఉంటాయి కాబట్టి కఠినంగా ఉండక తప్పదు. ఏ మాత్రం అవకాశం ఉన్నా వారికి అయితే అవుతుందని లేకపోతే అవదని రాతపూర్వకంగా తెలియజేస్తానని మీ ద్వారా తెలియజేస్తున్నాను. నేను సంతృప్తికరంగా చెప్పానని అనుకుంటున్నాను. సెలవు. ధన్యవాదాలు.

MR.SPEAKER: Now, the House is adjourned for Tea break.

(The House then adjourned at 12.15pm)

మ.1.00

(The House re-assembled at 1.08PM with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID

1. "A copy of the Annual Report of Samagra Shiksha, Andhra Pradesh for the Year, 2020-2021, as required under para 5.6.1 of the Manual on Financial Management and Procurement."

2. "The copies of:

i) 5th Annual Report of the Andhra Pradesh Electricity Regulatory Commission for the Year, 2018-2019, as required under sections 104 & 105 of the Electricity Act, 2003.

ii) 19th Annual Report of the Eastern Power Distribution company of Andhra Pradesh Limited for the Year, 2018-2019, as required under section 394 (2) of the Companies Act, 2013.

iii) 1st & 2nd Annual Reports of the Andhra Pradesh State FiberNet Limited for the Years, 2015-2016 (along with reasons for delay) and 2016-2017, as required under section 394(2) of the Companies Act, 2013.

iv) 19th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the Year, 2018-2019, as required under section 394(2) of the Companies Act, 2013."

MR.SPEAKER: Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) BILL, 2022. (L.A.BILL NO.2 OF 2022).

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for taking into consideration the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022. (L.A.Bill No.2 of 2022).

SRI VELAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు(SRI VELLAMPALLI SRINIVASA RAO): అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుకు, తిరుమల తిరుపతి దేవస్థానానికి మెరుగైన పరిపాలన అందించే విధంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు కాబట్టి వారికి అనుగుణంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుకు, తిరుమల తిరుపతి దేవస్థానానికి కొంతమందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం కొరకు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అందరూ దీనిని ఆమోదించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మ.1.10

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for passing the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022.

SRI VELAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022 be passed".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022 be passed".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

2. THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) (AMENDMENT) BILL, 2022. (L.A.BILL NO.3 OF 2022).

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise) to move the motion for taking into consideration the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): 1992-93లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మద్యం వలన కలిగిన దుష్ప్రభావాలను అరికట్టడం కోసం ఒక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అరక్‌ను నిషేధించడంతోబాటు నాటి వరకూ ప్రైవేటు రంగంలో నడుస్తున్న మద్యం హోల్‌సేల్ ట్రేడ్ డిస్ట్రిబ్యూషన్‌ని ఎ.పి.బి.సి.ఎల్.పరిధిలోకి తీసుకు వస్తూ, రిటైల్ వ్యాపారాన్ని కూడా క్రమబద్ధీకరిస్తూ the Andhra Pradesh Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor Act, 1993 లో తీసుకుని రావడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చాక యాక్ట్ నెం.23 ద్వారా ఈ చట్టంలో మార్పులు చేసి మద్యం రిటైల్ వ్యాపారంలోని ప్రైవేటు వ్యక్తులను తొలగించి రిటైల్ వ్యాపారాన్ని ఎ.పి.ఎస్.బి.సి.ఎల్.కి అప్పగించడం ద్వారా దశల వారీ మద్య నియంత్రణ చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే గత ప్రభుత్వంలో అనగా 2018-19లో 661 లక్షల కేసుల మద్యం మరియు బీర్‌ని విక్రయించగా మా ప్రభుత్వ హయాంలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో 241 లక్షల కేసుల మద్యం మరియు బీర్ విక్రయంతో సుమారు 60 శాతం మద్యం విక్రయాన్ని తగ్గించడం జరిగింది. తదుపరి యాక్ట్ నెం.31, 2021 ద్వారా ఈ చట్టంలో మార్పులు తీసుకుని వచ్చి నూతనంగా ఎ.పి.ఎస్.బి.సి.ఎల్.కి మద్యం వ్యాపారంతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా సామాజిక లక్ష్య స్థాపనకు కృషి చేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కొరకు వై.ఎస్.ఆర్.చేయూత, వై.ఎస్.ఆర్.ఆసరా, జగనన్న అమ్మఒడి వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే బాధ్యతను ఏ.పి.ఎస్.బి.సి.ఎల్.కు అప్పగించడం జరిగింది. ప్రస్తుతం ఈ చట్టంలో మార్పులు చేసి ఏ.పి.ఎస్.బి.సి.ఎల్.కి సంక్షేమ కార్యక్రమ అమలు బాధ్యతను అప్పగించడం జరిగింది. కానీ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ఎ.పి.ఎస్.బి.సి.ఎల్.కి నిధుల వెసులుబాటుని ఇప్పటి వరకూ అందించలేదు. ఈ సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు ఎ.పి.ఎస్.బి.సి.ఎల్.కి సొంత ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రభుత్వం మరియు ఎ.పి.ఎస్.బి.సి.ఎల్.కార్పోరేషన్‌ల మధ్య ఆదాయం విషయంలో సందిగ్ధం నివారించడానికి గాను కార్పోరేషన్ కొరకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వ వసూళ్లు మరియు మార్జిన్‌లను స్పష్టంగా నిర్వహించవలసి రావడానికి ఈ చట్టంలో అనగా ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ)చట్టము, 1993ను సవరించవలెనని నిర్ణయించడమైనది. చట్టంలోని సవరణల కొరకు ప్రతిపాదించిన అంశాలు 1973 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధంగా శాసనం చేయబడినది. సమగ్రమైన మరియు ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ కొరకు 2022 న పేర్కొనబడింది. 2ఎ అని కొత్త ఉపపరిచ్ఛేదమును చూపించుటకు

ఆంధ్రప్రదేశ్ స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యము వ్యాపార క్రమబద్ధీకరణ చట్టము, 1993 ఇందుకు నియంత్రణ ప్రధాన చట్టములో పేర్కొనబడింది. రెండవ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది దానిని చూపించవలెనని అదనంగా 2ఎ పరిచ్ఛేదము వసూలు అనగా వసూలులో ప్రత్యేక వసూళ్లు మరియు ఏదేని ఇతర వసూళ్లను ఏ పేరుతో పిలవబడినప్పటికీ చేరి ఉండును.

అధ్యక్షా, నేను దీని గురించి మాట్లాడతాను. ప్రతిరోజూ చంద్రబాబు నాయుడు గారు, వారిలాగా రాక్షస మనస్తత్వం ఉన్న ప్రతి ఒక్కరూ కళ్లుండీ కబోదులుగా, చెవులుండీ చెవిటి వారిగా ప్రవర్తిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రభుత్వం ఆదాయం కోసం మద్యాన్ని విచ్చలవిడిగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని తీసుకుని వచ్చి ఎన్‌టి రామారావు గారు పెట్టిన మద్యపాన నిషేధాన్ని, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని కూడా చంద్రబాబు నాయుడు గారు తేది.27.02.1997న ప్రత్యక్షంగా అసెంబ్లీలోనే మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేయలేము. రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని కొనసాగిస్తే అభివృద్ధి చేయలేమని ఎంతో కసిగా మాట్లాడారు. పేదవాళ్ల అభివృద్ధి కోసం మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం అంటే పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు ఎన్‌టి రామారావు గారు ఆ పథకాన్ని తీసుకుని వస్తే అతనికి వెన్నుపోటు పొడవడమే కాకుండా అతన్ని ఏ విధంగా దించాడో మీకందరికీ తెలుసు. ఈ విధంగా ఎందుకు చెబుతున్నానంటే చంద్రబాబు నాయుడు గారికి పేదవాళ్ల అభివృద్ధి కోరుకునే మనస్తత్వం లేదు. పుట్టినప్పటి నుంచీ అతనికి పేదవాళ్లంటే ప్రేమ లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ఎక్కువగా శతృత్వం పొందాడు. ఆరోజు దాదాపుగా 4380 మద్యం దుకాణాలు మరియు పర్మిట్ రూములకు అనుమతి ఇస్తూ వాటితోపాటు 43 వేల అనధికార మద్యం దుకాణాలను నడపడం జరిగింది. ఒక్కొక్క దుకాణానికి 10 బెల్టుషాపులు ఇస్తూ దాదాపు 43 వేల షాపులు పెట్టడమే కాకుండా వ్యాపారపరంగా దానిని ఆక్షన్‌లో పెట్టి తన వారికి, తన బంధువులకు, తనకు సంబంధించిన వారికి ఇవ్వడం జరిగింది. అది వ్యాపార దృక్పథంతో చేశారు. కానీ జననేత జగన్మోహన్ రెడ్డి గారు పూర్తి విశ్వాసంతో ఈ దేశం బాగుపడాలంటే, పేదవాడు విద్యావంతుడు కావాలంటే, పేదవాడు ఆర్థికంగా బాగుపడాలంటే పేదవారు ఎక్కువగా మందుకు అలవాటు పడ్డారనే ప్రచారం ఉంది కాబట్టి దానిని పూర్తిగా మహిళల కోరిక ప్రకారంగా దశల వారీ నియంత్రణ తీసుకుని రావడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు దాదాపు 43 వేల బెల్టుషాపులు తమ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు. గుడి, బడి అన్న తేడా లేకుండా ఆఖరికి కల్తీ మందులు కూడా చంద్రబాబు నాయుడు ఈ విధంగా ఏర్పాటు చేస్తే జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక 40 వేల బెల్టుషాపులను తొలగించారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక మొదటి నిర్ణయం దీనిపైనే తీసుకున్నారు. అదే విధంగా 4300 మద్య పర్మిట్ రూములను కూడా మూసివేశారు. ఇవెందుకు చెబుతున్నానంటే జగన్మోహన్ రెడ్డి గారు వచ్చాక షాపులు కూడా 2936 కి తగ్గాయి. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు జరిగే వ్యాపారాన్ని కూడా ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు చంద్రబాబు నాయుడు

గారు చేసిన దుర్మార్గపు పనులు తెలియచేస్తాను. ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో ఉంటే బాగుండేది. నేను చెప్పే దానికి జవాబు ఇచ్చేవారు. కానీ ఎక్కడో కూర్చుని చూస్తాడన్న ఆశతో చెబుతున్నాను. ఎందుకంటే నవరత్నాలు వచ్చాక జగన్మోహన్ రెడ్డి గారు కులం, మతం, పార్టీలు లేని వ్యవస్థను తీసుకుని వచ్చారు. పేదరికం లేకుండా చూస్తున్నారు. ఓటర్లందరూ ఆయన ప్రక్కకు వెళ్లిపోయారు. చంద్రబాబు నాయుడు గారికి ఇంకేమీ దిక్కు తోచడం లేదు. కనీసం ఇలాంటి బురద కార్యక్రమాలు చేయాలని చంద్రబాబు నాయుడు గారు భావించారు. చంద్రబాబు నాయుడు గారికి అన్నీ తెలుసు.

మ.1.20

ప్రభుత్వం పైన బురదజల్లే కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నారు. ఆయనకు తెలియని విద్య అంటూ ఏదీ లేదు. అన్నీ తెలుసు. మొట్టమొదటిసారి సారా వ్యాపారం చేసింది కూడా చంద్రబాబు నాయుడు గారికి అనుచరుడైన సి.ఎమ్. రమేశ్ నాయుడు గారే. ఆయనే సారా వ్యాపారం చేశాడు. ఆయన వ్యాపారానికి చంద్రబాబునాయుడుగారే ముందుండి సహకరించాడు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఏ విధంగా ముందుకుపోయాడనే విషయం కూడా ప్రజలందరికీ తెలుసు. ఎన్.టి.రామారావు గారికి వెన్నుపోటు పొడిచారనే చరిత్ర చంద్రబాబు నాయుడు గారికి ఉంది. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆనాడే వచ్చింది.

27.02.1997వ తేదీన మద్యంపై నిషేధం ఎత్తివేసి, కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చే పథకాలను తీసివేయాలనే దృక్పథంతో వచ్చి ఆరోజున ఎన్.టి.రామారావు అమలు చేసిన అద్భుతమైన పథకాలకు తూట్లు పొడిచిందే కాకుండా నారా చంద్రబాబు నాయుడు గారు తన పేరును సారా చంద్రబాబు నాయుడుగా మార్చుకున్నారు.

అధ్యక్షా, ఒకసారి చూడండి. (తన చేతిలో ఉన్న పేపర్ క్లిప్పింగ్స్‌ను సభా స్థానం వైపు చూపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు) ఇప్పుడు నేను ప్రస్తావించే అంశం పేపర్లలో ప్రచురించబడింది. ఆరోజున ఆంధ్రజ్యోతికి సంబంధించిన వాళ్లు కూడా ఎన్.టి.రామారావు గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాలనే దృక్పథంతో రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీని ఎంతో సపోర్ట్ చేసినవాళ్లే. మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలి, అప్పుడే కాంగ్రెస్ పార్టీని మనం పూర్తిగా తుడిచిపెట్టిన వాళ్లమవుతామనే ధృక్పథంతో ఆరోజున కంప్లీట్‌గా మహిళలను రెచ్చగొట్టి మద్యపానాన్ని పూర్తిగా నిషేధించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆనాడు ఈనాడు యాజమాని రామోజీరావు గారు గానీ, ఆంధ్రజ్యోతి యాజమాని రాధాకృష్ణ గారితో పాటు టీవీ-5 వంటివి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయి. ఎన్.టి.రామారావుకు చంద్రబాబు నాయుడు గారు వెన్నుపోటు పొడిచిన కారణంగా ఎన్.టి.రామారావు ప్రభుత్వం పడిపోయిన తరవాత చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఆంధ్రజ్యోతి పేపర్‌లో ప్రచురితమైన కథనం. ఒకసారి గమనించండి. నేనేమీ ఊరికే చెప్పడం లేదు. పేపర్లో వార్తలు వచ్చాయి. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసివేయాలి, మద్యపానంపై ఉన్న నిషేధాన్ని తీసివేయాలని చంద్రబాబు నాయుడు గారే అన్నారు. తీరా ఎన్నికలు

దగ్గరపడ్డాక, తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో నేనూ ఎన్.టి.రామారావు గారి హయాంలో ఇచ్చినట్టుగానే రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తాను, మద్యపానంపై ఉన్న నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేస్తానని దొంగ మాటలు చెప్పిన వ్యక్తి మళ్లీ అధికారంలోకి వచ్చిన తరవాత పూర్తిగా మద్యపాన నిషేధాన్ని ఎత్తివేయలేదు, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలుచేయలేదు. తద్వారా పేద ప్రజలకు శత్రువుగా ప్రవర్తించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. చంద్రబాబు నాయుడు గారిని ఏ రోజు కూడా ఈనాడు రామోజీరావు గారు గానీ, ఆంధ్రజ్యోతి పేపర్ యజమాని రాధాకృష్ణ గారు గానీ ఒక్క మాట అనలేదు. సంక్షేమ కార్యక్రమం అమలు తీసివేస్తే మంచిది, పేదవాళ్లకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమం అమలు జరిగితే అభివృద్ధి కుంటుపడుతుందనే దృక్పథంతో ఆరోజున కూడా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వాన్ని ఆయా పత్రికలు సపోర్ట్ చేశాయి.

అధ్యక్షా, మీకూ తెలుసు. వర్ల రామయ్య గారు గత తెలుగుదేశం పార్టీ హయాంలో సి.ఐ.గా పనిచేశారు. వారు సి.ఐ.గా పనిచేసిన కాలంలో ఒక మాట చెప్పారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలం, దేవరపల్లి గ్రామంలో వలగాని రాంబాబు అనే వ్యక్తి ఇంటి మీద దాడి చేసి రూ.17,500/- ల విలువ గల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఆరోజున ఆయన చెప్పిన స్టేట్‌మెంట్ ఏమిటంటే, అక్రమ సారా పట్టుకున్నాక స్పెషల్ బ్రాంచి సి.ఐ. గారు చెప్పిన మాటలు చూడండి. ''చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం సారా బట్టీలను కుటీర పరిశ్రమలుగా అభివర్ణిస్తూ, సారా బట్టీలు కుటీర పరిశ్రమలుగా సాగుతున్నాయి. ఈ పరిశ్రమలను ఎప్పుడు నిలవరిస్తారో తెలియదు గానీ నేను సి.ఐ.గా ఉండటం చాలా బాధాకరంగా ఉందని'' ఆరోజున వర్ల రామయ్య గారు చెప్పారు. అదే వర్ల రామయ్య గారు తెలుగుదేశం పార్టీకి లీడర్‌గా ఉన్నాడు, ఎస్సీ వర్గానికి సంబంధించిన వ్యక్తి. అదే ఎస్సీలకు సంబంధించిన వ్యక్తుల్ని జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక ఏ విధంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకువస్తున్నారో, ఎస్సీలను ఏ విధంగా విద్యావంతులను చేస్తున్నారో గమనించమని మనవి చేస్తున్నాను. కేవలం ఎస్సీలనే కాకుండా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలను జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైకి తీసుకువస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో వర్ల రామయ్యలాంటి వ్యక్తులు కూడా దరిద్రమైన స్టేట్‌మెంట్స్ ఇచ్చుకుంటూ ముందుకుపోతున్నారు. దరిద్రం అనే మాట సభలో మాట్లాడకూడదు కానీ మాట్లాడవలసి వస్తున్నది. వాళ్ల రాక్షసత్వం, మనస్తత్వం చూస్తే చెప్పాల్సి వస్తోంది.

అదే విధంగా ఎన్.టి.రామారావు గారి పుత్ర రత్నం, నందమూరి బాలకృష్ణగారు కూడా మే మాసంలో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. సారా తీసివేయకపోతే, మద్యపానంపై నిషేధాన్ని ఎత్తివేయకపోతే, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసివేయకపోతే అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం కష్టమని సాక్షాత్తు బాలకృష్ణ గారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, అధికారంలోకి వచ్చిన మొదట్లో అంటే తేది.27.02.1997న అసెంబ్లీ సాక్షిగా సదరు అంశం గురించి ప్రస్తావిస్తే దానికి వాళ్లందరూ వత్తాసు పలుకుతూ ఇచ్చిన స్టేట్‌మెంట్లుగా మనం చెప్పుకుంటున్నాం. అదే

విధంగా చంద్రబాబు నాయుడు గారి తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు గారు కూడా అదే కోవన స్టేట్‌మెంట్ ఇచ్చాడు. పార్లమెంట్‌కు జరిగిన కడప ఎన్నికల సందర్భంగా రెండు లారీల అక్రమ సారాకు సంబంధించి పట్టుకుంటే, అందరూ కలిసి నీరుగార్చే ప్రయత్నం చేశారు.

అధ్యక్షా, రాష్ట్ర ప్రజలకు ఒక మాట చెబుతున్నాను. నేను చాలా ఆవేదనతో మాట్లాడుతున్నాను. పేదవాళ్ల సంక్షేమం, అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం నిరంతరం పోరాడుతోంది. పేదవాళ్ల అభివృద్ధి జరగాలి, ఆర్థికంగా బాగుపడాలని తపన పడే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. విద్యకు మించిన సంపద లేదనే విషయం ప్రపంచంలో అందరికీ తెలుసు. విద్య ఉన్నందువల్లే మీరూ సభాపతి స్థానంలో కూర్చున్నారు, అదే విద్య ఉన్న వాళ్లందరూ ఇక్కడ సభలో కూర్చున్నారు. కానీ పేదవాడు విద్యావంతుడు కాకూడదు, కూలీపని చేసుకోవాలనే ఉద్దేశంతో కుల వృత్తులను ప్రోత్సహించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. అటువంటి వ్యక్తిత్వం కల్గిన చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడూ పదవీ కాంక్షే తప్ప మరొకటి ఉండదు. పదవి కోసం పాకులాడే వ్యక్తిత్వం, పదవీ దాహం చంద్రబాబు నాయుడు గారిదైతే పేదవాడి సంక్షేమాన్ని ఆశించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. అది జగన్మోహన్ రెడ్డి గారి దాహం. పేదవాడు ముందుకు ఎదగాలనే దృక్పథం మన ముఖ్యమంత్రి గారిది. అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని రచించి రూపొందించిన చట్టాలను జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం తూ.చ. తప్పకుండా పాటించే వ్యక్తి, జ్యోతిరావ్ ఫూలే గారు ఇచ్చిన చట్టాలను కూడా గౌరవించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు మన ప్రభుత్వం పెద్దపీట వేసింది. అదొక్కటే కాదు. నేను ఒక ఎస్సీ వర్గంలో జన్మించాను. నాకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి జగన్మోహన్ రెడ్డి గారు గౌరవించారు. మీరు బీసీ వర్గానికి చెందిన వారు. మిమ్మల్ని గౌరవ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టి గౌరవించారు. అందరికీ సమానావకాశాలిచ్చారు. పర్సంటేజ్ చేశారు. ఎవరు ఏమని అనుకున్నా సరే, లెక్క చేయకుండా ఏ కులానికి ఏ మేరకు నిష్పత్తి పాటించాలో, దానికి అదనంగానే అన్ని వర్గాలకు సమ న్యాయం చేసే మనస్తత్వం కల్గిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. వారి పాలనలో అన్ని వర్గాలు సంతృప్తి చెందుతున్నాయి. వారి ఫోటోను పెట్టుకుని పూజించే కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు నిర్వహిస్తున్నారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

కానీ, చంద్రబాబు నాయుడు గారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వారిని నమ్మకుండా ఓటర్లు వెళ్లిపోయారు, అన్ని జాతులు అతన్ని దూరం పెట్టాయి. చివరకు బీసీల పార్టీ అని చెప్పుకున్న చంద్రబాబు నాయుడు గారిని బీసీలు కూడా దూరం పెట్టారు. బీసీలను కూడా జగన్మోహన్ రెడ్డి గారు అట్రాక్ట్ చేశారు, అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారిని నమ్ముకున్నారు. అందుకే న్యాయం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. చివరకు చంద్రబాబు నాయుడు గారు ఈబీసీ అనే నినాదంతో ముందుకువచ్చారు. దాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుదామనే ఆలోచన చేశారు. అటువంటి ఈబీసీలను కూడా జగన్మోహన్ రెడ్డి గారు అక్కున చేర్చుకున్నారు. నాయి

బ్రాహ్మణులు, వైశ్యులు, నాయుడు, రెడ్డి వర్గాలకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అర్హులైన వాళ్లందరికీ రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసింది. అటువంటి చరిత్ర మన నాయకుడిది.

(సభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబు నాయుడు గారికి ఎక్కడా ఏమీ దొరకలేదు. అందుకే ఆయన మాట్లాడుతున్నాడు. ఈరోజున బ్రాండ్ల గురించి ఆయన మాట్లాడుతున్నాడు. 2019 సంవత్సరం తరవాత ఏ ఒక్క డిస్టిలరీకి గానీ, బెవరేజెస్‌కు గానీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అనుమతించలేదు. లిక్కర్‌కు సంబంధించిన వివాదంలో 2020 సంవత్సరం తరవాత జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఎటువంటి మార్పులు చేయలేదు. అదే విధంగా ఫలానా బ్రాండ్‌కు అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఎటువంటి విధానాలను అనుసరించలేదు. అంటే ఒక వ్యక్తిని ఎత్తేందుకు, ఒక వ్యక్తిని తొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదు. సపరేట్‌గా రేట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ల కాలపరిమితి పొడిగించుకునేందుకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అందుకు సంబంధించిన ఆధారాలను చూపిస్తున్నాను. ప్రెసిడెంట్ మెడల్ అనే బ్రాండ్‌ను తీసుకువచ్చారు. ఆ బ్రాండ్‌ను తీసుకువచ్చిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. 2018, ఫిబ్రవరి మాసం 06వ తేదీన చంద్రబాబు నాయుడు గారు ప్రెసిడెంట్ మోడల్‌ను తీసుకువచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డెప్యూటీ సీఎమ్ గారూ, ప్రెసిడెంట్ మెడల్ అంటే ఏమిటి?

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): ప్రెసిడెంట్ మెడల్ అంటే బ్రాండ్. బ్రాందీ బ్రాండ్ గురించి నేను చెబుతున్నాను. అటువంటి బ్రాండ్‌ను తీసుకువచ్చిన చంద్రబాబు నాయుడు గారి మెడలో ప్రెసిడెంట్ మెడల్‌ను వేయాలి. ఎందుకంటే గవర్నమెంట్‌కు సంబంధించినది, అటువంటి పదంతో బ్రాండ్‌ను తీసుకువచ్చి ఇప్పటికీ అన్యాయంగా రాజకీయం చేస్తూ, వ్యాపారాభివృద్ధి కోసం అన్ని రకాలుగా పాటుపడ్డారు. ప్రెసిడెంట్ మెడల్ గురించి మీకు బాగా తెలుసునేమోనని అనుకున్నాను.

అది చంద్రబాబు నాయుడు గారి బ్రాండ్. 2018, ఫిబ్రవరి మాసం 06 వ తేదీన అనుమతి ఇచ్చారు. అంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రెసిడెంట్ మెడల్ అనే బ్రాండ్‌కు లైసెన్స్ ఇచ్చారు. ఈరోజున మూర్ఖుడు, రాక్షస స్వభావం, మనస్తత్వం కల్గిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. అటువంటి బ్రాండ్‌లను జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరవాత రద్దు చేశారు. ఇప్పటికైనా వాళ్లను తెలుసుకోమని చెబుతున్నాను. ప్రజల కోసం నేను ఈ మాటలు చెబుతున్నాను. ప్రెసిడెంట్ మెడల్ బ్రాండ్ పేరుతో, రాష్ట్రపతి గారిని, గవర్నర్ రిజర్వ్ బ్రాండ్ బ్రాందీకి అనుమతులిచ్చి గవర్నర్ గారిని అవమానించారు. వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారు. దానికి సంబంధించి ఎప్పుడు అనుమతినిచ్చారో కూడా చూద్దాం. అటువంటి బ్రాండ్‌లకు కూడా రాక్షస మనస్తత్వం కల్గిన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమే, 2018, నవంబర్ 05వ తేదీన అనుమతి

ఇచ్చింది. గవర్నర్ గారి ఆఫీస్ ముందు చంద్రబాబు నాయుడు గారిని నిలబెట్టి ఆ బాటిల్స్‌తో దండకట్టి ఎవరి మెడలో వేయాలి? చంద్రబాబునాయుడు గారి మెడలో వేయాలి. అటువంటి బ్రాండ్‌లకు చంద్రబాబు నాయుడు గారే అనుమతి ఇచ్చింది.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఏ సంవత్సరంలో ఇచ్చాడు?

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): 2018, నవంబర్ మాసం 05వ తేదీన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో అనుమతినిచ్చారు. మనం ఏమీ చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి అనుచర బృందం ధర్నాలు చేస్తున్నారే, మహానుభావులు వాళ్లకు ఎవ్వరూ మనుషులు కూడా రాలేదు. డబ్బులిచ్చి వాళ్ల సామాజిక వర్గాలను పిలిస్తే కూడా సపోర్టుగా రాలేదు. చివరకు మహిళలు కూడా ముందుకురాలేదు. మేం మీకు తోడుగా ధర్నాలో పాల్గొనం, చంద్రబాబు నాయుడు గారి హయాంలో మాకేమి న్యాయం జరగలేదని చెబుతున్నారు.

మ.1.30

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ఈ.బి.సి. పథకాన్ని ప్రారంభించినపుడు చంద్రబాబు నాయుడు గారి సామాజిక వర్గానికి చెందిన 350 మంది సభ్యులతో నేను ఒక సమావేశాన్ని నిర్వహించాను. నేను వారి పేర్లు కూడా చెప్పగలను. ఆనాడు యుగపురుషుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు వచ్చి మాకు ఉచిత విద్యుత్‌ను అందించారు. నిన్న చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తర్వాత మాకు ఏ ఒక్కటీ చేసింది లేదని వారు నాతో చెప్పారు. మా అన్నగా, మా తమ్ముడిగా, మా ఇంట్లో ఒక బిడ్డగా మమ్మల్ని ఎన్నో రకాలుగా ఆదుకుంటున్న జగన్మోహన్ రెడ్డి గారికి మేము జీవితాంతం ఓట్లు వేస్తూనే ఉంటామని రాష్ట్రంలోని మహిళలంతా చెబుతున్నారు. ఆ విషయం వార్తాపత్రికల్లో కూడా వచ్చింది.

అధ్యక్షా, బూమ్ బూమ్ బీరుతో పాటు అనేక మద్యం బ్రాండ్లను మన రాష్ట్రంలోకి తీసుకువచ్చింది మద్య మహా చక్రవర్తి చంద్రబాబు నాయుడు. వారు అధికారం నుండి వెళ్లిపోతున్న చివరి క్షణాల్లో తేది.14.05.2019నాడు బూమ్ బాబు బూమ్ బీరుకు అనుమతిని ఇచ్చారు. దానికి సంబంధించిన కాగితాలు కూడా బయట పెడుతున్నాను. High voltage gold beer , SNG beer, British Empire beer మొదలైనవన్నీ రాష్ట్రంలో తేది.07.06.2017 నాడు బాబు గారు ప్రవేశపెట్టడం జరిగింది. రాయల్ ప్యాలెస్ మరియు ఇతర బ్రాండ్లకు తెలుగుదేశం ప్రభుత్వంలో తేది. 09.11.2018నాడు అనుమతిని ఇవ్వడం జరిగింది. ఇవన్నీ ప్రజలకు తెలియాలి.

అధ్యక్షా, పి.ఎం.కె.డిస్టిలరీస్ కంపెనీ యనమల రామకృష్ణుడు వియ్యంకుడిది కాదని, శ్రీకృష్ణ డిస్టిలరీస్ ఆదికేశవుల నాయుడిది కాదని చెప్పమనండి. వీరంతా తెలుగుదేశం పార్టీకి చెందినవారా, కాదా అనేది చెప్పమనండి. మీకు ఒక లిస్టును కూడా ఇస్తున్నాను. 2014-2019 టీడీపీ కాలంలో ఏడు

డిస్టిలరీ కంపెనీలకు అనుమతులను ఇవ్వడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి కొత్త డిస్టిలరీ కంపెనీలకు అనుమతిని ఇవ్వలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తోన్న నాలుగు డిస్టిలరీలు తెలుగుదేశం పార్టీకి చెందినవే. వాటిని అనుమతించిన తేదీలతో సహా నేను చెబుతాను. ఆదికేశవుల నాయుడు గారికి తేది.19.07.1998నాడు ఒక డిస్టిలరీని అనుమతించడం జరిగింది. ఎస్.పి.వై. రెడ్డి గారికి 2015లో ఒక డిస్టిలరీని అనుమతించడం జరిగింది. అయ్యన్నపాత్రుడి గారికి కూడా ఒక డిస్టిలరీని అనుమతించడం జరిగింది. వారి ప్రభుత్వంలో నీరు బ్రహ్మాండంగా పారుతుండేదని, మా ప్రభుత్వంలో సారా విపరీతంగా పారుతుందని యనమల రామకృష్ణుడు చెబుతాడు. ఒక మనిషిగా పుట్టినవారు ఎవరూ ఆ విధంగా మాట్లాడరు. ఎందుకంటే, వారి ప్రభుత్వంలో అసలు నీరే లేదు. జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తర్వాత వరుణ దేవుడు కూడా వచ్చేశాడు. మన రాష్ట్రంలో ఎక్కడ చూసినా నీరే. జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో చేస్తున్న బ్రహ్మాండమైన పాలన వల్ల ఈ రోజు ఏ శాసనసభ్యుడు లేదా మంత్రి గ్రామాలకు వెళ్లినా తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి ఉంది. చంద్రబాబు ఏనాడైనా ఆ విధంగా చేశాడా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ఆయన కొడుకుకు జ్ఞానం ఉందో, లేదో వాడు-వీడు అని మాట్లాడతాడు. బాటిల్ తీసుకుని చెప్పులు కట్టి విగ్రహాలకు వేస్తాడు. ఆ *** ఎప్పుడు మర్యాద తెలుస్తుందో, ఆ *** ఎప్పుడు ముందుకు వెళతారో గానీ వారిని ప్రజలు ఛీ కొడుతున్నారు. ఆయన రకరకాలైన ఆలోచనలతో మాట్లాడి రెచ్చగొట్టే కార్యక్రమాలను చేస్తున్నాడు. ఆయన మరణాల గురించి మాట్లాడుతున్నాడు. ఈ దేశంలో సారా వ్యాపారాన్ని ప్రారంభించిన వారు ఎవరు? ఎన్.టి.రామారావు గారు వచ్చి మద్యపాన నిషేధం అమలులోకి తీసుకువచ్చారు. రూ.2లకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రామారావు గారు వస్తే, నేను మీ అల్లుడిని, నన్ను దూరం పెట్టవద్దని ఆనాడు ఈయన రామారావు గారి కాళ్లపై పడినపుడు ఈయనను ఆయన దగ్గరకు తీసుకుంటే ఏ మాత్రం చంద్రబాబుకు విశ్వాసం లేదు. ఆనాడు ఎన్.టి.ఆర్. గారి శాసనసభ్యులను కూడా చంద్రబాబు కొనుగోలు చేశాడు. ఆయన క్యారెక్టర్ అంతే. ఎందుకంటే, మన పార్టీలో గెలిచిన వాళ్లను కూడా చంద్రబాబు నాయుడు గతంలో కొనుగోలు చేస్తే, 'అన్నా, వీళ్లు వచ్చారు, గెలిచారు, పోతున్నారు, నేను, అమ్మ ఉన్నాము, మనకు దేవుడు ఉన్నాడన్నా' అని ఆనాడు జగన్మోహన్ రెడ్డి గారు నాతో అన్నారు. ఐఏఎస్ అధికారులను, మంత్రులను, శాసనసభ్యులను, చేనేత కార్మికులను కూడా అన్నా, తమ్ముడూ అనే జగన్మోహన్ రెడ్డి గారు సంబోధిస్తారు.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు ఎవరిని దగ్గరకు తీసుకున్నాడు? మామకు వెన్నుపోటు పొడవడం మాత్రమే కాక ఏవిధంగా ఆయనను హింసించాడో, మామ ఫొటోలు ఏవిధంగా తొలగించాడో అందరికీ తెలుసు. చంద్రబాబూ, నువ్వు ఎన్ని వేషాలు వేసినా, ఎన్ని పగటి కలలు కన్నా నువ్వు

*** Expunged as ordered by the Chair

విజయం సాధించలేవు. నెల్లూరు జిల్లాలో 2018-19 సంవత్సరంలో మద్యం దుకాణాలకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూములలో మద్యం సేవిస్తూ అక్కడికక్కడే 6మంది చనిపోయారు. అదే విధంగా కల్తీ కల్లు త్రాగి 2016వ సంవత్సరంలో ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. వీరి గురించి గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం చనిపోయిన వారి కుటుంబాలను ఓదార్చే తీరిక కూడా వీరికి లేదు. పేర్లు, ఎఫ్.ఐ.ఆర్. తోబాటు నేను వివరాలను ఇస్తున్నాను. ఆనాడు వీరంతా కల్తీసారా త్రాగి చనిపోయారు. వీరికి ఎంత ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు? ఈ రోజు కల్తీసారా అనేది ఎక్కడా లేదు. జగనన్న ప్రభుత్వంలో కల్తీ సారా త్రాగి ఇబ్బంది పడే వారు కూడా లేరు.

అధ్యక్షా, ఏదైనా ఒక ఫంక్షన్ జరిగినపుడు కొన్నిచోట్ల కొంతమంది కూర్చుని మద్యం సేవిస్తారు. ఏదైనా కల్తీ అనేది ఉంటే ఆ మద్యాన్ని సేవించిన వారికి ఒకేసారి వాంతులు, విరోచనాలు లేదా కడుపు నొప్పితో బాధపడి ఆసుపత్రుల్లో చేరతారు. అటువంటి పరిస్థితి నేడు ఎక్కడైనా జరిగిందా? ఇటీవల జరిగిన మరణాల్లో కొంతమంది సహజంగా చనిపోతే కల్తీసారా వల్ల చనిపోయారని ఆరోపిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు సహజ మరణాలుగా భావించి అంత్యక్రియలు కూడా పూర్తిచేశారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకపోయినా ప్రతిపక్ష సభ్యులు మాత్రం గత 10 రోజుల నుంచి సభకు అంతరాయం కలుగచేస్తూనే ఉన్నారు. తమరు ఎంతో సహనంతో, ఓపికతో సభను నిర్వహిస్తున్నారని మేమంతా అనుకుంటున్నాము. ప్రజలు కూడా ఇవన్నీ చూస్తూనే ఉన్నారు. వారు నిజంగా ప్రజాసంక్షేమం గురించి ఆలోచిస్తున్నారా? వారి ప్రవర్తన ఏమిటి? సభలో ప్రశ్నలు వేసినపుడు వాటికి జవాబులు మంత్రుల ద్వారా ప్రజలకు తెలియపర్చాలి కదా? రాష్ట్రంలో సారా వ్యాపారాన్ని చంద్రబాబు నాయుడు విచ్చలవిడిగా ప్రోత్సహించాడు.

మ.1.40

విచ్చల విడిగా సారా వ్యాపారాన్ని ఊరి, ఊరికి ప్రవాహం చేసింది చంద్రబాబు నాయుడు గారు. అవన్నీ తెలుగుదేశం పార్టీ వారి వద్ద ఉంచుకుని సారా మరణాలు, సారా మరణాలు అంటున్నారు. ఆ మరణాలకు సాక్ష్యం తమకు ఇస్తాను, విచారణ చేపించండి అధ్యక్షా. (తమ చేతిలోన పత్రాలను గౌరవ సభాపతి గారికి చూపించారు). వారు ఎంతసేపు మాట్లాడినా న్యాయ విచారణ, న్యాయ విచారణ అంటున్నారు. 2003 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ACB court directed the DG, ACB to investigate the probe against Chandrababu Naidu and Thumala Nageswara Rao Ex-Minister and Nettem Raghuram, Ex-Minister and others and submitted a reported by January, 2013. చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే ఉత్తర్వులు తీసుకొచ్చుకున్నారు. ఆయన గారికి వ్యవస్థల్ని మేనేజ్ చేసేది తెలుసు. గతంలో ఏ ముఖ్యమంత్రి గారికైనా ఇటువంటి పరిస్థితులు వచ్చాయా ? సారా వ్యాపారస్తుల నుండి కమిషన్స్ పొందేందుకు రూ.550 కోట్లను కొల్లగొట్టేందుకు ఏసీబీ కోర్టు హైదరాబాద్ నుండి స్టేలు తెచ్చుకుని ఎలా మేనేజ్ చేసుకున్నారో తెలియదు. చంద్రబాబు నాయుడు పేద వానికిచ్చే ఇంటి

స్థలాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తారు. ఏమి చేయాలని ఇటువంటి రాక్షసులంతా కలసి రాజశేఖరరెడ్డి గారి కుటుంబంపై పడుతున్నారు. ఈ విధంగా చేస్తున్నారు. రాష్ట్రంలోనే కాదు, దేశంలో ఎక్కడైనా చనిపోయిన ముఖ్యమంత్రి గారి విగ్రహాలను ఏర్పాటు చేయలేదు. ఆ విగ్రహాలకు కుల, మత, పార్టీలంటూ ఆపాదిస్తున్నారు. అడవిలో జంతువులన్నీ ఒకటి అయ్యినప్పటికీ ఆ అడవిలో ఉండే ఒకే ఒక సింహంను చూసి పారిపోతుంటాయి. అటువంటి సింహమే జగన్మోహన్ రెడ్డి గారు. ఈ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్‌ను తన పార్టీలో చేర్చుకున్నా, ఇతర ఏ పార్టీని చేర్చుకున్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి గారిని ఏమి చేయలేరు. జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించిన పార్టీలో అందరం గెలిచాం. నాకు మించిన వారు లేరు, ఏమనుకున్నావు నేను నిలబెడితే గెలుస్తారు అనుకున్న వాళ్లంతా గాలిలో కొట్టుకు పోయారు. గతంలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి గారు కూడా చెప్పారు. ఇది నా గాలి, జగన్మోహన్ రెడ్డి గారి గాలి కాదు గెలిచాను అని చెప్పారు. అతను వెన్నుపోటు దారుడైతే అతన్ని వెన్నుపోటు పొడచి మా దగ్గరకు వచ్చావు ఇప్పుడు పదవి కోసం ఆ వెన్నుపోటు దారుని పార్టీలోకే వెళ్లారు. ఈరోజు ఎక్కడున్నారు. వారు ఏ గాలికి ఓటమి చెందారు? అది జగనన్న గాలి. ఆదినారాయణ రెడ్డి ఏ గాలికి ఓటమి చెందారు? రాజశేఖర రెడ్డి గారి కుటుంబానికి ద్రోహం చేసిన వారందరూ..... సోనియా గాంధీ గారికి ఏమి పాపం చేశారు. తన తండ్రి మరణం తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. అది మన సంప్రదాయంగా వస్తోంది. అందుకు ఏమన్నారు ఎవరు పరామర్శించ కూడదంటూ సోనియా గాంధీ గారు ఆదేశాలు జారీ చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు ఏమన్నారు... మంచిదేనమ్మా అంటూ బయటకు వచ్చారు. నీకు సరైన గుణపాఠం చెబుతానన్నారు పార్టీ స్థాపించారు, ఎన్నికల్లో గెలిచారు. ఈ రోజు సోనియా గాంధీ గారు ఎక్కడున్నారో తెలియలేదు. మా దేవుడు, యుగపురుషుడు రాజశేఖర రెడ్డి గారు కిరణ్ కుమార్ రెడ్డి గారిని నమ్మారు స్పీకర్‌ను, మంత్రిని చేశారు. ఆ కిరణ్ కుమార్ రెడ్డి గారు మనసంతా కుళ్లు చేసుకున్నారు. ఆ మహానుభావుడు, చంద్రబాబు నాయుడు, సోనియా గాంధీ అందరూ కలిసి ఏ పాపం తెలియని వ్యక్తిని తీసుకుపోయి జైలులో ఉంచారు. అన్యాయపు కేసులు పెట్టారు. అదీ.. పేపర్‌లో వచ్చింది సుమోటోగా తీసుకున్నారంట. ఏ ఒక్క కేసునైనా నిరూపించగలరా? రాజకీయంగా ఆ కుటుంబాలన్నీ జీరో అయ్యాయి. చంద్రబాబు కుటుంబం కూడా జీరో అయిపోతుంది. చంద్రబాబు నాయుడు గారికి మీ ద్వారా చెప్పేది ఏమనగా ప్రజలను మభ్యపెట్టవద్దు. మహిళలు అంటేనే భూదేవతగా చూస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి మంత్రి వర్గంలో మహిళలకు రిజర్వేషన్స్ ఇచ్చారు. అటువంటి మంచి సంప్రదాయాలను జగన్మోహన్ రెడ్డి గారు అధ్యయనం చేశారు. అన్ని మత గ్రంథాలు చదివారు. జగన్మోహన్ రెడ్డి గారు చేసిన తప్పేంటి? అన్ని మతాలను ఉద్ధరిస్తున్నారు. హిందూ మతానికి సంబంధించి గౌరవ మంత్రి గారి ఆధ్వర్యంలో మా నియోజకవర్గంలో సుమారు పది పురాతన దేవాలయాలను అభివృద్ధి పరచారు. ఇటువంటి అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంటే చంద్రబాబు నాయుడు గారు కుల, మత, ప్రాంతాల్ని రెచ్చగొడుతున్నారు. మన పార్టీలో కొడాలి నాని ఉన్నారు. కొడాలి నానిని రకరకాలుగా మాట్లాడుతున్నారు. నాని గారు ఏమన్నారు... మా నాయకుడ్ని

మాట్లాడొద్దు, ఎన్‌టి. రామారావు గారికి వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చావు మర్యాదగ ఉండదు అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ పార్టీ అని పెట్టారు, కొడాలి నానిని చంపుతామని బెదిరించారు. ఇటువంటివన్నీ మానవులు చేసే పనులేనా? కాదు రాక్షసులు చేసే పనులు. నా మీద ఆంధ్రజ్యోతి పత్రికల్లో పెద్ద పెద్ద అక్షరాలతో రెడ్లను తిడుతున్నాడు అని రాశారు. నేనేమన్నానంటే జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు తీసుకువచ్చారు, అగ్రవర్ణాల్లోని పేదలకు సహాయం చేస్తున్నారు. రెండు ఎకరాలు పొలం కలిగిన పేద రైతులకు ఉచిత బోర్ బావి తవ్విస్తున్నారు. ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గ్రామంలో ఉండే వంద మంది రెడ్లలో 92 మంది రెడ్లు జగన్మోహన్ రెడ్డి పక్కన ఉంటే మిగిలిన ఎనిమిది మంది రెడ్లు చంద్రబాబు పక్కన కూర్చున్నారు మీకు సిగ్గు లేదా, రెడ్లు కూడా ఐకమత్యంగా ఉండండి అన్నాను. దానికి నేనేదో అన్నట్లు పత్రికల్లో రాతలు రాశారు. జగన్మోహన్ రెడ్డి గారు ఎస్సీ లకు, ఓసీలకు, ఎస్సీ, ఎస్టీలకు ఉపముఖ్యమంత్రి ఇచ్చారు. నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను, ఆ రోజు ఈనాడు, జ్యోతి పత్రికల్లో ఆ విషయం రాశారా అధ్యక్షా ! నాకు ఆబ్కారి మద్య నిషేధ శాఖతోపాటు, వాణిజ్య పన్నుల విభాగాన్ని కూడా మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. జగన్మోహన్ రెడ్డి గారు అన్నా.. వాణిజ్య పన్నుల విభాగాన్ని ఆర్థిక శాఖ మంత్రి గారికి అప్పగిస్తున్నాను. నీకు తొలగిస్తున్నాను అన్నారు. నేను సంతోష పడ్డాను, నాకు మంత్రి పదవి వస్తుందని కలలో కూడా ఊహించుకోలేదు. బడుగు, బలహీనుడిని పేదవాడిని అయిన నన్ను మొదటి నుండి ఆదుకున్నది రాజశేఖర రెడ్డి కుటుంబం. జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబపై విశ్వాసం ఉంచుకున్నాను తప్ప పదవులు, డబ్బులపై నాకు విశ్వాసం లేదు. అందుకు ఈనాడు, జ్యోతి పత్రికలు రాష్ట్రంలోని ఎస్సీలంతా బాధపడిపోతున్నాయని రాశారు. రాత్రి కూడా ఒకాయన మంత్రులందర్నీ తొలగిస్తున్నారు అందులో మీరు కూడా ఉన్నారు... రోజు ఎందుకు అధ్యక్షా అలా చేసేది.. (సభలో నవ్వులు) నేను ఆ నాయకుడితో ఇలా అన్నాను. నేను నీ లాగా రోజు చంద్రబాబు, లోకేశ్ భజన కాదు చేసేది, జగన్మోహన్ రెడ్డి గారు పేదప్రజల సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు, పేదలంతా బాగుపడుతున్నారు. అందుకు కృతజ్ఞతలుగా గౌరవ ముఖ్యమంత్రి గారి కాళ్లు అయినా పట్టుకుంటాను. ఎవరిని తొలిగిస్తారా వారికి బిస్కెట్ల్ వంటి ఏ రూ.30కోట్లు లేదా పదవులను ఆశ చూపి తన పార్టీలో చేర్చుకోవాలని ఎదురుచూస్తుంటారు. ఎన్టీ రామారావు గారి ప్రభుత్వంలో శాసనసభ్యులందరినీ అదే విధంగా లాక్కున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు మంత్రులందరినీ తొలగిస్తే మీ పార్టీ ఉంటుందా అన్నారు. ఆ నాయకుడు అందుకు నేను ఒరేయ్ *** మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు పదవి ఇచ్చేటప్పుడే చెప్పారు.

మ.1.50

మీరు జాగ్రత్తగా చేసుకోండి, రెండున్నర సంవత్సరాలపైన నేను మళ్లీ నిర్ణయం తీసుకుంటాను, కచ్చితంగా మీరు రెడీగా ఉండండి, మిమ్మల్ని అవమానపర్చే నిర్ణయం కాదు, ఇంకా మంచి పద్ధతిగా

*** Expunged as ordered by the Chair

మిమ్మల్ని ఎదగనిస్తాను" అని ఆరోజే ఆయన చెప్పారు. ఆయన మమ్మల్ని ఎప్పుడు తీసేసినా మేము సంతోషంగా పోతాము....

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మేము మీవాళ్ల మాదిరిగా అవినీతిపరులం కాదు. ఎస్సీలంతా అవినీతిపరులని చంద్రబాబునాయుడుగారు చెప్పారు. ఎందుకు ఆ ఎస్సీలు వాళ్ల పార్టీలో ఉన్నారో లేదో అర్థం కావడం లేదు. కుతూహలమ్మ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండేటప్పుడు అవినీతిపరురాలని ఆమెను తీసేశారు. మళ్లీ ఆమెకి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. తిరుపతిలో రమణ అనే ఆయన మీకు బాగా తెలుసు. రూ.5,000కోట్ల విలువ గల భూకబ్జా చేసినా, ఆయన్ను మళ్లీ ఎమ్మెల్యేగా చేశారు. అటువంటి క్యారెక్టరు జగన్మోహన్ రెడ్డి గారికి లేదు. ఆయన అలా అనుకొని ఉంటే చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు ఎక్కడ నిలబడి ఉండేవాళ్లో. రండి అని అలా ఊరిలో చెప్పేస్తే మొత్తం వచ్చేస్తారు. ఇక్కడ ప్రతిపక్షం ఉండదు. ఇదంతా ఆవేదనతో చెబుతున్నాను. సత్యాలు జనానికి తెలియాలి. ఏంటి ఆయన బాధ? ప్రజలంతా బాగా సంతోషంగా ఉన్నారు. ఎక్కడైనా ధర్నాలున్నాయా? ఎక్కడైనా కార్యక్రమాలు జరుగుతున్నాయా? పోనీ ఇక్కడ ఇంత గలాటా చేస్తున్నారు కదా, ఏ గ్రామంలో అయినా మహిళలు "అవును" అన్యాయం జరిగిందని చెబుతున్నారా?

నాకు ఒక్క పైసా లేదు, నేను చాలా పేదవాడినమ్మా, ఒక్కొక్కరూ లక్ష రూపాయలు తీసుకోండని చెబుతున్నాడు. 16మందికి ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు ఇవ్వలేడట, చంద్రబాబునాయుడుగారు పేదవాడంట. ఎందుకు ఆయన ఇంత దుర్మార్గమైన పనులు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. చంద్రబాబునాయుడుగారికి మళ్లీ చెబుతున్నాను. ఏ రోజూ కూడా ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 కాంగ్రెస్ ప్రభుత్వానికి సపోర్ట్ చేయలేదు. జగన్మోహన్ రెడ్డిగారు ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు. ఆయనకు కోపం అనేది కనపడదు. ఆయన మొహంలో సీరియస్‌నెస్ చూడలేదు. చంద్రబాబు ఎప్పుడైనా నవ్వినట్లు కనపడ్డారా సార్?

(సభలో నవ్వులు)

*** అని మా రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు, అది కూడా ఒక నవ్వేనా స్వామీ అంటారు. పాపం అతను నవ్వలేదని రాజశేఖరరెడ్డిగారు బాధపడేవారు. రాజశేఖరరెడ్డిగారు లేకపోతే చంద్రబాబునాయుడుగారు ఎమ్మెల్యే అయ్యేవారే కాదు. రాజశేఖరరెడ్డిగారు ఆయనకు భిక్షం పెట్టారు. భిక్ష పెట్టినా సరే ఆయనకు రాజశేఖరరెడ్డిగారి కుటుంబం పడదు, ఎన్.టి.రామారావుగారి కుటుంబం కూడా పడదు. ఎన్.టి. రామారావుగారి పిల్లలకు జ్ఞానం ఉందా లేదా అంటే, మళ్లీ నామీద పడతారు. చంద్రబాబునాయుడిగారు ఆయన కొడుకు కోసం వాళ్లను దూరం చేశారు. (సభలో నవ్వులు)

*** Expunged as ordered by the Chair

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే. రాజశేఖరరెడ్డిగారు ఇందిరమ్మ గ్రామాలు పెట్టారు. ఆయన కూడా కులం, మతం, పార్టీ చూడలేదు. ఇందిరమ్మ గ్రామాలు పెట్టిన తరవాత ఆయన అందరికీ ఇళ్లు కట్టించారు. కొన్ని ఇళ్లల్లో ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ జరగలేదు. నేను చంద్రబాబునాయుడుగారి దగ్గరకు పోనని అంటే, ఒకాయన ఫర్వాలేదు, వెళ్లి అడుగు అని 2014లో చెప్పారు. సరే చెప్పాడు కదా అడుగుదామని వెళితే రాజశేఖరరెడ్డిగారు కట్టిన ఇళ్లకు నేనెలా ఫ్లోరింగ్ చేయిస్తాను అని ఎంతో కసిగా నాతో మాట్లాడారు. మా నియోజకవర్గంలో 10,660 ఇళ్లు ప్లాస్టరింగ్ వరకూ వచ్చి ఆగిపోయాయి. నేను అడుగదామని వెళితే ఏయ్ మా ప్రభుత్వం వస్తుందని ఎంతో తీవ్రతతో చెప్పారు. అప్పుడే నేను కూడా స్టేట్‌మెంట్ ఇచ్చాను. చంద్రబాబుగారూ మీరు అనుకొంటున్నారు, మీరు నా క్లాస్‌మేట్, మీరు అనవసరంగా ఇలా మాట్లాడవద్దు, చనిపోయిన రాజశేఖరరెడ్డిగారి గురించి అనవసర మాటలు మాట్లాడొద్దు అని ఓపెన్‌గా స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. మా ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ వేసుకుని అప్పుడు నీకు జవాబు చెబుతానని చెప్పాను. జగనన్న ఉన్నారనే ధైర్యంతో స్టేట్‌మెంట్ ఇచ్చేశాను. జగన్మోహన్‌రెడ్డిగారు వెంటనే రూ.40,000లు ఇచ్చారు. సరే, ఎవరికో ఒకరికి ఇచ్చారు. ఆయన ఒక్కరికే ఇస్తే రాష్ట్రమంతా ఇవ్వాలి కదా అంటే, మళ్లీ రాష్ట్రమంతా ఎంక్వైరీ చేయాలని చెప్పారు. ఈ విషయం మన హౌసింగ్ మినిస్టరుగారికి కూడా తెలుసు. ఆయన పబ్లిక్‌లో మాట ఇచ్చేశారు. ఎందుకు ఇవన్నీ చెబుతున్నానంటే, ఆయన మాట ఇస్తే తప్పడు. నా నియోజకవర్గంలోనే కాక, అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది కాబట్టి అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంక్వైరీ చేసి ఇద్దామని ఆయన ఆలోచించారు. మా నియోజకవర్గం గురించి ఎందుకు చెబుతున్నానంటే, చంద్రబాబునాయుడుగారు ఒక చిన్న సహాయం కూడా చేయలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో చంద్రబాబునాయుడుగారు చిన్న డెవలప్‌మెంట్ కూడా చేయలేదు. ఈ రోజు మేము గర్వపడుతున్నాము.

నా ఎస్సీ నియోజకవర్గాన్ని జగన్మోహన్ రెడ్డి గారు దత్తతకు తీసుకుని రెండు యాభై పడకల ఆసుపత్రులను ఇచ్చారు. రాష్ట్రంలో ఎవరికీ ఇవ్వలేదు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

యాభై పడకల ఆసుపత్రులను ఇవ్వడమంటే చిన్న పని కాదు. ఇవన్నీ మీకు తెలుసు. నీ వెనుక, నీ నియోజకవర్గం వెనుక నేను ఉన్నానని చెప్పి, ఎస్టీల నియోజకవర్గంలో కూడా మెడికల్ కాలేజీలు, కాలేజీలు, హైస్కూల్స్ పెడుతుంటే ఆయన మీద కూడా పడ్డారు.

రెండవది డిగ్రీ కాలేజీలు. అది ఎన్.టి.రామారావుగారి కాలం నుంచీ మా దగ్గర ఒక్క డిగ్రీ కాలేజీ రాలేదు. నేను వెళ్లి దణ్ణం పెట్టి చెప్పాను. సర్, డిగ్రీ కాలేజ్ కావాలని అడిగితే నాకు ఒక డిగ్రీ కాలేజ్ ఇచ్చారు.

అదే విధంగా ఇరిగేషన్‌కు సంబంధించి, మా పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయి. ఎన్టీఆర్ జలాలు అంటే అది కల్వకుంట జలాశయం. దానికి ఎన్.టి.ఆర్ రామారావు జలాశయం అని పేరు పెట్టారు. నేను వెళ్లి అడిగితే అప్పటికప్పుడే ఫైలు తీసి రూ.194కోట్లు రిలీజ్ చేశారు. మా మొత్తం నియోజకవర్గ ప్రజలంతా ఆయనకు తల వంచి నమస్కరిస్తాము. ఆయన పాదాలకు కూడా దణ్ణం పెడతాము. దానికి కూడా పునాది రాయి వేయమని అడుగుతున్నాము.

ఇంకో మూడు పనులున్నాయి. అవి కూడా చిన్న పనులే. ఒక మామిడిపాలాన్ని పాల సముద్రంలో రూ.9కోట్లు, అదే విధంగా కత్తెరపల్లిలో ఒక అబ్బాయి చిరంజీవి రెడ్డి అని అన్నకు చాలా ఇష్టం. ఆయనంటే ప్రాణం వదులుకొని పిల్లలు కూడా ఆయనతోపాటు ప్రజా సంకల్ప యాత్రలో తిరిగారు. అతను సర్పంచ్‌గా మొన్ననే చనిపోయారు. కత్తెరపల్లిలో కూడా రూ.90కోట్ల ప్రాజెక్టు నిలిచిపోయింది. ఈ చిన్న చిన్న పనులేగనుక చేసేస్తే మా నియోజకవర్గానికి ఎవరూ ఏమీ చేయాల్సిన అవసరం లేదు. ఎప్పుడూ మేము ఆయనకు రుణపడి ఉంటాము. జగన్మోహన్ రెడ్డిగారి కుటుంబానికి నా శరీరం వలిచి చెప్పులు కుట్టేసినా కూడా నా రుణం తీరదు అంటే, దానికి కూడా కామెంట్ చేశారు. ఆయన ప్రజల కోసం, పేదవాళ్ల కోసం పని చేస్తున్నారు. ఒక సంవత్సరం పెద్ద ఉన్న ఐఏఎస్ ఆఫీసర్‌ను అయినా అన్నా అంటారు. ఎవరినైనా రేయ్ అని పిలిచింది ఎక్కడైనా చూశారా? చంద్రబాబునాయుడుగారితో పోల్చుకుంటే జగన్మోహన్‌రెడ్డిగారు ఎక్కడ? చంద్రబాబునాయుడుగారు ఎక్కడ? ప్రతి ఒక్కరి హృదయంలో జగన్మోహన్ రెడ్డిగారు శాశ్వతంగా ఉన్నారు. ఆయన ఒకటే మాట అన్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

నాన్న రెండు అడుగులు వేస్తే, నేను నాలుగు అడుగులు వేస్తానన్నారు. ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారు నలభై అడుగులు వేసి దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. ప్రపంచమంతా జగన్మోహన్ రెడ్డిగారిని పొగుడుతున్నారు. ప్రతీ రాష్ట్రంలో ఆయన ప్రవేశపెట్టిన పథకాలను తీసుకొస్తున్నారు. ఈ మీడియా "సాక్షి" గానీ లేకపోయి ఉంటే, ఆయన నన్ను ఇప్పుడే తిడతారేమో నాకు తెలియదు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడినదంతా సాక్షి పేపర్‌లో పెద్ద హెడ్ లైన్స్‌తో వచ్చేస్తుంది. జ్యోతిలో, ఈనాడు పేపర్లలో నవరత్నాల గురించి ఒక్క మాట కూడా రాయరు. జగన్మోహన్ రెడ్డిగారు అసెంబ్లీలో మాట్లాడిన ఒక్క మాట కూడా రాయరు. మరి సాక్షిలో అయితే ఆ *** ఏది చెబితే అదే రాయడం. అది నా కడుపు మంటకు సాధ్యపడలేదు. అది ఒకటే నాకు బాధ. ఆ పేపర్లు మూసేసి ఉంటారు. ఈ ఎల్లో మీడియా చిన్నదా? నాకు మాట్లాడే అవకాశమిచ్చిన మీ అందరికీ కూడా ప్రత్యేక అభినందలను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

*** Expunged as ordered by the Chair

చంద్రబాబూ ఇప్పుడైనా మేలుకో. ప్రజల కోసం పనిచేసే తపన మీకు రాదు. ప్రజలు మిమ్మల్ని ఇక ఆహ్వానించరు. ప్రజా కోర్టులో మీకు మరణ శిక్ష వేశారు. ప్రజా కోర్టులో మరణ శిక్ష వేసిన తరవాత మళ్లీ పోటీ చేయవద్దు. మిమ్మల్ని అనుమతించారు. ప్రజలే మిమ్మల్ని తిరస్కరిస్తారని చంద్రబాబునాయుడుగారికి తెలియజేస్తూ, ఇంకా ఎక్కువగా మాట్లాడితే నన్ను, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిగారిని ఓడించేస్తారట. ఇప్పుడు ఇది ఒకటి నేర్చుకున్నారు. రాష్ట్రమంతా ఏమైనా పోనీ, నారాయణస్వామిని అక్కడ కచ్చితంగా ఓడించాలి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిగారిని కూడా ఓడించాలట. మా ఇద్దరినీ జగన్మోహన్ రెడ్డిగారు ఉన్నంత వరకూ చంద్రబాబునాయుడు కాదు కదా, వాళ్ల తాత, ముత్తాతలు వచ్చినా ఏమీ చేయలేరు. ఇది వాస్తవం. నాకు మాట్లాడే అవకాశమిచ్చి ఇంత ఓపిగ్గా విన్న మీ అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డెప్యూటీ సిఎం గారూ, మీరు చెప్పినదంతా విన్న తరవాత నాకు ఒకటి అనిపిస్తోంది. ఈ మధ్య కాలంలో ఒక పుస్తకంలో రాజు సమర్థుడైతే రాజద్రోహులంతా ఒకటవుతారని చదివాను.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): అది చెప్పాలనుకొని మరిచిపోయాను. (సభలో నవ్వులు)

అది కూడా చెబుతాను. రాజు సమర్థుడైతే, శక్తివంతుడు ముందుకు పోతుంటే, బలహీనులందరూ ఒకటై ఆయన పనులను మెచ్చుకోరంట. ఇప్పుడు బలహీనులంతా ఒక్కటయ్యారు. ఆ శక్తివంతుణ్ణి ఏమీ చేయలేదని సింహం చెప్పిందంట. సింహం అడవికి వస్తే అన్ని జంతువులు కూడా ఒకేసారి దూకి పడాలనుకుంటాయి. సింహాన్ని చూస్తే పరిగెత్తి పారిపోతాయి. ఈ పార్టీలన్నీ పతనమైపోతాయనే ఉద్దేశంతో చెబుతున్నాను. ఆ మాట మిస్ అయింది కాబట్టి మళ్లీ మీకు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బాగానే కంక్లూజన్ ఇచ్చారు.

(సభలో నవ్వులు)

మ.2.00

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022 be taken into consideration”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise) to move the motion for passing the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022 be passed".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022 be passed".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

3. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2022. (L.A.BILL NO. 5 OF 2022).

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

DR. AADIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH): అధ్యక్షా ఈ బిల్లు మనం ఎందుకు ప్రవేశ పెడుతున్నామంటే, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్ అనే చట్టం 2016లో గత ప్రభుత్వం చేసింది. కార్పొరైజేషన్ అండ్ కమర్షలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అని తెలుగుదేశం వారి ఆలోచనా విధానం ఏదైతే ఉందో,ఆ విధంగా ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్, 2016 చేసి, తద్వారా ప్రైవేట్ యూనివర్సిటీలు ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి, ప్రభుత్వం నుంచి రాయితీలు ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి పరిస్థితి మనం చూశాము. ఉదాహరణకి ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ కానివ్వండి, విట్ యూనివర్సిటీ, సెంచూరియన్ యూనివర్సిటీ, బెస్టు (BESTIU) యూనివర్సిటీలు కానివ్వండి, ఈ యూనివర్సిటీలను మీరు ఎస్టాబ్లిష్ చేసుకోవచ్చు, మీకు ఎంత స్థలం కావాలంటే అంత స్థలం, ఏ రేటుకు కావాలంటే ఆ రేటుకు ఇస్తాము, అందులో మాకు కొంచెం ఇవ్వండి అనేటువంటి ఆలోచన తోటి గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. కానీ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత, మన ముఖ్యమంత్రివర్యుల వారి ఆలోచనా విధానం ఏమిటంటే విద్య అందరికీ అందుబాటులో ఉండాలి, పేదరికం విద్యకు అడ్డు కాకూడదు, నాణ్యమైన విద్య అందించాలి. నీతి ఆయోగ్ ఇచ్చినటువంటి Goal No.4లో Sustainable Development Goals (SDG), నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, ఈ చట్టాన్ని 2021లో సవరణ చేయడం జరిగింది. ప్రైవేట్ యూనివర్సిటీస్ చట్టం ఉండొచ్చు, కానీ ఈ ప్రైవేటు యూనివర్సిటీల్లో అర్హత కలిగిన, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు కూడా అవకాశం ఇవ్వాలి అని మనం ఈ చట్టాన్ని 2021లో సవరణ చేస్తూ, ఈ గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలు, బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలు ఏవైతే ఉన్నాయో, ఆ యూనివర్సిటీల్లో మీరు మీ అడ్మిషన్లు చేసుకోండి కానీ, 50% మెడికల్ కాలేజీల్లో సీట్లు, 35% వరకు ఇంజనీరింగ్ మరియు అనుబంధ ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సీట్లు ఇవ్వాలి అని చెప్పడం జరిగింది. కొత్తగా ఏర్పాటు చేసిన విశ్వ విద్యాలయాలను మనం గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలు అంటాము. ఇప్పటికే విజయవంతంగా నడుస్తూ, పీజీ కోర్సులు, యూజి కోర్సులు అందిస్తూ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్న కాలేజీలు ఏవైతే ఉన్నాయో, అవి బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీల క్రింద కన్వర్ట్ చేసుకోవచ్చు. అంటే కొన్ని నిబంధనలు పెట్టడం జరిగింది అంటే, వాళ్ళకి 50 ఎకరాల స్థలం కన్నా తక్కువ ఉండకూడదు, వారు రాబోయే 3 సంవత్సరాలలో రూ.250 కోట్ల పెట్టుబడి పెట్టాలి, నాణ్యతా ప్రమాణాలకు దిక్సూచి అయినటువంటి National Assessment and Accreditation Council (NAAC) accreditation 3.5% scoreతో two cycles ఉండాలి, National Board of Accreditation (NBA) కూడా two cycles ఉండాలి అని కొన్ని ఆంక్షలు పెడుతూ, ఈ బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలలో కూడా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 35% నుండి 50% అడ్మిషన్లలో రిజర్వేషన్ ఉండాలని, మన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణాల్లోని పేద విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్న విషయం సభలో అందరికీ తెలిసిన విషయమే. అధ్యక్షా, ఇక్కడ ఒక చిన్న విషయం ఏమిటంటే, అటానమస్, రెగ్యులర్ standards ఉన్న కాలేజీల నుండి ఈ బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలుగా రూపాంతరం చెందుతున్న యూనివర్సిటీలు ఏవైతే ఉన్నాయో వాటిలో కౌన్సిలింగ్ ద్వారా, అంటే ఇంజనీరింగ్ కోర్సుల్లో 75 శాతం, బిఈడి కోర్సుల్లో

80 శాతం, లా అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ఈ కౌన్సిలింగ్ ద్వారా అదనంగా సీట్లు ఇస్తున్న పరిస్థితి. ఈ చట్టం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థుల ఆసక్తిని కాపాడాలి, కౌన్సిలింగ్ ద్వారా ఇస్తున్న సీట్లకు అదనంగా, మీరు కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేసుకుని, కొత్త కోర్సులేమైనా తీసుకువస్తే లేదా కొత్తగా సీట్లను పెంచితే దానిలో మళ్ళీ కచ్చితంగా, 35 శాతం ఇంజనీరింగ్ అనుబంధ కోర్సుల్లో, 50 శాతం మెడికల్ విద్యార్థులకు ఇవ్వాలనే నిబంధన ఈ చట్ట సవరణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. మన ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం విద్య అందరికీ అందుబాటులో ఉండాలి accessibility, అలాగే affordability ఉండాలి. ఆర్థికంగా వెనుకబడిన వారు అంతంత ఫీజులు కట్టలేరని మనందరికీ తెలిసిన విషయమే. గత ప్రభుత్వం ఏ విధంగా అరకొర ఫీజులు ఇచ్చిందో మనం చూశాము. అట్లా కాకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తూ, అలాగే అందరికీ సమాన అవకాశాలు (equity) ఇవ్వాలి, అలాగే Sustainable Development Goalsలో ప్రధానాంశమైన నాణ్యత ప్రమాణం (Quality) ఉండాలి. కాబట్టి వీటన్నిటినీ fulfil చేస్తూ, ఈ ప్రైవేటు యూనివర్సిటీల చట్టానికి రెండవ సారి సవరణ చేస్తూ, నేను ఇందాక చెప్పినట్లు, ఈ బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలు ఏవైతే ఉన్నాయో అవి, ప్రమాణాలను పాటిస్తూ, కౌన్సిలింగ్ ద్వారా సీట్ల భర్తీకి, అదనంగా పైన చెప్పిన 35శాతం, 50 శాతం సీట్లు కలుస్తాయి కాబట్టి ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి మన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం. ఇది మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం. ప్రైవేటు యూనివర్సిటీల చట్టం గత ప్రభుత్వం వారే చేశారు. అధ్యక్షా, దాన్ని పేద విద్యార్థులందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వాళ్ళు చేసిన చట్టాన్నే రెండవసారి సవరించాము. 2021లో ఒకసారి సవరించడం జరిగింది, ఈ రిజర్వేషన్లను సెక్షన్ 33ఎ-1లో 50 శాతం మెడికల్ విద్యార్థులకు, 35 శాతం ఇంజనీరింగ్ అనుబంధ కోర్సులకు అని పొందుపరచడం జరిగింది. ఇప్పటికే నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, విజయవంతంగా నడుస్తున్న కాలేజీలు, 50 ఎకరాల స్థలం ఉండి, రాబోయే 3 సంవత్సరాలలో రూ.250కోట్లు పెట్టుబడి పెట్టగలిగి, NAAC, NAB అక్రిడేషన్స్ ఉన్న ఔత్సాహవంతులెవరయినా కూడా ఈ బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలను ఎస్టాబ్లిష్ చేసుకోవచ్చు. కానీ వాటిలో పేద విద్యార్థులకు కచ్చితంగా ఈ వెసులుబాటు కల్పించాలని ఈరోజు సవరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒక నివేదిక కూడా నేను ఉటంకిస్తున్నాను. ఎకనామిక్ అడ్వయిజరీ కౌన్సిల్ ఆఫ్ ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా వాళ్ళు కూడా ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో తీసుకుంటున్న ఇటువంటి నిర్ణయాల వల్ల ఫీజు రీయింబర్స్‌మెంటు కానివ్వండి, ఈ చట్టాల సవరణలు కానివ్వండి ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అందరికీ అందుబాటులో ఉండాలి. ఇందాక డిమాండ్స్‌లో కూడా చూశాము ఎంత డబ్బైతే ఖర్చు పెడుతున్నామో అది ఖర్చు కాదు, భావి తరాల వారి భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడి అనే ఆలోచనా విధానం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న నేపథ్యంలో ఆ ఎకనామిక్ అడ్వయిజరీ కౌన్సిల్ what they have commented is Andhra Pradesh is ahead of Kerala in terms of access. అంటే, accessibility, affordability and equity అనే మూడు సూత్రాల మీద ఈ రోజు విద్యా వ్యవస్థలో మనం చేస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు ఒక పునాదిలా మనం

తీసుకోవచ్చని తెలియచేస్తూ, ఈ సవరణ బిల్లును ఆమోదించవలసిందిగా మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేసున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be taken into consideration".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

DR. AADIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be passed".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be passed".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

మ.2.10

MR.SPEAKER: Now, short discussion on “Pegasus”.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): అధ్యక్షా ఈ పెగాసస్ మీద స్వల్ప వ్యవధి చర్చకు అనుమతించి నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ శాసనసభలో పెగాసస్ మీద చర్చించవలసిన అవసరం రావడం అదృష్టమో, దురదృష్టమో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : రెండూ అనుకోండి.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU): ఇది మన రాష్ట్రానికి సంబంధించినది. అంతకుముందు కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. అంతకుముందు అనేక సందర్భాలలో ఫోన్ ట్యాపింగ్ గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ పెగాసస్‌ను చర్చకు తీసుకురావడానికి ప్రధానమైన కారణం ప్రజలకు తెలియాలని. సీనియర్ మోస్ట్ లీడర్ ఇన్ ఇండియా వెస్ట్ బెంగాల్ చీఫ్ మినిస్టర్‌గా పనిచేస్తున్న వారు, గతంలో పార్లమెంట్ సభ్యులుగా పని చేసిన సీనియర్ మోస్ట్ పాపులర్ లేడీ చీఫ్ మినిస్టర్ మమతా బెనర్జీగారు. ఆమె మొన్న ఒక సందర్భంలో చంద్రబాబునాయుడుగారు ఈ పెగాసస్‌కి సంబంధించి సాఫ్ట్‌వేర్‌ని (స్పైవేర్‌ని) కొని ఉపయోగించారు అనే మాట మాట్లాడారు. ఇది ప్రైవేటు డిస్కషన్‌లోనో లేకపోతే బహిరంగ సభలో మాట్లాడలేదు. వెస్ట్ బెంగాల్ శాసనసభలో ఆన్ రికార్డు మాట్లాడారు. రికార్డు కూడా అయింది. దాని తరవాత దీనిని దేశవ్యాప్తంగా అన్ని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. మన రాష్ట్రంలో కూడా చివరకు వారి పత్రికలు కూడా శాసనసభలో అని అనలేదు కానీ ఎక్కడో ఒక చిన్న మాట రాసేటువంటి ప్రయత్నం చేశారు. ఇది వాస్తవం. కాబట్టి మమతా బెనర్జీ లాంటి సీనియర్ మోస్ట్ చీఫ్ మినిస్టర్ శాసనసభలో అన్న తరవాత nobody can avoid. ఇది ఒక మాజీ ముఖ్యమంత్రి మీద మాట్లాడారు. ఆ తరవాత నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఇక్కడ ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న చంద్రబాబునాయుడుగారిని ఆ విధంగా మాట్లాడితే, ఇక్కడ రాష్ట్రంలో ఉన్న ఏ పొలిటికల్ పార్టీ ఇన్‌క్లూడింగ్ వైసీపీ కూడా సాయంత్రం వరకు ఎవరూ మాట్లాడలేదు. ఈలోపల వారికి సంబంధించిన మాజీ ఐటీ మినిస్టర్ గారు, వారి మంత్రివర్గంలో పని చేసిన వారు లేదా వారి పార్టీకి సంబంధించిన నాయకులు, ఎమ్మెల్యేలు, ఒకరి తరువాత ఒకరు ముందుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టి ఈ పెగాసస్‌కి మాకు సంబంధం లేదు, మేము కొనలేదని ఏవేవో చాలా స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అవి చూసిన తరవాత ఎవరికైనా అర్థమైంది ఏమంటే గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకునే కార్యక్రమం వీళ్లు చేస్తున్నారు. Something is there.

ఇంతకుముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ అనేక ఆరోపణలు చేసినా ఆరోజు ఎవరూ నమ్మలేదు. కానీ ఈరోజు మమతా బెనర్జీగారి లాంటి సీనియర్ మోస్ట్ పొలిటీషియన్ ఒక ఆరోపణ చేశారు. దీన్ని వీళ్లు గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకునే కార్యక్రమంలో ఒకరి

తరవాత ఒకరు ప్రెస్‌మీట్లు పెట్టే కార్యక్రమం చేస్తున్నారు. కాబట్టి దీంట్లో ఏదో వాస్తవం ఉందనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతున్న సందర్భం. ఇది ఎందుకు ఉపయోగించుకున్నారు, ఏమిటి అని చర్చిస్తే చాలా బాధాకరమైన అంశం. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇప్పటికి కూడా ఫోన్ ట్యాపింగ్స్ అక్కడక్కడా జరుగుతుంటాయి. ఎందుకు జరుగుతుంటాయంటే క్రిమినల్స్ పట్టుకోవడం కోసం, సంఘ విద్రోహులను పట్టుకొని వారిని శిక్షించేందుకో, ఎవిడెన్స్ కోసమో జరుగుతాయి. కానీ ఇక్కడ బాధకరమైన అంశం ఏమంటే ఈ పెగాసస్ అనే స్పైవేర్ గురించి రెండు మాటలు చెప్పాలి. దీనిని ఇజ్రాయిల్‌కి సంబంధించిన కంపెనీ తయారు చేసింది. దీనిలో ఉన్న గుణాలు, సద్గుణాలు అంటే ఒక్క మిస్‌డ్ కాల్ ఇస్తే చాలు. ఆ సాఫ్ట్‌వేర్ ఫోనులో ఎంటరైపోతుంది. మనం ఎప్పుడు ఏమి మాట్లాడుకున్నా అది వారు వినవచ్చు. రెండవది మనం వాట్సాప్‌లో ఏవైనా పంపినా కూడా వాళ్లు చూడొచ్చు. దీనిలో ఏదైనా డేటా ఉన్నా కూడా చూడొచ్చు. బ్యాంకు పాస్‌వర్డ్‌లు, మరొక పాస్‌వర్డ్‌లు కానీ అవి కూడా చూడొచ్చు. కెమెరా ఎప్పుడూ ఫుల్‌గా ఆన్ అయి ఉంటుంది. మనం ఎక్కడ ఉన్నాం, ఏమి చేస్తున్నామనేది కూడా కెమెరాలో చూడొచ్చు, ఇన్ని సదుపాయాలతో తయారు చేసిన సాఫ్ట్‌వేర్. ఇక్కడ కీలక అంశమేమిటంటే, చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌ని కొని దానిని ఉపయోగించారు. ఎవరి మీద దానిని ఉపయోగించారు? బాధకరమైన అంశం ఏమంటే, ప్రత్యర్థి రాజకీయ పక్షాల మీద ఉపయోగించారు. ఒక్క వైసీపీ మీదే ఉపయోగించారా, లేదు భారతీయ జనతా పార్టీ మీద కూడా ఉపయోగించారంటే, వాళ్లు ప్రత్యర్థులు కాదు, సహచరులే. సహచరులైనా వారి మీద ఉపయోగించారు. ఆ రోజున 2018లో ఇక్కడ బీజేపీ అధ్యక్షులుగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణగారు అప్పుడు కేంద్రంలో హోంమంత్రిగా ఉన్న వారికి ఆయన కంప్లైంటు చేశారు. అయ్యా చంద్రబాబునాయుడుగారు మా ఫోన్లన్నీ ట్యాప్ చేసి మా రహస్యాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీని మీద ఎంక్వైరీ చేయమని చెప్పారు. అందువలన నేను భారతీయ జనతా పార్టీ అని అన్నాను. అంతే కాదు చివరకు వైసీపీకి సంబంధించిన వ్యక్తులందరి ఫోన్లు ట్యాప్ చేసే కార్యక్రమం చేశారు. వాళ్ల బలహీనతలు కనుక్కోవడానికి చేశారు. ఇక్కడ ఒక విషయం నేను చాలా స్పష్టంగా చెప్పాలి. చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు చాలా సఫిషియంట్ మెజారిటీ ఉంది. కానీ 23 మందిని వైసీపీ పార్టీ నుంచి టీడీపీ పార్టీలోకి తీసుకున్నారు. వారికి అవసరమా ? ప్రభుత్వం ఏమైనా పడిపోతుందా? ఎందుకంటే ప్రత్యర్థి రాజకీయ పార్టీని భూస్థాపితం చేయాలి. జగన్మోహన్‌రెడ్డిగారిని మళ్లీ ఎదగకుండా చేయాలి. ఆయన కాన్ఫిడెన్స్‌ని దెబ్బతీయాలి. 67మంది శాసనసభ్యులను నేను గెలిపించుకుంటే 23 మంది సభ్యులు వెళ్లిపోయారు. నా పని అయిపోతుంది అనే ఒక మానసికమైన స్థితికి నెట్టాలనే ఒక కుట్ర జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారి గురించి వారికి తెలియదు ఇలాంటి విషయాలు లెక్క చేయకుండా ఒంటరిగా పోరాడేతత్వం ఆయనకు ఉందనే విషయం ప్రజలందరూ గమనించారు.

23మంది సభ్యులు వెళ్లిపోయినా వెళ్లిపోతే వెళ్లిపోయారులే చూద్దాం అనే పద్ధతిలో పనిచేశారు తప్ప ఏ రోజు కూడా అయ్యో సభ్యులు వెళ్లిపోతున్నారే ఏమిటి అన్న గందరగోళం పడిన సందర్భాలు

ఏమీ లేవు. ఇంతమంది వెళ్లిపోతున్నా ఆయన పాదయాత్ర కొనసాగించారు. మేము ఏమి అవుతామో అని భయపడిన సందర్భాలు ఉన్నాయి. నేను ఒక సందర్భం చెబుతున్నాను. ఈ 23మంది సభ్యులను తీసుకోవడానికి కారణం కేవలం జగన్మోహన్‌రెడ్డిగారి టీమ్‌ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిందర వందర చేయాలనే ఒక కక్షతో చేశారు తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అయితే ఇక్కడ రెండు విషయాలు చెప్పాలి. చంద్రబాబునాయుడుగారి రాజకీయ నేపథ్యం. ఆయన ఫైట్ చేసి గెలుస్తాడా? లేదా ఎన్నికల్లో పోరాడి గెలుస్తారా? ఎదుటి వాడి బలహీనత తెలుసుకోవడమో, లేకపోతే వారిని దొంగ దెబ్బ తీయడమో, కుట్రలు చేయడమో లేకపోతే, ఇద్దరు, ముగ్గురి భుజాన చేయి వేసుకొని వారి భుజాల మీద ఎక్కి నడవటమో తప్ప స్ట్రైట్‌గా రాజకీయాలు చేసి అధికారంలోకి వచ్చిన సందర్భం చంద్రబాబునాయుడుగారి జీవితం మొత్తంలో ఒక్కసారి కూడా లేదనే విషయాన్ని చెప్పడానికి నేను సందేహించడం లేదు. వారు అనేక సందర్భాల్లో పోటీ చేసి అనేక సందర్భాల్లో అధికారంలోకి వచ్చారు. అధికారం నుంచి వెళ్లిపోయారు. మొన్న జరిగిన ఎన్నికల్లో వారు కేవలం ఒంటరిగానే వచ్చారు. కేవలం వారికి 23సీట్లు వచ్చాయి. ఇవాళ మళ్లీ వాళ్లను, వీళ్లను కలుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది వేరే అంశం. ఎప్పుడు కూడా కుట్రలు, కుతంత్రాల ద్వారా మాత్రమే తన అధికారాలన్ని నిలుపుకోవాలనో తన అధికారాన్ని పొందాలనో ప్రయత్నం చేసే రాజకీయ ఎత్తుగడలు కలిగినటువంటి మనిషి.

మ.2.20

జగన్మోహన్ రెడ్డిగారిని, రాజశేఖర్ రెడ్డి గారిని, ఎన్టీఆర్ గారిలాంటి వాళ్లను మాస్ లీడర్స్ అంటారు. ప్రజలు డైరెక్ట్‌గా వాళ్లకే ఓటు వేస్తున్నామని అనుకుంటారు. ప్రజలు మేం జగన్మోహన్ రెడ్డి గారికి ఓటు వేస్తున్నామని రాంబాబు గారిని, గుడివాడ అమర్‌నాథ్ గారిని గెలిపిస్తారు. కానీ చంద్రబాబునాయుడు గారు అలాంటి మాస్ లీడర్ కాదు. ఆయనకు మానిప్యులేటర్ అనే ముద్ర ఉంది. అది నేను ఈ రోజు శాసనసభలో చెబుతున్నది కాదు. ఆయన విషయాలన్నింటినీ మేనేజ్ చేసుకుంటూ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేసే వ్యక్తి. ఆయన ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినా విషయాలను మేనేజ్ చేస్తూ, మోసం చేస్తూ, దగా చేస్తూ, వెన్నుపోట్లు పొడుస్తూ ఇలాంటి పెగాసెస్‌ల వంటివి వాడి అధికారంలోకి వచ్చిన సందర్భాలే తప్ప డైరక్ట్‌గా ఫైట్ చేసి అధికారంలోకి వచ్చిన సందర్భాలు లేవు అనేది చరిత్ర చెప్పిన సత్యం. ఇక్కడ ఇంకొక వ్యక్తి పేరు ప్రస్తావన చేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే this is August House. వ్యక్తుల పేర్లు ప్రస్తావన చెయ్యడం సమంజసం కాదు. అప్పుడు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న వ్యక్తి గురించి నేను అనేక సందర్భాలలో శాసనసభ్యుడిని కాకపోయినా చెప్పాను. ఆయన ప్రభుత్వ ఉద్యోగిలాగా, ఖాకీ బట్టలు వేసుకున్న వ్యక్తి లాగా పని చెయ్యలేదు. ఆయన కేవలం పచ్చ చొక్కా వేసుకున్న తెలుగుదేశం లీడర్‌లాగా ఆ రోజున పనిచేశారని ఆ రోజునే

చెప్పాం. ఈ రోజు చెప్పింది కాదు. ఆ తరవాత వైసీపీ ప్రభుత్వం వచ్చింది. వారి మీద యాక్షన్ తీసుకునే కార్య క్రమాలు చేస్తున్నారు. దానికి న్యాయ వ్యవస్థలు కూడా శభాష్ ముందుకు పో అని అన్నాయి. ఎంక్వైరీ జరుగుతోంది. ఎందుకు దీని గురించి ప్రస్తావన చేస్తున్నానంటే అప్పుడు ఉన్న ఇంటెలిజెన్స్ చీఫ్ ఇలాంటి కార్యక్రమాలన్నీ చేశారు. నేను ఎమ్మెల్యే కాకపోయినా మా కులానికి చెందిన డీఎస్పీ వచ్చి రాంబాబు గారు ఏంటి సంగతి మీకు ఆర్థికంగా ఎలా ఉంది? ఏమిటి అని అంటే ఆర్థికంగా బాగా దెబ్బతినిపోయామండి, ఏం లేవండి అని అంటే ఆర్థికంగా సహాయం చెయ్యడానికి మేము ఉన్నాం అనే పద్ధతిలో మాట్లాడితే మిమ్మల్ని ఎవరు పంపించారో, ఎవరు ఆదేశించి పంపించారో మాకు తెలుసు. కాబట్టి అలాంటి ప్రయత్నాలు చెయ్యకండి. మిమ్మల్ని ఆ ఇంటెలిజెన్స్ చీఫ్ పంపించి ఉంటారు అంటే లేదు సార్ ఊరికనే మనవాళ్లని వచ్చాం అని అన్నారు. ఇలా ట్రిక్కులు వేస్తూ వచ్చి శాసనసభ్యులను కానీ, వైసీపీ నాయకులను కానీ బుట్టలో వేసుకుని తద్వారా జగన్మోహన్ రెడ్డి పార్టీని ఏదో ఒక విధంగా ఓడించాలని ప్రయత్నం చేసిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయనేది నాకు తెలుసు. నాకు వాటిపై అనుభవం ఉంది కాబట్టి చెబుతున్నాను. ఈ విధంగా ఒక రాజకీయ పార్టీని దెబ్బ తీసే కార్యక్రమం చేస్తున్నారు. ఈ రోజు చాలామంది అంటున్నారు. నేను ఈరోజు ఇంత ప్రాధాన్యత ఎందుకిస్తున్నానంటే ఇది వైసీపీనో, లేదా రాష్ట్రంలో ఉండే నాయకులో ఈ పెగాసెస్‌ను చంద్రబాబునాయుడు గారు కొన్నారని అంటే పెద్ద ఆశ్చర్యం లేదు. రాజకీయ ప్రత్యర్థులు కాబట్టి అన్నారని పక్కకు నెట్టివేయవచ్చు. మమతా బెనర్జీ గారు అన్నారు. ఆమె ఎవరు? ఆవిడ మాకు ఫ్రంట్‌లో ఉందా? చంద్రబాబు నాయుడు గారికి రాజకీయ శత్రువా? కాదే. ఒక విధంగా చెప్పాలంటే అటూ, ఇటూ వెతికి చూస్తే చంద్రబాబునాయుడు గారికి రాజకీయ మిత్రురాలిగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే కేంద్రంలో ఉండే భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా పోరాడిన కూటమిలో చంద్రబాబునాయుడుగారు, మమతా బెనర్జీ గారు ఉన్నారు. ఆమెకు వీరి మీద ఆరోపణ చెయ్యవలసిన అవసరం ఏమిటి? ఈ పెగాసెస్ అనే కంపెనీ వారితో సంప్రదించినపుడు వారు బహుశా చెప్పి ఉంటారో, మరొకటో, వారిని ఏమీ అనడం లేదు. మమతా బెనర్జీ గారిని అనడం లేదు. అంతా మమ్మల్ని అనే కార్యక్రమం అని గత ప్రభుత్వ ఐటి మంత్రి గారు అన్నారు. ఆయనెవరో నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన వాళ్లబ్బాయే. ఆయన ఆ రోజున సవాంగ్ గారు డీజీపీగా ఉన్నప్పుడు ముందుగా ఒక ప్లాన్‌తో ఆర్‌టిఐ యాక్ట్ కింద ఒక అప్లికేషన్ పెట్టారు. ఆ రోజు ఉన్న ప్రభుత్వం ఇలాంటివి కొన్నదా అంటే కొనలేదు అని చెప్పారు. ప్రభుత్వాలు ఇలాంటివి కొంటాయా? ప్రభుత్వ సొమ్ముతో చంద్రబాబునాయుడు గారు ఇలాంటివి కొనిపిస్తారా? వారి దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయి? ఎన్ని లక్షలు ఉన్నాయి? ఎన్ని లక్షల కోట్లు ఉన్నాయి? ఎంతమంది ఎమ్మెల్యేలను డబ్బులు ఇచ్చి కొన్నారు? ఇవన్నీ నిరూపణ అయ్యాయా? కాలేదే? కానీ దీనిని రూ.25కోట్లకో, రూ.30కోట్లకో కొని తన సొంత మనుషులుగా ఉన్న వాళ్లు near and dear ఆఫీసర్స్‌ని ఉపయోగించుకుని ఈ పెగాసెస్‌ను వాడారు. ఎంత దారుణమండి. దమ్ముంటే ఎదుర్కోండి. రాజకీయంగా వారికి సీనియార్టీ ఉంది. జగన్మోహన్‌రెడ్డి గారిని లేదా మరొకరిని గాని ఓడించడానికి ప్రయత్నం చెయ్యి తప్పులేదు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు ఎవరితో మాట్లాడుతున్నారు, ఎమ్మెల్యేలు

ఎవరితో మాట్లాడుకుంటున్నారు, ఎవరెవరు మాట్లాడుకుంటున్నారు ఇవన్నీ రికార్డు చేసి, విని దానికి వ్యతిరేకంగా పనిచేసిన కార్యక్రమాలు. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయ కార్యక్రమాలు చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు గారు అని అనడంలో సందేహం లేదు. నేను ఈరోజు చంద్రబాబునాయుడు గారిని అడుగుతున్నాను. ఇలాంటి చర్చ జరుగుతోంది. ఇది దురదృష్టకరమైన చర్చే, కాదు అని అనను. మీరు శాసనసభకు రండి. శాసనసభలో దీనికి సమాధానం చెప్పండి. శాసనసభలో సమాధానం చెప్పకుండా ఇంటి దగ్గర కూర్చొని వారి చేత, వీరి చేత ప్రెస్‌మీట్‌లు పెట్టించే కార్యక్రమానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదు అనేది నా అభిప్రాయం. కాబట్టి దీనిపై మేము ఏమి చెయ్యలేదు, మాకేమి సంబంధం లేదు అని మాట్లాడి బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సమంజసం కాదని కూడా ఈ సందర్భంగా నేను చెబుతున్నాను. పెగాసెస్ మీద సభలో చర్చించడం సరైన విధానం కాదని ఇంకొక మాట కూడా మాట్లాడుతున్నారు. ఇంత పెద్ద ఆరోపణ మీద ఎందుచేత చర్చించకూడదు? ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి మమతా బెనర్జీ గారు ఆరోపణ చేసిన తరవాత ఈ శాసనసభలో దీనిపై చర్చించాల్సిన అవసరం నూటికి నూరుపాళ్లు ఉంది. చర్చే కాదు. అవసరమైతే స్యూటబుల్ ఎంక్వైరీ చేసి వాస్తవాలను బయటకు తీసుకురావలసిన బాధ్యత ఇప్పుడున్న ప్రభుత్వానికి ఉన్నది అనేది నా అభిప్రాయం. దీనికోసం అనేక సందర్భాలలో మేము మాట్లాడుతూ వచ్చాం. ఇంతకుముందు కూడా మాట్లాడుతూ రావడం జరిగింది. కాబట్టి వాస్తవాలను గమనించేందుకు ఈ ప్రభుత్వం ఎంక్వైరీ చెయ్యాల్సిన అవసరం ఉంది. ఇంత పెద్ద యెత్తున దేశంలో ప్రచారం జరుగుతోంది. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్‌ను కొని దాని ద్వారా ప్రత్యర్థులను దెబ్బ తియ్యడం కోసం దానిని ఉపయోగించే కార్యక్రమం చేశారనే విషయాన్ని కూడా అన్ని ఛానల్స్ చెబుతున్నాయి. అన్ని ప్రాంతాలలో ఇది ప్రచారం జరుగుతోంది. కాబట్టి దీనిమీద ఎంక్వైరీ చెయ్యాల్సిన అవసరం ఉంది. అందువల్ల నేను ఈ శాసనసభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తక్షణమే ఒక ఎంక్వైరీ వేసి వాస్తవాలను ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ఉంది. వాళ్లు నేరాలు చేస్తే ఆ నేరాలను బట్టబయలు చెయ్యవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెబుతున్నాను. మరొక్క విషయం కూడా ఆ నోటా, ఆ నోటా విన్నాను. ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు కానీ అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ బహుశా ఆయన సస్పెన్షన్‌లో ఉన్నాడో లేక ఏదో యాక్షన్‌లో ఉన్నట్టున్నారు. ప్రభుత్వం వారిపై యాక్షన్ తీసుకుంటూ ఉంది. ఆయన కూడా న్యాయస్థానాలకు వెళ్లారు. ఆయనకు న్యాయస్థానాలలో కూడా అనుకున్నంత రిలీఫ్ రాలేదు. ఈరోజు ఆయన ప్రెస్‌మీట్ పెట్టబోతున్నాడు. దానిలో ఏదో మాట్లాడబోతున్నాడు అనే మాట నేను విన్నాను. అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. కానీ నేను ఇక్కడ చెప్పదలుచుకున్నది ఏమిటయ్యా అంటే ఆ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పటికీ కూడా ప్రభుత్వ ఉద్యోగే. ఆయన ప్రెస్‌మీట్ పెట్టాలన్నా, ఏదైనా మాట్లాడాలన్నా ప్రభుత్వం యొక్క పర్మిషన్ తీసుకుని మాత్రమే చెయ్యాలి. అలా చెయ్యకపోతే ఇది చాలా దారుణమైన అంశం. ఎందుకంటే చంద్రబాబు నాయుడి గారి కోసం ఎక్కడైనా దూకడానికి, ఏ పనైనా చెయ్యడానికి వాళ్లు ఉన్నారు. అలాంటి గ్యాంగ్ అది. అలాంటి గ్యాంగ్ ఈ రోజు ఏదో ప్రయత్నం చేస్తోందనే మాట. ఈ

రోజు అక్కడ ప్రెస్‌మీట్‌లు పెట్టడం ఎందుకు? చంద్రబాబునాయుడు గారే వచ్చి ఇక్కడ మాట్లాడవచ్చు. తన మీద మమతాబెనర్జీ గారు పశ్చిమ బంగా శాసనసభలో చేసిన ఆరోపణనను లేదా వాస్తవాన్ని ఎదుర్కోవడానికి శాసనసభకు వచ్చి శాసనసభలో మాట్లాడవలసిన చంద్రబాబునాయుడు గారు శాసనసభ వదిలి పారిపోయారు. ఆయన పారిపోతే పారిపోయారు. నేను శాసనసభకు రావడం లేదు కాబట్టి ఎవ్వరు వచ్చినా సభ జరగకుండా ఉండాలి, లేదా వారి సభ్యులు సస్పెండ్ అయ్యి వెళ్లిపోవాలి. అధ్యక్షా శాసనసభ సమావేశాలు ప్రారంభమైన దగ్గర నుంచి కొంతమంది సస్పెండ్ అయ్యారు. సస్పెండ్ కాని వాళ్లు ఏం చేస్తారు? దురదృష్టం వాళ్లు వచ్చి చర్చలో పాల్గొనరు. వాళ్లు వేసిన ప్రశ్నలే ఉన్నాయి? వాళ్లు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు అయినా చర్చలో పాల్గొంటారా అంటే అదీ లేదు. ఏం చేస్తుంటారు అంటే ముందు ఇక్కడకి వస్తారు. నాలుగు కేకలు వేస్తారు. అర్థం కాదు. వాళ్లు అక్కడకు వస్తారు. అక్కడ కేకలు వేస్తారు. సస్పెండ్ చెయ్యండి మేము వెళ్లి పోతాం అనే పద్ధతిలో ఉదయం నుంచి సస్పెండ్ చేసేంత వరకు వ్యవహరిస్తారు. సస్పెండ్ చేసిన తరవాత వెళ్లిపోతారు. ఏమిటిది? అంటే నేను రాలేదు కాబట్టి ఈ శాసనసభకు మన వాళ్లందరూ వెళ్లినట్టుగా వెళ్లండి. కానీ చర్చలో పాల్గొనకండి. గొడవ చెయ్యండి. సస్పెండ్ చేయించుకోండి. తరవాత వచ్చెయ్యండి అనే విధానంతో ఈరోజు చంద్రబాబునాయుడు గారు అనైతికంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయం అని ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నాను.

(ప్యానల్ చైర్మన్ శ్రీ ముదినూరి ప్రసాదరాజు అధ్యక్ష స్థానం వహించారు)

చంద్రబాబునాయుడు గారు ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు? ఇది పెద్ద ఆశ్చర్యకరమైన విషయం. ఆయన ఎవరి ఫోన్ అయినా ట్యాప్ చెయ్యగలరు. మోదీ గారిపై చివర్లో తిరుగుబాటు చేశారు. ముందు బాగానే ఉన్నారు. అంటే మోదీ గారి రహస్యాలు తెలుసుకోవడానికి కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పార్టీ వారివి కూడా ట్యాప్ చేసి ఉండవచ్చు.

మ.2.30

పక్కనే కె.సి.ఆర్.గారున్నారు. ఆయనతో చంద్రబాబు నాయుడు గారు ఫైట్ చేశారు. మీకూ సిబిఐ ఉంది, నాకూ సిబిఐ ఉంది, మీకూ ఏసిబి ఉంది, నాకూ ఏసీబీ ఉంది అని ఫైటింగ్ కూడా చేశారు. మరి ఆయన ఫోన్ ట్యాపింగ్ చేశారా ఏంటో నాకు అర్థం కాలేదు. ఇది ప్రపంచానికి తెలియవలసిన అవసరముంది. ఎందుకంటే ఓటుకి నోటు కేసులో చంద్రబాబు నాయుడు గారిని చక్కగా పట్టుకున్నారు. పట్టుకున్న తరువాత ఆయన పారిపోయి వచ్చాడు. కొన్నాళ్లు చంద్రబాబు నాయుడు గారు, కె.సి.ఆర్. గారి మధ్య వార్ జరిగింది. తరువాత ఎవరో కాంప్రమైజ్ చేశారు. ఎవరు కాంప్రమైజ్ చేశారో కూడా దేశంలో అందరికీ తెలుసు. అధ్యక్షా, ప్రత్యర్థుల్ని, సహచరుల్ని, ప్రత్యర్థి రాజకీయ పక్షాలను అందర్నీ పెగాసస్ అనే ఒక సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగించి, ఇది అధికారికంగా కొన్నారా.... చాలా మంది తెలుగుదేశం వాళ్లు కొని ఉంటే స్లిప్పులు ఉండాలి కదా, బిల్లులు ఉండాలి కదా అంటున్నారు. అంత తెలివితక్కువ వాళ్లా బాబు, కొడుకులిద్దరూ. వీళ్లు సొంత డబ్బుతో కొంటారు. ప్రభుత్వంలో ఉన్న అధికారులతో

ఇంటలిజెన్స్ చీఫ్ లేదా ఇంకొకరో వాళ్లకు బ్యాచ్ ఒకటుంది. వాళ్లచేత ఉపయోగిస్తారు. రహస్యాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.

అధ్యక్షా, నాకు అర్థం కాని విషయం ఏమిటంటే ఇంత గందరగోళం జరుగుతున్నా కూడా చంద్రబాబు నాయుడు గారు సభకు రారు. అది వేరే అంశం. ఆయన ఎందుకు సభకు రావడం లేదో మీ అందరికీ తెలుసు. ఇంత గందరగోళంలో ఒక చిన్న మాట నేను చెప్పదలచుకున్నాను. అదేమిటంటే ఎవరో అసెంబ్లీ బయట ఒక చిన్న మాటన్నారని నేను అనకపోయినా నామీద పడి భోరు భోరున ఏడ్చారు. ఓ.కే. అందరికీ అర్థమైపోయింది. ముందేదో అంబటి రాంబాబు అని ఉంటాడు, అంబటి రాంబాబుకి కొద్దిగా నోరు పెచ్చు అనుకున్నారు. తరువాత వాస్తవాలు వాళ్లే తెలుసుకుని రాంబాబు ఏమీ అనలేదు. అన్యాయంగా ఈయనే ఏదో గందరగోళపడి ఏడ్చాడని అనుకున్నారు. ఒక చిన్న మాట అన్నందుకే అంత ఏడ్చావే, ఇంత పెద్ద మాట మమతా బెనర్జీ గారు అంటే వచ్చి శాసనసభలో మాట్లాడి సమాధానం ఇవ్వొచ్చు కదా. మమతా బెనర్జీ గారూ, మీరెందుకు అన్నారు, మీదగ్గర ఆధారాలున్నాయా అని అన్నారా, ఇంత వరకూ అనలేదు. అదేమంటే అక్కడ వ్యూహకర్త, ఇక్కడ వ్యూహకర్త ఒకరేనట, వారిచేత అనిపించారని చెబుతున్నారు. ఏంటిది నాకర్థం కాలేదు. Mamatha Benarjee is not a small leader. మీలాగా అందరూ ఉంటారని అనుకోవద్దని చంద్రబాబు నాయుడు గారికి నేను మనవి చేస్తున్నాను. ఒకరి కోసం అబద్ధాలాడవలసిన అవసరం మమతా బెనర్జీగారికి ఉంటుందని నేను అనుకోను. ఆమె సీనియర్ మోస్ట్ లీడర్. ఫైట్ చేసి అధికారంలోకి వచ్చిన వ్యక్తి. భారతీయ జనతా పార్టీతో ఎంత భయంకరంగా ఫైట్ చేసి గెలిచారో మీరు చూశారు. ఆమెని మేనేజ్ చేశారనే మాట మాట్లాడి నీచమైన ఆరోపణలు చేసే స్థాయికి చంద్రబాబు నాయుడు గారు దిగజారిపోయారని ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నాను. చెప్పదలచుకుంటే ఇంకా చాలా విషయాలు ఉన్నప్పటికీ కూడా ఈ పెగాసస్ విషయంలో ప్రత్యర్థి రాజకీయ పక్షాలను దెబ్బతీయడానికి చంద్రబాబు నాయుడు గారు ఉపయోగించారనడంలో నాకైతే ఎలాంటి సందేహం లేదు. నాకు సందేహం లేకపోతే కాదు. ప్రపంచానికి కూడా ఇది తెలియవలసిన అవసరమున్నది. చంద్రబాబు నాయుడు గారి కుట్రలు, కుతంత్రాలు కూడా బయటకి రావలసిన అవసరమున్నది. కాబట్టి ఇవి రావాలంటే ప్రభుత్వం వైపు నుంచి, శాసనసభ వైపు నుంచి కూడా ఒక ఎంక్వైరీ జరగవలసిన అవసరమున్నదని నేను స్ట్రాంగ్‌గా భావిస్తున్నాను. కాబట్టి ఏదైనా ఒక ఎంక్వైరీ వేయండి,వాస్తవాలను బయటకి తీసుకు వచ్చే కార్యక్రమం చేయమని సవినయంగా మీద్వారా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. దీనిమీద సమగ్రమైన విచారణ జరిగి వాస్తవాలు బయటకి రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ (SRI A.V.S.S. AMARNATH GUDIVADA) (అనకాపల్లి): అధ్యక్షా, ఇప్పుడే గౌరవ సభ్యులు పెద్దలు రాంబాబు గారు చెప్పారు. గడచిన రెండు రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆ రాష్ట్రానికి సంబంధించిన హోంశాఖ బడ్జెట్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడుతున్న తరుణంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి,

పెద్దలు మమతా బెనర్జీ గారు ఈ పెగాసస్ స్పైవేర్‌ను ఇజ్రాయిల్‌కు చెందిన కంపెనీ కొనుగోలు చేయమని వారిని కోరడం, వారు దానిని తిరస్కరించడం ఆ స్పైవేర్‌ని చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో కొనుగోలు చేశారన్న మాటను వారు చెప్పడం జరిగింది. ఇది నాకు తెలిసీ భారతదేశంలోనే అతి పెద్ద ఆరోపణగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి గతంలో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మీద చేసిన ఆరోపణ ఇది. సామాన్యమైన చిన్నాచితక రాజకీయపరమైన ఆరోపణలు కావు. ఈ దేశ ప్రజల సార్వభౌమాధికారానికి సంబంధించిన అంశం అనేది ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఎందుకంటే మమతా బెనర్జీ గారు సామాన్యమైన వ్యక్తి కాదు. మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక జాతీయ పార్టీలతో పోరాటాలు చేసి దేశ స్థాయిలోనే పవర్‌ఫుల్ లేడీగా పని చేసిన నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి ఆమె. ఒక క్రెడిబిలిటీ కలిగిన లీడర్. ఏ అచ్చెన్నాయుడో, రామానాయుడో చేసిన ఆరోపణలు కాదు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి చేసిన ఆరోపణల మీద సమగ్రమైన చర్చ జరగాలి. దీనిమీద విచారణ జరగాలన్న ఉద్దేశంతో ఈరోజు మాట్లాడుతున్న సందర్భాలు.

అధ్యక్షా, మనందరికీ కర్మ సిద్ధాంతం తెలుసు. మనం చేసిన పాపాలకు, మనమే బాధ్యులమని అంటారు. ఆ విషయం అందరికీ తెలుసు. పాములాడించేవాడు ఆ పాము కాటుతోనే చనిపోతాడు. కుట్రలు, కుతంత్రాలు పన్నే వ్యక్తి అవే కుతంత్రాలకు బలైపోయిన సందర్భాలు చూశాం. అటువంటిది చంద్రబాబు నాయుడి గారి పాపాలు పండే రోజు వచ్చిందని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. అసలు ఇటువంటి సాఫ్ట్‌వేర్ వాడే హక్కు చంద్రబాబు నాయుడు గారికి ఎవరిచ్చారు? ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే వ్యక్తి అసలు ఇల్లీగల్‌గా ఇటువంటి యాక్టివిటీ చేయకూడదనే కనీస జ్ఞానం లేకుండా ఏ రకంగా దీనిని వాడతారనే దానికి వారు సమాధానం చెప్పాలి. ఎందుకంటే సహజంగా **perverted minds** కలిగిన వ్యక్తులకు ఇటువంటి ఆలోచనలు వస్తాయి. గ్రామాల్లో తడికల్లో నుంచి చూడటం, లేదా భార్యా, భర్తలు ఇంట్లో మాట్లాడుకుంటుంటే ఏమి చేస్తున్నారని చూడటం, లేదా గోడల పక్కన చెవులు పెట్టి వాళ్లు ఏమి మాట్లాడుకుంటున్నారనేది వినడం అనేటువంటిది **perverted mind** కి ఉదాహరణ. **Chandrababu Naidu is a political pervert. Perverted mind** కలిగిన వ్యక్తి. ఈ పెగాసస్ స్పైవేర్ ద్వారా రాజకీయ ప్రత్యర్థులు ఏమి మాట్లాడుకుంటున్నారు, లేదా ఈ రాష్ట్రంలో ఉన్న మనకు పడని బిజినెస్ మేన్ ఏమి మాట్లాడుకుంటున్నారు, లేదా మనమంటే పడని సినిమా వాళ్లు ఏమి మాట్లాడుకుంటున్నారు, చివరికి చంద్రబాబు నాయుడు తాలూకు మెంటాలిటీ ఏమిటంటే ఆఖరికి కొడుకూ, కోడలు ఏమి మాట్లాడుకుంటున్నారో కూడా వినే రకం. అంటే స్పైవేర్ ఒకసారి వచ్చిన తరువాత నీకు ఈ అవకాశం దొరికిన తరువాత ఎవరు ఏమి మాట్లాడుకుంటున్నారో అన్న ఉత్సాహం పెరిగిపోతుంది. మన్మథుడు అనే సినిమాలో హీరో నాగార్జున ఆయన గురించి ఏమి మాట్లాడుకుంటున్నారో వినే కుతూహలంతో ఒక సాఫ్ట్‌వేర్‌ని కొనుక్కుంటాడు. అలాగే చంద్రబాబు నాయుడు గారు నేను టెక్నాలజీకే పితామహుడిని అని

చెప్పుకునే వ్యక్తి ఈయన. ఈ ప్రపంచంలో నేను వాడినట్లు కంప్యూటర్‌ని ఎవరూ వాడలేదు అని చెప్పుకునే వ్యక్తి ఈయన. ఇంత దిగజారుడు కార్యక్రమం చేస్తూ చివరకు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల తాలూకు ఫోన్ ట్యాపింగ్ మాత్రమే కాదు, పారిశ్రామికవేత్తలవి లేదా సామాన్యమైన ఇతర రంగాలకు చెందిన వ్యక్తులవి, లేదా ఆయన కింద పనిచేసే అధికారులు ఏమి మాట్లాడుకుంటున్నారో వినాలనే మెంటాలిటీ కలిగిన వ్యక్తి. చివరకు వెనుక కూర్చున్న అచ్చెన్నాయుడు, రామానాయుడు ఏమి మాట్లాడుకుంటున్నారో వినే రకం. ఇటువంటి perverted mind కలిగిన వ్యక్తి, ఇంత ఇల్లీగల్ యాక్టివిటీ కలిగిన వ్యక్తి. చంద్రబాబు నాయుడు గారు నిన్న, మొన్న పత్రికా సమావేశంలో చెప్పడం జరిగింది. లీగల్‌గా చట్ట ప్రకారం ఏరోజూ కూడా న్యాయంగా ప్రజల మన్ననలు పొంది రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు లేవు. ఏరోజూ న్యాయంగా ఏ కార్యక్రమం చేసిన సందర్భాలు లేవు. అటువంటి వ్యక్తి ఈరోజు ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాడు. ఇది ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన గార్డియన్ మ్యాగజైన్ (మ్యాగజైన్‌ను సభలో చూపించారు). ఈ మ్యాగజైన్‌లో తేది.19.07.2021న గార్డియన్ మ్యాగజైన్‌లో పెగాసస్ స్పైవేర్‌కి సంబంధించిన ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంశాలతోబాటు స్పైవేర్‌కు సంబంధించిన అంశాలన్నీ పొందుపరచి ఆ మ్యాగజైన్‌లో దాదాపు 15, 20 పేజీలు దాని గురించే రాసుకుంటూ వచ్చారు. ఈ స్పైవేర్ ద్వారా ఏమి చేయవచ్చనేది పెద్దలు రాంబాబు గారు కూడా కొన్ని చెప్పారు. అందులో ఫోన్‌కాల్స్ ట్యాపింగ్, టెక్స్ట్ మెసేజెస్, ఈమెయిల్స్, క్యాలెండర్ అంటే మనం ఆ ఫోన్‌లో ఏదైనా క్యాలెండర్ పెట్టుకుంటే ఫలానా రోజున ఎక్కడికి వెళతాం, ఏ కార్యక్రమంలో పాల్గొంటామనేది యాక్టివ్ మైక్రోఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు. అంటే మొబైల్ ఫోన్‌కున్న మైక్రోఫోన్ ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది.

మ.2.40

యాక్టివ్ మైక్రో ఫోన్ అంటే అదెప్పుడు కూడా యాక్టివ్‌గా ఉంటుంది. మనం మాట్లాడినా, మాట్లాడకపోయినా ఆ సందర్భంలో మన ఫోన్ మన దగ్గర ఉన్నప్పుడు మనం ఏమి మాట్లాడుతున్నామో, మనతో పాటు ఇతరులు ఏమి మాట్లాడుతున్నారనేది ఎప్పటికప్పుడు వినే అవకాశం మైక్రో ఫోన్‌కు ఉంటుంది. యాక్టివ్ కెమెరా ఉంటుంది. కెమెరా 24 గంటల పాటు ఒకసారి స్పైవేర్ డిటెక్ట్ చేసిన తరవాత ఎప్పుడూ వారికి అందుబాటులో ఉంటుంది. మన ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్ బుక్ ఉంటుంది. మనం ఎక్కడకు వెళ్తున్నామనేది తెలిసే జిపిఎస్ ట్రాకింగ్, తరవాత మెసేజింగ్ సర్వీసెస్. అవన్నీ గార్డియన్ మ్యాగజైన్‌లో ఉన్నాయి. ఇదేమి ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన మ్యాగజైన్ కాదు. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన గార్డియన్ మ్యాగజైన్‌లో వచ్చిన కథనాలు ఇవన్నీ. ఇవే పెగాసస్ స్పైవేర్ ద్వారా చేసే ఇల్లీగల్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలు.

అటువంటి పెగాసస్ స్పైవేర్‌ను ప్రజల మీద ఉపయోగించి, ప్రతిపక్ష పార్టీల మీద ఉపయోగించి చంద్రబాబు నాయుడు గారి తాలూకు రాజకీయ అరంగేట్రమ్ దగ్గర్నుంచి లేదా ఆయన గారి కాలేజీ రోజుల్లో చదువుతున్న సందర్భాల్లో స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా ఉన్న నాటి నుండి నేటి వరకు ఏ

రోజు కూడా వారు స్వతహాగా పైకి వచ్చిన సందర్భాలు లేవు. ఆయన స్టూడెంట్ లీడర్‌గా ఉన్నప్పుడు ఆయన చేసిన కార్యక్రమాలు, ఎస్వీ యూనివర్సిటీ హాస్టల్‌లో ఉన్న యూనియన్స్‌లో పార్టిసిపేట్ చేసిన సందర్భాలు గానీ తరవాత పిల్లనిచ్చిన మామగారైన ఎన్.టి.రామారావు గారికి వెన్నుపోటు పొడిచి పదవి లాగుకున్న సందర్భం గానీ అనేక సందర్భాల్లో ఎప్పుడు కూడా స్వతహాగా ఎదిగిన సందర్భం లేదు. అసలు ఎన్.టి.రామారావు గారికి అల్లుడు కాకపోతే ఏరోజుకైనా చంద్రబాబు నాయుడు అనే వ్యక్తికి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఏదైనా ఉందా అని ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. అందుబాటులో ఉన్న టెక్నాలజీ సహాయంతో స్పైవేర్‌లు ఉపయోగించి రాష్ట్రంలోని ప్రజల హక్కులను, చట్టబద్ధంగా సంక్రమించిన హక్కులను చంద్రబాబు నాయుడు గారు హరించే కార్యక్రమం చేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

అధ్యక్షా, ఈరోజున మమతా బెనర్జీ గారు ఒక ప్రకటన on the ఫ్లోర్ ఆఫ్ ద హౌస్ చేశారు. అసెంబ్లీలో మాట్లాడినప్పుడు, బయట మాట్లాడినప్పుడు ఎవరైనా సరే ప్రాపర్ జస్టిఫికేషన్ లేకుండా ఉండకూడదు. ఎవ్వరూ మాట్లాడరు కూడా. అటువంటి సందర్భంలో మమతా బెనర్జీ గారు on the ఫ్లోర్ ఆఫ్ ద హౌస్ మాట్లాడిన తరవాత ఈరోజు వరకు మీరు ఎక్కడున్నారు? ఈ రాష్ట్ర ప్రజలకు మీరు ఎక్కడా కనబడటంలేదే? సమాధానం చెప్పడానికి బయటకు రావడంలేదే? ఈరోజు వరకు మీరు జూబ్లీ హిల్స్ ప్యాలెస్‌లో ఉన్నారా, లేదా కరకట్ట కొంపలో ఉన్నారా? మీ ముఖారవిందాన్ని రాష్ట్ర ప్రజలకు ఎందుకు చూపించలేకున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. తేలు కుట్టిన దొంగలా వారి వ్యవహారం ఉంది. ఏదో సామెత చెప్పినట్లుగా శకునాలు చెప్పే బల్లి కుడితిలో పడినట్టుగా ఉంది చంద్రబాబు నాయుడు గారి వ్యవహారం. మా ప్రాంతంలో ఒక సామెత చెబుతుంటారు. అందరికీ శకునాలు చెబుతుందంటా, అదే చివరకు కుడితిలో పడిందట. ఈరోజు అలాగే మనిషి కనబడటం లేదు. నాకేమని అనిపిస్తుందంటే, రాంబాబు గారు ఆరోజున ఏదో మాట అన్నారని చెప్పి, అనకుండానే సభలో బోరున ఏడ్చి శపథం చేసి అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటున్నారు. ఆయన నేరుగా ఏ మాట వినడానికి ఇష్టపడటం లేదు. నేరుగా ఎవరన్నా తిట్టినా, నేరుగా ఎవరన్నా ఆరోపించినా, నేరుగా ఎవరన్నా వారి పైన విమర్శ చేసినా చంద్రబాబు నాయుడు గారు వినడానికి ఇష్టపడటం లేదు. ఆయన ట్యాపింగ్‌కు అలవాటు పడ్డారు. ఆయన ఏదైనా సరే స్పైవేర్ ద్వారా చెవులకు ఇయర్ ఫోన్స్ పెట్టుకుని ఎవరెవరు ఏమంటున్నారు, నా కొడుకేమి తిడుతున్నాడు, నా కోడలు ఏమి తిడుతుంది, నా బావమరిది ఏమి తిడుతున్నాడు లేదా ప్రతిపక్ష నాయకులు ఏమి తిడుతున్నారు, ఈ రాష్ట్రంలో ప్రజలు నా గురించి ఏమనుకుంటున్నారనే దానికి చంద్రబాబు నాయుడు గారు బాగా అలవాటుపడి, ఎవరైనా ఒక వ్యసనానికి అలవాటు పడితే ఏ రకంగా మారిపోతారో, అదే విధంగా చంద్రబాబు నాయుడు గారు పెగాసస్ స్పైవేర్‌కు అలవాటు పడిన సందర్భాలు ఈరోజున మనకు కనబడుతున్నాయి.

ఓటుకు నోటు కేసులో ఆరోజున హైదరాబాద్ నుండి పారిపోయి వచ్చిన సందర్భాలు మనకు తెలుసు. సెక్షన్ 8 అన్నారు, అన్ని విభాగాలు నాకు పనిచేస్తున్నాయని చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. అన్నీ చెప్పి అక్కడ నుండి పారిపోయి వచ్చిన వ్యక్తి, అన్ని మాటలు మాట్లాడిన వ్యక్తి ఈరోజున ఎందుకు స్పందిచడంలేదో అర్థం కాని పరిస్థితి. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా అన్ని కూడా నాటకాలే. సభలో ఆయన గారి గురించి వ్యక్తిగతంగా ఎవ్వరూ ఏమి మాట్లాడకుండానే సభలో భోరున ఏడ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. ఈరోజు వారి కూటమిలో ఒకటిగా ఉన్న వ్యక్తి, గడచిన ఎన్నికల్లో వారందరూ కలిసి భారతీయ జనతా పార్టీ మీద పోరాటం చేస్తున్నామని కలిసిన చంద్రబాబు నాయుడు గారేమో ఖరగ్‌పూర్ వెళ్లారు, మమతా బెనర్జీ గారేమో ఆంధ్రప్రదేశ్ వచ్చారు. వాళ్లిద్దరూ కలిసి స్నేహంగా, కూటమిగా ఏర్పడి రాజకీయాలు నడిపిన వ్యక్తులు. పోనీ వెస్ట్ బెంగాల్‌లో తెలుగుదేశం పార్టీ లేదు కదా! చంద్రబాబు నాయుడు గారి పైన ఆరోపణ చేయాలనే ఉద్దేశంతో వారేమైనా మాట్లాడారా?

అధ్యక్షా, చివరకు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే లేదు, అలాంటిది వెస్ట్ బెంగాల్‌లో ఏమి ఉంటుంది? ఇటువంటి పరిస్థితుల్లో వారొచ్చి కనీసం మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. మొన్న నేను ఒక మాట చెప్పాను. మన ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల దెబ్బకు నవ రంధ్రాలన్నీ దెబ్బ తిన్నాయి. ఇప్పుడు డబుల్ బ్లాక్ అయిపోయాయి. మమతా బెనర్జీ గారు మాట్లాడిన తరవాత తెలుగుదేశం పార్టీ నాయకులందరికీ నవరంధ్రాలు డబుల్ బ్లాక్ అయిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో మనం ఒక సామెత గుర్తుకు తెచ్చుకోవాలి. "వెయ్యి గొర్రెలను తిన్న రాబందు కూడా ఒక గాలి వానకు పోతుంది" అనే సామెత చంద్రబాబు నాయుడు గారికి కరెక్టుగా వర్తిస్తుంది.

నాయకత్వం అనేది గుండె ధైర్యంతో చేయాలి తప్ప గుంట నక్కలా చేయడమనేది సమంజసం కాదనేది మా అభిప్రాయం. తెలుగుదేశం పార్టీ నాయకులు చాలా మంది మాట్లాడుతున్నారు. లోకేశ్ గారు అంటున్నారు. నిజంగా మాకు కనుక ఈ సాఫ్ట్ వేర్ ఉండి ఉంటే 2019లో మాదే కదా అధికారం అని అంటున్నాడు. అసలు మీరూ, మీ తండ్రి గారు ఎన్.టి.రామారావు గారి తదనంతరం వచ్చిన వాళ్లే కదా! 1995లో ఎన్.టి.రామారావు గారి నుంచి తెలుగుదేశం పార్టీని లాక్కున్న తరవాత నేటి వరకు సొంతంగా ఒక్కసారైనా అధికారంలోకి వచ్చారా, చెప్పమనండి? 1995లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది రామారావు గారి దగ్గర్నుంచి ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కున్న తరవాతే. 1999లో మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయింది వాజ్‌పాయ్ గారు ఒక్క ఓటు కారణంగా పార్లమెంట్ డిజాల్వ్ కాగా, కార్గిల్‌లో యుద్ధం జరిగితే బీజేపీ తాలూకు సింపథీతో మళ్లీ ఆరోజున మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. 2014లో మరొకసారి భారతీయ జనతా పార్టీ, జనసేన వంటి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి మళ్లీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చారు. 2019లో మళ్లీ ఒంటరిగా పోటీచేస్తే ఏమి జరిగిందో మనందరికీ తెలుసు, చూశాం. పరీక్షల్లో చూసి కాపీకొట్టే స్టూడెంట్‌లాంటి వారు చంద్రబాబు నాయుడు గారు. పరీక్షలేమో చూసి వ్రాసి పాసైపోతాడు, చివరకు మాస్టర్ పిలిచి సమాధానం గట్టిగా చెప్పమని బెదిరిస్తే బిక్క మొహం వేసుకుని కూర్చునే రకం

చంద్రబాబు నాయుడు గారిది. అటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కుమారుడు ఈరోజున మాట్లాడుతున్నాడు. 2019లో స్పైవేర్‌లు, సాఫ్ట్‌వేర్‌లు మాకు ఉంటే, పెగాసస్ స్పైవేర్ మాకుంటే అధికారంలోకి వచ్చే వాళ్లమనే మాట ఆయన చెబుతున్నాడు. ఎవరి కాళ్లో పట్టుకుని గానీ, లేదా ఎవరి కాళ్లో లాగి అధికారంలోకి వచ్చిన సందర్భాలు తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు గారికి ఉన్నాయి తప్ప ఏ రోజు కూడా సొంత కాళ్ల మీద నిలబడి అధికారంలోకి వచ్చిన సందర్భాలు లేవు. ఇటువంటి తరుణంలో ఏ రకంగా మనం ముందుకుపోవాలనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాను. సమగ్రమైన విచారణ జరపాలి. ఒక రాజకీయ పార్టీకో, రాష్ట్రంలో ఉన్న ఒక పొలిటికల్ పార్టీకి సంబంధించిన అంశం కాదిది. స్పైవేర్ ద్వారా అనేక రకాల ఇబ్బందులు రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజలకు జరగొచ్చు, రాష్ట్రంలోనే కాదు, దేశంలో ఉన్న అనేక మందికి జరగొచ్చనే అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రజలందరూ వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్న మాటలు లేదా వారు కనీసం స్పందించకపోవడం శోచనీయం. చిన బాబు తిండి కోసం 25 లక్షల రూపాయల ఖర్చు అని ఒక దినపత్రిక వ్రాస్తే, దాని మీద వంద కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేశారు. కానీ ఇదే మమతా బెనర్జీ గారు మీ తండ్రిని ఇంత పెద్ద మాట అన్నప్పుడు ఎన్ని వేల కోట్లకు పరువు నష్టం దావా వేయాలి వారు? ఎందుకు వాళ్లు మాట్లాడరు? ఎందుకు సమాధానం చెప్పడం లేదు? ఎందుకు చంద్రబాబు నాయుడు గారు దీని మీద స్పందించడానికి ఇష్టపడటం లేదు? ఎందుకు దీని గురించి మాట్లాడటానికి ముందుకు రావడంలేదు? ఇది మేం చేయలేదు, లేదా మేం అది కొనలేదని చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు? అన్ని ప్రశ్నలకు కూడా ప్రజలకు వాళ్లు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మేం ముఖ్యమంత్రి గారిని మీద్వారా కోరుతున్నాం. తప్పకుండా దీనిపైన సమగ్రమైన విచారణ జరగాలనేది ప్రజల తాలూకు అభిప్రాయం, సభలో ఉన్న సభ్యుల తాలూకు అభిప్రాయం. మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. సదరు అంశంపైన సమగ్రమైన విచారణ జరిపి రానున్న కాలంలో ఎవరి హక్కులకూ భంగం కల్గకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ ప్యానల్ స్పీకర్ (MR.PANEL SPEAKER): అబ్బయ్య చౌదరి గారూ........

మ.2.50

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): అధ్యక్షా, నేడు పెగాసస్ అంశంపై మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పెగాసస్ అనేది యావత్ ప్రపంచమే నివ్వెరపోయే స్కామ్‌గా చెప్పవచ్చు. Because, this is the greatest threat to Democracy. ప్రతి భారతీయ పౌరుడి యొక్క ప్రజాస్వామ్య హక్కును ఈ అంశం తాకట్టు పెట్టింది. దీనిని స్కామ్ అని

పిలవాలో, అంతకంటే పెద్ద ప్రజా ద్రోహమని అనాలో మీరే నిర్ణయించాలి. ఎందుకంటే దేశ సార్వభౌమత్వానికి, దేశ సమగ్రతకు, దేశ భద్రతకు ఇది తీరని ముప్పును కలిగించే అంశం. ఇది మన రాష్ట్ర పరువును కూడా మంటగలిపిన వ్యవహారం.

అధ్యక్షా, టెక్నాలజి అంటే బాబు అని, బాబు అంటే టెక్నాలజి అంటూంటే మాకు ఇప్పటివరకూ అర్థం కాలేదు. కానీ, టెక్నాలజి పేరే పెగాసస్ అని, ఆ పెగాసస్ అనే స్పైవేర్‌ను అడ్డం పెట్టుకుని టెక్నాలజీకి నేనే పితామహుడిని అని చంద్రబాబు నాయుడు గారు చెప్పుకుంటున్నారని ఈరోజు మా అందరికీ అర్థమవుతోంది. మాట్లాడితే నాకు జ్యోతిష్యం తెలుసని గొప్పలు చెప్పుకునే బాబుగారి సీక్రెట్ వెపన్ పెగాసస్ అని ఇప్పుడే రాష్ట్ర ప్రజలందరికీ తెలుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ కూడా చంద్రబాబు నాయుడు గారి కుయుక్తులు, పన్నాగాల గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. గతంలో ఆయన ప్రత్యేక విమానాల ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ఒక వ్యతిరేక కూటమిని ఏర్పాటుచేసి మోదీ గారిని, భారతీయ జనతాపార్టీని ఓడించడం కోసం ప్రయత్నించడం జరిగింది. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ గారు మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారిపై అసెంబ్లీ సాక్షిగా ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. గతంలో ఎన్నికల సమయంలో పెగాసస్ అనే స్పైవేర్‌ను నేను కొనుగోలు చేశాను, మీరు కూడా కొనండని ఆయన మమతా బెనర్జీ గారికి సలహా ఇచ్చినట్లుగా మనకు అర్థమవుతోంది. ప్రతి నేరస్తుడు ఏదో ఒకరోజు చట్టానికి దొరికిపోతాడు.

అధ్యక్షా, పెగాసస్ స్కామ్‌పై గతంలో సుప్రీంకోర్టు ప్రొఫెసర్ నవీన్ కుమార్ చౌదరి, ప్రొఫెసర్ పి.ప్రభాహరన్, ప్రొఫెసర్ అశ్విన్ అనిల్ గుమాస్తె అనే ముగ్గురు నిపుణులతో ఒక త్రిసభ్య కమిటీని నియమించడం జరిగింది. పెగాసస్ గురించి రాష్ట్ర ప్రజలకు కూడా తెలియవలసిన ఆవశ్యకత ఉందని గౌరవ సభ్యులు ఇంతకుముందే సభలో వివరించడం జరిగింది. ఇజ్రాయిల్‌కు చెందిన ఎన్.ఎస్.ఓ. గ్రూప్ అనే ఒక ప్రయివేటు కంపెనీ పెగాసస్ అనే స్పైవేర్‌ను తీసుకురావడం జరిగింది. 2016లో పెగాసస్ అనే స్పైవేర్‌ను తీసుకువస్తే భారతదేశంలో చాలామంది ఈ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేశారని 2017లో న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఒక ఆర్టికల్‌ను ప్రచురించింది. This is the most powerful piece of spyware ever developed. ఐఫోన్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్‌ను ఎవరూ యాక్సెస్ చేయలేరని, ఎటువంటి ఇబ్బంది ఉండదని మనమంతా అనుకుంటాము. ఇంతకుముందు పెద్దలు రాంబాబు గారు, అమర్‌నాథ్ గారు చెప్పినట్లు జస్ట్ ఒక్క మిస్డ్ కాల్ ఇస్తే ఆ స్పైవేర్ ఫోన్‌లోకి వస్తుంది. ఆ ఫోన్ నుంచి మనం ఒక మెస్సేజ్‌ను పంపినా, మనం ఎవరికి గతంలో ఫోన్‌చేసినా, గతంలో మనం ఆ ఫోన్‌లో ఇంటర్నెట్ ద్వారా ఏమి సెర్చ్ చేసినా అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు అసెంబ్లీలో లేనప్పటికీ ఇక్కడున్న ఏదో ఒక ఫోన్ ట్యాపింగ్ చేసి మైక్రోఫోన్ ద్వారానో లేక కెమేరా ద్వారానో ఇక్కడ జరిగే విషయాలు వినడానికి ప్రయత్నం చేస్తున్నాడేమోనన్న అనుమానం మాకు కూడా కలుగుతోంది. ఎందుకంటే, ఆయన మన రాష్ట్రంలో ఉండకుండా హైదరాబాదులో

నివాసముంటూ ఇప్పటికి కూడా ఆ స్పైవేర్‌ను ఉపయోగిస్తూ ఈ రాష్ట్రంలో ఎవరు ఏమి మాట్లాడుకుంటున్నారో వింటున్నారేమోనన్న అనుమానం కూడా ఈ రాష్ట్ర ప్రజలకు నేడు కలుగుతోంది. వైర్‌లెస్ transceiver ద్వారా అందరి మొబైల్స్‌లో ఈ స్పైవేర్‌ను లోడ్ చేసే అవకాశముంది. సాంకేతిక పదాల్లో దీనిని zero day vulnerability అని పిలుస్తాము. మన మొబైల్‌లో ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్‌లో లోపాలుంటే ఆ ఆపరేటింగ్ సిస్టమ్‌కు తెలియకుండా ఈ స్పైవేర్‌ను లోడ్ చేస్తూ ఉంటారు. ప్రపంచంలో ఈ పెగాసస్ ఇన్‌ఫెక్షన్‌ను జీరో క్లిక్ అటాక్ అని అంటూ ఉంటారు. ఏదో మనకు ఒక లింక్ వస్తే దానిని క్లిక్ చేసినపుడు, మన ఫోన్‌కు ఏదైనా మెస్సేజ్ వస్తే దానిని ప్రెస్ చేసినపుడు ఈ స్పైవేర్ ఇన్‌స్టాల్ కాదు. మనకు వారు ఫోన్ చేసినట్లుగా కూడా తెలియదు. మనకు ఫోన్ చేసి మళ్లీ వెంటనే డిలీట్ చేసేస్తారు. కాబట్టి వారు మన నెంబరుకు ఫోన్ చేసినట్లుగా కూడా మనకు తెలియదు. మన ఫోన్ ఆన్ చేసే లోపుగానే ఈ స్పైవేర్ దానిలోకి వెళ్లిపోతుంది. ఇది చాలా ప్రమాదకరమైన సాఫ్ట్‌వేర్.

అధ్యక్షా, ఎన్నికలు జరిగిన సమయంలో పెద్దలు సజ్జల రామక్రిష్ణారెడ్డి గారి ఫోన్ ట్యాపింగ్ జరిగేది. అదేవిధంగా, మా నాయకులందరి ఫోన్లు ట్యాపింగ్ జరుగుతూ ఉండేవని గతంలో అనేక సందర్భాల్లో చెప్పడం మరియు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. ఇదంతా ఒక పథకం ప్రకారమే బాబు గారు చేశారు. డేటాక్రెడిటో అనే ఒక కంపెనీ రైడ్ చేసినపుడు కూడా రాష్ట్రానికి చెందిన ఆధార్ కార్డుల నెంబర్లు, ఓటర్ల జాబితా లభ్యమయ్యాయి. ఆనాడు కూడా మేము చెప్పడం జరిగింది. వీళ్లు ఫోన్ ట్యాపింగ్ చేస్తూ, ఈ డేటానంతా సేకరించి, ఓడిపోతామని వారికి తెలిసి, ఈ ఓటర్లందరినీ ఏ విధంగా డిలీట్ చేయాలనే కార్యక్రమాన్ని కూడా స్పై సాఫ్ట్‌వేర్‌ను అడ్డుపెట్టుకుని డేటాను కూడా దొంగిలించి ఆనాడు హైదరాబాదు నుంచి నడిపిన నాటకం గురించి కూడా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఓటర్లను డిలీట్ చేసే కార్యక్రమాన్ని కూడా వారు చేయడం జరిగిందని మేము ఆనాడు చెప్పాము.

అధ్యక్షా, పెగాసస్‌పై డెక్కన్ క్రానికల్‌లో ప్రచురించిన ఆర్టికల్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈ సాఫ్ట్‌వేర్ ఎక్కడో ఇజ్రాయిల్‌లో ఉన్నా మన రాష్ట్రం నుంచి ఇజ్రాయిల్‌కు గతంలో కొంతమంది వెళ్లారని చెబుతూ ఉన్నాను. దీని గురించి ప్రతిపక్షాలు లేదా మమతా బెనర్జీ గారు మాత్రమే చెప్పడం కాదు. డెక్కన్ క్రానికల్‌లో AP Police disclosed to Deccan chronicle that some key officials of the State Intelligence wing had travelled to Israel on more than two occasions during the last two years. డెక్కన్ క్రానికల్ మరియు గార్డియన్ పత్రికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి officials అక్కడకు వెళ్లారని ఆర్టికల్‌ను కూడా ప్రచురించడం జరిగింది. The components of the device were reportedly dis-assembled and when it was brought into the country then re-assembled. వాటన్నింటినీ పార్టులుగా విభజించి ఇక్కడకు వచ్చి మళ్లీ అసెంబుల్ చేసుకుని ఈ సాఫ్ట్‌వేర్‌ను ప్రయోగించారని డెక్కన్ క్రానికల్‌లో మరియు గార్డియన్‌లో చాలా స్పష్టంగా ప్రచురించడం జరిగింది.

అధ్యక్షా, గతంలో ఓటుకు కోట్లు కేసులో నా ఫోన్‌ను ఎలా ట్యాప్ చేస్తారని, సెక్షన్-8 ఉంది కదా అని చంద్రబాబు నాయుడు గారు అడిగారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు రాగానే ఏ సెక్షన్ ప్రకారం పెగాసస్‌ను వారు వాడారనేది చెప్పాలి. ఎందుకంటే, ఆయన 2018, నవంబరులో ఇచ్చిన జి.ఒ. నెం. 184 గురించి కూడా ప్రస్తావించాలి. అక్కడున్న ముగ్గురు ఇంటెలిజెన్స్ అధికారులకు ఫోన్ ట్యాపింగును చేసే అధికారం ఉందని ఆయన ఆ జి.ఒ. ఇచ్చారు. ఒడాఫోన్ వంటి కంపెనీలకు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి గారి కాల్ డేటాను ఇమ్మని, ఒక సినీ ప్రముఖుని యొక్క కాల్ డేటా ఇమ్మని ఆనాడు వారు అడగడం జరిగింది. ఇదంతా వారు కావాలనే చేశారు. ఇవన్నీ వాస్తవాలు. మేము వాస్తవాలనే ఇక్కడ చెబుతున్నాము.

(ప్యానెల్ స్పీకర్ శ్రీ చింతల రామచంద్రారెడ్డి అధ్యక్షస్థానం వహించారు.)

అధ్యక్షా, స్పైవేర్ అనేది మావద్ద అసలు లేదని, Mamatha might have been misinformed అని నారా లోకేశ్ గారు కూడా చెబుతున్నారు. If TDP did like that, Jagan wouldn't have won. ఈ రోజు స్పైవేర్‌పై ఆధారపడవలసిన ఆవశ్యకత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు. జగన్మోహన్ రెడ్డి గారు 3,648 కిలోమీటర్ల పాదయాత్రను చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించి ప్రజల యొక్క ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు తప్ప తెలుగుదేశం పార్టీ మాదిరిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటువంటి స్పైవేర్‌లపై ఆధారపడదనే విషయాన్ని తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మాట్లాడితే వారు మాజీ డిజీపీ గౌతమ్ సవాంగ్ గారి స్టేట్‌మెంటును చూపిస్తూ ఉన్నారు. పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ మన ప్రభుత్వం నుంచి కొనలేదని ఆనాడు గౌతమ్ సవాంగ్ గారు చెప్పారు. కానీ, చంద్రబాబు నాయుడు గారు ఎన్ని బినామీ కంపెనీలను నడిపిస్తూ ఉన్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

మ.3.00

చంద్రబాబు నాయుడు గారు ఎన్ని బినామి కంపెనీలు నడిపించారో రాష్ట్ర ప్రజలకు తెలుసు. చంద్రబాబు నాయుడు కాని, లోకేశ్ కాని బినామి కంపెనీల ద్వారా సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేసి ఈ రాష్ట్ర ప్రజలపై వాడారా లేదా అని సమాధానం చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని చెబుతున్నాను. This is regarding sovereignty and integrity of the people అనే విషయాన్ని వారు గుర్తు పెట్టుకోవాలి. దీనిపైన తప్పకుండా సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని కూడా సభాముఖంగా డిమాండ్ చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారి గురించి అనేక సందర్భాలలో చాలా మంది చెప్పడం జరిగింది. 70 సంవత్సరాల వయసులో నాలుగు దశాబ్దాల అపార అనుభవం తరువాత కూడా బాబు గారు ప్రజలను తప్పుదారి పట్టించడానికి పూనుకున్నారంటే ఆయన జీవితంలో ఏమి సాధించారో నాకు అర్థం కావడం లేదు. Cheating is the most disrespectful thing one human being can do to another. మేము చెప్పడమే కాకుండా కేసీఆర్ కూడా ఒకరోజు Chandrababu Naidu is the

dirtiest politician in India అని చెప్పడం జరిగింది. ఆయన ఎవరిని బుకాయిస్తున్నారని కూడా ఆరోజు ప్రశ్నించడం జరిగింది. నాలుగు సంవత్సరాలు నరేంద్ర మోదీ గారి పక్కన, చివరి సంవత్సరంలో రాహుల్ గాంధీ గారి పక్కన ఉన్న మీరు ఎవర్ని బుకాయిస్తున్నారు అని గతంలో కేసీఆర్ గారు అడగటం జరిగింది. అధ్యక్షా, నేను కోరుకునేదేమనగా, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కులకు సంబంధించిన విషయం, దేశ భద్రతకు సంబంధించిన విషయం. దీనిని బట్టి నాకు ఒక కథ చెప్పాలనిపిస్తుంది, అందుకు మీ అనుమతి కావాలి. పూర్వం ఒక రాజ్యంలో చంబాసింగ్ అనే రాజు ఉండేవారు. తన రాజ్యంలో ప్రజలను ఇష్టం వచ్చినట్లు దోచుకోవడం కాని, దాచుకోవడం కాని జరుగుతుండేది. ఆ రాజు గారికి ఒక రోజు ఉదయం నిద్ర లేవగానే ఏమనిపించిందంటే ఆయన గురించి ప్రజలేమనుకుంటున్నారో తెలుసుకోవాలని అనిపించిందట. ఆయన వాళ్ల మంత్రివర్గంతో మాట్లాడుతూ.. వాళ్ల కుమారుడు పప్పుసింగ్ అనే ఒకాయన ఉండేవారు. ఆ పప్పు సింగ్‌ను నా గురించి రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారు అని అడిగారంట. అందుకు మనదగ్గరున్న గూఢచారులలో ఎవరికీ సరైన తెలివితేటలు లేవు పక్క రాజ్యంలోని గూఢాచారులను తెచ్చుకుందామన్నారంట. పక్కరాజ్యంలో గూఢాచారులతో సర్వే చేయించమన్నారంట. ఆసర్వేలో వీరు దాచుకున్న, దోచుకున్నది అంతా బయటకు రావడంతో ప్రజలే వీరిని తిరస్కరించడం జరిగింది. ఇంకా చంబాసింగ్ అనే రాజు ఆ రాజ్యంలోనే తిరుగుతూ నేను ఈ రోజు మారిపోయాను, నన్ను నమ్మండి అంటూ తిరుగుతున్నారట.

ఇది చిన్న విషయం కాదు, చాలా ముఖ్యమైన విషయం. ప్రపంచదేశంలో ఇటువంటి సంఘటన మరొకటి జరిగింది ఆ విషయాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించదలచుకున్నాను. Indian Watergate movement అని అమెరికాలో 1972-74లో జరిగింది. ప్రపంచంలో చాలా మంది water gate scandal గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటుంటారు. ఎందుకంటే ఆనాటి United States President, Richard Nixon అనే వ్యక్తి ప్రజాస్వామ్య పార్టీ ఏమి చేస్తుందోనని spying చేశారు. దానిని watergate movement అనే వారు. నా గురించి ఏమనుకుంటున్నారోనని ఆరోజు spying చేయడం జరిగింది. దీనిపై మన భారతదేశంలో అనేకమంది పాత్రికేయులు కూడా మాట్లాడటం జరిగింది. Hacker by Pegasus says, మేము survive అవుతాము but Indian democracy may not అని చెప్పడం జరిగింది. ఎందుకంటే this is the biggest threat to Indian democracy. ఈ పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతి విషయాన్ని వినడం పెద్ద ప్రమాదం. ఇదేమి కేవలం రాజకీయనాయకులనే కాదు, Bureaucrats, Judges, Lawyers, Scientists, Diplomats, Business people అందరి మీద కూడా spying జరిగినట్లు అర్థమౌతోంది. గత ప్రభుత్వంలో లోకేశ్ ఏమన్నా ఆ పారిశ్రామిక వేత్తలపై spying చేసి సంచుల కొద్దీ డబ్బు ఇంటికి తీసుకు వెళ్లినట్లు అనిపిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన సాఫ్ట్‌వేర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాడారు అంటే రాష్ట్ర పరువు తాకట్టు పెట్టారేమోననిపిస్తుంది. Every democratic institution probably has been bullied. గత ఐదు సంవత్సరాల పాలనలో కేవలం ప్రజలను బెదిరించడానికి ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకున్నారేమో

అనిపిస్తోంది. ఇదేదో కేవలం ప్రతిపక్షాలను ప్రభుత్వం విమర్శించాలని కాదు this is an issue of our National Security. ఒక spywareను రాష్ట్ర ప్రభుత్వం వాడాలంటే కేంద్ర రక్షణ మంత్రిత్వ, విదేశీ వ్యవహారాల శాఖల నుండి కచ్చితంగా అనుమతులు పొందాలి. వీరు ఎటువంటి అనుమతులు పొందకుండా ఈ సాఫ్ట్‌వేర్‌ను వాడారంటే తప్పకుండా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన విచారణకమిటీకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నివేదిక పంపించాలి. ఎవరైతే ఈ కార్యక్రమానికి పునాదులు వేశారో, ఎవరైతే భయంకరమైన spywareను ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై వాడారో వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం, శిక్షించాల్సిన ఆవశ్యకత ఉందని కోరుతున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఈ రోజు పెగాసస్ వాడకంపై జరుగుతున్న చర్చ సందర్భంగా దీని వెనుక చూసినట్లైతే.. మనకే కాదు ప్రాథమిక హక్కులు ఏవైతే ఉన్నాయో ఆ హక్కులకు ప్రజాస్వామ్యంలో అత్యున్నత విలువ ఉంది. ఏదైతే గోప్యత అంటుంటామో ఆ గోప్యతలో అత్యున్నత స్థానం ఉంటుంది. అందుకే న్యాయస్థానాలలో తీర్పులు కూడా ప్రాథమిక హక్కుల్ని Human privacy ని కాపాడేందుకు అన్ని విధాల చట్టాలు చేయబడ్డాయి. న్యాయస్థానాలు పరిరక్షిస్తూ వస్తున్నాయి. భారతదేశంలో పెగాసస్ spyware ఉంది. software, hard ware ఉంటుంది. ఈ గందరగోళానికి సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం ఒక కమిటీని వేయడం జరిగింది. అందులో పదవీ విరమణ చేసిన సుప్రీం కోర్టు జడ్జి ఆర్‌వీ. రవీంద్రన్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీలో అనుభవజ్ఞులను నియమించడం జరిగింది. former IPS officer Alok Joshi, 1976 Batch and Cyber Security Expert Sundeep Oberoi, అంతర్జాతీయ స్థాయి అనుభవం కలిగి ఉన్నారు. అదే విధంగా మరో ముగ్గురు సాంకేతిక నిపుణులను కూడా నియమించడం జరిగింది. వీరికి సహాయకులుగా Dr. Naveen Kumar Chaudhary, Prof.Cyber Security and Digital Forensics, Dean, National Forensic Sciences University, Gandhi Nagar, Gujarat నుండి నియమించడం జరిగింది. మన దేశానికి సంబంధించి Forensic Science University Dean ను ఒక సభ్యునిగా నియమించడం జరిగింది. Dr. Prabaharan, Prof. of School of Engineering, Amrita Vishwa Vidyapeetham, Amritapuri, Kerala. Dr.Ashwin Anil Gumaste, Institute Chair Associate Professor, Computer Science and Engineering, IIT Bombay, Maharashtra.

మ.3.10

ఐఐటి, ముంబైలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్. అంటే, అత్యున్నత న్యాయస్థానం ఈ ఇష్యూను ఇంత ముఖ్యమైనదిగా భావిస్తూ, ఇంత పెద్ద కమిటీని వేసింది. ఇది జరుగుతుండగా ఇంకొక సంఘటన నెలకొంది. పశ్చిమ బంగ అసెంబ్లీలో అక్కడి ముఖ్యమంత్రి మమతా బెనర్జీగారు మాట్లాడుతూ “నాలుగైదు సంవత్సరాల క్రితం పెగాసస్ అనే కంపెనీ మా బెంగాల్ ప్రభుత్వాన్ని అప్పట్లో సుమారు రూ.25కోట్ల మేరకు ఈ స్పైవేర్ అమ్మేందుకు అప్రోచ్ అయ్యారని, మేమైతే తీసుకోలేదని, కానీ, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాలుగైదు సంవత్సరాల క్రితం అంటే,

2017, 2018, 2019 ఆ క్రమంలో, అప్పటి ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు తీసుకున్నట్లు నాకు సమాచారం" అని మమతా బెనర్జీగారు చెప్పిన మాట. On the Floor of West Bengal Assembly లో చెప్పిన మాట. మమతా బెనర్జీగారు అంటే ఎవరు అధ్యక్షా? ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా one of the seniormost politicians in the Country. మూడు సార్లు ముఖ్యమంత్రిగా, అంతకుముందు పలుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి. పోనీ బెంగాల్ మనకు ఏమైనా ఇటుపక్క అటుపక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దగ్గరుండి, ఏదైనా రాజకీయాలకు ముడిపడి ఉందా అంటే ఆ విధంగా కూడా కాదు. ఆవిడ బెంగాల్ అసెంబ్లీలో హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల విషయంలో మాట్లాడుతూ, అందులో భాగంగా ఆవిడ పలికిన మాటలు ఏమంటే, "పెగాసస్ కంపెనీ అని ఇజ్రాయిల్‌కు చెందిన NSO గ్రూపు ఏదైతే ఉందో, ఆ కంపెనీ వాళ్లు ఈ స్పైవేర్ మా బెంగాల్ ప్రభుత్వానికి అప్పట్లో అమ్మడానికి రావడం జరిగింది, మేము వద్దని అనుకున్నాం, కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడుగారు ఇది కొన్నట్లు నాకు సమాచారం" అన్నట్లు మమతా బెనర్జీగారు చెప్పిన మాటలు. అసలు మనం వర్ణించలేని పరిస్థితి.

రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కులు, మన ప్రైవసీకు ఇంత ప్రాధాన్యత ఉన్నప్పుడు, చట్టం ఇంత రక్షణ కల్పించేటప్పుడు, ఐటి యాక్ట్, ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ ఇంత సిస్టమేటిక్‌గా ఉన్నప్పుడు, వేరేవాళ్లు ఏమి చేస్తున్నారు, ఏమి మాట్లాడుతున్నారని మనం తొంగి చూసేందుకు, వినేందుకు పోతే ఎంత తప్పు అని తెలిసిన తరవాత, పెగాసస్ సాఫ్ట్‌వేర్ అనేది 2017-18లో అప్పటి ప్రభుత్వం మమతా బెనర్జీగారు చెప్పినట్లుగా, ఎంఎస్ఒ కంపెనీవాళ్లు వారికి చెప్పినట్లుగా ఒకవేళ నిజమైతే నిజమనే అనుకోవాల్సిన పరిస్థితి. నిజమైతే ఇది మన మానవ హక్కులను ఎంత చోరీ చేసినట్టో ఈ రోజు సభకు తెలియజేస్తున్నాను.

ఎంత ఘోరాతి ఘోర పరిస్థితి అంటే, ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్ ద్వారా, ఇది ఎంత డేంజరస్ సాఫ్ట్‌వేర్ అంటే, ఇది ఇంచుమించు ఒక ఫోన్‌లోకి వచ్చేస్తే, ఫోన్‌లోకి వచ్చేది కూడా లింక్ ద్వారా గాని, లేదా ఇంకొకరు పంపాల్సిన అవసరం కూడా లేదు. ఒక మిస్డ్ కాల్ ఇచ్చి, ఆ మిస్డ్ కాల్ ద్వారా కూడా ఎంటర్ అయ్యేదానికి అవకాశం ఉందట. ఆ మిస్డ్ కాల్‌ను మళ్లీ మనం చూసుకునే లోపల ఆ మిస్డ్ కాల్ కూడా కనపడకుండా పోతుంది. తరవాత ఆ పెగాసస్ సాఫ్ట్‌వేర్ ద్వారా, స్పైవేర్ ద్వారా జరిగే పరిణామాలు ఏంటంటే, మనం ఎవరికి ఫోన్ చేస్తున్నామో తెలిసిపోతుంది, మన మెసేజ్‌లు తెలిసిపోతాయి, మన వాట్సాప్ అకౌంట్ తెలిసిపోతుంది, మన కాంటాక్ట్ డీటేయిల్స్‌కూడా తెలిసిపోతాయి. చివరకు అది ఎంత ప్రమాదకరమైన సాఫ్ట్‌వేర్ అంటే, ఇది మన కెమెరాల్లోకి వచ్చేసి ఫోన్ ఇక్కడ పెట్టినట్లయితే ఆ ఫోన్ ద్వారా మనం ఎక్కడున్నామో ఆ పరిసరాలన్నీ కూడా ఆ కెమెరాల ద్వారా తెలిసిపోతుంది. మనం ఎవరితో మాట్లాడుతున్నా, ఏ మెసేజ్ పంపినా తెలిసిపోతుంది. మన కాంటాక్ట్స్ వివరాలు కూడా తెలిసిపోతాయి. మనం నోట్స్‌లో ఏం ఫీడ్ చేసుకుంటున్నామో, చివరకు మన పాస్‌వర్డ్ కూడా తెలుసుకునేంత ప్రమాదం

ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ది. ఇది చట్టానికి పూర్తిగా విరుద్ధం కాబట్టే, ఇది ఘోరాతి ఘోరమైన నేరం కాబట్టే, పద్ధతైన మమతా బెనర్జీగారు వారికి ఇస్తామన్నా కూడా వద్దు అని చెప్పారు. కానీ, ఆవిడ సభలో చెప్పినట్లుగా ఆ నాటి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడుగారు ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్ కొన్నారంటే, ఇది ఎంత దారుణమైన నేరమో ఈ రోజు మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఎంత ఘోరాతి ఘోరం?

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

అంటే, దీనివలన ఏ రాజకీయ నాయకుడు ఏమి మాట్లాడుతున్నాడో, ఏ వ్యాపారస్తులు ఏమి మాట్లాడుతున్నారో దాదాపు తెలిసిపోతుంది. చివరికి, భార్యాభర్తలు ఒకరితో ఒకరు ఏమి మాట్లాడుకున్నది కూడా తెలిసే ప్రమాదం ఉంది. ఇది ఒకటి, రెండు నంబర్లు కాదు. ఇష్టానుసారం ఏ నంబరు కావాలంటే ఆ నంబరును సర్వే చేయడానికి అవకాశం ఉంది. అంటే, ఇంచుమించు మన వ్యక్తిగత వివరాలన్నీ, మన బ్యాంకు అకౌంట్ నంబర్లు, ఆధార్ నంబర్లు ఏవైతే ఫోనులో పెట్టుకుంటామో, ఐదు కోట్ల ఆంధ్రులకు సంబంధించిన వివరాలన్నీ కూడా 2017, 2018, 2019లో ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఒకవేళ కొని ఉంటే, అప్పటికే అందరి వివరాలు అక్కడున్నట్లు ఈ రోజు నిర్ధారణ అవుతుంది.

ఇది రుజువైందా అని నెక్స్ట్ మనం అనవచ్చు. రుజువు అన్నది వేరే. ఇల్లీగల్ పని చేసేటప్పుడు ఇల్లీగల్‌గా ఉంటుంది గానీ, లీగల్‌గా చేయరు కదా! ఎవరైనా గానీ ఇల్లీగల్ పని చేసేటప్పుడు ఇల్లీగల్‌గానే చేస్తారు. రుజువు గాని, దానికి సంబంధించిన ఎవిడెన్స్ గాని అంత సులభంగా, ఆషామాషీగా దొరికేటట్లు చేయరు.

ఏదేమైనా ఈ సభకు తెలియాల్సిన విషయం. ఈ పెగాసస్‌ను ఈ విధంగా వాడటమే కాకుండా, పోనీ ఈ పెగాసస్‌ను ఆరోజు కొన్నారని మమతా బెనర్జీగారు ఏదైతే ఆరోపిస్తున్నారో, దాని తరవాత జరిగిన పరిణామాలన్నీ మనం చూసుకుంటూ పోతే, ఆ పెగాసస్ కొన్నారా లేదా? కొనుండొచ్చునా? ఒకవేళ పెగాసస్ కొనుంటే దానివల్ల ఏమి చేశారు? అప్పటి ప్రభుత్వంలో పెగాసస్‌తోపాటు ఇంకా ఏమేమి చేశారనేది ఒకసారి చూడాల్సిన సమయం ఆసన్నమయింది కాబట్టి చెప్పాల్సిన బాధ్యత ఉంది.

ఈ రోజు వారు చెప్పిన ప్రకారం, జులై 2021లో ప్రపంచ వ్యాప్తంగా International Investigative Journalisim, అంటే ఎవరైతే ప్రముఖ జర్నలిస్టులున్నారో వాళ్లు, ఇది చాలా దారుణమైన పరిస్థితికి వస్తుందన్న ఉద్దేశంతో ఒక ఇన్వెస్టిగేషన్ చేసినప్పుడు వాళ్లకు తెలిసిందేమంటే, పలు దేశాలు Azerbaijan, Bahrain, Haungary, Kazakhstan, Mexico, Morocco, Rwanda, Saudi Arabia, United Arab Emirates తోపాటు భారతదేశంలో కూడా ఈ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఎవరో ఒకరు కొన్నారు. ఇది జూలై 2021లో the Pegasus Project అనే ఒక పేరు మీద International Investigation Journalisim ఏదైతే effort పెట్టారో, ఎక్కడో ఒక దగ్గర ఆపరేట్

అయ్యిందని వారి శ్రమ ద్వారా తెలిసింది. అయితే, మొట్టమొదటిసారిగా 2016లో ఇది బయటపడింది.

2019, అక్టోబరులో వాట్సాప్ కంపెనీ వాళ్లు, ఇట్లా మా అప్లికేషన్‌లోకి వేరే ఎవరో లోపలికి దొంగల మాదిరిగా అనాథరైజ్డ్‌గా వస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనివల్ల మనకు ఏమి అర్థమవుతుందంటే పెగాసస్ సాఫ్ట్‌వేర్ అనేది ప్రపంచ వ్యాప్తంగా కూడా ఒక ప్రమాదకరమైన స్పైవేర్. ఆ ప్రమాదకరమైన స్పైవేర్‌తోపాటు ఇది భారతదేశంలో కూడా ఎక్కడో ఆపరేషన్‌లో ఉందనేది ఈ రోజు అర్థమవుతోంది.

ఆ తరవాత 2019లోనే మొట్టమొదటిసారిగా ఐఫోన్ అనేది చాలా భద్రమైన ఇన్‌స్ట్రుమెంట్. ఆ ఐ ఫోన్ కంపెనీ వాళ్లు కూడా ఫిర్యాదు చేశారు. దీనివల్ల మనకు అర్థమయ్యేదేమంటే, కచ్చితంగా పెగాసస్ సాఫ్ట్‌వేర్ అనేది ఈ ప్రాంతంలో, ఇక్కడ వాడకంలో ఉందనేది తెలుస్తోంది. అయితే, ఇప్పుడు మమతా బెనర్జీగారి మాటలు, హిందూ పేపర్‌లో తేదిః17.03.2022న వచ్చింది. నాలుగైదు రోజుల క్రితం. “The Chief Minister while participating in the discussion in the State Assembly on the issue of allocation of Budget to the Home Department on Wednesday said that, Pegasus spyware was offered to her Government. She also added that Andhra Pradesh Government had used the software during Chandrababu Naidu’s time”.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

సభలో బడ్జెట్ డిస్కషన్‌లో భాగంగా, మోస్ట్ సీనియర్ పొలిటీషియన్ మమతా బెనర్జీగారు అన్న మాటలివి.

అదే విధంగా, in News Minute, “West Bengal Chief Minister Mamata Banerjee had earlier revealed that the controversial Pegasus spyware was offered to her Government, stating that the state police approached at least four to five years back”. నాలుగు నుంచి ఐదు సంవత్సరాల క్రితం అంటే కరెక్టుగా 2017, 2018, 2019లో they offered to sell the controversial Israeli spyware for just Rs.25crore. రూ.25కోట్లకు అమ్మకానికి ఉందని రావడం జరిగింది, వచ్చిన తరవాత మేము అయితే తీసుకోలేదు అని ఆవిడ చెప్పిన మాటలు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మ.3.20

During her disclosure in the Assembly, the fiery leader had also claimed that the Andhra Government "had it during Chandrababu Naidu's time". చంద్రబాబు నాయుడు గారి పీరియడ్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దగ్గర ఈ స్పై వేర్ ఉంది అని మమతా బెనర్జీ గారు on the Floor of the House చెప్పడం జరిగింది. అదే విధంగా ఎన్‌ఎస్‌ఓ గ్రూప్ ఇజ్రాయిలీ సైబర్ ఇంటలిజెన్స్ గ్రూప్, దీనికి ఎన్‌ఎస్‌ఓ గ్రూప్ అని పేరెందుకు వచ్చిందంటే, ఈ కంపెనీని స్థాపించిన వాళ్ళ పేర్లు నివ్, షాలెవ్ మరియు ఒమ్రి అనే ముగ్గురు, అందుకని ఎన్‌ఎస్‌ఓ గ్రూప్ అని పేరు వచ్చింది. ఈ కంపెనీ వారు, 4-5 సంవత్సరాల క్రితం పెగాసస్ స్పై వేర్ రూ.25 కోట్లకు డిమాండ్ చేశారు. కానీ

మేము తీసుకోలేదు ఎందుకంటే ఇది రాజకీయంగా గానీ, జడ్జిల మీద గానీ, అధికారుల మీద గానీ వాడే అవకాశం ఉంది కాబట్టి మేము తీసుకోలేదు, అయితే చంద్రబాబు నాయుడు గారి దగ్గర అప్పట్లో ఉందని నాకు సమాచారం అని మమతా బెనర్జీ గారు అన్నారు. చివరకు ఈనాడు పేపర్‌లో కూడా... ఎందుకంటే మనం ఇంగ్లీషు పేపర్లను నమ్మము కదా! చంద్రబాబు పెగాసస్ కొన్నారు అని మమతా బెనర్జీ గారు అన్నారు అని ఈనాడులో రాశారు. ఇది కనపడీ కనపడనట్లు వేశారు. మనం దీన్ని పెద్దగా చేసుకోవడం వల్ల కనపడుతోంది, నాకు తెలిసి ఇది 5వ పేజీలోనో, 6వ పేజీలోనో వేసి ఉంటారు, మనం వెతకాలి దాన్ని, అడ్వర్టైజ్‌మెంట్ల పక్కనో, వాంటెడ్ కాలమ్స్ పక్కనో వేసుంటారు. ఏమంటున్నారంటే, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వివాదాస్పద సాఫ్ట్‌వేర్‌ని కొనుగోలు చేశారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెల్లడించారు. ఈ మేరకు ఆమె బెంగాల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, 4-5 ఏళ్ళ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను రూ.25కోట్లకు విక్రయిస్తామంటూ దాని సృష్టికర్తలు బెంగాల్ పోలీసులను సంప్రదించారు. విషయం నాకు తెలిసిన వెంటనే తిరస్కరించాను. ఆ సమయంలో, చంద్రబాబు ప్రభుత్వం దానిని కొనుగోలు చేసింది అని వివరించారు. ఈనాడు పేపర్ అధ్యక్షా, ఏమని రాస్తున్నారు? ఆ సమయంలో, చంద్రబాబు ప్రభుత్వం దానిని కొనుగోలు చేసింది అని వివరించారు. ఈనాడు తేదీ.18.3.2022. ఇది చూసినట్లైతే, illegal పనికి రుజువు గానీ, సాక్ష్యంగానీ అంత సులభంగా దొరకడానికి అవకాశం ఉండదు. ఎందుకంటే ఆ పనే illegal కాబట్టి. ఎందుకంటే దొంగలు ఓపెన్‌గా చెయ్యరు కదా, దొంగలు దొంగతనం గానే చేస్తారు, దాని పేరే దొంగతనం, కనపడకుండా వెనకాల ట్రయల్ లేకుండా చేసేది కాబట్టి, మనం అంత రెస్పెక్టబుల్ పర్సన్ చెప్పిన మాటకు విలువ కడుతూ, ఆ సమయాన్ని విలువ కడుతూ, ఆ పీరియడ్ ఏదైతే ఉందో 2017, 2018, 2019 మమతా బెనర్జీ గారు చెప్పినట్లుగా ఈ పెగాసస్ చంద్రబాబు నాయుడు గారి దగ్గర ఉందని, ఇంకా ఏమేమి ఉన్నాయని చూసుకుంటూ పోతే, మనకే అర్థం అవుతుంది. నిజంగా వాళ్ళ దగ్గర ఇది ఉందా లేదా అని. ఈ స్పై వేర్ లాంటివి కొనడం సహజంగా ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా జరగడానికి అవకాశం ఉంది. అయితే ఆ సమయం గురించి మనం చర్చించినట్లైతే, తేదీ.18.3.2021న విజయవాడలో ఒక కంప్లైంట్ లాడ్జి చెయ్యడం జరిగింది. ఆ కంప్లైంట్‌లో ఉన్న సారాంశం ఏమిటంటే UAV unmanned aerial vehicle, aerostat ఉంటాయో, ఇవి రెండూ సామాన్య మానవులకు అర్థమయ్యే భాషలో చెప్పాలంటే మనం డ్రోన్‌లని వేటినైతే అంటామో, ఈ డ్రోన్‌లు కొనాల్సిన అవసరం ఉందని అప్పటి ఇంటిలిజెన్స్ చీఫ్ శ్రీ ఎ.బి. వెంకటేశ్వరారావు, ఐపిఎస్‌గారు అప్పటి డిజిపికి ప్రపోజల్ పెట్టడం జరిగింది. సహజంగా స్పైవేర్ గానీ, సాఫ్ట్‌వేర్ గానీ, హార్డ్‌వేర్ గానీ కొనాలంటే, అది కరెక్టుగా ఉందా లేదా, దాని స్పెసిఫికేషన్స్ కరెక్టుగా ఉన్నాయా లేదా ఇవన్నీ చూసుకోడానికి అంటే టెక్నికల్ ఇవాల్యుయేషన్ చేయడానికి, ఒక టెక్నికల్ కమిటీ ఉండాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పాను. సుప్రీం కోర్టు ఒక కమిటీని విచారించేందుకు constitute చేసిందో, ఆ కమిటీ ఛైర్మన్‌గా మాజీ సుప్రీంకోర్టు జడ్జి ఉన్నా కూడా, క్రింద వారికి సహాయం చేయడానికి, మొత్తం టెక్నికల్ పీపుల్ ఉన్నారు. ఐఐటీ బొంబాయి నుంచి ఒకరు, అదే విధంగా వివిధ టెక్నికల్లీ కాంపిటెంట్ పీపుల్‌ని పెడతారు. టెక్నికల్ పీపుల్ లేకుండా, అప్పటి

ఇంటలిజెన్స్ ఛీఫ్ శ్రీ ఎ.బి. వెంకటేశ్వరారావు గారు ఈ డ్రోన్స్ unmanned aerial vehicles and aerostat కొనేందుకు 2017లో ప్రతిపాదన చేయడం జరిగింది. అయితే, తేది.30.8.2017న అప్పటి డిజిపి గారు ప్రిన్సిపల్ సెక్రటరీ, హోంకు ఒక ఉత్తరం రాయడం జరిగింది. ఈ డ్రోన్స్‌ను సెక్యూరిటీ పర్పస్ కోసం ఇంటలిజెన్స్ వారు అడుగుతున్నారు, కాబట్టి ఈ డ్రోన్స్‌ని సరియైన విధానంతో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా కొనాలని వాళ్ళు అభిప్రాయపడ్డారు. అయితే మొట్టమొదటగా ఈ లెటర్ ఎప్పుడు రాశారు? తేదీ.30.8.2017న ఆ తరువాత దీనిని సప్లై చెయ్యడానికి 4 కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆ 4 కంపెనీలు ఏమిటంటే, M/s. Radiant Coral Digital Technology Private Limited, Bangalore, M/s. Allsopp Helikites Limited, England, M/s. RT Inflatable Objects Limited, Israel, M/s. NVM Skytex Private Limited, Gurgaon. అంటే ఒక కంపెనీ బెంగుళూరు, ఒక కంపెనీ ఇంగ్లాండు, ఒక కంపెనీ ఇజ్రాయిల్, ఒక కంపెనీ గుర్‌గావ్, ఇండియా. ఇవన్నీ కూడా టెక్నికల్ ఇవాల్యుయేషన్‌కి పోయేసరికి, మూడు కంపెనీలు అస్సలు రాలేదు. ఎవరు రాలేదంటే పార్టిసిపేషన్‌కి, మొట్టమొదట ఏ కంపెనీలైతే, మేము కూడా ఈ డ్రోన్లు సప్లై చేయడానికి వస్తామని చెప్పాయో, అందులో మూడు కంపెనీలు డ్రాప్ అయినాయి అధ్యక్షా, ఆ కంపెనీలు ఏవంటే, Radiant Coral Digital Technology Private Limited, Bangalore, Allsopp Helikites Limited, England, NVM Skytex Private Limited, Gurgaon. ఒక్క RT Inflatable Objects Limited, Israel మాత్రమే ఉంటుంది, వాళ్ళు టెండర్లలో పార్టిసిపేట్ చేస్తారు, ఫైనాన్షియల్ బిడ్డింగ్‌లో వాళ్ళని క్వాలిఫై చేస్తారు అధ్యక్షా. అయితే, ఇక్కడే ఉంది తిరకాసు. ఎవరు ఈ RT Inflatable Objects Limited, Israel అంటే, ఈ కంపెనీకి ఇండియాలో డీలర్స్ ఎవరంటే ఆకాశం అడ్వాన్స్ సిస్టమ్స్. ఈ ఆకాశం అడ్వాన్స్ సిస్టమ్స్ మెయిన్ ప్రమోటర్ ఎవరు అంటే చేతన్ సాయి కృష్ణ ఆలూరు. చేతన్ సాయి కృష్ణ ఆలూరు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంటే ఇంచుమించు ఆ కంపెనీకి వ్యవస్థాపకుడు లాంటివాడు. ఎవరు ఈ చేతన్ సాయి కృష్ణ ఆలూరు అంటే స్వయంగా శ్రీ ఎ.బి.వెంకటేశ్వరరావు గారి కుమారుడు. చూడండి ఇదంతా. ఎప్పుడు జరిగింది ఇదంతా 2017న మమతా బెనర్జీ గారు ఎప్పుడు చెప్పారు ఇదంతా జరిగిందని 2017, 2018, 2019 ప్రాంతంలో. పోనీ, ఈ ఆకాశం కంపెనీ ఏదైతే ఉందో, అదేమైనా స్వాతంత్ర్యం పూర్వం నుంచీ ఉన్న కంపెనీనా? పోనీ, 1970లో స్థాపించబడిందా? పోనీ 1990లో స్థాపించబడిందా? పోనీ 2001లో స్థాపించబడిందా? కాదు అధ్యక్షా ఈ కంపెనీ 2017లో స్థాపించబడింది. అది కూడా 2017లో తేది.11.07.2017న స్థాపించబడింది. అంటే శ్రీ ఎ.బి. వెంకటేశ్వరరావు గారు ఈ డ్రోన్స్‌ను నేను కొంటాను అని చెప్పి తేది.14.6.2017న డిజిపి గారికి ప్రపోజల్ పెట్టారు. అదే జులైలో ఈ ఆకాశం కంపెనీని స్థాపించారు. అంటే జూన్‌లో ప్రపోజల్ పెట్టారు. జూలైలో కంపెనీని స్థాపిస్తారు, ఆ కంపెనీ ద్వారా ప్రభుత్వానికి సప్లైకి వస్తారు. సప్లైకి వచ్చినప్పుడు టెండర్లు ఫ్లోట్ చేస్తారు, 4 కంపెనీలు పార్టిసిపేట్ చేస్తాయి. ఒకటి బెంగుళూరు కంపెనీ, ఒకటి ఇంగ్లాండు కంపెనీ, ఒకటి గుర్‌గావ్ కంపెనీ, ఒకటి మన ఆకాశం కంపెనీ. మన ఆకాశం కంపెనీ మిగులుతుంది, మిగతా మూడు కంపెనీలు కనపడకుండా మాయమైపోతాయి, ఇదీ విషయం అధ్యక్షా. ఇకపోతే డ్రోన్లు,

పెళ్ళిళ్ళల్లో చూస్తూ ఉండేవి కొంచెం సింపిల్ డ్రోన్లు. ఆ డ్రోన్ల నుంచి కొంచెం, కొంచెం హయ్యర్ అప్ పెద్ద సైజ్ డ్రోన్స్ ఉంటాయి. అవి పై నుంచి పోతాయి, ఫిలిమ్స్ తీస్తాయి, సర్వేయింగ్ చేస్తాయి, రకరకాలు ఉంటాయి అధ్యక్షా. అయితే, రూ.25కోట్లతో డ్రోన్‌లు కొనాలని ప్రతిపాదన అధ్యక్షా. మామూలుగా మన డ్రోన్‌లు రూ.5-10 లక్షల వరకు ఉంటాయి. ఇంకా ప్రత్యేకమైనవి కొంచెం ఎక్కువ ఉండచ్చు. కానీ ఎక్కడ రూ.5-10 లక్షలు ఎక్కడ 25 కోట్లు? జూన్ 2017లో ప్రపోజల్ పెట్టి జూలై 2017లో కంపెనీ స్థాపించారు.

మ.3.30

ఏబీ వెంకటేశ్వరరావు గారి సుదీర్ఘమైన సర్వీసులో ఎన్నిసార్లు ఇజ్రాయిల్‌కి వెళ్లారో తెలియదు. ఏబీ వెంకటేశ్వరరావు గారు తేదీః 02.04.2017న ఒకసారి, 19.11.2017న మరొకసారి ఇజ్రాయిల్‌కి వెళ్లారు. ఇప్పుడు కచ్చితంగా ఒక డౌటు వస్తుంది. ఈ చట్టవిరుద్ధ పని ఏదైతే ఉందో illegal గానే చేయాలి కానీ లీగల్‌గా చేసేందుకు కుదరదు. మన జీవితాల్లో ఏమి జరుగుతుందని ప్రభుత్వం మన జీవితాన్ని చూస్తే ప్రజాస్వామ్యం ఎందుకు? న్యాయ పరంగా, చట్ట పరంగా అది వీలు పడదు కాబట్టే అది illegal ఐటెమ్ అవుతుంది. Illegal ఐటెమ్‌ని తెచ్చుకునేందుకు ఇక్కడ అదే పీరియడ్‌లో రూ.25కోట్లు డ్రోన్‌లకు ఖర్చు పెట్టాలని భావించారు. ఎంత ఆతృత అంటే రూ.16కోట్లు శాంక్షన్ చేశారు. ఆ తరువాత రూ.25కోట్లుకు చాలదని చెప్పి ఆల్‌రెడీ రూ.3.37కోట్లు left over budget ఉంది అర్జెంటుగా దానిని ఇచ్చేయండి, అదే విధంగా రూ.4కోట్లు ప్రాజెక్టులు ఉన్నాయి దానిని క్యాన్సిల్ చేసి ఇవ్వండని రూ.3.37కోట్లు, రూ.4.80కోట్లు, రూ.16కోట్లు కలిపి ఇవ్వమని లేఖ రాశారు. State Trading Corporation ఫైనలైజ్ చేసే unmanned area లో vehicle వచ్చేసరికి రూ.22.19కోట్లు, aerostat రూ.3.31కోట్లు రెండూ కలిపి ఇంచుమించు రూ.25.5కోట్లు మళ్లీ వివిధ పోలీసు అధికారులందరూ ఒక గ్రూపుగా కూర్చొని for some reason not known to anybody or may be we can understand. దానిని రద్దు చేశారు. రద్దు చేసిన తరవాత కూడా వెంకటేశ్వరరావుగారు పదే పదే దానిని పునరుద్ధరించమనే correspondence చేయడం కూడా కనిపిస్తోంది.

ఇదే సమయంలో ప్రధాన సలహాదారు, సజ్జల రామకృష్ణా రెడ్డి గారు తన ఫోన్ ట్యాంపర్ అయిందని ఒక రిట్ పిటీషన్ వేశారు. దాంట్లో ఏమని రాశారంటే నెంబర్ 9912341001 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఇంకా కొంతమందికి సంబంధించిన ఫోన్లు ఇవన్నీ కలిసి తేదీ.24.12.2018కి సంబంధించిన ఒక లెటర్ ద్వారా అథరైజ్డ్ ట్యాపింగ్‌లో టెర్రరిస్టులు, ఇంకొకరకమైన ఇంటర్నేషనల్ క్రిమినల్స్‌కి సంబంధించిన లిస్టులో ఈ లిస్టు పెట్టారు. అప్పుడు ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్‌గా కే.బీ.వెంకటేశ్వరరావుగారు ఉన్నారు. “చాలా కీలకమైన సమయం ఏదైతే ఉందో నిజంగా టెర్రరిస్టుల మీద, రాష్ట్రానికి, దేశానికి, మావోయిస్టుల లాంటి వారి మీద నిఘా పెట్టకుండా అనవసరంగా నా మీద నిఘా పెట్టారని రామకృష్ణారెడ్డిగారు అఫిడవిట్ కోర్టుకి

సమర్పించారు. Authorized గా పెట్టి, section 52 Indian Telegraph Act 1885కు, అదే విధంగా ఆర్టికల్ 191 అండ్ 21 మన రాజ్యాంగానికి, 69 Information Technology Act కు విరుద్ధంగా ఉందని ఆనాడు రిట్ ఫైల్ చేశారు. ఇవన్నీ జరిగిన తరవాత, వీరి ఆలోచన స్పైవేర్ వంటివి తెచ్చి, వివిధ రకాల నిఘా పెట్టడంతోపాటు రాజకీయ నాయకుల మీద, వ్యక్తిగతంగా ప్రతి మనిషి మీద, ప్రతి ఓటరు మీద నిఘా పెట్టేందుకు ప్రయత్నించారని తెలుస్తోంది. ఐటీ గ్రిడ్ అనే కంపెనీ మీద తేదీ.02.03.2019న మాదాపూర్ పోలీసు స్టేషన్, సైబరాబాదు హైదరాబాదుకి సంబంధించి ఒక ఫిర్యాదు లాడ్జ్ అయింది.

సేవా మిత్రా అనే కంపెనీ పెట్టారు. ఆ సేవా మిత్ర యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇంచుమించు ఆంధ్రరాష్ట్రంలో ఉండే ప్రతి ఓటర్ మీద నిఘా పెట్టి, ఆ నిఘా ద్వారా వాళ్లు ఏ పార్టీకి ఓటు వేసేందుకు అవకాశం ఉందో, కనుక్కున్న తరవాత ఆ ఓట్లను తొలగించేందుకు ప్రయత్నం చేసేందుకు ఆధారాలు కనిపించాయి. అదే విధంగా ఫిర్యాదు ఫైల్ అయింది. Investigation లో ఉందని ఈ రోజు సభ ద్వారా ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

మామూలుగా ఆధార్ వివరాలు ఉంటాయి. UIDAI డేటా వివరాలు అంతా ఒక చోట ఉంటాయి. మన పేరు, మన ఆధార్, వాస్తవానికి ఆధార్ డేటాలో ఉండే ఏకైక యూనిక్ ఐడెన్టిఫికేషన్ నెంబర్ని పథకాల లబ్ధి కొరకు వాడతాం. అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రజా సాధికార సర్వే (పీఎస్ఎస్) 2016లో ప్రారంభించారు. ప్రజా సాధికార సర్వేలో వీళ్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. ఆ పథకాల లబ్ధిదారులకు సంబంధించి వివరాలు అన్నీ తీసుకున్నారు. వీళ్లు ఏవిధంగా తీసుకున్నారనేది బహుశా ఇక్కడున్న వైసీపీ ఎమ్మెల్యేలందరికీ తెలిసే ఉంటుంది. వీఆర్వోలు, వీఆర్ఏలు అప్పట్లో ప్రతి ఇంటికి వెళ్లి మీకు రుణమాఫీ అయిందా లేదా? మీరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే రుణమాఫీ అవుతుంది, మీకు ఇల్లు వస్తుంది, లేకపోతే కాదు. ఇట్లా ప్రతి ఒక్కటి కూడా మీరు తెలుగుదేశం పార్టీకి సబ్స్క్రైబర్ అయితే, మీరు మెంబర్ షిప్ తీసుకుంటే వస్తాయి అని చెప్పేవారు. అప్పుడు పెద్ద ఇష్యూ జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్రెడ్డిగారు చాలా సార్లు దీనిపైన ఆందోళన చేశారు. బహుశా అందరికీ గుర్తు ఉండే ఉంటుంది.

ఆ తరవాత ఆర్టీజీఎస్ (రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ) సంస్థ పెట్టారు. ఈ ఆర్టీజీఎస్ ద్వారా అన్నీ ఇంటిగ్రేట్ చేశారు. ఇంటింటి సర్వే చేసిన వివరాలు అంతా ఇంటిగ్రేట్ చేసి ఒక సెంటర్కి తెచ్చుకున్నారు. ఆ తరవాత 1100 కాల్ సెంటర్ని పెట్టారు. 1100 కాల్ సెంటర్ నుంచి ఫోన్ వస్తుంది. నీవు సంతోషంగా ఉన్నావా, నీకు అవి వచ్చాయా, నీకు ఇవి వచ్చాయా అని ఫోన్ వచ్చేది. నేను అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నాను. నాకు బాగా గుర్తు ఉంది. నేను పని మీద గుంతకల్కి వెళుతుంటే 1100 నుంచి నాకు ఫోన్ వచ్చింది "మీరు సంతోషంగా ఉన్నారా అంటే, నేను చెప్పినదంతా మీరు వింటానంటే నేను చెబుతానని అన్నాను. బ్యాక్ ఎండ్ ఆపరేషన్ పర్సన్ చెప్పండి సర్ అని అన్నది. నేను సంతోషంగా లేను. నాకు ఏమీ లేదు ఇక్కడ, నా మీద ఓడిపోయిన వ్యక్తి ఉన్నాడు, ఆయన మొత్తం దోచుకుంటున్నాడు,

అసలు అన్యాయాన్ని ఎదుర్కొవడానికి పోతే వాళ్లు అడ్డగిస్తున్నారు, ప్రతిదానికి కలెక్షన్ పెట్టారని చెబితే, మీరు ఎవరు సార్ అని నన్ను అడిగితే నేను డోన్ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేను అని చెప్పాను. ఇది వాస్తవం. 1100 (ప్రజా సాధికార సర్వే) ద్వారా మొత్తం ఇంటింటికి వెళ్లి కనుకున్నారు. ఆర్టీజీఎస్‌లో ఇంటిగ్రేట్ చేశారు. 1100 ద్వారా ఫోను చేస్తారు. వాళ్ల విధానం ఏమిటంటే, ఉదాహరణకు రాముడు అనే వ్యక్తికి ప్రజాసాధికార సర్వే ద్వారా ఏమేమి అందాయని చూసుకుంటారు. రాముడికి రుణమాఫీ అయిందా లేదా? ఇల్లు వచ్చిందా లేదా? బియ్యం వచ్చిందా లేదా? బియ్యం కార్డు ఉందా లేదా అని చూసుకుంటారు, ఒకే మనిషిని కంటిన్యూగా మూడు సార్లు అడుగుతారు. మూడు, నాలుగు సార్లు బాగోలేదని అంటే వీళ్ల ఆలోచన ఇన్ని సార్లు చెప్పినా బాగోలేదని అంటున్నారు, వీళ్లు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేదు కాబట్టి వీళ్లను ఓట్ల నుంచి తొలగిస్తే బెటర్ అనేది వారి ప్లాను. ఈ సభ ద్వారా ఐదు కోట్ల రాష్ట్ర ప్రజానీకానికి ఏమి జరిగిందనేది తెలియాల్సిన అవసరం ఉంది.

మ.3.40

ప్రతీ వంద ఇళ్లకు సేవా మిత్ర అని చెప్పి ఒక ట్యాబ్ ఇచ్చారు. ఆ ట్యాబ్ ఎలా ఉంటుందో ఒకసారి చూపిస్తాను. (పేపర్ కటింగ్స్ సభకు చూపిస్తూ) స్మైలింగ్ ఫేస్‌తో చంద్రబాబునాయుడు గారిని ట్యాబ్‌తో చూడండి. ఈ ట్యాబ్ ద్వారా ప్రతీ వంద యిండ్లకు ఒక వ్యక్తి వెళ్లి ప్రతీ ఒక్కరిని అడుగుతారు. ప్రజా సాధికారత సర్వేలో ఉన్న ప్రశ్నలు, ఇంకా కొన్ని ఎక్కువ ప్రశ్నలు మీరు సంతోషంగా ఉన్నారా, లేదా అని ఇంటింటికి వెళ్లి అడుగుతారు. అప్పుడు మనకు ఈ కంప్లైంట్ బయట పడింది. ఎలా బయట పడిందంటే ఆ ట్యాబ్ దగ్గరకు వెళ్లినపుడు ఆ ట్యాబ్‌లో పేరు ఎంటర్ చేసిన వెంటనే మొత్తం ఆధార్ వివరాలు అన్నీ వచ్చేస్తున్నాయి. ఆధార్ వివరాలు ఒక ప్రైవేట్ వ్యక్తి దగ్గర ఉండకూడదు. మరి ఆధార్ వివరాలు ఈ పార్టీకి సంబంధించిన ట్యాబ్‌లోకి ఎలా వెళ్లాయని ఆలోచించి అప్పుడు 02.03.2019 తేదీన, సైబరాబాద్, మాదాపూర్‌లో కంప్లైంట్ lodge చెయ్యడం జరిగింది. వారు ఆ ట్యాబ్‌లో including కలర్ ఫోటోగ్రాఫ్స్‌తో సైతం సమాచారం ఉందని చెప్పారు. అప్పుడు ఇంకా లోతుగా విచారించడం జరిగింది. ఒకవేళ ఓటర్ల లిస్ట్ నుంచి ఆధార్ నంబర్, పేరు, ఫోటో తీసుంటే ఓటర్ లిస్ట్‌లో బ్లాక్ అండ్ వైట్ ఫోటో ఉంటుంది కానీ కలర్ ఫోటోగ్రాఫ్ ఎక్కడ నుంచి వచ్చిందని అంటే కలర్ ఫోటోగ్రాఫ్‌ను ప్రజా సాధికారత సర్వే ద్వారా, సేవా మిత్ర ద్వారా ఇంటింటికి తిరిగి మొత్తం కలర్‌ఫోటోలు సేకరించారు. ఆ కలర్‌ఫోటోలు ట్యాబ్‌లో ఎంటర్ అయ్యాయి. దీంట్లో ఆధార్‌కు సంబంధించిన డేటా ఉంది. ఆ వ్యక్తిగత సమాచారం ఎవరిది అంటే మన గురించి, మన ఇంట్లో ఉన్న మహిళల గురించి, మన పిల్లల గురించి, మన బ్యాంక్ అకౌంట్ల గురించి ప్రతి ఒక్కటీ వాళ్ల ప్రైవేటు టీడీపీ సంస్థలోకి వెళ్లిందని చెప్పి ఆరోజు తెలిసింది. అది తెలిసిన తరవాత కంప్లైంట్ ఫైల్ చెయ్యడం జరిగింది. ఆ కంప్లైంట్‌లో భాగంగా వాస్తవానికి నిజం చెప్పాలంటే ఇది ఘోరాతిఘోరమైన నేరం. ఎటువంటి ఉదాహరణలు వచ్చాయంటే.. ఉదాహరణకు ఒక అబ్బాయి శ్రీధర్ రెడ్డి నలివాల 2014 ఎన్నికలలో తనకు ఓటు ఉంది. తన ఊరు ముదుకూరు, మైదుకూరు మండలం, కడప. కానీ ఆ ఓటు తీసేశారు. అదేవిధంగా ఇంకొక

ఉదాహరణ. మణికంఠకి 2014లో ఓటు ఉంది. అతని ఊరు తిరుపతి రూరల్, చిత్తూరు. ఓటు అప్పట్లో వేశాడు. కానీ ఓటు తీసేశారు. దడిగల బావయ్య. 2014లో ఓటు ఉంది. సొంతూరు ఊబిచర్ల, అనంతపురం అయినా ఓటు తీసేశారు. పేరు అనూరాధ, 2014లో ఓటు ఉంది. ఆమె ఊరు భవానీ నగర్, తిరుపతి అర్బన్ కానీ ఓటు తీసేశారు. ఈ ఉదాహరణలు తీసుకున్నాం. వీటిని తీసుకుని విచారణలో ట్యాలీ చేసేటప్పుడు ఇది క్లియర్‌గా వీళ్లు చేసిన పని అని తెలిసింది. ఐటి గ్రిడ్ సంస్థకు హెడ్ అశోక్ దాకవరం. ఎవరు అశోక్ దాకవరం అని చూస్తే, చంద్రబాబునాయుడి గారికి అత్యంత సన్నిహితుడు. చంద్రబాబునాయుడు గారి కంటే కూడా నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడు అనేది ఇక్కడ కనపడుతోంది(సభకు కొన్ని పేపర్ క్లిప్పింగ్స్ చూపిస్తూ) ఇతను అశోక్ దాకవరం. అంటే వీళ్లు చేసిన పని ఏమిటంటే ఇక్కడ ఉన్న మొత్తం ఆధార్ డేటాను illegal గా, unauthorized గా, చట్ట విరుద్ధంగా దొంగతనం చేసి ఒక ప్రైవేట్ ఐటి గ్రిడ్స్ అనే కంపెనీలో పెట్టారు. ఆ ఐటి గ్రిడ్ కంపెనీ ద్వారా మొత్తం అందరి బ్యాక్‌గ్రౌండ్ సేకరించి ప్రజా సాధికారత సర్వే ద్వారా ఏమేమి బెనిఫిట్లు పొందారో కనుక్కొని అదే విధంగా సేవా మిత్ర ద్వారా ఏమేమి లేటెస్ట్ బెనిఫిట్లు పొందారో కనుక్కొని 1100 ద్వారా మూడు, నాలుగు సార్లు ఫోన్ చేసి ఎవరైతే అసంతృప్తితో ఉన్నారని తెలిసిందో వాళ్ల పేర్లన్నీ కూడా జనవరి, ఫిబ్రవరిలో తీసెయ్యడానికి ప్లాన్ చేసి మే, జూన్‌లలో ఎన్నికలు వస్తున్నాయి కదా మే, జూన్‌లు వచ్చేటప్పటికి ఇవి తీసేస్తే ఒక నెల ముందర కనుక్కొంటే కనుక్కున్నా ఈ తీసేసిన పేర్లు మళ్లీ ఎక్కించడానికి ఇబ్బందవుతుందనే ఉద్దేశంతో ఇది వాళ్లు చేసిన పని. అదృష్టవశాత్తు దేవుడు పై నుంచి చూస్తున్నాడు కాబట్టి అలర్ట్ కావడం జరిగింది. దురదృష్టవశాత్తు వాళ్లకు ఎన్నికలు ప్రీపోన్ అయ్యాయి కాబట్టి ఈ ప్లాన్ భంగమయ్యింది. లేకుంటే లక్షలాది ఓట్లు తీసేసే ప్రక్రియ వాళ్లు చేసినట్లు ఈరోజు తెలుస్తోంది. ఇంత ఘోరాతిఘోరంగా అంటే ఎన్నికలలో ఎలాగైనా నెగ్గాలనే పంతం. ఇక్కడ చూడండి నారాలోకేష్ నాయుడు, అశోక్ దాకవరం (సభకు కొన్ని పేపర్ క్లిప్పింగ్స్ చూపిస్తూ) కేసులో accused. ఒకవైపు వీళ్లు. ఒక వైపున ముంబాయిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు దొంగతనం చేసిన వాళ్లను తీసుకువచ్చి అడ్వైజర్‌గా పెట్టుకున్నారు. అశోక్ దాకవరం అనే వ్యక్తి ద్వారా సమాచారం దొంగతనం చేసి డేటా ఇచ్చారు. వాళ్లు ప్రజాస్వామ్యాన్ని ఎంత అపహాస్యం చేస్తున్నారు. రాజకీయం అన్న తరవాత ఎత్తులు, పైఎత్తులు, ఎత్తుగడలు ఉండనే ఉంటాయి. ఒక పద్ధతి ప్రకారం ఉంటుంది. రాజకీయం విలువలతో కూడినది. ఇంతకుముందు ఒక పెద్దాయన చెబుతున్నారు. పూర్వం కూడా యుద్ధాలు జరిగేవి. కానీ సాయంత్రం యుద్ధం బంద్ అంటే బంద్. ప్రొద్దున యుద్ధం స్టార్ట్ అంటే స్టార్ట్. ఇది ఏమిటి? దొంగ దారి, దొడ్డి దారి, దోపిడీ ఎప్పుడూ ఇవే ఆలోచనలు. ఇంత ఘోరాతిఘోరమైన పరిస్థితుల్లో వీళ్లు అన్ని democratic institutions ఏవైతే ఉన్నాయో.... అన్నిటికన్నా ముఖ్యమైనది ఓటు హక్కుని హరించడం. ఒక వైపున మనం ఏం చేస్తున్నాం, ఏం మాట్లాడుతున్నాం అనేది కనుక్కోవడానికి, ఒక వైపున వాళ్లు ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుని ప్రతి ఒక్కరి ఇష్టాయిష్టాలు కనుక్కొని అసలు ఓటునే తీసేస్తే ఓటింగుకే రాలేరు కదా అని ఒక దుర్మార్గమైన ఆలోచనతో ముందుకు వెళ్లారు. దీనిపై కచ్చితంగా లోతుగా విచారణ జరిపించవలసిన అవసరం ఉంది. కాబట్టి కచ్చితంగా ఇటువంటి

దుర్మార్గమైన చర్యలను శాశ్వతంగా ఆపు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై ఒక హౌస్ కమిటీ వేసి హౌస్ కమిటీ ద్వారా కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏదైతే 2014-19 వరకు ఉందో...

(అధికారపక్ష సభ్యులందరూ హౌస్ కమిటీ వెయ్యాలని కోరారు)

అధ్యక్షా, పెగాసస్ ఒక స్టోరీ. వీళ్లు చేసిన విపరీతమైన దుర్మార్గాలల్లో పెగాసస్ అనేది ఒక భాగం. పెగాసస్‌తోపాటు ఇతర దుర్మార్గాలు ఏవైతే చేశారో వాటిని కచ్చితంగా విచారించి వాటికి శాశ్వతంగా స్వస్తి చెప్పేటట్లు చేసి, తప్పు చేసిన వాళ్లను కచ్చితంగా శిక్షించాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలియజేస్తూ మరొక్కసారి దీనిపై గట్టి చర్య తీసుకోవాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులందరూ బల్లలు చరిచారు)

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): సర్, గౌరవసభ్యులు, గౌరవ ఆర్థిక మంత్రివర్యులు విషయాలన్నీ సభకు తెలియజేశారు. ఇవికాకుండా అనేక అంశాలలో ప్రజల యొక్క డేటా దొంగలించబడింది అనేది స్పష్టమవుతోంది. దీనిపైన అందరికీ భయాందోళనలు ఉన్నాయి కాబట్టి హౌస్ కమిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సభ్యులందరి కోరిక. ఆర్థిక మంత్రి కోరిక మేరకు గౌరవ ముఖ్యమంత్రి అంగీకారంతో హౌస్ కమిటీ వెయ్యవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: As many Members are requesting for the constitution of a House Committee, the Government has come forward to constitute a House Committee. House Committee on Pegasus will be constituted and I will announce to the House of its constitution soon. సభ అంతా ఏకగ్రీవంగా అంగీకరిస్తూ ముఖ్యమంత్రి గారి అనుమతితో దీనిని ముందుకు నడిపిద్దామని హౌస్ కమిటీని వెయ్యడం జరిగింది. Either tomorrow or day after tomorrow, I will announce it.

Now, moving of Demands. I shall now request the Minister for Education to move Demand No.XII (12) - Higher Education and Demand No.XIII (13) - School Education.

DR. AADIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.27706,65,73,000/- under Demand No. XII (12) - School Education".

"That the Government be granted a sum not exceeding Rs.2014,30,30,000/- under Demand No. XIII (13) - Higher Education".

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Skill Development, Training and Legislative Affairs to move Demand No.XIV (14) - Skill Development and Training.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FIANANCE, PLANNING, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.969,90,88,000/- under Demand No. XIV (14) - Skill Development and Training".

మ.3.50

MR.SPEAKER: I shall now request the Minister for Tourism, Culture & Youth Advancement to move the Demand No. XV (15) - Sports and Youth Services.

SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS) (MINISTER FOR TOURISM, CULTURE & YOUTH ADVANCEMENT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.159,68,35,000/- under Demand No. XV (15) - Sports and Youth Services".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Health, Family Welfare & Medical Education) to move the Demand XVI (16) - Medical & Health.

SRI DHRAMANA KRISHNADAS (DEPUTY CHIEF MINISTER (REVENUE): Sir, on behalf of the Deputy Chief Minister (Health, Family Welfare and Medical Education): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.15384,16,10,000/- under Demand No. XVI (16) - Medical & Health".

MR.SPEAKER: Demands moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.27706,65,73,000/- under Demand No. XII (12) - School Education".

"That the Government be granted a sum not exceeding Rs.2014,30,30,000/- under Demand No. XIII (13) - Higher Education".

"That the Government be granted a sum not exceeding Rs.969,90,88,000/- under Demand No. XIV (14) - Skill Development and Training".

"That the Government be granted a sum not exceeding Rs.159,68,35,000/- under Demand No. XV (15) - Sports and Youth Services".

"That the Government be granted a sum not exceeding Rs.15384,16,10,000/- under Demand No. XVI (16) - Medical & Health".

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands are granted.

MR.SPEAKER:Now, the House is adjourned to meet again at 9.00AM tomorrow.

(The House then adjourned at 3.53P.M. to meet again at 9.00 A.M. on Tuesday, the 22nd March, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”